ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 326, పేజీలు : 10+6 వెల : 6.50

## రైల్వేబోర్డు చైర్మన్‌గా అనిల్‌కుమార్ లహోటి

2లో

## 'కల్యాణ రాజ్య ప్రగతిపక్ష' గాలి జనార్దన్ రెడ్డి కొత్త పార్టీ



## ప్రముఖ నటుడు చలపతి రావు కన్నుమూత

### టాలీవుడ్‌లో మరో విషాదం

### నివాళులర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు

### బుధవారం అంత్యక్రియలు

**హైదరబాద్,డిసెంబరు 25,ప్రభాతవార్త:** సినిమా ఇండస్ట్రీలో మరో విషాదం నెలకొంది. సీనియర్ నటుడు తమ్మారెడ్డి చలపతిరావు (78) కన్నుమూశారు. ఆదివారంతెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. రెండు ≫2

## బిఎఫ్-7 తీవ్రత భారత్‌లో తక్కువే!

**హైదరాబాద్, డిసెంబరు 25:** చైనాతోపాటు ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ బిఫ్ 7 వేరియంట్ తీవ్రత భారత్‌లో ఉండకపోవచ్చని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులార్ బయోలజీ (సిసిఎంబి) డైరెక్టర్ వినయ్ కె నంది కూరి తెలిపారు. భారత్‌లో ఇప్పటికే 'సామూహిక రోగ నిరోధకత (హెర్డ్ ≫2

## అమృత్ కాల్ మొదలైంది..

### 2022 ఎంతో అద్భుతం

### ప్రపంచంలో ఐదవ ఆర్థిక వ్యవస్థగా భారత్

### కరోనా జాగ్రత్తలు పాటించండి..

### 'మన్‌కి బాత్'లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** చైనా, జపాన్, దక్షిణకొరియా, థాయ్‌లాండ్, అమెరికాసహా పలు దేశాల్లో కరోనా వైరస్ కేసులు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్రమోడీ సూచించారు. క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకలను జరుపుకునేందుకు వెళ్తున్నవారు కరోనా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. మాస్కులు, ధరించడం, చేతులు కడుక్కోవడం, భౌతిక దూరంలాంటి ప్రొటోకాల్స్ పాటించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఈ ఏడాది చివరి మన్‌కీ బాత్‌లో ప్రధాని దేశ ప్రజలనుద్దేశిస్తూ ప్రసంగించారు.

దేశ ప్రజలకు 220 కోట్లకుపైగా వ్యాక్సినేషన్ డోసులు పంపిణీ చేయడం ద్వారా ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సాధించామని ప్రధాని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఐదోస్థానానికి చేరామని ప్రధాని తెలిపారు. ఎగుమతుల విషయంలోనూ 400 బిలియన్ డాలర్ల మేజిక్ ఫిగర్‌ను సాధించామన్నారు. 2022 ఎంతో అద్భుతమైన సంవత్సరమని, 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సావాలతో అమృత్‌కాల్ మొదలైందని, దేశం శీఘ్రగతిన పురోగమిస్తున్నదని, ప్రపంచం ≫2

# వైద్యవిద్యలో సంస్కరణలు

### ● ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజి ● రూ. 2050 కోట్లతో కొత్త వైద్య కళాశాలల నిర్మాణం ● విలేజి క్లినిక్‌లలో 24x 7 ప్రధాన వైద్య సర్వీసులు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్యవిద్యారంగంలో ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టింది. దాదాపు ప్రతి జిల్లాకు (పార్లమెంటరీ నియోజకవర్గం) ఒక్కటి చొప్పున వైద్య కళాశాలలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టింది. ఆధునిక వైద్య ఆరోగ్య సేవలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకునివచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నూతన వైద్యకళాశాలు,నర్సింగ్ కళాశాల నిర్మాణానికి సంబంధించి సిఎం జగన్ అధికారులకు కీలక మార్గదర్శనం చేస్తున్నారు.స్థల సేకరణతో పాటు ఇతర సాంకేతిక అంశాలను పూర్తి చేసుకుని నిర్మాణ దశకు చేరుకున్న మెడికల్ కాలేజీలను వచ్చే వైద్యవిద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్ ఆదేశించారు. ఈ క్రమంలో వైద్య విద్యా బోధనాస్పత్రులను రాష్ట్రం మొత్తమ్మీద ఇప్పుడున్న మెడికల్ కాలేజీలతో కలిపి 27వరకు నిర్మిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో నూతన వైద్యకళాశాలల నిర్మాణానికి రూ.2050 కోట్లుకు పరిపాలనా అనుమతులను ప్రభుత్వం ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ మెడికల్‌ఎడ్యుకేషన్, రీసెర్చ్ కార్పొరేషన్ (ఏపీఎంఈఆర్‌సీ) ఏర్పాటుపై ఆర్డినెన్స్ జారీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తదనుగుణ కార్యచరణను చేపట్టింది. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు, నర్సింగ్ కాలేజీలను బలోపేతం చేసే చర్యలను ఈ కార్పోరేషన్ చేపడుతుంది. కొత్తవైద్యకళాశాలు, ఆస్పత్రులు, నర్సింగ్ కళాశాల నిర్మాణాన్ని ఈ కార్పోరేషన్ చేపడుతుంది. ఈ తాజా కార్యచరణపై నిత్య పర్యవేక్షణ చర్యల్లో భాగంగా సిఎం జగన్ ఆదివారం అధికారులను సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా మెడికల్ కళాశాలలు, ఆస్పత్రుల ఆధునీకరణ పనుల్లో వేగం పెరగాలన్నారు. మనం నిర్దేశించుకున్న కాలవ్యవధిలో అవి పూర్తి కావాల్సి వుందన్నారు.రూ.16000కోట్ల వ్యయం చేసి, "నాడు,నేడు" కార్యక్రమం ద్వారా ≫2

# నేటి నుంచి టీచర్ల ఆందోళన

### వేతనాలు, పెన్షన్లలో జాప్యంపై ఆవేదన

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** వేతనాలు,పెన్షన్ల చెల్లింపులో జాప్యం. సిపిఎ రద్దు హామీ అమలులో విఫలం అంశాలతో పాటు పలు ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఉపాధ్యాయులు ఎపిలో ఈ నెల 26 నుంచి శాంతియుత ఆందోళన చేపట్టానున్నారు.గతంలో ఎన్నడు లేని రీతిలో ఉద్యోగులకు వేతనాలు, పెన్షనులు ఇవ్వడంలో ఆర్థిక కారణాలు చూపి జాప్యం చేయడాన్ని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ (ఏపీటీఎఫ్) తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడిని పెంచాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే ఏపీటీఎఫ్ నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చింది.

ఈ ఆందోళనను శాంతియుతంగా జరపాలని, ఆయా జిల్లా కలెక్టర్లుకు వినతి పత్రాలు ఇవ్వాలని వెల్లడించింది.ఈ ఆందోళన దశలవారిగా ఏపీటీఎఫ్ కొనసాగిస్తోంది. ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలకు ముగింపు చెప్పాలని ఏపీటీఎఫ్ విజ్ఞప్తి చేస్తుంది.ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు కనీసంగా ప్రతి నెల వేతనాలు, పెన్షన్‌లు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతన్నారు. తాము శాంతియుతంగా ఆందోళన చేసే ఆలోచనలో ముందుకు అడుగులు వేస్తున్న తమపై పోలీసులు బెదిరింపు వైఖరిని అవలంభిస్తున్నారని ఏపీటీఎఫ్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన చేస్తామన్నారు.

# అమెరికాను కుదిపేస్తున్న మంచు తుఫాను

### 60శాతం మంది ప్రజలు అతలాకుతలం

**వాషింగ్టన్, డిసెంబరు 25:** అమెరికాను కుదిపేస్తున్న మంచుతుపాను సుమారు 60శాతం జనాభాకు తీరనికష్టాలు తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకూ సుమారు 18 మంది చనిపోయారు. విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. వేలాదిమంది ఇళ్లకు, వ్యాపారసంస్థలు కూడా విద్యుత్‌లేక తీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారు. కెనడాకు సమీపంలోని గ్రేట్‌లేక్స్‌నుంచి రియోగ్రాండీ వరకూ మెక్సికో సరిహద్దు వెంబడి మరింత ఉధృతంగా ఉంది. అమెరికాలోని సుమారు 60శాతం జనాభా ఈ మంచుతుఫాను హెచ్చరికలతో సతమతం అవుతున్నారు. ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్టస్థాయికి పడిపోయాయి. సుమారు 2360 దేశీయ అంతర్జాతీయ విమాన సర్వీసులు ఒక్కరోజే రద్దుచేసారు. మంచుతుపానుకు అక్కడి వాతావరణ శాస్త్రవేత్తలు బాంబ్‌సైక్లోన్‌గా పేరుపెట్టారు. వెనువెంటనే తీవ్రస్థాయి తుపానుగామారుతుందని, పెద్దపెద్ద సరస్సులువెంబడి ఏర్పడుతుందని, రానురాను విపరీతమైన మంచుతోకూడిన గాలులు వీస్తాయని హెచ్చరించింది. 29 గంటలపాటు అమెరికాలోఈ ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. దీనితో కార్లను స్టార్ట్‌చేసి ఫోన్లను ఛార్జింగ్ చేసుకుంటున్నట్లు నివాసితులు పేర్కొంటున్నారు. నార్త్ కరోలినాలో 1.60 లక్షలమంది కష్టమర్లు విద్యుత్ లేకుండానే గడిపారు. ఇదేపరిస్థితి కొనసాగితే ఇక దైనందిన జీవితం కూడా కష్టమేనని పేర్కొంటున్నారు.



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

•Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. ^Gold coin offer is valid on selected variants of Alto 800, S-Presso, WagonR, Celerio and Alto K10 value of coin may vary depending on variant. Gold coin offer is valid on booking and Invoicing done before 31st December 2022. #Up to 100% funding is provided by select financiers only. •^#Terms & Conditions apply. Creative visualization. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Price applicable on the date of invoice shall be applicable. Above offers are valid till 31st December 2022.



వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

## శాంతి, ప్రేమల అంతరార్థం

# తెలిపిన మహనీయుడు

### క్రీస్తును ప్రస్తుతించిన గవర్నర్ హరిచందన్

విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి: శాంతి, సమాధానం,ప్రేమ,కరుణల్లోని అంతర్ధాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీసు అని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదరులకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాజభవన్‌నుంచి క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రత్యేకంగా వేడుకలను చేసారు.క్రిస్మస్ ఉత్స వాల్లో భాగంగా భారీ కేక్‌ను కోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి,కరుణ,సహనం, ప్రేమలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఏసు క్రీస్తు ప్రభువన్నారు.విశ్వమానవళికి ఆయన మంచి శాంతి సందేశం అందించారనా్రరు. ప్రజందరు సంఘటితంగా ఉండాలని ఆకాంక్షించారు.క్రిస్మస్ అంటే యేసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయమన్నారు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ యేసు బోదలను ఆదరించే సందర్భం. ధర్మం, విశ్వాసపూర్తిమైన గమనానికి యేసుక్రీస్తు జీవనం మనందరికి ప్రేరణనిస్తుందన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రపంచంలో శాంతి, సామరస్యం కోసం ప్రార్థిస్తున్నాన్నట్లు తెలిపారు. కరోనా ముప్పు ఇప్పటికి పొంచి వుందన్నారు. సాంఘీక దూరాన్ని పాటించడం, మాస్కు ధరించి పండుగ జరుపుకోవాలని సూచించారు."అందరికి హ్యాపీ మెరి క్రిస్మస్ శుభాకాంక్షలు" గవర్నర్ గౌరవ బిశ్వభూషణ్ హరిచందన్ సందేశంలో చివరిగా పేర్కొన్నారు.జాన్‌వేస్లీ క్రీస్మస్ గీతాన్ని ఆలపించగా బిషప్ రాజారావు సువర్తమానం తెలిపారు.

## అమృత్ కాల్ మొదలైంది..

≫లోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి రోజున ప్రజలతో మాట్లాడటం తనకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. వచ్చే ఏడాది జి 20 సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడంతోపాటు,యోగా, ఆయుర్వేదం, తదితర అంశాలను ప్రధాని ప్రస్తావించారు. వచ్చే ఏడాది జి 20 సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇవ్వడాన్ని ఎంతో గొప్పగా భావిస్తున్నా మన్నారు. సత్యానికి సాక్ష్యం అక్కరలేదన్న నానుడిని ప్రస్తావిస్తూ..ప్రత్యక్షంగా చూసినదానికి ఎలాంటి ఆధారం అవసరంలేదన్నారు. కానీ, ఆధునిక వైద్యశాస్త్రంలో మాత్రం ఆధారాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముంబయిలోని టాటా మెమోరియల్ కేంద్రాన్ని ప్రధాని ప్రశంసించారు. ఆ పరిశోధనా కేంద్రం చేసిన అధ్యయనంలో రొమ్ము క్యాన్సర్ నివారణలో యోగా మంచి ఫలితం ఇచ్చిందని..అయితే, దానికి శాస్త్రీయ ఆధారం లేదని ప్రధాని అన్నారు. ఇటీవల గోవాలో నిర్వహించిన ఆయుర్వేద కాంగ్రెస్‌లో తాను ఎవిడెన్స్ బేస్డ్ రీసెర్చ్ గురించి ప్రస్తావించానని ప్రధాని గుర్తు చేశారు.

# వైద్యవిద్యలో సంస్కరణలు

≫ ఆస్పత్రుల రూపురేఖల్లో మార్పులు తీసుకుని వస్తామని ప్రకటించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలనుంచి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులు జీజీహెచ్‌లను ఆధునీకరిస్తామని తెలిపారు. ఇదే సందర్భంలో ఇప్పటికే అందుబాటులో వున్న ప్రభుత్వ వైద్యకళాశాలల రూపురేఖల్లో మార్పులతో పాటు, ఆధునిక వసతులు అందుబాటులోకి తీసుకుని వస్తామని వెల్లడించారు. నర్సింగ్ కళాశాలను అభివృద్ధి పరుస్తామన్నారు. వైద్యవిద్యను మరింత నాణ్యతగా అందించేందుకు వీలుగా రాష్ట్రంలో మూడు వైద్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలిపారు.మూడు వైద్య విశ్వవిద్యాలయాలు ఉండటం వలన ఆయా ప్రాంతాల్లో వైద్యకళాశాల మానిటరింగ్‌తో పాటు,పలు ఆరోగ్య, వైద్యపరమైన ప్రయోజనాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేసారు.ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్టాండర్డ్స్‌తో 500 రకాలకుపై మందులు అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు వైద్యవిద్య,సేవల అందించేందకు వీలుగా పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక వైద్యకళాశాలను,అనుసంధానంగా బోధనాస్పత్రిని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పటికే ప్రకటించారు. 24గంటలు అందుబాటులో ఉండేవిధంగా విలేజీ క్లినిక్‌లు నిర్మిస్తున్నామని,ఇందుకు రూ.4000 కోట్లకుపైగా అవుతుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. గ్రామ స్థాయిలో మందులు అందించేందుకు థర్మల్ బాక్సులతో కూడిన మోటారు బైకులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఇవి ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోకి అందుబాటులోకి వచ్చాయి. బోదకాలు, పక్షవాతం, ప్రమాదాల కారణంగా వీల్‌చైర్,మంచానికే పరిమితమైన వారికి రూ.5000లు ఆర్థిక సహాయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా అందిస్తున్నారు. కాన్సర్‌కు సంబంధించిన అన్ని రకాల వ్యాధులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది.ఈ క్రమంలోనే లెప్రసీ రోగులకు రూ.3000లు నెలకు వారికి అందిస్తోంది,డాక్టర్ టెలిమెడిసిన్ కార్యక్రమాన్ని ప్రారంభించి,14410 టోల్‌ఫ్రీ నెంబరుకు మిస్డ్‌కాల్ ఇస్తే ఫోన్‌లోనే వైద్యసేవలు, ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తున్నాయి. వీటన్నింటితో పాటుగా ఉద్దానంప్రాంతంలో రూ.50కోట్లుతో కిడ్ని వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేక వైద్యశాలను నిర్మించడంతో పాటుగా,ప్రతి జిల్లా ఆస్పత్రి.ఏరియా,కమ్యూనిటీ హెల్త్ సెంటరుల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పలు పర్యాయాలు స్పష్టం చేసారు. వైద్యఆరోగ్య రంగానికి సంబంధించి భారీగా నిధులు కేటాయించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఇందులో భాగానే అన్ని ప్రాంతాలకు వైద్యవిద్యతో పాటుగా బోధనాస్పత్రుల ద్వారా వైద్యసేవలకు అందిస్తామని చెప్పారు.ఆయా వైద్యకళాశాల నిర్మాణాన్ని ఈ ఏడాదే ప్రారంభించిన నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలోనే నూతనంగా నిర్మించే మెడికల్ కాలెజీల కోసం ప్రభుత్వం రూ.2050కోట్లుకు సంబంధించి పరిపాలనామోదం తెలిపిం విశాఖ జిల్లా గిరిజన ప్రాంతంలోని పాడేరులో మెడికల్ కాలేజీకి ఏర్పాటుకు రూ.500కోట్లు, కడప జిల్లాలోని పులివెందులలోని మెడికల్ కాలేజీకి రూ.500కోట్లు, గుంటూరు జిల్లా పిడుగురాళ్ళలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ.500కోట్లు, కృష్ణా జిల్లా మచిలీపట్టణంలోని మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ.550కోట్లు కోట్లు కేటాయించారు. పాడేరు, పిడుగురాళ్ల, పులివెందుల వైద్యకళాశాలలకు ఒక్కొక్క దానికి ఎంబీబీఎస్ 100 సీట్లు,మచిలీపట్టణం వైద్యకళాశాలకు 150 ఎంబీబీఎస్ సీట్లు కేటాయించారు.అమలాపురం,ఏలూరు,పిడుగురాళ్ళ,మదనపల్లి,ఆదోని,పులివెందుల వైద్యకళాశాలలకు స్థలాల కొనుగోలుకు రూ.104.17కోట్లు కేటాయింపుకు పరిపాలనా అనుమతులు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి చొప్పున వైద్యకళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించారు.

ఇందుకు సంబంధించి మం త్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది.ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో వైద్యకళాశాల ఉండటం. బోధనాస్పత్రులు అందు బాటులోకి రావడం వలన ప్రజలకు కీలకమైన వైద్యసేవలు అందుతాయనే అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి జగన్ వ్యక్తం చేసారు.ప్రతి వైద్యకళాశాలకు అనుసంధానంగా బోధానప్పత్రులకు అనుబంధంగా ఆధునీక సాంకేతిక ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఆయన వెల్లడించారు.దీనివలన క్యాన్సర్ వంటి జబ్బులు వచ్చినప్పుడు ఇచ్చే కీమోథేరపీ,రేడియేషన్ తదితర సదుపాయాలతో పాటు పలు ఆధునీక పరీక్షా విధానాలు అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా తెలిపారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఆ వైద్యసదుపాయం అందుబాటులో లేక రోగికి ఇబ్బంది అయ్యిందనే పరిస్థితి ఉండకూడదనేదే ప్రభుత్వ ఆలోచనా విధానంగా సిఎం జగన్ స్పష్టం చేసారు.వైద్యకళాశాలలతో పాటు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో అత్యాంత ఆధునీక విధానాలతో బీఎస్సీ నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తామని సిఎం జగన్ ఇప్పటికే వెల్లడించారు.సీహెచ్‌సీల్లోను,ఏరియా ఆస్పత్రుల్లో డయాలసిస్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తుందన్నారు.



ఆదివారం పులివెందులలో క్రిస్మస్ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేకు కోస్తున్న సిఎం జగన్

## క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు 25, ప్రభాతవార్త :** పులివెందులలోని సిఎస్‌ఐ చర్చిలో ఆదివారం నిర్వహించిన క్రిస్‌మస్ ప్రార్థనల్లో రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. చర్చికి విచ్చేసిన సిఎం జగన్‌కు ఉపాధ్యాయులు జిఐసి ఖేల్‌కర్, త్యాగరాజు, తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సీఎం జగన్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనా కూటముల్లో పాల్గొన్నారు. కేకు కత్తిరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులకు ఆయన కేకు తినిపించారు. క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీలు సమర్పించారు. చిన్నారులను సిఎం జగన్ ఆప్యాయంగా పలకరించారు.

## శాంతి సమాధానం కలిగి ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా శాంతిసమాధానం కలిగి ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు.కిస్మస్ పర్వదినం సందర్భగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలన్నారు. క్రీస్తుబోధనలు ఎప్పటికి మనుషులందరిని సన్మార్గంలో నడిపిస్తాయి అని సిఎం జగన్ పేర్కొన్నారు. ప్రజంతా ఐక్యంగా ఉండటం ఎంతో మంచిదన్నారు.సహోదరులంతా ఐక్యంగా ఉండటం ఎంతో సుందరమన్నారు. రాష్ట్ర ప్రజలందరికి మంచి జరిగేలా ఎల్లప్పుడు దేవుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

## భారత్‌లో తక్కువే!

≫ ఇమ్యూనిటీ) వచ్చేసిందని ఆయన పేర్కొన్నారు. 'మనం ఇప్పటికే అతిపెద్ద డెల్టా వేవ్‌ను చూశాం. వ్యాక్సిన్లు కూడా తీసుకున్నాం. ఆ తర్వాత ఒమిక్రాన్ వచ్చింది. వెంటనే బూస్టర్ డోసులు తీసుకున్నాం. అందువల్ల అక్కడి పరిస్థితి ఇక్కడ తలెత్తకపోవచ్చు' అని నందికూరి వివరించారు. అయితే, కొవిడ్ వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

### వారం - వర్జ్యం

**26-12-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
తదియ ఉ.09-19; శ్రవణం రా.09-53
వర్జ్యం రా.01-37 ల 03-06
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:25/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 723241
2nd Prize Rs.7000/- 85736
3rd Prize Rs.3500/-
37774 37814 38203 44648 53562
61997 69780 84561 88125 93646
4th Prize Rs.200/-
0555 3467 3924 4128 4210 5110 5633
5674 9144 9746
5th Prize Rs.100/-
1400 1647 1976 3606 3866 5062 7153
7185 7761 8224
6th Prize Rs.50/-
0050 1579 3665 5262 6449 7703 9138
0062 1616 4053 5268 6629 7715 9272
0628 1632 4159 5288 6635 8090 9298
0651 1645 4239 5321 6666 8192 9326
0665 1830 4298 5374 6684 8223 9470
0705 2071 4448 5410 6959 8256 9520
0732 2146 4485 5471 7251 8272 9665
0888 2449 4520 5551 7255 8341 9690
1077 2499 4576 5675 7271 8407 9893
1148 2655 4830 5917 7313 8524 9950
1235 2659 4895 5925 7397 8604
1435 3131 4924 6200 7421 8665
1457 3465 5074 6271 7613 8765
1458 3587 5079 6365 7668 8843
1489 3604 5217 6440 7678 9030

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 292765
2nd Prize Rs.7000/- 85936
3rd Prize Rs.3500/-
09580 15592 17195 31851 45654
63311 68286 69655 70579 78405
4th Prize Rs.200/-
0687 0963 1728 4786 6121 6473 7199
8841 8859 9822
5th Prize Rs.100/-
0400 0502 1058 3876 5184 6116 7251
7306 8690 9988
6th Prize Rs.50/-
0011 0937 2521 4176 6393 7799 9190
0043 1044 2630 4285 6432 7825 9301
0169 1142 2866 4397 6567 8248 9309
0262 1179 2972 4527 6645 8407 9589
0267 1248 3011 4657 6676 8419 9622
0353 1260 3027 4666 6798 8433 9649
0433 1311 3038 4890 6916 8447 9746
0524 1549 3064 5074 6982 8512 9767
0541 1676 3404 5173 7123 8561 9811
0674 1707 3423 5634 7161 8632 9920
0719 1777 3499 5867 7228 8919
0742 2082 3597 5930 7275 8921
0782 2092 3981 6114 7288 9072
0852 2158 4066 6175 7292 9153
0933 2298 4093 6352 7361 9187

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:25/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 837872
2nd Prize Rs.7000/- 15292
3rd Prize Rs.3500/-
01407 20426 28101 36786 43654
53161 57884 66365 76855 85077
4th Prize Rs.200/-
0721 1802 4605 4760 6527 6553 7711
8284 8537 8743
5th Prize Rs.100/-
0057 1084 1689 1827 2097 2696 2834
4564 5245 6470
6th Prize Rs.50/-
0037 1316 2844 4921 6467 7695 9006
0135 1357 2960 4937 6567 7813 9030
0345 1422 3182 4991 6700 7975 9356
0389 1518 3233 5047 6871 8024 9419
0481 1580 3270 5098 7091 8059 9451
0766 1885 3315 5504 7114 8119 9655
0782 2000 3523 5615 7282 8278 9762
0804 2015 3811 5696 7292 8316 9846
0826 2020 3972 5805 7330 8398 9905
0907 2029 4117 5809 7443 8578 9969
0949 2192 4320 5857 7503 8581
0967 2321 4407 5897 7531 8700
1010 2649 4582 6112 7545 8714
1155 2665 4818 6352 7560 8870
1176 2765 4861 6385 7687 8919

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 489753
2nd Prize Rs.7000/- 37786
3rd Prize Rs.3500/-
01805 07786 10516 13681 15750
36887 45187 49874 60863 76088
4th Prize Rs.200/-
0526 0942 1058 1784 2243 2768 3107
4982 6680 9812
5th Prize Rs.100/-
0209 0819 1568 2824 3331 4132 4726
8768 9224 9311
6th Prize Rs.50/-
0024 1478 2649 4456 6067 7697 9378
0244 1572 2776 4459 6081 7764 9389
0286 1811 2933 4516 6152 7838 9450
0345 1853 2980 4582 6319 7937 9595
0390 1944 3162 4672 6384 7963 9675
0488 2041 3285 4783 6476 8186 9833
0562 2260 3418 5044 6715 8382 9904
0590 2425 3534 5142 6749 8578 9921
0767 2436 3598 5245 6824 8722 9928
0930 2442 3837 5326 6828 8806 9933
0974 2458 4008 5578 6893 8816
1014 2511 4181 5629 7152 8995
1095 2595 4187 5697 7154 9046
1193 2604 4404 5860 7332 9145
1471 2630 4419 6049 7649 9266

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:25/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 717246
2nd Prize Rs.7000/- 45306
3rd Prize Rs.3500/-
02913 10923 21049 23997 32534
43711 50869 62738 77696 79284
4th Prize Rs.200/-
0443 0776 2399 3306 4445 5423 7313
7995 8861 9580
5th Prize Rs.100/-
1334 2470 3387 3600 4977 6412 7366
7999 9425 9918
6th Prize Rs.50/-
0114 2143 4294 4990 6476 8030 9387
0233 2249 4307 5001 6488 8035 9587
0323 2467 4336 5067 6594 8237 9680
0544 2511 4345 5409 6687 8343 9696
0550 2567 4362 5422 6870 8377 9786
0554 2629 4439 5623 6889 8575 9838
0572 2646 4476 5789 6896 8722 9844
1422 2916 4503 5881 7154 8736 9910
1509 2928 4561 5928 7179 8779 9944
1554 3128 4640 5969 7409 8864 9978
1622 3223 4644 5980 7531 9017
1876 3678 4678 6064 7677 9038
1895 3729 4697 6068 7710 9057
1899 4116 4805 6235 7721 9253
2091 4132 4966 6338 7752 9297

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 457398
2nd Prize Rs.7000/- 98464
3rd Prize Rs.3500/-
03179 04159 09984 41624 46360
64222 78191 81142 92749 99794
4th Prize Rs.200/-
0495 2966 3067 3288 4624 6443 6475
6540 7192 8003
5th Prize Rs.100/-
0179 1401 1652 3871 4082 4450 5088
5672 6629 7614
6th Prize Rs.50/-
0030 0940 2382 3709 6026 7618 9272
0089 0969 2428 3866 6181 7883 9296
0112 1017 2630 3881 6219 8044 9336
0175 1058 2674 3897 6289 8109 9513
0386 1268 2725 4341 6352 8197 9619
0400 1286 2751 4368 6569 8205 9626
0470 1341 3115 4477 6590 8229 9656
0481 1426 3168 4523 6808 8257 9693
0486 1493 3273 4750 6832 8278 9931
0534 1554 3338 4998 7006 8412 9951
0550 1560 3340 5282 7013 8948
0632 1658 3459 5481 7067 9145
0782 1898 3524 5522 7092 9177
0886 2165 3626 5632 7113 9195
0913 2342 3647 5976 7258 9222

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:25/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 719605
2nd Prize Rs.7000/- 38367
3rd Prize Rs.3500/-
02398 12153 22068 45673 54615
64890 74359 83461 86938 98607
4th Prize Rs.200/-
3523 3535 4216 4330 5965 6218 6560
7098 7296 8006
5th Prize Rs.100/-
0662 1426 1822 2250 6348 6755 7377
8295 9262 9461
6th Prize Rs.50/-
0043 1504 3082 4080 5405 7316 8983
0133 1513 3161 4181 5511 7441 9093
0262 1641 3288 4225 5832 7474 9130
0283 1648 3347 4299 6093 7576 9167
0319 1909 3359 4373 6196 7611 9356
0399 2050 3361 4432 6197 7634 9483
0432 2287 3382 4511 6456 7678 9619
0440 2372 3473 4598 6665 8154 9729
0520 2414 3634 4855 6668 8306 9936
0993 2637 3709 4902 6968 8337 9984
1034 2727 3788 5046 6997 8571
1036 2837 3866 5234 7001 8573
1063 2872 3905 5240 7051 8578
1400 2928 3994 5252 7141 8768
1475 2967 4043 5278 7290 8897

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 925212
2nd Prize Rs.7000/- 27478
3rd Prize Rs.3500/-
13398 18231 25223 25535 33347
53344 56728 76126 77538 84560
4th Prize Rs.200/-
0734 2069 2764 3136 4456 4735 7240
7555 8397 9163
5th Prize Rs.100/-
0910 0937 1481 2600 3974 4468 5198
5329 5656 7517
6th Prize Rs.50/-
0088 1731 2985 4590 6021 8092 9220
0245 1754 3170 4700 6034 8161 9307
0260 1767 3206 4719 6042 8251 9338
0408 1839 3305 4762 6086 8257 9514
0415 2161 3307 5191 6099 8411 9569
0488 2252 3316 5420 6495 8510 9708
0493 2481 3483 5477 6574 8630 9798
0962 2541 3489 5523 6718 8671 9810
0971 2544 3499 5537 6828 8745 9848
0983 2686 3555 5555 7495 8775 9883
1140 2712 3648 5702 7505 8785
1376 2837 3909 5824 7550 8826
1591 2927 4048 5935 7906 8856
1609 2949 4212 5947 7969 9024
1621 2968 4213 5956 8066 9130

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:25/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 826317
2nd Prize Rs.7000/- 55223
3rd Prize Rs.3500/-
19751 24161 26671 52007 52865
59544 62008 76054 80334 91408
4th Prize Rs.200/-
0505 1037 1097 3144 4803 6112 6821
7794 8480 9269
5th Prize Rs.100/-
0733 1267 1527 2661 3086 3562 3846
6013 7677 9357
6th Prize Rs.50/-
0011 1610 3299 4995 6021 7370 8886
0222 1809 3359 5157 6067 7478 8940
0366 1924 3379 5189 6073 7657 8969
0419 1947 3399 5258 6164 7747 9359
0605 1982 3626 5259 6202 8106 9484
0840 2153 3652 5278 6365 8119 9542
0872 2186 3735 5295 6435 8120 9706
0910 2501 4421 5431 6436 8478 9911
0950 2844 4422 5432 6675 8531 9936
0964 2903 4437 5467 6772 8679 9952
1164 2932 4443 5503 6858 8711
1323 3050 4704 5577 6880 8732
1382 3095 4789 5629 7033 8771
1383 3214 4930 5680 7117 8793
1411 3278 4937 5713 7197 8812

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 137141
2nd Prize Rs.7000/- 47349
3rd Prize Rs.3500/-
05266 06737 20214 30440 31156
34383 45206 64700 72644 74539
4th Prize Rs.200/-
0897 2076 2147 2729 5017 5897 6506
6525 6706 7066
5th Prize Rs.100/-
0840 2523 3335 5008 5262 6975 8258
8474 9077 9622
6th Prize Rs.50/-
0166 1769 3593 4596 6108 6978 8990
0231 1887 3640 4641 6109 7056 9050
0270 1975 3655 4689 6117 7058 9134
0470 2046 3834 4704 6165 7100 9270
0559 2257 3899 4923 6259 7228 9288
0650 2388 3987 5048 6340 7385 9334
0795 2512 4030 5186 6542 7403 9349
1037 2623 4042 5535 6584 7474 9402
1141 2641 4173 5657 6629 8111 9733
1250 2932 4202 5700 6691 8467 9938
1454 2985 4275 5701 6701 8513
1512 3203 4348 5809 6719 8574
1581 3325 4362 5911 6784 8906
1588 3351 4414 5927 6806 8930
1599 3582 4440 6059 6896 8965

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:25/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 237950
2nd Prize Rs.7000/- 59800
3rd Prize Rs.3500/-
15720 26553 37598 48421 59117
61341 72277 72741 83800 94133
4th Prize Rs.200/-
0007 1374 2080 3174 4452 5056 6773
6946 7621 7751
5th Prize Rs.100/-
1470 1677 1759 2425 3251 5793 7927
9152 9411 9599
6th Prize Rs.50/-
0038 1303 2602 4771 6718 7756 8876
0053 1354 2683 4797 6729 7782 8908
0227 1398 2780 4831 6730 7834 9051
0398 1402 3358 4907 6738 7971 9154
0440 1417 3444 5188 6886 7973 9211
0661 1563 3471 5325 6917 8058 9341
0686 1729 3730 5335 7107 8121 9472
0783 1747 3733 5397 7162 8139 9595
0955 2008 3792 5481 7219 8216 9695
1069 2319 4014 6093 7271 8263 9713
1132 2322 4033 6281 7362 8398
1140 2417 4093 6317 7478 8655
1168 2497 4215 6512 7557 8670
1178 2520 4623 6525 7571 8725
1212 2570 4642 6533 7599 8748

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 469766
2nd Prize Rs.7000/- 93807
3rd Prize Rs.3500/-
14628 25775 36316 47511 47817
58285 69590 71243 82898 93359
4th Prize Rs.200/-
1237 2087 2554 3221 3401 3565 5104
5696 6255 9110
5th Prize Rs.100/-
0818 1672 2575 3958 6156 6717 7226
7279 8953 9407
6th Prize Rs.50/-
0195 1683 3449 5067 6393 7447 9113
0205 1847 3503 5092 6454 7452 9226
0486 1870 3534 5273 6465 7521 9270
0615 1901 3573 5303 6480 7635 9304
0622 2277 3605 5377 6602 7727 9354
0758 2373 3705 5701 6627 7974 9523
0887 2411 3772 5820 6733 7975 9598
1013 2507 3786 5966 6768 7980 9603
1058 2580 3990 5970 6820 8030 9673
1088 2630 4278 5989 7082 8239 9726
1181 2670 4442 6071 7260 8245
1360 2700 4507 6079 7267 8539
1504 2853 4646 6192 7361 8656
1588 3052 4672 6252 7381 8863
1625 3228 5062 6285 7444 8936

## రైల్వే బోర్డుచైర్మన్‌గా అనిల్‌కుమార్ లహోటి

### కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం



**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 25 ప్రభాతవార్త :** భారతీయ రైల్వే బోర్డుచైర్మన్, సిఇఓగా అనిల్ కుమార్ లహోటినియామకాన్ని, కేంద్ర కెబినెట్ నియామకాల కమిటీ ఆమోదముద్ర వేసింది. దీంతో రానున్న 1 జనవరి 2023 నుంచి ఆయన రైల్వే బోర్డు, సిఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత రైల్వే బోర్డు చైర్మన్ త్రిపాఠి ఈ నెలాఖరులో పదవి విరమణ గావించనున్నారు. దీంతో ఆయన స్థానంలో 1984వ బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే ఇంజినీరింగ్ సర్వీసు క్యాడర్‌కు చెందిన, ప్రస్తుతం రైల్వే బోర్డు తాజాగా ప్రవేశపెట్టిన ఐఆర్‌ఎంఎస్ సభ్యుడిగా విధులు నిర్వర్తిస్తున్న రైల్వే బోర్డు సివిల్ ఇంజినీరింగ్ విభాగం మౌలిక సదుపాయాల కల్పన రైల్వే బోర్డు సభ్యుడిగా పనిచేస్తున్న అనిల్‌కుమార్ లహోటిని, కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ, రైల్వే బోర్డులో అత్యున్నత పరిపాలన అధికార పదవి అయిన రైల్వే బోర్డు చైర్మన్/సిఇఓగా నియమించింది. అనిల్‌కుమార్ లహోటి ఈ ఏడాది జనవరి 01 నుంచి ఆగస్టు వరకు తన పదవిలో కొనసాగుతారు.

# చలపతి రావు కన్నుమూత

≫ రోజుల క్రితమే సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ మృతి చెందగా ..ఇప్పుడు చలపతి రావు ఆకస్మిక మరణంతో టాలీవుడ్ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. కొంత కాలంగా చలపతిరావు అనారోగ్యంతో బాధపడుతూ నటనకు దూరంగా ఉంటున్నారు. కాగా చలపతి రావు మృతి చెందిన విషయం తెలియగానే పలువురు సినీరాజకీయ ప్రముఖులు ఆయన ఇంటికి చేరకుని భౌతిక కాయానికి నివాళ్లు అర్పించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఎంపి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, జీవితా రాజశేఖర్, నరేష్, నిర్మాత సురేష్‌బాబు, అశోక్, నటి అన్నపూర్ణతో పాటు పలువురునివాళులర్పించారు. కాగా చలపతిరావుకు ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. కుమారుడు రవిబాబు దర్శకుడు, నటుడు, నిర్మాతగా ఉన్నారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన కుమారుడు రవిబాబు ఇంట్లో చలపతిరావు ఉంటున్నారు. తనతండ్రి చలపతిరావు గుండెపోటుతో మరణించినట్లు ఆయన కుమారుడు రవిబాబు తెలిపారు.

**సీనియర్ ఎన్టీఆర్‌తో ప్రత్యేక అనుబంధం ..**

1944మే 8న కృష్ణాజిల్లా పామర్రు మండలం బల్లిపర్రులో జన్మించిన చలపతిరావు ..ఎన్టీఆర్ ప్రోత్సాహంతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. నటుడు నిర్మాతగా గుర్తింపు పొందారు. 1500 చిత్రాల్లో ఆయన నటించారు. సీనియర్ ఎన్టీఆర్‌తో చలపతిరావుకు ప్రత్యేక అనుబంధంఉంది. యమగోల, యుగపురుషుడు, డ్రైవర్ రాముడు, అక్బర్ సలీమ్ అనార్కలి, భలే కృష్ణుడు, సరదారాముడు, జస్టిస్ చౌదరి, బొబ్బిలి పులి, చట్టంతో పోరాటం, దొంగరాముడు, అల్లరిఅల్లుడు, అల్లరి, నిన్నే పెళ్లాడుతా, నువ్వేకావాలి, సింహాద్రి, బన్నీ, బొమ్మరిల్లు, అరుంధతి, సింహా, దమ్ము, లెజెండ్ ..ఇలా ఎన్నో వందల చిత్రాల్లో చలపతిరావు కీలకపాత్రలు పోషించారు. గతేడాది విడుదలైన బంగార్రాజు తర్వాత చలపతిరావు వెండితెరపై కనిపించలేదు.

**బుధవారం మహాప్రస్థానంలో అంత్యక్రియలు ..**

చలపతిరావు కుమార్తె అమెరికా నుంచి వచ్చిన తర్వాత బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అభిమానుల సందర్శనార్థం ఆదివారం మధ్యాహ్నం వరకు రవిబాబు ఇంట్లేనే ఉంచారు. మధ్యాహ్నం 3గంటల తర్వాత మహాప్రస్థానానికి తీసుకెళ్లి అక్కడి ఫ్రిజర్‌లో ఉంచారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# కల్యాణ రాజ్య ప్రగతిపక్ష

### గాలి జనార్ధన్ రెడ్డి కొత్తపార్టీ

**బళ్లారి, డిసెంబరు 25:** కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామాలు శరవేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రముఖ మైనింగ్ వ్యాపారి, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. "కల్యాణరాజ్యప్రగతిపక్షపార్టీ' పేరుతో కొత్తపార్టీని పెడుతున్నట్లు ఆదివారం బెంగళూరులోని తన నివాసంలో వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలనుంచే తమ పార్టీ పోటీకి దిగుతుందన్నారు. కొత్తపార్టీద్వారా తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడుతున్నట్లు ప్రకటించారు. ఆయన గంగావతి నియోజకవర్గంనుంచి కూడాపోటీచేస్తానని స్పష్టత ఇచ్చారు. గంగావతిలో తాను ఇళ్లుకూడా కట్టుకున్నట్లు చెప్పారు. అక్కడే తనకు ఓటుహక్కు ఉందని, కర్ణాటక రాష్ట్ర సంక్షేమమే తన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లేలా పార్టీని నిర్మిస్తానని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకు ఉవెళ్లాలనినిర్ణయించుకున్నట్లు చెప్పారు.పోటీచేసే నియోజకవర్గాలు, పార్టీ మేనిఫెస్టోను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. తమ పార్టీ కర్ణాటక ప్రజల హృదయాలను గెలుస్తుందని ధీమాగా చెప్పారు. గాలి జనార్ధన్‌రెడ్డి బిజెపికి రాజీనామాచేసి కొత్త పార్టీపెట్టడంపై రకరకాల వాదనలున్నాయి.

### వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా పడతాయి. వాహన యోగం.

**వృషభం:** ధార్మిక చింతన బలపడుతుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**కర్కాటకం:** ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**కన్య:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభదాయకం.

**తుల:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృశ్చికం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేస్తారు.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** సంయమనంతో వ్యవహరిస్తారు. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.17 కోట్లు
మరణాలు-66.85 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 226
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 13
మృతులు -0

## పదిరోజుల వైకుంఠద్వార దర్శనానికి

# కొవిడ్ నెగిటివ్, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి !



## రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనభాగ్యం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచవ్యాప్తంగా మళ్ళీ కోవిడ్ 19 నాల్గవ దశ వ్యాప్తి తీవ్రమవుతున్న హెచ్చరికలతో ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 2023 జనవరి 2వతేదీ నుంచి 11వరకు పదిరోజులపాటు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు వేయించుకున్న సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. అంతేగాక వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ లేని భక్తులు దర్శనానికి వచ్చే 48గంటల ముందు కోవిడ్ నెగిటివ్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచిస్తున్నారు. జనవరి 1వతేదీ నూతన ఆంగ్ల సంవత్సరం, 2వతేదీ వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు విచ్చేయనున్న వేలాదిమంది భక్తులు, వివిఐపిలు, విఐపి భక్తులు ఈ నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేసింది. తప్పనిసరిగా మాస్క్‌కూడా ధరించాలని చెబుతున్నారు. ఇప్పటికే పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆన్‌లైన్‌లో 2వేల శ్రీవాణి బ్రేక్ దర్శనాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 20వేలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న సామాన్యభక్తులు ఈ టిక్కెట్లు అందుకున్నారు. జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి రోజు తిరుమలలో ఉదయం స్వర్ణరథం, 3వతేదీ ద్వాదశిరోజు ఉదయం పుష్కరిణిలో చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. ఈ రెండు ప్రత్యేక ఉత్సవాలకు భక్తులను పరిమితంగానే అనుమతించి, భౌతిక దూరం పాటించేలా చూడనున్నారు. 2023 జనవరి 1వతేదీ నుంచి 11వరకు వైకుంఠద్వార దర్శనాలకు విచ్చేయనున్న శ్రీవారి భక్తులు మాస్క్‌తప్పని సరిగా ధరించాలని టిటిడి సూచించింది.

**పదిరోజులు కీలకం!:**

కలియుగవైకుంఠం ఏడుకొండల్లో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల తరువాత అత్యంత ప్రాధాన్యత ఉన్న, మోక్షమార్గం తెరిచే వైకుంఠద్వార దర్శనాలకు మరింత ప్రత్యేకత. ఈ కారణంగా జనవరి 1వ తేదీకే తిరుమలకొండకు సామాన్యభక్తులు లక్ష మందికిపైగా చేరుకుంటారు. పెద్దసంఖ్యలో భక్తులు కొండకు వచ్చినా టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతిస్తారు. మిగిలిన భక్తులు తిరుమలకువచ్చినా వైకుంఠ ద్వార దర్శనం కల్పించలేమని టిటిడి ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో అత్యంత పవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టిటిడి సిద్ధమవుతోంది. రానున్న జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా వైకుంఠ ద్వారాలు తెరవనున్నారు. వైకుంఠ ద్వారాలు తెరచి జనవరి 2వతేదీ నుంచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించనున్నారు. ఆఫ్‌లైన్‌లో సమయనిర్ధేశిత సర్వదర్శనం రోజుకు 50వేలు టిక్కెట్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 20వేలు, శ్రీవాణి విఐపి బ్రేక్ 2వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల మంది వరకు వైకుంఠ ద్వారదర్శం చేయించనున్నారు. ఆ పదిరోజులు అందరి భక్తులకు మహాలఘుదర్శనం లోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు టిటిడి ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు వేయించుకున్న సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి ప్రచారం.



శ్రీకాళహస్తి ఆలయంలో కాలసర్పదోష పూజలు జరుపుకుంటున్న కేంద్ర మంత్రి ఆర్‌కె.సింగ్

## శ్రీకాళహస్తిలో కేంద్ర మంత్రి కాలసర్పదోష పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 25 ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్‌శాఖ సహాయ మంత్రి ఆర్‌కె సింగ్ ఆదివారం కుటుంబసభ్యులతో స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారథ్యంలో స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరుపుకున్నారు. వారికి ప్రత్యేక పూజల టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం ఎదురుగా వేదపండితులు రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

**ఇంత మంచి ఆలయం చూడలేదు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి, కాలసర్పదోష నివారణ పూజలు, మహాన్యాపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించుకొనుటకు వచ్చిన మంత్రి కుటుంబ సభ్యులు ఆలయంలోని రాతి కట్టడం, శిల్ప కళకు సంబంధించి పరిశీలిలించి అవాక్కయ్యారు. ఇంత చక్కటి ఆలయం తాను ఎక్కడా చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఇంతటి శిల్ప కళ ఉన్న ఆలయానికి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇక ఇక్కడి ఆలయాన్ని నిర్వహిస్తున్న అధికారులు ఎంతోచొరవ చూపుతున్నారని ప్రశంసించారు. మంత్రి సింగ్‌కు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయ చరిత్రను ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి, అలాగే ఆలయంలో తాను స్వతహాగా ఏర్పాటు చేసిన అంశాలను వివరించారు. అంతేకాక ఇక్కడి ఆలయానికి రోజూ వస్తున్న భక్తుల సంఖ్యను వివరించారు. ఇక్కడ మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి మంత్రికి వివరించారు.

**ప్రత్యేకాశీర్వచనాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన కేంద్ర విద్యుత్ సహాయ మంత్రి సింగ్‌కు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దారుశిల్పాన్ని బహూకరించారు. ఏర్పాట్లను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, శ్రీనివాసులు రాజు, సురేష్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.



## హడలెత్తించి.. చిక్కిన చిరుత

**తిరుపతి,డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర శివార్లలోని ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయం పరిసరాల్లో పదిరోజులుగా చిరుతపులి సంచారంతో స్థానికులు, వెటర్నరీ విశ్వవిద్యాలయం విద్యార్థులు హడలిపోయారు. చిరుత విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని పచ్చని చెట్లమధ్య, సమీపంలోని కొండపరిసరాల్లో నక్కి ఉండటం, ఉదయం, సాయంత్రం వేళల్లో జనావాసాల్లోకి వస్తుండటం కనిపిస్తోంది. చిరుతపులి సంచారంతో పదిరోజులుగా సాయంత్రం వేళ బయటకు రావాలంటే హడలిపోతున్నారు. దీనిపై అందిన సమాచారంతో అటవీశాఖ అధికారులు సిసి కెమెరాల పుటేజీని గమనించి, చిరుత సంచరించే సమయం, ఎటువైపు నుంచి వస్తుందనేది స్పష్టంగా పరిశీలించారు. శనివారం రాత్రి నుంచి రెండు ప్రాంతాల్లో బోనులు ఏర్పాటుచేసి, చిరుత కోసం వలపన్నారు. ఆదివారం ఉదయం రెండు సార్లు చిరుత సంచరించినా బోనుల ఏర్పాటువైపు రాలేదు. మధ్యాహ్నం బోనువైపు రావడంతో ఒక బోనులో చిక్కింది. పట్టుబడిన చిరుతను అటవీ అధికారులు మళ్లీ శేషాచలం అడవుల్లోనే వదలిపెట్టారు.

## కాకినాడ నుంచి వారణాసికి రైలు సౌకర్యం కల్పించాలి..

### కేంద్రమంత్రిని కోరిన కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్



కేంద్రమంత్రితో ఎంపి వంగా గీతా విశ్వనాథ్

**పిఠాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త :** కాకినాడ నుండి ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసి (కాశి)కి రైల్వే సౌకర్యం కల్పించాలని కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వనీ వైష్ణవ్ ని కాకినాడ యంపి వంగా గీతా విశ్వనాథ్ కోరారు. ఆదివారం ఢిల్లీలో కేంద్రమంత్రిని యంపి గీత కలిసి కాకినాడ పార్లమెంటుకు సంబంధించిన రైల్లే విషయాలపై చర్చించారు. కాకినాడ తదితర ప్రాంతాల నుండి వారణాసికి వేళ్లేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా నేపథ్యంలో భక్తుల సౌకార్థ్యం కాకినాడ నుండి వారణాసి వెళ్లేందుకు నూతన రైలును ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తుని, పిఠాపురం, సోమర్లకోట, అన్నవరం రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులు, వ్యాపారులు, భక్తుల సౌకర్యార్థం ముఖ్యమైన రైళ్లను నిలుపదల చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ప్రధానంగా ప్రయాణికుల రద్దీని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ ,స్లీపర్ బోగీల సంఖ్య పెంచాలన్నారు. కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ కలపడంతో పాటు 3వ లైన్ వేసే సమయంలో కాకినాడ మెయిన్ లైన్‌విషయం కూడా పరిశీలించాలని కేంద్రమంత్రిని యంపి గీతా కోరారు.



ప్రభుత్వ ఖాజీగా అబ్దుల్ అజీమ్‌కు నియామక పత్రాన్ని అందదిస్తున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

## ప్రభుత్వ ఖాజీగా మౌలానా షేక్ అబ్దుల్ అజీమ్ నియామకం

**జగ్గయ్యపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మైనార్టీనాయకుడు మౌలానా షేక్ అబ్దుల్ అజీమ్‌ను జగ్గయ్యపేట నియోజకవర్గ ఖాజీగా నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్వర్వులను ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆదివారం అజీమ్‌కు అందజేశారు. పట్టణ మైనార్టీ నాయకునిగా పేరు పొందిన షేక్ అబ్దుల్ రజాక్ కుమారుడైన అజీమ్‌ను నియమించటంపట్ల ముస్లిం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వ విప్ ఉదయభానును మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ రజాక్, జామియా మసీదు ప్రెసిడెంట్ జలీల్, నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, అక్బర్ ఖాన్, మోహిద్దీన్, హబీబ్, మౌలానా అనిస్, మౌలానా, అబ్దుల్ వాహిద్‌తదితరులు పాల్గొన్నారు.

## రాహుకేతుదోష పూజల్లో మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే



శివయ్య సన్నిధిలో పూజలు జరుపుకుంటున్న మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే

**శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతు దోష నివారణ పూజలకు భక్తుల నుంచే కాకుండా విఐపిల నుంచికూడా స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే కుటుంబసమేతంగా విచ్చేసారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి స్వాగతంపలికారు. కాగాదక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ సారథ్యంలో వేద పండితులతో ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. కుంబ్లే కుటుంబ సభ్యులు ఇక్కడి ఆలయంలో నిర్వహించే కాలసర్ప దోష నివారణ పూజలను జరిపించుకోవాలని కోరారు. వెంటనే శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి వారికి విఐపి టిక్కెట్టు రూ.5వేలు టిక్కెట్టు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని వద్ద రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసారు. శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రత్యేంగా దారుశిల్పాన్ని అందించారు. ఆలయం తరఫున ఇఓ వికె సాగర్ బాబు స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు.



## తిరుమలలో జడివాన

**తిరుమల, డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాతో బాటు తిరుమలలో జడివాన కురుస్తోంది. ఆదివారం ఉదయం నుంచి కొండపై మోస్తరుగా వర్షం కురిసింది, మధ్యాహ్నం నుంచి అప్పుడప్పుడు బలమైన వాన కురుస్తుండటంతో తిరుమలలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయంలోపలకు వెళ్లేందుకు, దర్శనానంతరం వెలుపలకురావడానికి భక్తులు తడుస్తూనే వస్తున్నారు. చలివాతావరణం బాగా పెరిగింది.

## భక్తిసాగరంలో ముంచెత్తిన బాలకాండ అఖండపారాయణం

**తిరుమల, డిసెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఏడుకొండల వెంకన్నను ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం చేపట్టిన బాలకాండ పారాయణం భక్తుల్లో భక్తిభావం పెంపొందించింది. ఉదయం 8.30 గంటల నుంచి 10.30గంటల వరకు బాలకాండలోని 66వ సర్గ నుంచి 70వ సర్గ వరకు ఉన్న మొత్తం 134 శ్లోకాలను వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. యోగవాసిష్టం-ధన్వంతరి మహామంత్రం25 శ్లోకాలు పారాయణం చేశారు.

మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్ఛరణ అని, దీంతో సమస్తరోగాలను నయం చేయవచ్చని పండితులు తెలిపారు. కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖ సంతోషాలతో ఉన్నట్లు పురాణాల ద్వారా నిరూపితమైందన్నారు.

# మనస్తాపంతో అక్కా, తమ్ముడు ఆత్మహత్య

## ఆర్థిక ఇబ్బందులు ఇద్దరి ప్రాణాలు తీసాయి

## క్రిస్మస్ రోజున ప్రత్తిపాడులో దారుణం

**కాకినాడ బ్యూరో, డిసెంబరు 25 ,ప్రభాతవార్త :** సాధారణగా జీవనం సాగిస్తున్న ఆ కుటుంబలో ఒక్కసారిగా విషాద చాయలు అలుముకున్నాయి. మనస్తాపానికి గురైన అక్కా..తమ్ముడు రెప్పపాటులో తీసుకున్న నిర్ణయానికి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ప్రత్తిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం విషాద ఘటనకు సంబందించి వివరాలిలా ఉన్నాయి. స్థానికంగా నివాసం ఉంటు చిన్న దుకాణాలలో పనిచేసుకుంటున్న వీరు గ్రామానికి చెందిన పోకల సూర్యకుమారి కుమార్తె శ్రీదేవి 21, కుమారుడు శివసత్య 18లు అధివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అక్కా తమ్ముడు తల్లితో పాటు ఉంటూ స్థానిక దుకాణాలలో పని చేస్తుంటారు. శ్రీదేవికి రెండెళ్ల క్రితం తుని మండలం హంసవరం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. కొద్ది రోజులకే విడాకులు తీసుకుంది. తర్వాత శ్రీదేవికి మరోక వ్యక్తితో రెండవ వివాహం జరిపారు. అతనితో సంసార జీవితం కూడా కొంతకాల ఆమె విడిగా బ్రతుకుతూ తల్లి సూర్యకుమారి, తమ్ముడు శివసత్యలతో కలిసి ఉంటుంది. రెండవ భర్తతో కూడా విడాకులు తీసుకున్న దగ్గర నుండి శ్రీదేవి మనస్తాపానికి గురైనట్టు సమాచారం. మరో పక్క తనతో పాటు తమ్ముడుకి కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో వారు దారుణమైన నిర్ణయానికి ఒడ్డిగట్టారని తెలియవచ్చిందన్నారు. వేలాడుతు కనిపించిన అక్క తమ్ముల మృత దేహాలను చూసి నిర్ఘాంతపోయిన తల్లి తేరుకుని కేకలు వేయడం చుట్టుపక్కలవారు పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పునీతశౌరీ చర్చిల్లో పాల్గొన్న శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు. ప్రార్థనామందిరాల్లోను, చర్చిల్లోను విశేషంగా ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూథరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిటలాడింది. శనివారం రాత్రి ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శిం చారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరగు తోంది. చర్చికి అలంకరణను చిన్నారులు కళ్లుమిరుమిట్లుగొలిపేలా చూపరులను ఆకట్టుకునేలా ఆకర్షించారు. ఇక్కడి ఫాస్టర్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాలనుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది. ఇక్కడి చర్చిలో ఆదివారం ఉదయం ఇక్కడి చర్చులో ప్రార్థనల్లో శాసనససభ్యుడడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు. దీంతో మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబందించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్థనల్ని ఫాస్టర్, కమిటి సారథ్యంలో నిర్వహించారు.

పట్టణంలోని పలుప్రార్థనామందిరాల్లో క్రిస్‌మస్ స్టార్‌ను ఏర్పాటుచేశారు. అంతే కాకుండా చర్చిల్లో క్రిస్‌మస్ చెట్టును ప్రత్యేకంగా ఏర్పాటుచేయడంతో చిన్నారుల సందడి నెలకొంది. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని ప్రార్థనాలయాలతో పాటు లూథరన్ చర్చి కమిటి చైర్మెన్, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకప్రార్థనలు, లూథరన్‌చర్చిలో చర్చి అధ్యక్షుడు ఎ.మార్టిన్ ఆధ్వర్యంలో విచ్చేసిన క్రైస్తవసోదరులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాకుండా కాసాగార్డెన్ నుంచి చర్చివరకు విద్యుత్‌దీపాలతో అలంకరించారు.

శ్రీకాళహస్తి సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి పక్కనే గల చర్చిల్లోనూ, చెంచులక్ష్మికాలనీలోని చర్చిలో, విశాలాక్షినగర్‌లో వెలసిన చర్చి, బహదూర్‌పేట చర్చి, ఎంఎంవాడల్లో ఉన్న చర్చిల్లో పలువురు ప్రార్థనలు జరిపారు. ఎంఎల్ఏ లూథరన్, పునీతశౌరి వారి చర్చిలతోపాటు పలు చర్చిల్లో క్రిస్మస్‌వేడుకల్లో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి ఆయన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, ఆయన కుమార్తె బియ్యపుపవిత్రారెడ్డిలు వివిధ మండలాల్లో పాల్గొన్నార

Vi™

## మాతో చెప్పండి

మేము సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi™ కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi™ కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయల్ *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi™ మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కస్టమర్ కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని ఎస్ఎమ్ఎస్ చెయ్యవచ్చును. బదులుగా ఎంచుకున్న ఎస్ఎమ్ఎస్‌లో కోరిన అభ్యర్థన ప్రకారం ఎస్ఎమ్ఎస్ ద్వారా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా ఎస్ఎమ్ఎస్ ద్వారా పంపించబడుతుంది. మీ ఎస్ఎమ్ఎస్ అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**వినియోగదారునికి సమాచారం సిమ్ వాడుకలో లేని యెడల**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ ఎస్ఎమ్ఎస్, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi™ ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్‌ని శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు మామూల ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi™ కేర్ స్పందనతో మీకు సంతృప్తి కలగకుంటే, మీరు ఫిర్యాదు చేసుకోవచ్చు మా అప్పీలేట్ అధికారి- కు. పద్మావతి పివి, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పైన రిజిస్టర్ చేసుకొని; appellate.ap@vodafoneidea.comకి ఈమేయిల్ చెయ్యండి లేదా 040-27764700కి ఫ్యాక్స్ చెయ్యండి, లేదా వీరికి పోస్ట్ చెయ్యండి కు. పద్మావతి పివి, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ (గతంలో ఇది ఐడియా సెల్యులర్ లిమిటెడ్), ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN – L32100GJ1996PLC030976), Vi,2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్-500016, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపున. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, ఎస్ఎమ్ఎస్ ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**నమోదిత కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ (గతంలో ఐడియా సెల్యులర్ లిమిటెడ్), సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్

ఫో: +91 796671 4000/ఫ్యా: +91 79 2323 2251

Vi™ వెబ్‌సైట్: www.myvi.in

9848012345

వార్త

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కానీ నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.

-జాన్‌గే

# మహమ్మారి వైరస్‌తో వణుకుతున్న చైనా


ప్రపంచాన్ని అతలాకుతలం చేసి ఇప్పటికీ తన ప్రతాపాన్ని చూపిస్తున్న మహమ్మారి వైరస్ ఇపుడు పుట్టిన చైనాను ఆసాంతం వణికిస్తోంది. నియంతపాలనను తలపించే చైనాలో వైరస్ అణిచివేత అనేది పాలకులకు ఇప్పటికీ అసాధ్యంగానే ఉంది. దీనికితోడు విదేశీ వ్యాక్సిన్లకు ససేమిరా అంటున్న దేశంలో తయారవుతున్న వ్యాక్సిన్లు నాసికరంతో ఉన్నాయన్న వాదనలకు ఇపుడు ఆదేశంలో పెరుగుతున్న కేసులు మరింత బలాన్నిస్తున్నాయి. కేసుల వెల్లడి కూడా అత్యంత గోప్యంగానే ఉంచుతోంది. నిర్బంధంగా కొవిడ్ లాక్‌డౌన్లు అమలు చేసింది. వెల్లు వెత్తిన నిరసనలతో ఒకింత సడలింపులు ఇచ్చిన చైనాలో ఇపుడు బిఎఫ్7 పేరిట వచ్చిన ఒమిక్రాన్ ఉపవేరియంట్ దేశాన్ని గడగడలాడిస్తోంది. వూహాన్‌నగరం నుంచి విస్త రించిన వైరస్ ప్రపంచంలోని అన్నిదేశాలను తాకిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఇపుడు 66.13 కోట్లకుపైగా ప్రజలు వైరస్‌తో సతమతం అవుతున్నారు. మరోపక్క 67 లక్షలమంది చనిపోయినట్లు సమాచారం. చివరకు చిన్నచిన్న ద్వీపకల్ప దేశాలను సైతం వదలని ఈ మహమ్మారి ఇపుడు చైనాలోని గ్రామీణ ప్రాంతాలను సైతం చుట్టేసింది. ఈ వ్యాప్తి ఇక్కడితో ఆగకుండా ఇతర దేశాలకు సైతం విస్తరించింది. భారత్‌తోసహా బ్రెజిల్, అమెరికా, జపాన్ వంటి అగ్రరాజ్యాలుసైతం ఇపుడు ఈ కరోనా కొత్త వేరియంట్లతో సతమతం అవుతున్నాయి. 2019నుంచి పరికిస్తే తొలిరెండువేవ్‌లను సమర్థవంతంగా కట్టడిచేసిన ఈ దేశం ఇపుడు కొత్తగా వెల్లువెత్తిన ఉపవేరియంట్‌ను కట్టడిచేయలేకపోతున్నదని నిర్ద్వందంగా చెపాల్సిందే. లాక్‌డౌన్ నిబంధనలతోను, హోం క్వారంటైన్‌లతో దేశం మొత్తం కఠినంగా అమలుచేసి, సైన్యాన్ని కూడా రంగంలోకి దించి కరోనా నిబంధనలు అమలు చేసిన చైనా ఇపుడు కొత్తగా వచ్చిన ఒమిక్రాన్ ఉపవేరియంట్‌తో సతమతం అవుతోంది. మందుల ఉత్పత్తిలోను, పరిశోధన అభివృద్ధిరంగాల్లోను, ప్రాచీన వైద్య విధానాల్లోను అగ్రగామిగా ఉన్న ఈ దేశంలో ఇపుడు కరోనాలోని ఒమిక్రాన్ ఉపవేరియంట్ మొత్తం దేశాన్ని గడగడలాడిస్తోంది. ఈ ఏడాది చివరినెల మొదటి 20 రోజుల్లోనే చైనాలో ఈ వైరస్ 248 మిలియన్ల జనాభాకు సోకింది. ఒక్కరోజులోనే అత్యంత గరిష్టంగా 3.7 కోట్ల కేసులు నమోదయ్యాయంటే చైనాలో వ్యాధి తీవ్రత ఏస్థాయిలో ఉందో అవగతం అవుతోంది. జీరో కొవిడ్ పాలసీ ఇపుడు పాలకులకు చిక్కులు తెచ్చింది. నిర్బంధ లాక్‌డౌన్ విధానంతో ప్రజల్లో రోగనిరోధకశక్తి తగ్గి కొత్త వ్యాధులు చేరాయి. వీటితోపాటు కరోనా ఉపవేరియంట్లు కూడా సంక్రమించడంతో ఇపుడు చైనాకు కొవిడ్ కట్టడి అనేది అత్యంత కఠినమైన సవాల్‌గా నిలిచింది. పరీక్ష లను కూడా నిలిపివేసి కేవలం ర్యాపిడ్ యాంటిజెన్ లతోనే రోగులను గుర్తించి ఇళ్లనుంచి బైటకు రాకుండా నిర్బంధ కార్యాచరణ అమలు చేస్తుండటంతో ప్రజల నుంచి కూడా నిరసన వెల్లువలా ఎగిసిపడుతోంది. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్‌కు ఇపుడు ఈ జీరో కొవిడ్‌పాలసీ చేటుతెచ్చిందనే చెప్పాలి. అవసరమైన మందుల ఉత్పత్తి దేశంలో సమృద్ధిగా ఉన్నప్పటికీ ఆ వ్యాక్సిన్లకు వైరస్ కట్టడి కావడంలేదన్న భావన రోగుల్లో అత్యధికంగా వ్యక్తం అవుతోంది. దీనితోపాటు వైరస్‌లు సోకిన రోగులు ఆసుపత్రులకు చేరాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆసుపత్రుల్లో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఎక్కువశాతం కేసులన్నింటినీ హోమ్ క్వారంటైన్‌లోనే కొనసాగిస్తున్నా కొత్తకేసులు చైనా పాలకులను ఇబ్బందులు పెడుతున్నాయి. కొత్తగా షెంజాన్, షాంఘై, చాంగ్క్వింగ్ నగరాలు ఏకంగా కరోనా క్లస్టర్లుగానే మారిపోయాయి. గతంలో కేవలం పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా వ్యాపించిన వైరస్ ఇపుడు గ్రామీణ ప్రాంతాలనుసైతం చుట్టేస్తోంది. అన్నిరంగాల్లోను ప్రపంచదేశాలపై పట్టుసాధించే దిశగా ఉన్న చైనా ఇపుడు తమదేశంలోనే వెలుగులోకి వచ్చిన మాయదారి వైరస్‌ను మాత్రం నియంత్రించుకోలేని స్థితిలో ఉంది. ఈ వైరస్ కారణంగానే ప్రపంచ ఆరోగ్యసంస్థతో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తెగతెంపులు చేసుకున్నారు. అంతేకాకుండా ఇచ్చే వార్షిక నిధులను కూడా నిలిపివేసారు. ఆ పరిస్థితుల నుంచి ఇపుడిపుడే కుదురుకుంటున్న ప్రపంచ ఆరోగ్యసంస్థసైతం ఇపుడు చైనాను కట్టడి కార్యాచరణలో తీవ్రస్థాయి హెచ్చరికలు చేయక తప్పడంలేదు. రానురాను ఈ వైరస్ ఉధృతి వచ్చే ఏడాది తొలినాళ్లలో ప్రధాన నగరాలన్నింటికీ విస్తరిస్తుందన్న ఆందోళనలు ఇపుడు చైనా ప్రజానీకంలో వ్యక్తం అవుతున్నాయి. తానుతీసుకున్న గోతిలో తానే పడిన చందంగా ఇపుడు చైనా పరిస్థితి తయారయింది. ఓవైపు ప్రపంచదేశాల నుంచి ప్రత్యేకించి అమెరికా నుంచి ఎదురవుతున్న సవాళ్లు, మరోపక్క కరోనా ఉధృతితో ఆరోగ్యపరంగా ఎదురవుతున్న సవాళ్లు పాలకులను ఊపిరాడకుండా చేస్తున్నాయని చెప్పక తప్పదు. జనాభాలో నంబర్‌వన్‌గా నిలిచిన దేశంలో ఆరోగ్యరంగపరంగా ఇపుడు మహమ్మారి వైరస్‌తో ఎక్కడలేని చిక్కులు ఎదురవుతున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అగ్రరాజ్యాలకు పోటీగా నిలిచిన డ్రాగన్ ఇపుడు వైరస్‌ను కట్టడిచేయడంలో వైఫల్యాలను చవిచూస్తోంది. వ్యాక్సిన్లపరంగా కూడా ఉన్న కొరత ఇపుడు కొత్తకేసుల కట్టడిని సవాల్‌చేస్తోంది. పెరుగుతున్న కేసులను గోప్యంగా ఉంచినంతమాత్రాన వాస్తవాలు మరుగునపడి పోవన్నది చైనా పాలకులు గుర్తించి మొత్తం వ్యవస్థను ప్రక్షాళనచేసి తమవైరస్‌ను తామే కట్టడిచేసుకోని పక్షంలో ప్రపంచ దేశాలకు సైతం ఈ ముప్పు మరింత పెరుగు తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రున్ని పొందినప్పుడు కలుగుతంది.



ఎస్. రాధాకృష్ణన్

అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సెసిల్

## ప్రజావాక్కు



### ప్రజలపై మోపిన భారం మాటేమిటి?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్య మంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలు చేయలేదు సరికదా. ప్రజలపైపలురకాల పన్నులు విధించిమోయలేని భారం మోపా రు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్‌ఛార్జీలు,ఇంటి పన్నులతోసహా అన్నీపెంచేశారు.ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాలకంటే చాలాఅధికంగా ఉంది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రోడ్ల పరిస్థితి దయనీయం.మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. రుణాల ఊబిలో చిక్కుకొని రైతు లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలన అంతా వివా దాస్పద, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగడం తో పుణ్యకాలం అయిపోయింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గన్నీ బ్యాగ్‌ల కొరత

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభం అయింది. కానీ గన్నీబ్యాగుల కొరతవల్ల ధాన్యంకాంట కోసం వ్యవసాయదారు లు రోజుల తరబడి వేచి చూస్తూఉన్నారు. ఇప్పుడే వీని కొరత వుంటేరాబోయే రోజుల్లోసమస్య ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రం లో అక్టోబర్ నెల చివరి వారం నుండి వరి కోతలు మొదలు అయినాయి. పౌర సరఫరా అధికారులు కొనుగోళ్లకి తగ్గట్టుగా గన్నీబ్యాంకులు సిద్ధం చేయడంలో విఫలమైనారు. గత ఖరీఫ్ సీజన్‌లో వీని కొరతకారణంగా ధాన్యం కొనుగోలు ఆలస్యమైం ది. ఈసారి సుమారు 70 లక్షలకుపైగా ఎకరాలలో వరి సాగు అయింది. కోటి మెట్రిక్ టన్నులకు అధికంగా ధాన్యం దిగుబడి వస్తుంది అని భావిస్తూ ఉన్నారు. ఈ గన్నీ బ్యాగుల సమస్య ను అధిగమించడానికి చర్యలుతీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### విద్యార్థులూ తరలిపోతారు?

రాష్ట్రంలో ప్రభుత్వ సభలకు,ముఖ్యమంత్రి పర్యటనలకు, గర్జ నలకు బలవంతంగా పాఠశాలలను మూయిస్తున్నారు. మరో వైపు ఉపాధ్యాయులు పాలకుల వ్యాఖ్యలకు నిరంకుశ విధానా లకు మనోవేదనకు లోనవుతున్నారు. మధ్యాహ్నభోజనం నాసి రకం వంటలతో అనారోగ్యం పాలవుతున్నారు. పిల్లల భవిష్య త్తుపై తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు. రానున్న కాలం లో అమ్మఒడి కూడా ఇచ్చే పరిస్థితి లేదు. పరిశ్రమలతోపాటు విద్యార్థులు కూడా ఇతరరాష్ట్రాలకు పోవాల్సిన దుస్థితి తీసుకు వచ్చారు మన ఘనాపాటి పాలకులు.

-సి.రామారావు, వరంగల్

### ప్రజాధనం వృధా!

హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటేకోర్టు తీర్పుఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేద న్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృధా అవటంతో ప్రజల సమస్యలకు పరి ష్కారంలేకుండాపోతున్నది. ప్రజలుఅసలు కోర్టును ఆశ్రయించా ల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది. కోర్టు తీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది?ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏ మేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావిం చాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-పి. శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

### ప్రమోషన్లు కల్పించాలి

కొన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రమోషన్ కొరకు ఏళ్లతరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడినది. అన్ని అర్హతలుఉండి ప్రమోషన్ అనేది చాలామందికి అందని ద్రాక్షగా మారింది. చాలా మందిఒకే పోస్టులోనే ఎక్కువ సంవత్సరాలు ఉండిపోతున్నారు.కొద్దిమంది అదే పోస్టులో రిటైర్డ్ కూడా అయి పోతున్నారు. ఇలాంటి ఉద్యోగులను ఎరవేయడానికి, ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి రాగానే మీకు ప్రమోషన్‌లు ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలు నీటిమూటలు అయిపోతున్నాయి. ప్రమోషన్స్ కోసం ఎదురుచూస్తున్న వారికిప్రమోషన్స్ కల్పిస్తేవారు ఉద్యోగ బాధ్యత నిర్వహించడంలో మరింత ఉత్సాహం చూపుతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్ల రద్దులో భాగంగా రద్దు అయిన వెయ్యి రూపా యల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవ డం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించిన ప్పటికీ వెయ్యి నోటుని మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమేరెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వ్‌బ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపార లావాదేవీల్లో ప్రజలు చాలా ఇబ్బందులు పడు తున్నారు.ఇటీవల ఈ రెండువేల నోటు కనిపించడం లేదు.

-ఎన్.కొండస్వామి, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు స్వావలంబన దిశగా బిఆర్‌ఎస్ ఆవిష్కరణ!

**కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వాలు కూలదోయడం మీద ఉన్నంత ప్రేమ రైతు మీద ఉంటే రైతు రాజ్యాంగా నిర్మితంఅయ్యేది. కార్పొరేట్లను బతికిం చేందుకు కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలు రైతుల ఉసురుతీస్తున్నాయి.ప్రత్యామ్నాయ రాజకీయ సంఘ టనకోసం ఇప్పుడు ఎవరు ఫలవంతంమైన ప్రయత్నాలు చేయగల రో వారికి చరిత్రలో గొప్పస్థానం లభిస్తుంది. ఏ కారణంకోస మైనా,అవసరం కోసమైనా సరే తనంతట తానుగా ఆ ప్రయత్నాలలోకి వస్తున్నా కెసిఆర్, మరొక చారిత్రక పాత్రను నిర్వహించగలుగుతా రా? సంధానకర్త కాగలుగుతారా? అవసరమైతే బిజెపియేతర పార్టీ ల తో తాను స్నేహం చేయడానికి, ఇతరులను ఒప్పించడానికి సిద్ధపడతారా? అంటే అవుననే అనిపిస్తుంది. కెసిఆర్ లక్ష్యం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మాత్రమే ముందున్న కర్తవ్యం.**



డా. సంగని మల్లేశ్వర్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచిన ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమృత మహోత్సవంలో అధికారం పర మావధిగా ఉన్న మోడీ ప్రభుత్వం ఎప్పుడు అన్వేషించలేదు. 2014 లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని గద్దెనెక్కిన బిజెపి సర్కారు ఉన్న ఆదాయానికి గండి కొట్టేవిధంగా నల్ల చట్టాలు తెచ్చి కార్పొరేట్లకు దోచిపెట్టే పనిలో నిమగ్నం అయింది. రైతుల ఆందోళనకు కారణం అయింది. ఎనిమిది సంవత్సరాలుగా రైతు సమస్యలకు బిజెపి ప్రభుత్వం పరిష్కారం చూపకుండా నడ్డివిరిచే పనికి ఒడిగట్టింది. అందుకే భారత రైతాంగం తిరగబడింది. ఎముకలు కొరికే చలిలో, వృద్ధా ప్యాన్ని లెక్క చేయకుండా ఢిల్లీ రోడ్ల మీద తిరుగుబావుటా ఎగరేసి సంవత్సర కాలం పాటు ఎడతెరపి లేకుండా చేసిన రైతాంగ ఉద్యమ పోరులో 750 మందికిపైగా ఉసురుపోసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కలచివేసింది. ముఖ్యంగా అన్నదాతల కన్నీళ్ల పర్యంతం కెసిఆర్ గుండెను కదిలించింది. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకున్నట్టుగానే చనిపోయిన కుటుంబాలను పరమా ర్శించి కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఇచ్చి అండగా నిలిచారు. దేశ రాజకీయాల్లో ఒక సంచలనాత్మక మార్పుకోసం భారత జాతి స్వప్నానికి కెసిఆర్ అడుగులు వేయడం ముదావ హం. రాష్ట్ర ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం లో రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో 65 లక్షల మందికి రైతుబంధు 57వేల కోట్లకుపైగా సాయం అందించి, అకాలమరణం చెందిన రైతన్న కుటుంబాలు రోడ్డు మీద పడొద్దు అన్న ఏకైక ఉద్దేశంతో రైతుబీమా కల్పించి దండుగ వ్యవసాయాన్ని పండుగ చేయడం వల్ల దిగుబడి భారీగా వచ్చింది. ఒకప్పుడు కరవుతో తల్లడిల్లిన తెలంగాణ పల్లెలు కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా సాగునీరు, 24 గంటల కరెంటుతో పొరుగురాష్ట్రాలకు బియ్యం అందించే పరిస్థితికి ఎదిగిందంటే కెసిఆర్ ముందుచూపు వల్లనే సాధ్యం అయింది. కేంద్రం వడ్లు కొనమని కొరవి పెట్టింది. నాలుగేళ్లకు సరిపడ ఉన్నాయని మొండికేసింది. యాసింగిలో బాయిల్డ్ రైస్ తీసుకోమని వరి వేయకుండా రాదంతం చేసింది. ఆహార సంక్షోభం వల్ల దేశంలో తెలంగాణ నమూనా తెరపైకి వచ్చింది. నాడు వద్దన్న తెలంగాణ బియ్యం కోసం కేంద్ర ప్రభు త్వం పడిగాపులు కాస్తుంది. ఉత్తమమైన, గుణాత్మకమైన మార్పు కోసం ఆహార సంక్షోభం లేని, ఉన్నతస్థాయికి చేరుకునే ఆర్థిక ప్రగతికోసం దేశానికి పట్టిన బిజెపి చెదలను వదిలించేందుకు రైతులకు కమ్ముకున్న కారు చీకట్లను తొలగించేందుకు వెలిగించిన



జ్యోతి బిఆర్ఎస్ పార్టీ. కార్పొరేట్లకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పచెప్పినట్లే వ్యవసాయరంగం కూడా అప్ప చెప్పే విధంగా కేంద్రం అనుసరిస్తున్న విధానం వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు ఉద్యమానికి నాయకత్వం వహించాలని 26 రాష్ట్రాల రైతు సంఘాల నాయకులు ఆహ్వానించడం, రైతు సమస్యలు క్షుణ్ణంగా తెలిసిన కెసిఆర్ అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బిఆర్ ఎస్ ప్రకటించడం. నల్లా చట్టాలు తెచ్చిన కేంద్ర ప్రభుత్వానికి చుక్కలు చూపెట్టిన రైతు నాయకుడు రాకేశ్ తికాయత్‌తో చేయి కలపడంతో బిజెపి నేతల గుండెల్లో గుబులు రేపింది. చాలా మంది నాయకులకు లేని లక్షణం ఒకటి కెసిఆర్‌లో ఉన్నది. తాను అనుకున్న విజయాలను ముద్దాడడంలో ఆయనకు ఉన్న పెద్ద వ్యసనం దానికి దగ్గ ఆనందం అంతాఇంతా ఉండదు. బిఆర్ఎస్ ఆవిష్కరణతో ఎట్లాగో అట్లా ఢిల్లీకి చేరారు. కానీ రైతులకు పెను ప్రమాదాన్ని సృష్టించే బిజెపికి ప్రత్యామ్నాయానికి వ్యూహకర్తగా దేశరాజధాని నడిబొడ్డులో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. రైతుల బతుకు బుగ్గిపాలు చేసే రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చినం దుకు మీ వంట గదుల్లోకి రైతుల దుక్నాపు ఉప్పెన సుల్లు తిరు గుతూ చుట్టుముట్టడానికి మీ కంచాల్లో కొచ్చేటి మెతుకులు తింటు న్నప్పుడల్లా ఎప్పుడో ఒకప్పుడు ఆత్మహత్య చేసుకున్న, పొట్టన పెట్టుకున్న ఇదే రైతు సంతతి పిడికిళ్లు బిగించి మీ కోట గోడలను బద్దలు కొట్టే రోజొకటి వస్తుందని శపథం చేశారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన స్ఫూర్తితో రైతు స్వావ లంబన దిశగా రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంట్ దేశం అంతా విస్తరిం చాలని జమ్మిచెట్టు మీద బాణాలు తీశారు. దేశ్ కీ నేత కెసిఆర్‌కు ఎర్రతివాచీ వేసి బ్రహ్మరథం పట్టి,మేటి గాంధీకి అండగానిలుద్దాం. ఎర్రకోటపై గులాబీ జెండా ఎగరేద్దాం.2001లో టిఆర్ఎస్ స్థాపన నుంచి కెసిఆర్ ఉద్యమాన్ని గాంధీజీ బాటలో అహింసా యుతంగా ముందుకు నడిపించాలని సంకల్పించారు. ఇదే రీతిలో ఆయన దీక్ష దివస్‌సందర్భంగా తెలంగాణలో ఉద్రిక్త పరిస్థితి తలెత్తిన కొన్ని సంఘటనలు తప్పఎక్కడ ఉద్యమకారులు అహింసా మార్గాన్ని వీడలేదు.తెలంగాణ స్వప్నం సాకారమైంది. కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వాలు కూలదోయడం మీద ఉన్నంత ప్రేమ రైతు మీద ఉంటే రైతు రాజ్యాంగా నిర్మితంఅయ్యేది. కార్పొరేట్లను బతికిం చేందుకు కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యవతిరేక విధా నాలు రైతుల ఉసురుతీస్తున్నాయి.ప్రత్యామ్నాయ రాజకీయ సంఘ టనకోసం ఇప్పుడు ఎవరు ఫలవంతంమైన ప్రయత్నాలు చేయగల రో వారికి చరిత్రలో గొప్పస్థానం లభిస్తుంది.ఏ కారణం కోసమైనా, అవసరం కోసమైనా సరే తనంతట తానుగా ఆ ప్రయత్నాలలోకి వస్తున్నా కెసిఆర్, మరొక చారిత్రక పాత్రను నిర్వహించగలుగుతా రా? సంధానకర్త కాగలుగుతారా? అవసరమైతే బిజెపియేతర పార్టీలతో తాను స్నేహం చేయడానికి, ఇతరులను ఒప్పించడానికి సిద్ధపడతారా? అంటే అవుననే అనిపిస్తుంది. కెసిఆర్ లక్ష్యం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మాత్రమే ముందున్న కర్తవ్యం. రైతు కంట్లో మోడీనలుసును,కేంద్రం వైఫల్యాలను బిజెపి కుతం త్రాలను ఎత్తిచూపడానికి తెలంగాణ సింహం బయలుదేరింది.●

# 'ఉమ్మడి పౌరస్మృతి' ఎదుర్కొంటున్న సవాళ్లు

**జయసూర్య**


డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాశయం అయిన కుల విభేదాలు, సామాజిక అసమానతలు లేని భారత పౌర సమాజాన్ని రాజ్యాంగ చట్టపరంగా ఆవిష్కరింప చేయగల ఉమ్మడి పౌరస్మృతి, ప్రస్తుతం దేశాధిపత్యంలో వున్న భారతీయ జనతా పార్టీ తెరపైకి తెస్తోంది. కేంద్ర న్యాయ శాఖా మంత్రి కిరణ్‌రిజ్జు ఇటీవల రాజ్యసభలో సిపిఐ(ఎమ్) అభ్యర్థి జాన్ బ్రిట్టాస్ ప్రశ్నకు సమాధానంగా యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు, రాజ్యాంగంలోని 44 అధికరణ ప్రకారం సాధికారత కలిగివున్నాయని, చట్టాలు చేసుకోవచ్చునని స్వాగతించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధీనంలో వున్న రాష్ట్రాలు 'యుసిసి', చట్టపరంగా అమలు చేయాలనే ఉద్దేశం వ్యక్తపరుస్తున్న సందర్భంలో కేంద్ర న్యాయ శాఖామంత్రి ప్రకటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. భారతీయ జనతాపార్టీ గతంలోనే ఎన్నికల ప్రణాళికలలో ఉమ్మడి పౌరస్మృ తి అమలుకు హామీ ఇచ్చింది. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఈ అంశంపై యిప్పటికే నిపుణుల సంఘాలు నియమించుకొని సన్నాహం ప్రారంభించా యి. కేంద్రమంత్రి కిరణ్‌రిజ్జు స్పష్టీకరణ, పార్టీనేతలకు మరింత ఉత్సాహం ఇస్తోంది. మన దేశంలో విభిన్న మతాలకు, భిన్నమై న వైయక్తిక (పర్సనల్) చట్టాలున్నాయి. వివాహం, విడాకులు, వారసత్వం, మనోవర్తి చెల్లింపు, దత్తత సంరక్షకత్వం వంటి వ్యక్తిగత వ్యవహారాలలో ప్రతీమతం అనాదిగా కొన్ని ఆచారాలు, సంప్రదాయాలను అనుసరిస్తోంది. మత ప్రభావం బలంగా వున్న మన దేశంలో, ఒక్కసారిగా అన్ని మతాలకు ఒకే పౌర స్మృతిని తీసుకురావడం సాధ్యం కాదు. అందుకే ఉమ్మడి పౌర స్మృతి భవిష్యత్తులో సాధించుకోవడానికి అనుకూలంగా దాన్ని రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో పొందుపరిచారు. వివాహం, విడాకులు, వారసత్వం వంటి వ్యక్తిగత అంశాలలో, ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావడానికి 246(2) రాజ్యాంగ అధికరణ పార్లమెంటు, రాష్ట్రాలకు అధికారం ఇస్తోంది. కానీ దేశంలోని అన్ని మతాలు, వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదిరేవరకు ఆగాలని, 1948-1951 మధ్య డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన 'హిందూకోడ్ బిల్లు'ను జవహర్‌లాల్ నెహ్రూ తొలి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచింది.రాజ్యాంగ శిల్పి,మహోన్నత సమానతా సాధనా సంస్కర్త, నాటి భారత ప్రభుత్వ తొలి న్యాయశాఖా మంత్రి డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ అంశంపై నెహ్రూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా 1951 సెప్టెంబరు 27న రాజీనామా చేసారు. గత 7వ దశాబ్దాలలో, భారతీయ మహిళ సాధికారత సాధించే దిశలో 1955నుండి, ఎన్నో చట్టాలు ప్రవేశించడంతో భారతీయ హిందూ మహిళ జీవన స్వరూపం మారిపోయింది. కానీ దేశంలో నెలకొని వున్న లింగ పరమైన అసమానతలు, తీవ్ర దుర్విచక్షణ తొలగించడానికి ఉమ్మడి పౌరస్మృతి ఆవశ్యకత ప్రభుత్వాలే కాకుండా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేస్తోంది. దేశ పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదించే ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం, ఒకే చట్టం నినాదంతో పరిణత రీతిలో చొరవ ప్రారం భించింది. దేశంలో గోవా, దమన్ దీవ్ ప్రాంతాలలో మాత్రమే ఉమ్మడి పౌరస్మృతి అమలులో ఉంది. ఏకాభిప్రాయంతో ఉమ్మడి పౌరస్మృతి సాధించడం మత జీవన వ్యవస్థలు పాతుకొని వున్న దేశంలో, అంత తేలికగా సాధ్యం కాదు. మతపరమైన విలువ లకు, రాజ్యాంగ పరమైన చట్టాలకు ఘర్షణ సామాజిక అనైక్య తకు, అరాచకత్వానికి దారి తీస్తుంది. భిన్నవర్గాల మధ్య చిచ్చు రగిలించే అవాంఛనీయ పరిణామాలు తలఎత్తకుండా ఏ ప్రభు త్వమైనా జాగరూకతగా వ్యవహరించవలసినదే. ఉమ్మడి పౌర స్మృతి అంశంమీద రాజ్యాంగ పరిషత్‌లో 1948 నాటి వైఫల్యం మనకు కొట్టొచ్చినట్టు ఒక అనుభవాన్ని నాడు అందించింది. అందుకే ఇప్పటికీ డోలాయమాన స్థితి కొనసాగుతోంది.మన దేశాన్ని సుదీర్ఘ కాలం గుప్పెట్లో పెట్టుకొన్న బ్రిటిష్ ప్రభుత్వం విభజించి పాలించే కుతంత్రంతో వ్యవహరించింది. హిందూ, ముస్లిమ్, సిఖ్, క్రైస్తవ, పార్శీ అన్ని మతాలకు చెందినవారు స్వాతంత్ర్య పోరాటంలో స్వచ్ఛందంగా త్యాగాలు చేసారు. ఉరికంబాలు ఎక్కారు. తుపాకి కాల్పులకు గురి అయ్యారు. ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా పోరాడారు. అఖండ భారతావని ఒకే తాటిపై, సంఘటితంగా ఉద్యమ పోరాటాలకు ఊపిరి అందించింది. అఖండ భారతదేశంలో మత సామరస్యం, సిద్ధాంతాల వైరుధ్యాలున్నా స్వాతంత్ర్య సాధనా లక్ష్యంగా అడు గులు వేసింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్, సారధ్యం వహిం చిన ఆజాద్ హింద్ ఫౌజ్ స్వాతంత్ర్య సమరమే దానికి నిదర్శ నం. మత సంబంధిత అంశాలలో బ్రిటిష్ ప్రభుత్వ జోక్యాన్ని భారతీయ మేధావివర్గం తీవ్రంగా వ్యతిరేకించడం బ్రిటిష్ ప్రభు త్వానికి కంటకమైంది. అఖండ భారత్‌ను ఇండియా, పాకిస్థాన్‌ల మత ప్రాతిపదిక విభజన తర్వాత బ్రిటిష్ ప్రభుత్వ పుణ్యమా అని, మత విశ్వాసం, మౌఢ్యమై మత ద్వేషం తలఎత్తింది. స్వాతంత్ర్యానంతరం, భారత జాతీయ కాంగ్రెస్, డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగపరిషత్ డ్రాఫ్ట్ కమిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినా,ఇండియన్ యూనియన్ ప్రప్రథమ మంత్రి వర్గంలో న్యాయశాఖామంత్రిగా బాధ్యత అప్పగించినా 'ఉమ్మడి పౌరస్మృతి' అంధకార బంధురం చేయవలసిన వచ్చింది. 175 సంవత్సరాల నుండి బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోని మతపర మైన వ్యక్తిగత(పర్సనల్ చట్టాలు) చట్టాల దృష్టి మనకెందుకని నాటి భారత జాతీయ కాంగ్రెస్, దశాబ్దాల తరబడి స్వతంత్ర భారతావనిని నడిపించింది. ప్రస్తుత దేశాధికార బాధ్యతలో వున్న భారతీయ జనతాపార్టీ ఉమ్మడి పౌరస్మృతి సవాళ్లు ఎదు ర్కొనే సన్నాహంలోని,పరిణామాలను వేచి చూడవలసినదే.●

(రచయిత: సీనియర్ జర్నలిస్ట్)

# ఉపకారవేతనాల రద్దుతో విద్యకు దూరం!

**జటావత్ హనుము**

పిజి పూర్తి చేసి ఎం.ఫిల్, పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన మైనార్టీ అభ్యర్థులకు ఆర్థికవెసులుబాటు లేకపోవడం వల్ల పై చదువులు చదివే వారికి నిరోధకంగా మారింది. అల్పసంఖ్యాక వర్గాల వారిని ఈ వెనుకబాటుతనం మరింతగా బాధిస్తుంది. ఈ ఆటంకాన్ని తొలగించడానికి 2009లో అప్పటి యుపిఎ ప్రభుత్వం మౌలానా ఆజాద్ జాతీయ ఫెలోషిప్ పేరిట ప్రత్యేక ఉపకారవేత నాలు ప్రవేశపెట్టింది. వీటివల్ల లబ్ధి పొందుతున్నవారు ఇతర ఉప కారవేతనాలు కూడా అందుకుంటున్నారన్న నెపంతో మోడీ ప్రభు త్వం వీటిని ఈ మధ్య రద్దు చేసింది. తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా ఆజాద్ ముస్లిం కావడం, మతపరమైన అల్ప సంఖ్యాక వర్గాలలో సహజంగా ముస్లింలు అధికంగా ఉంటారు. దేశ జనాభాలో 14.2 శాతం మంది ఉన్నముస్లింల్లో కళాశాల్లో, విశ్వవిద్యాలయాల్లో చేరే ముస్లిం విద్యార్థులు మాత్రం కేవలం 5.5 శాతం ఉన్నారు. దేశ జనాభాలో 16.5 శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాలవారిలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నవారు 14.7 శాతం ఉన్నారు. ఉన్నత విద్యకు సంబంధించి షెడ్యూల్డ్ తెగల వారి పరిస్థితి కూడా మెరుగ్గానే ఉంది. 2019లో ఉన్నత విద్య గురించి నిర్వహించిన సర్వేలో ఈ పరిస్థితి వెల్లడైంది. ఈ ప్రయో జనం పొందే వారిలో ముస్లింలే ఎక్కువగా ఉండడానికి కారణం ఇతర అల్పసంఖ్యాకక వర్గాలవారితో పోలిస్తే ముస్లింలు అధిక సంఖ్యాకులు కావడమే. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2018-19లో మౌలానా ఆజాద్ పేరిట నెలకొల్పిన ఉపకార వేతనాల్లో వెయ్యి మంది వీటిని వినియోగించుకుంటే అందులో 733 మంది ముస్లింలే కావడం సహజంగానే మోడీ సర్కారుకు అభ్యంతర కరమై ఉండొచ్చు. ఈ ఉపకార వేతనాలను రద్దు చేసినందుకు విద్యాసంస్థల లోపల, వెలుపల తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయం అల్పసంఖ్యాక వర్గాల, ముఖ్యంగా ముస్లింల విద్యావకాశాలను దెబ్బతీయడానికేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పనిగట్టుకుని బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని నిర్ధా రణకు రావడానికి ప్రత్యేక పరిశోధన అవసరం. గత 12వ తేదీన వందలాది మంది విద్యార్థులు ఢిల్లీలో విద్యాశాఖ ఎదుట నిరసన ప్రదర్శనలుచేశారు. పోలీసులు నిరసనను అనుమతించకుండా వారందరినీ పోలీసు వాహనాలలోకి ఎక్కించి దగ్గరలో ఉన్న పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి కొన్ని గంటల తర్వాత వదిలేశారు. ఈ ఉపకార వేతనాల రద్దు అంశాన్ని రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గఢీ, బహుజన సమాజ్ పార్టీకి చెందిన డానిష్ ఆలీ,మజ్లిస్‌కు చెందినఇంతియాస్ జలీల్ లేవనెత్తారు.అల్పసంఖ్యాక వర్గాలవారి వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి 2005లో అప్పటి యూపిఎ ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా పనిచేసిన రాజిందర్ సచార్ కమిటీ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2006లో సమర్పించిన నివేదికలో ముస్లింలు, సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఇతర మతాలవారితో పోలిస్తే బాగా వెనుకబడి ఉన్నారని తేలింది.



కొందరు ముస్లింల పరిస్థితి దళితుల కన్నా హీనంగా ఉందని సచార్ కమిటీ పేర్కొంది. 2001 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో 20 ఏళ్లకు పైబడిన వారిలో ఏడు శాతం ఉన్నత విద్యఅభ్యసిస్తూ ఉంటే ముస్లింలలో మాత్రం ఇది కేవలం నాలుగు శాతం మాత్రమే ఉందని సచార్‌కమిటీ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. అవకాశాలు తక్కువగా ఉన్న ఇతరవర్గాల వారితో పోల్చి చూసినా ముస్లింల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని సచార్ కమిటీ తెలియచేసింది.ఆ కమిటీ సిఫార్సు పర్యవసానంగానే మౌలానా ఆజాద్ జాతీయ ఉపకారవేతనాల పథకం అమలులోకి వచ్చింది. ఇది ముస్లింలకేకాక అల్పసంఖ్యాక మతాల వారందరికీ వర్తిస్తుంది. విద్యార్థులు ఒకటి కన్నా ఎక్కువ ఉపకార వేతనాలు అందుకుంటున్నందువల్ల మౌలానా ఆజాద్ ఉపకార వేతనపథకాన్ని రద్దు చేస్తున్నామని గత ఎనిమిదవ తేదీన అల్పసంఖ్యాక వ్యవహా రాల శాఖమంత్రి స్మృతి ఇరానీ ప్రకటించారు. విద్యార్థులకు వివిధ పథకాల కింద ప్రయోజనం పొందే అవకాశం ఉన్నా ఒక ఉపకార వేతనం మాత్రమే అందిస్తున్నారు. మౌలానాఆజాద్ ఉపకార వేతన పథకాన్ని ఎక్కువగా వినియోగించుకుంటున్నది పి.హెచ్.డి పరిశో ధక విద్యార్థులే. పరిశోధక విద్యార్థులకు జూనియర్ రీసెర్చ్ ఫెలో షిప్ పథకాన్నీ వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే ఇది ప్రతిభ ఉన్నవారికే వర్తిస్తుంది. ఈ పథకం రద్దు చేశారు గనుక ఇతర మైనార్టీ వర్గాల వారు పరిశోధనలు కొనసాగించే అవకాశం మందగిస్తుంది. ఈ పథకం ఆసరాగానే అనేక మంది పరిశోధనలు చేయగలిగారు.పరిశోధన మీద ఆసక్తి ఉన్నవారికి ఉపకారవేతనాలు అందితే ఉద్యోగ అవకాశాలను కూడా వదులుకుని ఉన్నత విద్య కొనసాగించగలుగుతారు. ఆ అవకాశం లేకపోతే ఉన్నతవిద్య ఆర్థిక స్తోమత ఉన్నవారికే పరిమితం అవుతుంది. మౌలానా ఆజాద్ పథకం రద్దు చేయకముందు కూడా ఈ పథకం కింద విశ్వవిద్యాల యాల నిధుల సంఘం దరఖాస్తులు ఆహ్వానించడాన్ని మందగింపు చేసింది. ఈ పథకం కింద ఆఖరుసారి దరఖాస్తులు ఆహ్వానించిం ది.2018లోనే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారా అని 2020 మార్చి లో లోక్‌సభలో ప్రశ్న అడిగితే అప్పటి మైనారిటీ వ్యవహారాలశాఖ మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నక్వీ దీనికోసం మార్గదర్శకాలు ఖరారు చేస్తున్నాం అని చెప్పి దరఖాస్తులు ఆహ్వానించడం లేదన్నవాస్తవం చెప్పకుండా తప్పించుకున్నారు. మార్గదర్శకాలంటే మౌలానా ఆజాద్ ఉపకార వేతనాల పథకాన్ని రద్దు చేయడమని ఇప్పుడు రుజువైంది. కచ్చితమైన ముస్లిం వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్న మోడీ సర్కారు ఇప్పుడు ఆ వర్గంపై మరో రకంగా దెబ్బతీసింది. ముస్లింల మీద దాడులకు తోడు ఇప్పుడు పరోక్షంగా కూడా దాడు లకు దిగారు. జాతి నిర్మాణం, జాతీయ భద్రత, పేర పౌరసత్వ సవరణ చట్టం లాంటివాటి ద్వారా ఇదివరకే ముస్లింలను అణగ దొక్కడం కొనసాగుతూనే ఉంది.విద్యారంగంలో ముఖ్యంగా ఉన్నత విద్యారంగంలో అనేక కారణాలవల్ల ముస్లింలు ఇప్పటికే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారికన్నా ఎక్కువగా వెనుకబడి పోయారు. అలాంటప్పుడు ఉన్న పథకాలను కూడా రద్దు చేస్తుంటే ముస్లిం వెనుకబాటుతనం మరింత పెరగక తప్పదు. కేవలం 2.76 శాతం మంది ముస్లింలే ఉన్నత విద్య అభ్యసించగలుగు తున్నారు. ఇప్పటికే పరాయివారుగా మారిపోయిన ముస్లింలను మిగతాసమా జానికి మరింత దూరంచేసే కుట్ర జరగడం దురదృష్టకరం.ఇకనైనా మైనారిటీల స్థితిగతులను అర్థం చేసుకొని పరిశోధన ఫెలోషిప్‌ను పునరుద్ధరించాలి.●

26-12Pg5:Layout 1 12/26/22 11:50 PM Page 1



## ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి -1

### దేశంలో మొత్తం బాధితులు 4,46,77,106

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,106కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,989 మంది కోలుకోగా 3424మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,693కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,479కి చేరగా,79,87,928మంది వరకు కోలుకున్నారు.1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,27,987కి చేరింది.అందులో 67,55,029మంది కోలుకున్నారు.71,548మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,776కి చేరింది.అందులో 40,30,228మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,348కి చేరింది.అందులో 35,56,256 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## కొవిడ్ కట్టడికి దేశంలోని అన్ని ఆరోగ్యకేంద్రాల్లో మాక్‌డ్రిల్

### రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

**న్యూఢిల్లీ:** చైనాతోపాటు పలు దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఒవేళ భారత్‌లోనూ కేసుల సంఖ్య పెరిగితే, వైరస్ వ్యాప్తిని ఎలా అడ్డుకోవాలో తెలియజేసేలా దేశంలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్‌భూషణ్ లేఖలు పంపారు. ఆస్పత్రుల్లో పడకలు, ఆక్సిజన్ లభ్యత, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం, తదితర అంశాలపై మంగళవారం మాక్‌డ్రిల్ నిర్వహించాలని లేఖలో తెలిపారు. ముఖ్యంగా ఐసియు పడకలు, వెంటిలేటర్ పడకలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సమాయత్తమవ్వాలని లేఖలో పేర్కొన్నారు. కొవిడ్ రెండోదశ వ్యాప్తి భారత్‌పై తీవ్ర ప్రభావం చూపిన విషయం గమనార్హం. ఆ సమయంలో మెడికల్ ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో ప్రాణ వాయు సిలిండర్లకోసం బారులుతీరిన దృశ్యాలు ఆందోళన కలిగించాయి. మరోవైపు ఆస్పత్రుల్లో పడకలు తగినన్ని లేకపోవడంతో ఆరుబయటే వైద్యంఅందించిన ఘటనలూ జరిగాయి. ఆ అనుభవాల నేపథ్యం లోనే ఈసారి కేంద్రం ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తోంది. వైరస్‌వ్యాప్తికి అడ్డుకట్టవేయడం కోసం ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్రాలకు గుర్తు చేస్తోంది. నర్సులు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లను కూడా మాక్‌డ్రిల్‌లో భాగస్వాములను చేయాలని కేంద్రం సూచించింది. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పెంచాలని తెలిపింది. అటు కేంద్రం కూడా విదేశీ ప్రయాణీకుల ద్వారా కొత్త వేరియంట్లు దేశంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. చైనా, జపాన్, దక్షిణకొరియా, హాంకాంగ్, థాయ్‌లాండ్‌లాంటి దేశాలనుంచి భారత్‌కు వచ్చే ప్రయాణీకులకు విమానాశ్రయాల వద్దే ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు తప్పనిసరి చేసింది.

### ఛత్రపతి శివాజీని అవమానపరిచిన గవర్నర్‌పై

# దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలి

### రాజ్యసభ ఎంపి సంజయ్ రౌత్ డిమాండ్



**పుణె, డిసెంబరు 25:** ఛత్రపతి శివాజీని అవమానపరిచినందుకు మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారీపై దర్యాప్తునకు ఎందుకు సిట్‌ను ఏర్పాటు చేయలేదో తెలపాల్సిందిగా శివసేన (యుబిటి) నేత, రాజ్యసభ ఎంపి సంజయ్‌రౌత్ ఆదివారం డిమాండ్ చేశారు. శివాజీ మహారాజ్‌ను రాష్ట్ర గవర్నర్ అవమానపరచడం, మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదం, నాగ్‌పూర్ భూకుంభకోణం కేసుతో ముఖ్యమంత్రికి సంబంధం ఉందన్న ఆరోపణలపై ప్రతిపక్షం లేవనెత్తుతున్న కీలక అంశాలపై నుంచి దృష్టి మరల్చేందుకే దిశాసాలియన్ (దివంగత నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మాజీ టాలెంట్ మేనేజర్) మృతిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)తో దర్యాప్తునకు ఏక్‌నాథ్‌షిండే-దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం ఆదేశించిందని రౌత్ అన్నారు. ఇటువంటి దురుద్దేశపూర్వకంగా రాజకీయాలు చేసిన చరిత్ర గత ప్రభుత్వానికి లేదని ఎంపి సంజయ్‌రౌత్ వ్యాఖ్యానించారు. దిశాసాలియన్ హత్య కేసులో శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరే పేరును ఇరికించడంతో ఉద్దేశమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆ హత్య కేసులో ఆదిత్య థాకరేకు ఎటువంటి సంబంధం లేనప్పటికీ ఇప్పుడే ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తుతున్నారని ఆయన అన్నారు. మరోవైపు.. సరిహద్దు వివాదంపై కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు ఆమోదించగా మహారాష్ట్ర నాయకులకు వ్యతిరేకంగా అభ్యంతరకర భాషను వాడుతున్నారు. ఒకవైపు ఇదంతా జరుగుతుంటే మన ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం మాత్రం దిశాసాలియన్ కేసు వంటి అప్రాధాన్యమైన అంశాలను తెరపైకి తీసుకొస్తున్నారు. ఛత్రపతి శివాజీని అవమానపరచిన గవర్నర్‌కు వ్యతిరేకంగా దర్యాప్తు జరిపించేందుకు సిట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా తాను కోరుతున్నానని, ఆ పనిని వారెందుకు చేయలేకపోతున్నారని ఎంపి సంజయ్‌రౌత్ ప్రశ్నించారు. ఇటీవల ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ గురించి గవర్నర్ కోష్యారీ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. మహారాష్ట్రలో ఓ దేవుడిలా గౌరవించే మరాఠ వీరోచితరాజు ఛత్రపతి శివాజీ ఆలోచనలు, ఆశయాలు ప్రస్తుత సమాజానికి పనికిరావని, అవి పాతబడిన సిద్ధాంతాలని గవర్నర్ చేసిన ప్రకటనను వివక్షాలు తప్పుబట్టాయి. అలాగే 2015లో ఆత్మహత్యకు పాల్పడిన థానే బిల్డర్ సూరజ్ పర్మార్‌కు చెందిన డైరీలోని అంశాలపై దర్యాప్తు చేపట్టేందుకు అధికార పార్టీ ప్రభుత్వం తప్పనుండా సిట్‌ను ఏర్పాటు చేయాలని సంజయ్‌రౌత్ డిమాండ్ చేశారు. పర్మార్ డైరీలో ఉన్న సంకేత భాషలోని పేర్లు ఎవరివో తమకు తెలుసని, దానిపై ప్రభుత్వం ఎందుకు సిట్ ఏర్పాటు చేయడంలేదని ఆయన అన్నారు.

## రాముడినుంచి సీతను వేరుచేసిన బిజెపి

### జైశ్రీరాం నినాదంపై రాజస్థాన్ సిఎం గెహ్లాట్ ఎద్దేవా



**జైపూర్, డిసెంబరు 25:** భారతీయ జనతాపార్టీ జైశ్రీరామ్‌నినాదంతో రాముడి నుంచి సీతను వేరుచేసిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర సందర్భంగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు చేసిన జైసియారామ్ నినాదాలను ఆయన గుర్తుచేశారు. జైసియారామ్‌బోలో అని మాత్రమే నినాదాలు చేస్తున్నారని, ఎప్పుడైతే వారు జైసియారామ్ అని అన్నారో ప్రజలనుంచి స్పందన వచ్చిందని, వారు పురాణాల్లోని సీతను రాముడినుంచి వేరుచేసారని విమర్శించారు. దీన్నిబట్టి ప్రజలకు కూడా బిజెపి విభజన రాజకీయాలు ఏమిటో అర్థం అయిందని గెహ్లోత్ అన్నారు. జైశ్రీరామ్‌నినాదంతోనే బిజెపి ప్రజలను రెచ్చగొడుతూ భయాన్ని కూడా కలిగిస్తోందన్నారు. రాహుల్‌గాంధీ మహాత్మాగాంధీ సిద్ధాంతాలను ఆలోచనలను అనుసరిస్తారని, ఆయన భయాన్ని ప్రేమతోనే జయిస్తారని అన్నారు. ఆదివారం జైపూర్‌లో 108 అంబులెన్స్ సేవలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మొత్తం 167కొత్త అంబులెన్స్‌లను ఆయన ప్రారంభించారు. వైద్య ఆరోగ్యమంత్రి పరసాది లాల్ మీనా జలవనరులమంత్రి డా. మహేష్‌జోష్, సాంకేతికవిద్యాశాఖమంత్రి డా.సుభాష్ గార్గ్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.రాహుల్ తన జోడో యాత్ర ద్వారా ప్రజల్లో ప్రేమ, అభిమానం, శాంతిసామరస్యాలు, సోదరభావాన్ని వ్యాపింపచేస్తున్నారని అన్నారు. అయితే బిజెపికులం, మతం ఆధారంగా ఎన్నికల్లో గెలిచిందని పార్టీలతోపాటు ప్రజలకు కూడా అర్థం అయిందని అన్నారు. బిజెపి ఆరఎస్‌ఎస్‌లు హిందూత్వాన్ని తామే ప్రోత్సాహకులమని చెపుతారని ఇతరులు ఆవేడ్డు అంతగా ఇష్టపడరని ఆయన అన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యపథకం కంటే రాజస్థాన్‌లోని చిరంజీవి ఆరోగ్యస్కీం ఎంతోమెరుగ్గా ఉందన్నారు. సోషియో ఎకనమిక్ సర్వేలో కవర్ అయినవారికి మాత్రమే ఆయుష్మాన్ భారత్ వర్తిస్తుందని, రాజస్థాన్ చిరంజీవి యోజన అన్నివర్గాలకు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఈస్కీంను ప్రైవేటు ఆసుపత్రులకు కూడా వర్తింప చేస్తోందని గెహ్లోత్ అన్నారు.

## జడ్జిల పదవీవిరమణ వయసు పెంపుపై ప్యానెల్‌ముందుకు న్యాయశాఖ నివేదిక



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తుల పదవీవిరమణ వయసును పెంచడం వల్ల పనితీరు సక్రమంగాలేని న్యాయమూర్తుల సర్వీసును కూడా పొడిగించినట్లవుతుందని దీనివల్ల ఇతర ప్రభుత్వ ఉద్యోగులపైనా ప్రభావం పడుతుందని, ఇదేవిధమైన డిమాండ్లు ఎదురవుతాయని న్యాయశాఖ పార్లమెంటరీ ప్యానెల్‌కు నివేదించింది. అత్యున్నతస్థాయి న్యాయవ్యవస్థలో జడ్జిల పదవీవిరమణ వయసును పొడిగించడం అనేది పారదర్శకంగాను, బాధ్యతా యుతంగాను ఉండాలని, ఉన్నతస్థాయి వ్యవస్థలో నియామకాల్లోకూడా పారదర్శకత ఉండాలనిసూచించారు. గడచిన జులైనెలలో న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు పార్లమెంటులో మాట్లాడుతూ న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. బీహార్ మాజీ డిప్యూటిసిఎం, రాజ్యసభ సభ్యుడు సుశీల్ మోడీ అధ్యక్షతన ఉన్న పార్లమెంటరీప్యానెల్‌ముందు న్యాయశాఖ ఇందుకు సంబంధించి ఒక నివేదికను అందచేసింది. అలాగే న్యాయశాఖ కూడా ప్యానెల్‌కు నివేదిక ఇచ్చింది. న్యాయవ్యవస్థ ప్రక్రియలు, సంస్కరణలు, హైకోర్టు,సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు పెంపు ఇతరత్రా అన్ని అంశాలతోకూడిన నివేదికను ఇచ్చింది. కొన్ని అనర్హమైన కేసులకు కూడా ఈ పదవీవిరమణ వయసు వర్తిస్తుందని, పనితీరు సక్రమంగా లేని, అనుకున్నస్థాయిలో పనితీరు లేనివారికి సైతం ఈ పదవీవిరమణ పెంపు వర్తిస్తుందని దీనివల్ల వ్యవస్థపై ప్రభావం పడుతుందని వివరించింది. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇదే డిమాండ్‌తో ముందుకు వస్తారని ఆందోళన వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థలో పెండింగ్‌కేసులను తగ్గించడం, పారదర్శకత పెంచిన విధానం ఆధారంగానే రిటైర్‌మెంట్ వయసును పొడిగించాలని సూచించింది. అంతేకాకుండా జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీచేయడంద్వారా కేసులపెండెన్సీని తగ్గించి పారదర్శకతను పెంపొందించిన తర్వాతనే పదవీవరమణవయసు పెంపును పరిశీలించాలని న్యాయశాఖ తన నివేదికలో వివరించింది. న్యాయమూర్తుల పదవీవయసు పెంపు ప్రతిపాదనలు అనేవి జలపాతం లాంటివని, కేంద్ర, రాష్ట్రాలు, ప్రభుత్వరంగసంస్థలు, కమిషన్లు ఇతర సంస్థల ఉద్యోగులుసైతం ఇదే డిమాండ్ లేవదీస్తారని, అందువల్ల సమగ్ర పరిశీలన తర్వాతనే ఈ అంశం నిర్ణయించాల్సి ఉంటుందని న్యాయశాఖ చెప్పింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 65 ఏళ్లు, న్యాయమూర్తులు 25 హైకోర్టుల్లో పనిచేస్తున్న జడ్జిల పదవీవిరమణ వయసు 62 సంవత్సరాలుగా ఉంది. రాజ్యాంగంలోని 114వ సవరణబిల్లును 2010లో పార్ల మెంటులో ప్రవేశపెట్టి రిటైర్‌మెంట్ వయసు హైకోర్టు న్యాయమూర్తులకు 65 ఏళ్లుగా ప్రతిపాదించారు. అయితే పార్లమెంటులో చర్చకు రాకపోవడంతో 15వ లోక్‌సభలోనే ఆ బిల్లు మురిగి పోయింది.

## జైలులో సత్యేందర్‌జైన్‌ను కలిసేందుకు అనుమతి నో

### సెల్‌లో కుర్చీటేబుల్‌కూడా తొలగించిన జైలు అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు అయి ప్రస్తుతం ఢిల్లీ జైలులో ఉన్న ఆప్ మంత్రి సత్యేందర్‌జైన్‌కు గడచిన 15 రోజులనుంచి సందర్శకులను అనుమతించడంలేదు. ఆయన సెల్‌లో ఉన్న టేబుల్,కకుర్చీ వంటివికూడా తొలగించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా నియమించిన కమిటీ అందచేసిన నివేదిక సిఫారసుల ప్రకారం జైలు అధికారులు చర్యలు తీసుకున్నారు. జైన్ ఉంటున్న సెల్‌లో సపర్యలు చేయించుకుంటున్న సిసిటివి విడియోలు లీక్‌కావడం, సందర్శకులను బయటినుంచి ఆయన్ను కలిసేందుకు అనుమతించడం వంటివి జరు గుతున్నట్లు కమిటీ వెల్లడించింది. అప్పటి జైలు అధిపతితో కుమ్మక్కు కావడం వల్లనే ఇదంతా జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. ఆనాటిజైలు అధిపతి సందీప్‌గోయల్‌పై క్రమశిక్షణ చర్యలుచేపట్టాలని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. సత్యేందర్‌జైన్‌కు జైలులో విఐపి సపర్యలు అందడంపై కమిటీ అభ్యంతరం వ్యక్తంచేసింది. సత్యేందర్‌జైన్‌కు సంబంధించిన విడియోలను పదేపదే లీక్‌చేయడం ఒక కుట్ర అని ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపరంగా బిజెపికి ఎంతో లాభిస్తుందని ఇలా కుట్రలుచేసారని ఆప్ ఆరోపించింది. ఈ విడియోలుఅన్నీ ఫిజియోథెరపీ, ఇంట్లో తయారుచేసిన భోనం వంటివి డాక్టర్లు, కోర్టులు కూడా క్లియర్‌చేసాయని ఆప్ వెల్లడించింది. తన పార్టీకి ఎన్నికల్లో అప్రతిష్ట తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఈ విడియోలు లీక్‌చేసారని ఆప్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌సైతం పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంత్రిగాఉన్న సత్యేందర్‌జైన్‌ను అరెస్టుచేసింది. నాలుగుకంపెనీ ల ద్వారా సొమ్మును లాండరింగ్ చేసినట్లు ఇడి అభియోగాలు నమోదు చేసింది.

# ఐఎన్‌టియుసి వర్గపోరుపై హైకమాండ్ ఫోకస్

### ఐదుగురుసభ్యులతో ప్యానెల్ నియామకం

### ఫిబ్రవరిలో మూడురోజులు ఐఎన్‌టియుసి ప్లీనరీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఇపుడు సంస్థాగత అనుబంధ విభాగాలపై ఫోకస్ పెట్టింది. పార్టీ కార్మిక విభాగం ఐఎన్‌టియుసిపై ఎక్కువ దృష్టిసారించింది. ప్రత్యేకించి ప్రస్తుత అధ్యక్షుడు సంజీవరెడ్డి, జార్ఖండ్ మాజీ ఎంపి సిఎస్‌దూబే వర్గాలమధ్య నడుస్తున్న కోల్డ్‌వార్‌పై నిఘా పెంచింది. ఐఎన్‌టియుసి కోసమే కాంగ్రెస్ హైకమాండ్ తారిక్ అన్వర్ అధ్యక్షతన ఐదుగురుసభ్యుల కమిటీని నియమించింది. ఉత్తరాఖండ్ మాజీ సిఎం హరీష్‌రావత్; ఎంపిలు కె మురళీధరన్, రాజమణి పటేల్, మాజీ ఎంపి ఉదిత్‌రాజ్‌లు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, సీనియర్‌నేత దిగ్విజయ్‌సింగ్‌లు మాజీ అధ్య క్షురాలు సోనియాగాంధీకి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈనిర్ణయం తీసుకు న్నట్లు పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. అంతే కాకుండా ఐఎన్‌టియుపిలో సంజీవరెడ్డి, మాజీ ఎంపి సిఎస్‌దూబేల మధ్య నడుస్తున్న ముఠాపోరును కూడా పరిశీలించింది. సభ్యత్వరికార్డులు పరిశీలిం చడం, ఈ రెండు వర్గాలపరిధిలో ఎన్ని సంఘాలు అనుబంధంగా వచ్చాయన్నది పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎఐసిసి ఇప్పటివరకూ సంజీ వరెడ్డి నాయకత్వంలోని ఐఎన్‌టియుసినే గుర్తించిందని వేణుగోపాల్ వివరించారు. ఇప్పటివరకూ ఐఎన్‌టియుసివ్యవహారాలపై ఈకమిటీ దృష్టిపె డుతుందని, అధ్యయన నివేదికను అధ్యక్షుడికి అందచేస్తుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అయినా రెండు వర్గాలమధ్య విభేదాలను పరిష్కరించుకోవాలని ఒకరిపై ఒకరు నమోదు చేసుకున్న కేసులు విత్‌డ్రాచేసుకోవాలని వేణుగోపాల్ సూచించారు. అలాగే ఐఎన్ టియుసి నాయకత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఇందుకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 22,23,24 తేదీల్లో ఐఎన్‌టియుపి ప్లీనరీ నిర్వ హించనున్నారు. రాష్ట్రస్థాయిలో ఇందుకు సంబంధించి సదస్సులు నిర్వహిస్తున్నారు. కేరళరాష్ట్ర కన్వెన్షన్ ఇడుక్కిలోని తెక్కడిలో ఈనెల 21,22 తేదీల్లో నిర్వహించారు. జాతీయ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్ ఈసద స్సులోనే ఐఎన్‌టియుసి విభాగాన్ని ఎఐసిసి పట్టించుకోవడంలేదని తారిక్ అన్వర్‌దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం కేంద్రంలోనడుస్తున్న ప్రభుత్వమే కొనసాగితే ఇక ప్రభుత్వరంగంలో ఒక్కపరిశ్రమకూడా నిలవదని చంద్రశేఖర్ ఆరోపించారు. కేవలం ఐఎన్‌టియుసి ఒక్కటేకాదు దేశంమొత్తం ఉద్యోగులు కార్మికులుసైతం దృష్టిసారించాలని ఆయన సూచించారు. నాలుగకోట్లమంది కార్యకర్తలున్న అతిపెద్దట్రేడ్‌యూనియన్ ఐఎన్‌టియుసి అని ఈదేశ సార్వభౌమత్వం, రాజ్యాంగపరిరక్షణకు కీలకపాత్రపోషించేసత్తా ఉందని ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు.

## 26యేళ్లకే 21 పెళ్లిళ్లు: తమిళనాడులో నిత్యపెళ్లికొడుకు అరెస్టు

**చెన్నై:** పట్టుమని 30 ఏళ్లకూడా నిండని ఒక యువకుడు 21 పెళ్లిళ్లు ఒకరికి తెలియకుండా ఒకరిని చేసుకుని చివరకు కటకటాల పాలయ్యాడు. కేవం 26 ఏళ్లవయసులోనే ఈ రికార్డుసాధించినట్లు గర్వపడుతున్న ఈడిని తమిళనాడుపోలీసులు కటకటాల వెనక్కినెట్టారు. తంజావూర్‌జిల్లా రామనపూడికి చెందిన కార్తీక్‌రాజా మార్చినెలలో రాణి అనే యువతిని పెళ్లిచేసుకున్నాడు. కట్నం కింద ఐదెకరాల భూమి, బంగారంతోపాటు లక్షన్నర నగదు కార్తీక్‌కు ఇచ్చారు. ఇచ్చిన కట్నం మొత్తం తీసుకుని కార్తీక్ జంప్ అయ్యాడు. దీనితో భార్య రాణిపోలీసులకు ఫిర్యాదుచేసింది. రంగంలోకి దిగిన పోలీసులు కార్తీక్‌ను గాలించి పట్టుకుని విచారించిన పోలీసులు విస్తుపోయారు. కార్తీక్‌రాజాకు రాణితోసహా ఇప్పటివరకూ 21 పెళ్లిళ్లు జరిగినట్లు వెల్లడి అయింది. విలాసజీవితానికి అలవాటుపడి డబ్బులకోసమే ఈమార్గం ఎంచుకున్నట్లు చెప్పాడు. పెద్దపెద్ద ఉద్యోగాలుచేస్తున్నట్లు చెపితే పెళ్లి చేసుకున్నా భారీ కట్నం ఇస్తారని ఆ కట్నంతో ఎంజాయ్‌చేయచ్చునిభావించిన కార్తీక్‌రాజా ఈ మెగాప్లాన్‌తో ఎంజాయ్‌చేయసాగాడు. పెళ్లయిన తర్వాత ఒక్కోభార్యవద్ద కనీసం ఐదునెలలుకూడా ఉండేవాడుకాదు. మొత్తం 13 జిల్లాల్లో 21 పెళ్లిళ్లు చేసుకున్నట్లు తేలింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో గతంలో పెళ్లిచేసుకున్న 20 మంది భార్యలు కూడా పోలీసులకు ఫిర్యాదుచేసారు. అందరి ఫిర్యాదులను స్వీకరించిన విచారణచేస్తున్న పోలీసులు నిత్యపెళ్లికొడుకువద్ద ఓ ఆడికారుమాత్రమే ఉందని, బంగారం, నగదు నట్రా ఏమి లేవని తేల్చారు.

## ఇనుప తుక్కు డీలర్ దంపతుల హత్యలో మాస్టర్‌మైండ్ 12 యేళ్ల మైనర్



**ఘజియాబాద్, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో దోపిడీ దొంగతనంతోపాటు ఇద్దరు వయోవృద్ధ దంపతులను చంపిన కేసులో పోలీసులు 12 ఏళ్ల బాలుడితోపాటు మరో ఇద్దరిని అరెస్టుచేసారు. గతనెల 22వ తేదీ 60 ఏళ్ల ఇబ్రహీం అనే ఒక తుక్కుడీలర్ తన ఇంట్లోనే చనిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆతని భార్య హజ్రా కూడా ఖాళీస్థలంలోని ఒక బాత్‌రూమ్‌వద్ద అచేతనంగా పడి ఉంది. ఆమె కంఠంచుట్టూ ఒక వస్త్రాన్ని చుట్టి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దొంగతనం హత్యకు ఒక 12 ఏళ్ల బాలుడు మాస్టర్‌మైండ్ అని తెలుసుకని పోలీసులు నివ్వెరపోయారు. ఈబాలుడు గతం నుంచే దంపతులు ఇద్దరికీ తెలుసునని మరో ముగ్గరిని కలుపుకుని ఇంటిని దోపిడీ చేయాలని పథకం వేసాడు. తుక్కు విక్రయం ద్వారా ఇబ్రహీం భారీ ఎత్తున సొమ్ములు కూడబె ట్టాడన్న భావనతో వీరు అంతా కలిసి దోపిడీ చేయడంతోపాటు ఈదం పతులను హత్యచేసారు. ఈ బాలుడితోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేసారు. మంజేశ్, శివమ్ అనే ఈ ఇద్దరితోపాటు మైనర్ బాలుడు కూడా ఉన్నాడు. నాలుగో నిందితుడు సందీప్ పరారీలో ఉన్నాడు. అంతేకాకుండా వీరినుంచి 12 వేలరూపాయలు, ఒకమొబైల్‌ఫోన్, బంగారుగొలుసును స్వాధీనం చేసుకున్నట్లు ఘజియాబాద్ సీనియర్‌పోలీస్ అధికారి ఇరాజ్ రాజా వెల్లడించారు.

## అటల్‌బిహారీ అంటేనే అజాతశత్రువు: మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్



**న్యూఢిల్లీ,డిసెంబరు 25:** దివంగత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి అజాతశత్రువు అని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పేర్కొన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో రాజ్యాంగ నిర్మాత బిఆర్‌అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించడమేకాకుండా, బిజెపి మనుస్మృతి ఆధారంగా పనిచేయదని కేవలం భీమ్‌స్మృతి లేదా భారతీయ రాజ్యాంగ విధానాలకు అనుగుణంగా నడుస్తుందని గర్వంగా చెప్పిన వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. బిజెపి అంటే ఒక ప్రత్యేక విభాగం లేదా వర్గానికి చెందినపార్టీ అన్న అపప్రథను అటల్‌జీ తొలగించారని ఆయన సిద్ధాంతాలు ఆలోచనలే ఇందుకు కారణమని కోవింద్ అన్నారు. రామ్‌నాథ్‌కోవింగ్ అటల్‌బిహారీ వాజ్‌పేయి స్మారక ఉపన్యాసం చేసారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఇండియా ఫౌండేషన్ ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన పాల్గొనిప్రసంగించారు. సుపరిపాలనతోనే సామాజిక సాధికారత సాధ్యం అవు తుందని చాటిచెప్పారని, ఆయన హయాంలో సంక్షేమంలో పారదర్శకత సుపరి పాలనకు నాంది పలుకుతుందన్న ఏకైక దృక్పథంతో నడిచేవారన్నారు. మాజీ ప్రధాని ఒక రాజకీయ వేత్త, కవి, భయంలేని వ్యక్తి అని, సానుభూతి తత్వం మెండుగా ఉన్న ప్రముఖుడని, అన్నింటికంటేముఖ్యంగా శత్రువులే లేని అజాతశత్రువు అని ఆయన కొనియాడారు.



## పెళ్లికి నిరాకరించిందని నడిరోడ్డుపై దాడి

**భోపాల్, డిసెంబరు 25:** తనను పెళ్లిచేసుకోడానికి నిరాకరించిందని 19 ఏళ్ల యువతిని ఒక యువకుడు నడిరోడ్డుపైనే అత్యంత పాశవికంగా దాడిచేసి పిడి గుద్దులు కురిపించాడు. అంతటితో ఆగకుండా ఈ దృశ్యాన్ని తనమిత్రునితో విడియో షూట్‌ఛేయించాడో ప్రబుద్ధుడు. పిడిగుద్దులు, జట్టుపట్టి ఈడ్చుకుని వెళ్లడం, కాలితో బలంగా తన్నిన కారణంగా ఆయువతి రోడ్డుపక్కనే స్పృహ తప్పి పడిపోయింది. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమా చారం అందించడంతో వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్పించి కేసు నమోదుచేసారు. దాడికపాల్పడిన ఘనుడు, ఆతడి మిత్రునిపై కేసులు నమోదుచేసారు. మధ్యప్రదేశ్‌లోని రేవాజిల్లాలోని మౌగంజ్ ప్రాంతంలో ఈసంగటన చోటుచేసుకుంది. ఈదాడికి పాల్పడిన పంకజ్ త్రిపాఠిని ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌నుంచి అదుపులోకి తీసుకుని అరెస్టుచేసారు. అలాగే సంఘటనలో విడియోతీసిన ఆతడి మిత్రుడిని కూడా అరెస్టుచేసి ప్రస్తుతం వారిని ఇంటరాగేట్ చేస్తున్నారు. ఈ యువతి తనను పెళ్లిచేసు కోడానికి నిరాకరించిందని, ఆమె కుటుంబం మాపెళ్లిన అంగీకరించలేదని అందువల్లనే తనకు కోపం వచ్చిందని నిందితుడు చెప్పాడు. ఇద్దరిమధ్య ఏదో వివాదం నడుస్తోందని, అందువల్లనే ఈ యువకుడు ఈమెను విపరీతంగా కొట్టాడని, స్పాట్‌లో ఉన్న ప్రజలు తమకు సమాచారం ఇచ్చారని, స్పాట్‌కు వెళ్లేసరికి ఆయువతి పడిపోయి ఉందని, వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్సచేయించిటన్లు అదనపు ఎస్‌పి అనిల్ సోంకార్ తెలిపారు. ఈ వ్యక్తి మౌంగంజ్‌పట్టణంలోని ఢేరా గ్రామానికి చెందినవాడని, ఆయువతి మరొక ప్రాంతంలో తల్లితండ్రులతో కలిసి ఉంటున్నదని చెప్పారు. వైరల్ అయిన విడియో ఆధారంగా పోలీసులు కేసులునమోదుచేసారు. ఈ సంఘటనను దాడిని విడియోతీసిన వ్యక్తిపై ఐటి చట్టం ప్రకారం కేసునమోదుచేసినట్లు అదనపు ఎస్పీ తెలిపారు.

# మద్యం బానిసలకు పిల్లల్ని ఇవ్వకండి

### మద్యానికి బానిసైన తన కుమారుడి విషాదగాథను గుర్తు చేసిన కేంద్రమంత్రి కౌశల్‌కిశోర్



**లక్నో, డిసెంబర్ 25:** మద్యానికి బానిసైన ఓ అధికారికంటే రిక్షా కార్మికుడు లేదా కూలీ..పెళ్లి కొడుకుగా మంచి ఎంపిక అని కేంద్ర గృహనిర్మాణశాఖ సహాయ మంత్రి కౌశల్‌కిశోర్ అన్నారు. తమ కుమార్తెలు, అక్కాచెల్లెళ్లను మద్యానికి బానిసైనవారికి ఇవ్వొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లంభువా అసెంబ్లీ నియోజకవర్గంలో మద్యం అలవాటు విముక్తిపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. మద్యానికి అలవాటైనవారి జీవితకాలం చాలా తక్కువని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి తనకు వ్యక్తిగతంగా ఎదురైన విషాద సంఘటనను గుర్తు చేశారు.“ నేను ఒక ఎంపీగా, నా భార్య ఓ ఎమ్మెల్యేగా ఉండి కూడా మద్యానికి అలవాటైన మా కుమారుడి ప్రాణాలను కాపాడుకోలేకపోయాం. అలాంటప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? అని ఆయన అన్నారు.“ మా కుమారుడిని డి అడిక్షన్ కేంద్రంలో చేర్చాం. ఆ చెడు అలవాటు మానేస్తానని భావించి..ఆరు నెలలకే అతడు పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ తాగడం మొదలుపెట్టాడు. చివరకు రెండేళ్ల క్రితం చనిపోయాడు. అప్పుడు అతని కుమారుడి వయసు కేవలం రెండేళ్లే అని మంత్రి వాపోయారు. నేను నా కుమారుడిని రక్షించుకోలేకపోయా..దాంతో అతడి భార్య ఏకాకిగా మారింది. మీరు మీ కుమార్తెలు, అక్కాచెల్లెళ్లకు ఇలాంటి పరి స్థితి రాకుండా కాపాడండి అంటూ మంత్రి కౌశల్‌కిశోర్ విజ్ఞప్తి చేశారు. మద్యానికి బానిసలై ప్రపంచంలో యేటా 20 లక్షలమంది చనిపోతున్నారని ఆయన గుర్తు చేశారు. 80 శాతం క్యాన్సర్ మరణాలకు పొగాకు, సిగరెట్లు, బీడీల అలవాటే కారణమని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితులను కాపాడేందుకు డీ అడిక్షన్ కార్యక్రమాల్లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని మంత్రి కౌశల్‌కిశోర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లోనూ దీనిపై అవగాహన కలిగించాలని సూచించారు.

# హిమాచల్ అసెంబ్లీ బిజెపి నేతగా జైరామ్‌ఠాకూర్

### మాజీ సిఎంను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజెపి ఎమ్మెల్యేలు



**సిమ్లా, డిసెంబరు 25:** హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన జైరామ్‌ఠాకూర్ బిజెపి శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఠాకూర్ అసెంబ్లీలో ఇకపై విపక్షనేతగా కొనసాగుతారు. హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపినుంచి కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలుచేపట్టినసంగతి తెలిసిందే. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో 40 స్థానాలను గెలుచుకుంది.బిజెపి 25 స్థానాలకు పరిమితం కాగా స్వతంత్రులు మూడుస్థానాల్లో గెలిచారు. ఠాకూర్ 24 మంది బిజెపి ఎమ్మెల్యేలు మద్దతివ్వడంతో ఏకగ్రీవంగా విపక్షనేతగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ కమిటీ అధిపతి సీనియర్ పార్టీనాయకుడు మంగళ్‌పాండే ఠాకూర్ ఎన్నికను ప్రకటించారు. బిజెపి ఎమ్మెల్యేలంతా సమా వేశం అయి విపక్ష నేత ఎన్నికపై చర్చలుజరిపారు. ఠాకూర్‌తో పాటు రాష్ట్ర బిజెపి చీఫ్ సురేష్ కశ్యప్, రాష్ట్ర బిజెపి ఇన్‌ఛార్జి, కోఇన్‌ఛార్జి అవినాశ్‌రాయ్ ఖన్నా, సంజయ్ టాండన్, కేంద్రపరిశీలకులు వినోద్ తావ్డాలు కూడా ఈ సమా వేశంలో పాల్గొన్నారు. జైరామ్‌ఠాకూర్ సేరజ్‌స్థానంచి అత్యధిక మెజార్టీతో ఎన్నికయ్యారు.

## 66.17 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

### 66.85 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 25:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 2.63 లక్షలకేసులు వెలుగులోకి రాగా మొత్తం కరోనా బాదితులు 66.17 కోట్లకుపెరిగారు. అలాగే మరణాలుకూడా 66.85 లక్షలకు పెరిగాయి. మరో 38,776 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.,41కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.24కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 19.78 లక్షలమందిచనిపోయారు. మరో 7854 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.76 లక్షలమంది చనిపోయారు. మరో 9422 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.54 కోట్లమందికి వైరస్‌సోకి 15.09 లక్షలమందిచనిపోయారు. మరో 10,301 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.09 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.65 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.40 లక్షలమందిచనిపోయారు. మరో 10,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.40 కోట్లవరకూ నమోదుకాగా మరో 12.22 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులు వెలుగులోకిరాగా 2.58,321 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయితే మరో 4,44,448 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 23,196మందిచనిపోయారు. రికవరీలు 1.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,29,270మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించి ఆదేశాలను అప్రమత్తం చేసింది.

## దత్తతలో చీరలు దుప్పట్లు పంపిణీ



**మాడుగుల డిసెంబరు 25 ప్రభాతవార్త**

మాడుగుల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం తమ దత్తత గ్రామమైన ఎం.రామచంద్రపురం లో ఇంటింటికి వెళ్లి దుప్పటి చీర అందజేశారు. సమితి చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా గిరిజనులకు దుప్పట్లో చీరలు అందజేయడం జరిగిందని సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ కే శ్రీనివాసరావు, సభ్యులు పి బలరాం కే రాజుకొండ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**మాడుగుల డిసెంబర్ 25 ప్రభాతవార్త**



మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలు ఆదివారం మాడుగులలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ప్రధాని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత్ ప్రధానిగా ఆయన అందించిన సేవలు, తీసుకున్న నిర్ణయాలు, తీసుకొచ్చిన సంస్కరణలు నేటికీ ఆదర్శనీయమని పలువురు నాయకులు కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే నేటి ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పుట్ట గంగయ్య దంగేట్ సూర్యారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మండల సుబ్బలక్ష్మి ఆ పార్టీ నాయకులు పుట్ట రాంబాబు జి జగన్నాథరావు కె వెంకటేశ్వరరావు నాయుడు, కోసూరి అప్పారావు పాతరపల్లి అప్పారావు ఉండూరు రాజు, కే సన్యాసిరావు, డి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిస్సి ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు

**చింతపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త**



కరుణామయుడైన యేసు క్రీస్తు జన్మదిన వేడుకలు మండలంలోని అన్ని ప్రార్ధనా మందిరాలలో ఘనంగా నిర్వహించారు. అతి సుందరంగా ముస్తాబైన ప్రార్ధనా మందిరాలలో(చర్చిలు) విద్యుత్తు దీపకాంతులతో క్రిస్మస్ సందడి నెలకొంది. శనివారం అర్ధరాత్రి నుండే క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం అంతర్ల గ్రామంలోని నిస్సి ప్రార్ధనా మందిరంలో(చర్చి) సంఘ కాపరి జాన్ మాస్టర్ దంపతులు సంఘ సభ్యులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు, కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో సమస్యలు లేని ఆనందకర జీవితం గడపడం ఏసుక్రీస్తు బోధనల సారాంశం అన్నారు. క్రైస్తవ విశ్వాసులకు శాంతి సందేశాన్ని అందించిన జీసస్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు శాంతియుతంగా జీవనం గడపాలని, ప్రతీ ఒక్కరిని ప్రేమించాలని క్రిస్మస్ సందేశాన్ని సంఘ కాపరి తెలిపారు. క్రిస్మస్ కార్యక్రమంలో భాగంగా పాటలు, నృత్యాలు, పలు వేషధారణలతో చర్చిలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు.చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చింతపల్లిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు, వృద్ధులకు, వితంతువులకు,నూతన వస్త్రాలు పంచిపెట్టారు. అనంతరం మతాలకతీతంగా విచ్చేసిన సోదరీ సోదర మణులకు చక్కటి విందును ఏర్పాటు చేశారు.

## ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**మార్పులు, చేర్పులకు ఆధార్ కేంద్రం ఎంతో ఉపయోగం -చౌడుపల్లి సర్పంచ్ లలిత, ఎంపిటిసి సభ్యురాలు మీనా కుమారి**

**చింతపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త**



మండలంలోని చౌడుపల్లి సచివాలయం-1 కేంద్రంలో స్థానిక సర్పంచ్ గెమ్మెల లలిత, ఎంపిటిసి సభ్యురాలు మీనాకుమారిలు శాశ్వత ఆధార్ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ కార్డులో ఏర్పడిన అక్షర దోషాలు, వయసు తప్పుగా నమోదు కావడం తదితర కారణాల రీత్యా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేని అనేక మంది ఆధార్ కార్డు లబ్దిదారుల అవసరార్థం ఆధార్ కేంద్రం అవసరం ఏర్పడిందని, ఈ సమస్యలను అధిగమించేందుకు సచివాలయంలో నేడు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. సున్నా నుండి ఐదు ఏళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందించేందుకు ఆ శాఖ అధికారులు ఆధార్ కార్డులు తీసుకు రావాలని తల్లిదండ్రులకు సూచించడంతో అవి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ లలిత ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారి లు ఉన్నతాధికారులతో చర్చించి సమన్వయంతో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో ఆధార్ కార్డులలోని తప్పొప్పులను మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఉపయోగపడుతుందనోపాటు చిన్నారు, తల్లిదండ్రుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని వారు తెలిపారు. ఈ ఆధార్ కేంద్రం ద్వారా సచివాలయ పరిధిలోని వారే గాక ఇతర పంచాయితీల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ లబ్ధిదారులకు వారు సూచించారు. వైకాపా నాయకులు సింహాచలం, మత్స్యలింగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్




**చింతపల్లి డిసెంబరు25 ప్రభాతవార్త**

ఈనెల 28న నర్సీపట్నం వస్తున్న ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి హైడ్రోపవర్ ప్రాజెక్టు రద్దుపై ప్రకటన చేసి ఆదివులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హైడ్రోపవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్, బోనంగి చిన్నయ్య పడాల్ తెలిపారు. ఆదివారం ఆయన ఈ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్‌తో కలిసి ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్టు బాధిత గిరిజనులతో ఎర్రవరం గ్రామంలో సమీక్షించారు. చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ చింతపల్లి కొయ్యూరు సరిహద్దు ప్రాంతమైన ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్టుపై గిరిజనులు తమ హక్కుల్ని ఆదివుల్ని కాపాడుకుంటూ పోరాటం చేస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. హైడ్రోపవర్ ప్రాజెక్టు ప్రాంతం అటవీ ప్రాంతం అయినందున గిరిజనులకు ఎటువంటి సంబంధం లేదని ప్రభుత్వం అపోహ కల్పిస్తుందని 5వ షెడ్యూల్ ప్రాంతమంతా గిరిజనుల ప్రాంతమే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గిరిజనులకు హక్కులున్న పది పీ ప్రభుత్వానికి హక్కు, లేదన్న విషయాన్ని 1995లో అనంతగిరి మండలం ఒక గ్రానైట్ క్వారీ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంట్ ఈ రాష్ట్ర ప్రభుత్వం చదవాలని సూచించారు. బాక్సైట్ విషయంలో 97 ఒక జీవో రద్దు చేశామని గొప్పలు చెప్పుకున్నటువంటి ప్రభుత్వం హైడ్రో పవర్ ప్రాజెక్టు గిరిజన ప్రాంతం కాదా అని ప్రశ్నించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఇస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ తీర్మానం వ్యతిరేకమైనదని గిరిజన సలహా మండల్లో ఆమోదం జరిగిందా లేదా అని, జరిగితే గవర్నర్ ఆమోదం పొందాలని ఇన్ని రాజ్యాంగబద్దమైనటువంటి అడ్డంకులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్నటువంటి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే మరింత గిరిజన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇదే కాకుండా అనంతగిరి మండలంలో రెండు ప్రాజెక్టులు, విజయనగరంలో ఒక ప్రాజెక్టు ఉన్నాయని మొత్తం గిరిజన ప్రాంతమే నాశనమవుతుందని అన్నారు. 28న నర్సీపట్నం వస్తున్న ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టు బాధితులు సమస్య వినతిపత్రం ఇవ్వటానికి సమయం కల్పించాలని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత గిరిజన గ్రామాల ప్రతినిధులు బాలన్న, చినరాజు, వెన్నెస్వామి, మంగరాజు, రాజు, ఇతర గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.


## కొత్తపల్లి జలపాతానికి పర్యాటకుల సందడి

**జి.మాడుగుల, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



క్రిస్మస్ ఆదివారం సెలవు కావడంతో భారీగా ఎపుడు రాని విధంగా కొత్తపల్లి జలపాతానికి సుమారు 2800 మంది టూరిస్టులు వచ్చారని మేనేజర్ ఆర్. నవీన్, సూపర్‌వైజర్ వి.అభి తెలియజేశారు. ఈ సందర్భంగా భారీ భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం ఇటు వంజంగి అటు లంబసింగి చూసుకొని మధ్యలో వున్న కొత్తపల్లి జలపాతానికి వచ్చి స్నానాలు చేసి భోజనాలు చేసి వెళుతున్నారని ఆయన తెలిపారు. ఐటిడిఏ పీఓ ఈ ప్రాంతంలో కొన్ని బాత్‌రూంలు, గార్డెన్ పార్క్, కింద జలపాతం భాగంలో మెట్లు, రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేస్తే బావుంటుందని, సౌకర్యాలను ఏర్పాటు చేయడంవల్ల పర్యాటకులు మరింతగా ఈ ప్రాంతాన్ని సందర్శించే అవకాశం ఉంటుందని పర్యాటకులు తెలిపారని వారన్నారు.

## చోడవరంలో రోడ్లు పరిశీలించిన జనసైనికులు



**చోడవరం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివిఎస్ఎన్ రాజు చోడవరం పట్టణంలో ప్రజలు, పాదచారులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులు చూసి చోడవరం పట్టణమంతా తిరిగి రోడ్లు పరిశీలించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో ఎక్కడ అభివృద్ధి కనపడలేదని అలాగే ఉన్న సిమెంట్ రోడ్లు తవ్వి పైప్ లైన్లు వేయడం వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే తవ్విన రోడ్లను వెంటనే యుద్ధ ప్రాతికిపై సీసీ వేసి రోడ్లు సరిచేయాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు కూడా తెలియజేస్తామన్నారు. ఈ క్రమంలో చోడవరం జనసైనికులు పట్టణ ప్రెసిడెంట్ గునూరు మూలి నాయుడు, రమేష్, మూర్తి జన సైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చోడవరం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వెంకన్నపాలెం గ్రామం అంతా క్రిస్మస్ వేడుకలతో కోలాహలంగా మారింది. ప్రత్యేక ఆహ్వానితులైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరగడం సిమ్మి నాయుడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, మొల్లు స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విమిత ల్యాబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**పీఎం పాలెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



విమిత ల్యాబ్ ఆధ్వర్యంలో తారా మసీద్ మద్దిలపాలెం ప్రాంతంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు, జె దుర్గారావు రోగులను పరీక్షించి షుగరు, బీపీ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు సుమారు 500 మందికి పంపిణీ చేశారు. సహాయ సహకారాలు అందించి ఉచిత మందులు సమకూర్చిన విమిత ల్యాబ్ మార్కెటింగ్ సభ్యులైన మధుసూదన్ రావు, జ్ఞానేశ్వర్‌కు డా.సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో మసీదు సభ్యులైన అబ్దుల్ రజాక్, మదీనా మహమ్మద్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక



**పీఎం పాలెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

పాలకొండ సేమ్ ఏజ్ గ్రూపు పేరున గల పూర్వ విద్యార్థుల సంఘం ఆదివారం భీమిలి సముద్ర తీరంలో సువిరా గెస్ట్‌హౌస్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి ముచ్చట్లు మాట్లాడుతూ సంఘంలో ఉన్న తమ ప్రస్తుత ఎదుగుదలకు తమ చిన్నప్పటి విద్య, మిత్రుల సహకారమే కారణమని తెలియజేశారు. ఈ సంఘంలో సభ్యురాలైన శంభాన రూపవతి మాట్లాడుతూ ఇటువంటి ఆనంద కలయికలు ఆరోగ్యంతో పాటు ఆనందాన్ని కలగజేస్తాయని తెలుపగా, పాలకొండ సమీప కుమ్మరి గుంట గ్రామ సర్పంచు ప్రముఖ వైసిపి నాయకుడు కుణితల లక్ష్మణ్ రావు ఇటువంటి సభలతో పాటు సేవా కార్యక్రమాలు చేయాలని దానికి తనవంతు సాయం అందిస్తానని తెలియజేశారు. నిరుపేద మిత్రులకు ఆర్థిక సహాయాన్ని ప్రతినెలా అందించాలని అలాగే సభ్యుల ఆరోగ్య విషయంలో ఉచిత వైద్య శిబిరాలు నడపాలని, పేద విద్యార్థుల విద్యకై సహాయం చేయాలని కోరారు. ఆటలు పాటలతో రోజంతా హాయిగా గడిపిన తమ ఈ ఆత్మీయ కలయిక ఎంతో ఉల్లాసాన్ని అందించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సూర్య హాస్పిటల్ మేనేజర్ పడాల బాబ్జి, స్టేట్ బ్యాంక్ అధికారి వెంకటేశ్వర దాస్, స్టేట్ బ్యాంక్ ఉద్యోగ నాయకుడు పోలుబోతు శ్రీనివాస్ అలాగే స్టీల్ ప్లాంట్ అధికారి కే వేణు, శ్రీకాకుళం జిల్లా బందపల్లి ఆశ్రమ విద్యాలయ ప్రిన్సిపాల్ బులుసు లలిత, పాలకొండ ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి డా.కే చిరంజీవి, విశాఖపట్నం డాల్టన్ విద్యాసంస్థల అధినేత రెడ్డి, శ్రీకాకుళం పంచాయితీరాజ్ డిఈ నారాయణమూర్తి, ఆయుర్వేద వైద్యుడు చిరంజీవి పాత్రో, రిటైర్డ్ కల్నల్ ఎం.సి.హెచ్ రావు, ఇతర మిత్రులు పాల్గొన్నారు. ముక్కావిల్లి శ్రీనివాసరావు పాటలతో ఈ కార్యక్రమం ఆద్యంతం అలరించారు. హైదరాబాద్ నుండి శ్రీకాకుళం జిల్లా నుండి మిత్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## శిల్పారామంలో అలరించిన జానపద నృత్యాలు



**పీఎం పాలెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 25న సాయంత్రం 6గం.కు శ్రీ సాయి వెంకటేశ్వర భరత నాట్య బృందం, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శింపబడినవని పరిపాలనాధికారి తెలిపారు.

## జాతి గర్వించదగ్గ నేత అటల్ బిహారీ వాజ్‌పేయి

**గొలుగొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదిన వేడుకలు గొలుగొండ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిజెపి రాష్ట్ర మహా సంపర్క అభియాన్ ప్రముఖ గాదె శ్రీనివాసరావు మాట్లాడుతూ వాజ్‌పేయి జాతి గర్వించదగ్గ నేతని, నేడు బిజెపి ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా ఉందంటే దానికి వారి మార్గదర్శమే కారణం అన్నారు. ప్రతి కార్యకర్త వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరికీ పళ్ళు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పైల సత్య రాంప్రసాద్, మండల ఓబీసీ మోర్చ్ అధ్యక్షులు జి రవికుమార్, యువమోర్చా అధ్యక్షులు కనకరాజు, సైనిక సెల్ జిల్లా కో-కన్వీనర్ పండా శ్రీనివాసరావు, మండల నాయకులు మజ్జి రామకృష్ణ పాల్గొన్నారు.

## వరాహనరసింహ స్వామి దేవాలయానికి కూరగాయలు



**హుకుంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రం నుంచి సింహాచలంలో వరాహ నరసింహ స్వామి దేవాలయానికి కూరగాయలు, గుమ్మడికాయలు మంగళ వారం పంపించారు. స్థానిక కోరిబిల్లి కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో స్థానికంగా పండే కూరగాయలు, చింతకాయలను సేకరించి, కొనుగోలు చేసి వాటిని ప్రత్యేక వాహనంలో దేవస్థానానికి పంపించామని దేవాలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలకు వీటిని వినియోగిస్తారని ఆమె తెలిపారు. మండల కేంద్ర వాసులు, స్థానిక భక్తులు పలువురు సహకారంతో వీటిని సమకూర్చామని తెలిపారు. దేవాలయాల్లో ఈ కూరగాయాలు ముక్కోటి ఏకాదశి నాడే కాకుండా దేవాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే సమయాల్లో అన్నదాన కార్యక్రమాలకు మండలం నుంచి కూరగాయలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామరాజు, జగమ్మ, మనికంఠ, భవాని, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెండాకొండా అందాలు చూసేందుకు పర్యటకుల క్యూ

**హుకుంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్రాలో అత్యంత ఎత్తైన శిఖరంగా గుర్తింపుపొంది పర్యాటక ప్రాంతాంగా అభివృద్ధి చెందుతున్న జెండాకొండా (సీతమ్మపర్వతం) అందాలను చూసేందుకు ఆదివారం పర్యటకులు భారీగా తరలివచ్చారు. జెండాకొండలో మంచు అందాలు, అందమైన మేఘాలు, సూర్యోదయం ప్రకృతి రమణీయతను ఆశక్తిగా తిలకించారు. అదే ప్రాంతంలో ఉన్న తేనెపట్టు గృహ, దిన్సరాళ్లు, ఓలుబెడ్డా గ్రామ సమీపంలో ఉన్న హుండీ జలపాతం, గుడ్డిగుమ్మి జలపాతం, గొడుగురాయి జలపాతం ప్రాంతాల్లో సందడి చేశారు. ఎత్తైన శిఖరం, అందమైన ప్రాంతాలు కావడంతో అక్కడ అందాలు చూసేందుకు శని, ఆదివారలు పర్యటకులు క్యూ కడుతున్నారు. జెండాకొండా ఎక్కేందుకు మంచి రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తే పర్యటకంగా ఇంకా అభివృద్ధి చెందుతుందని పలువురు పర్యాటకులు కోరారు.

## వాసవి కుటుంబ సురక్ష పథకం కింద ఐదు లక్షలు చెక్కుల పంపిణీ

**మాడుగుల డిసెంబర్ 25 ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టకరంగా నిర్వహిస్తున్న వాసవి కుటుంబ సురక్ష పథకం కింద ఆదివారం 18 మంది లబ్ధిదారులకు చెక్కుల రూపంలో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్టు వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ ఎస్.శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఈ మేరకు అనకాపల్లిలో గల అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో మూడు నాలుగు ఐదు రీజియన్‌కి సంబంధించిన నాలుగు క్లబ్ నుంచి వచ్చిన వాసవి క్లబ్ సభ్యులకు రెండవ చెక్కు ఇద్దరికీ, మూడవ చెక్కు 12 మందికి, నాలుగవ చెక్కు కింద నలుగురుకి మొత్తం 18 మందికి సుమారు రూ.5 లక్షలు చెక్కల రూపంలో అందించడం జరిగిందని చెప్పారు. వాసవి కుటుంబ సురక్ష పథకం లబ్ధిదారులకు ఎంతో చేదోడు వాదోడుగా ఉంటుందన్నారు. వాసవి క్లబ్ అనకాపల్లి, వాసవి క్లబ్ వనితా అనకాపల్లి, వాసవి క్లబ్ అనకాపల్లి రూరల్ వాసవి క్లబ్, అగనంపూడి వనితా, ఆగనంపూడి వాసవి క్లబ్, పరవాడ వనితా పరవాడ పెదగంట్యాడ రీజన్ త్రీలో ఉన్న క్లబ్బులు సత్యవరం మంగవారం చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో క్లబ్బులకు చెందిన సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిస్టిక్ గవర్నర్ శ్రీనాథ్ శ్రీను క్యాబినెట్ సెక్రటరీ వికెఎస్పీ ఇన్‌చార్జి కేవీ సత్యనారాయణ ఈ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటేరియట్ ట్రెజరర్లు హాజరవుగా మొట్టమొదటిసారిగా మూడవ నాలుగవ చెక్కులను కూడా ఇప్పించడం చాలా ఆనందంగా ఉందని గవర్నర్ శ్రీనాథ్ శ్రీను చెబుతూ ఇందుకు సహకరిం చిన ప్రజాతీయ అధ్యక్షులుపాత సుదర్శన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో విజేత విజయనగరం జిల్లా జట్టు

**యలమంచిలి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు జరిగిన 6వ రాష్ట్ర బాల బాలికల సబ్ జూనియర్ అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచిన విజయనగరం జిల్లా బాలుర జట్టు, కడప జిల్లా బాలికల జట్లకు అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు డా.భీశెట్టి సత్యవతి, డా.విష్ణుమూర్తి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మలు ట్రోఫీలను అందజేశారు. జిల్లా వాలీబాల అసోసియేషన్ కార్యదర్శి జి.వి.వి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో ఈ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. ఆదివారం రాత్రి జరి గిన ఫైనల్స్‌లో బాలుర విభాగంలో హోరా హోరీగా విజయనగరం-శ్రీకాకుళం జట్లు, బాలికల విభాగంలో కృష్ణా- కడప జిల్లాల క్రీడాకారుల తలపడ్డారు. వందల క్రీడాభిమానులు పోటీలను ప్రత్యక్షంగా వీక్షించారు. బాలుర వాలీబాల్ పోటీల్లో రన్నర్స్‌గా శ్రీకాకుళం, మూడో స్థానాన్ని విశాఖపట్నం, బాలికల విభాగంలో రన్నర్స్‌గా కృష్ణా జిల్లా, మూడో స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా జట్లు చేజిక్కించుకున్నాయి. ఆదివారం రాత్రి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలందరికీ బహుమతులు, జ్ఞాపికలు, మెమెంటోలను అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు యలమంచిలి వేదిక కావడం తనకెంతో గర్వ కారణంగా ఉందని ఎంపీ బి.సత్యవతి అన్నారు. నేషనల్స్‌కు యలమంచిలి జరిగిన పోటీల ద్వారా రాష్ట్రం నుంచి పాల్గొనబోయే జట్టును ఎంపిక చేయడం ముదావహమన్నారు. ఈ సందర్భంగా ఎంపి సత్యవతి మాట్లాడుతూ యలమంచిలి పట్టణం ఇప్పటికే హాకీ క్రీడకి పెట్టింది పేరుగా జాతీయ స్థాయిలో వినబడుతున్న తరుణంలో తాను యలమంచిలి పట్టణానికి అన్ని సదుపాయాలతో కూడిన హాకీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరగా 10 ఎకరాల స్థలం చూపెడితే స్టేడియం ఏర్పాటు చేయడానికి సిద్ధమన్నారని తెలియజేశారు. అంతేకాకుండా యలమంచిలి ఇండోర్ స్టేడియంలో వుడెన్ ఫ్లోరింగ్ వేయాల్సి ఉందని దానికి సంబంధించి నిధులు మంజూరవ్వకపోతే తన ఎంపీ నిధుల నుంచి ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తానని ఆమె అన్నారు. అలాగే సుకుమార్ వర్మ మాట్లాడుతూ అచ్యుతాపురం సెజ్ కాలనీలో ఇండోర్ స్టేషయాన్ని నిర్మించాలని ఇప్పటికే సీఎం జగన్మోహన్ రెడ్డికి విన్నవించినట్లు తెలిపారు. ఎంపిపి గోవింద్, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు, పట్టణ వైసిపి అధ్యక్షుడు దొర, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి, బాలికల బాలిక ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గంధం శివ, వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి బ్రహ్మాజీ, సెక్రటరీలు, వైస్‌ప్రెసిడెంట్‌లు సత్యనారాయణ (రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు), గోవింద్ అప్పారావు, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, రిఫరీలు, 13 జిల్లాల కోచ్‌లు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**అరకులోయ డిసెంబర్ 25 ప్రభాతవార్త**



అరకులోయ మండలంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అరకులోయలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ ప్రత్యేకంగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకానికి శాంతి, ప్రేమ, దయ అందించిన దైవ స్వరూపుడు, చరిత్రకారుడు ఏసుక్రీస్తు అని అన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కాగా క్రీస్తు భక్తులు జన్మదిన వేడుకలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఆదివారం తెల్లవారు నుండే చర్చిలు సుందరంగా అలంకరించబడ్డాయి. క్రీస్తు గీతాలు ఆలపిస్తూ బైబిల్ బోధనలతో యేసుని భక్తిశ్రద్ధలతో స్తుతించారు. ప్రార్థనల అనంతరం సహపంక్తి భోజ నాలు ఆరగించి మళ్లీ రాత్రి ప్రార్థనలు చేశారు. మండలంలో క్రీస్తు జన్మదిన పండుగ ఉత్సా హంతో ఆనందాలతో జరిగాయి.

## చిన్న గంగవరంలో దేశం ఇదేం ఖర్మ రాష్ట్రానికి



**మాడుగుల డిసెంబర్ 25 ప్రభాతవార్త**

దేవరాపల్లి మండలం గర్సింగి పంచాయితీ చిన గంగవరం గ్రామంలో తెలుగుదేశం ఆధ్వర్యంలో రచ్చబండ, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు సందర్భంగా మాట్లాడుతూ వైకాపా ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా నిరంకుశ విధానాలకు పాల్పడుతుందని అన్నారు. రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, తెలుగుదేశం పార్టీ ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి పివిజి కుమార్, మండల టిడిపి నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇమాన్యుల్ చర్చిలో క్రిస్టమస్ వేడుకలు

**చోడవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త**



క్రీస్తు సోదరులు అతి ముఖ్యమైన పండుగ క్రిస్మస్ వేడుకలు ఆదివారం వాడవాడలో ఘనంగా నిర్వహించుకున్నారు. దానిలో భాగంగా చోడవరం ప్రధాని చర్చిలో పాటు ద్వారకా నగర్‌లో గల ఇమాన్యుల్ చర్చిలో కూడా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మధ్యాహ్నం వరకు చిన్నారులతో వివిధ రకాల డాన్సులు నృత్యరూపకాలు వంటివి నిర్వహించారు. చర్చి ఫాదర్ అబ్రహం పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## మాడుగులలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మాడుగుల డిసెంబర్ 25 ప్రభాతవార్త**

క్రీస్తు సోదరుల అతి ముఖ్యమైన పండుగ క్రిస్మస్ వేడుకలు ఆదివారం మాడుగుల్లో ఘనంగా జరుపుకున్నారు. మాడుగుల ప్రధానచర్చితో పాటు అనుబంధ చర్చల్లో కూడా శనివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం చర్చి ప్రాంగణంలో పెద్ద ఎత్తున వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది గ్రామస్తులు క్రిస్మస్ వేడుకల్లో పాలుపంచుకున్నారు. అలాగే మండలంలో గల వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

## గౌరీపట్నంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**చోడవరం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చోడవరం మండలం గౌరీపట్నం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నియోజవర్గం ఇన్‌చార్జ్ బత్తుల తాతయ్యబాబు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనురు మల్లు నాయుడు రాష్ట్ర తెలుగుదేశం బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూతి కోటేశ్వరరావు మండల అనకాపల్లి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక మల్లిబాబు మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ గంగాధర గ్రామ శాఖ అధ్యక్షులు శీను, మాజీ సర్పంచ్ గణేష్, గోపి, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నోరూరించే స్ట్రాబెర్రీ

**చింతపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త**

కనువిందు చేసే సుందర దృశ్యాలైనా, ప్రశాంత వాతావరణంకైనా, మధుర ఫలాలకైనా, శీతల వాతావరణం కైనా, అల్లూరు సీతారామరాజు జిల్లా ప్రసిద్ధి. ఇటువంటి ప్రసిద్ధిగాంచిన ప్రాంతంలో అమెరికాలో పుట్టిన లవ్ ఫ్రూట్ అనగా స్ట్రాబెర్రీ ఆంధ్ర కాశ్మీర్ అని పిలువబడే లంబసింగి రాజు పాకలు గ్రామాలలో సాగు చేయడం విశేషం. శీతల వాతావరణం కారణంగా ఈ స్టాబెర్రీ పండ్లను పండించటానికి ఇక్కడ నేలలు అనుకూలంగా ఉంటాయి. హిమాలయాల్లో, కాశ్మీర్లో, పండే యాపిల్, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల రకాలు ఇక్కడ మంచి ఫలితాన్ని ఇస్తున్నాయి. ప్రస్తుతం స్ట్రాబెర్రీ సాగు గిరి రైతులుకు సిరులు కురిపిస్తున్నాయి. ఈ సీజన్లో స్టాబెర్రీ పంటను అధికంగా వేస్తున్నారు. రైతులు రుచి పరిమాణం ఆకారం ఆధారంగా సుమారు పలు రకాల స్టాబేర్రీ పండ్లను పండిస్తున్నారు. లంబసింగి ప్రాంతంలో వింటర్ డాన్ అనే రకం రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. మొదటిసారిగా మన్యం ప్రాంతంలో చింతపల్లి మండలం గొందిపాకలు గ్రామానికి చెందిన కుసులవుడు అనే గిరిజన రైతు ఈ పంటను సాగు చేశారు. పూణే నుంచి ఈ మొక్కలను దిగుమతి చేసుకొని ఎకరం విస్తీర్ణంలో నాటారు. అప్పుడు అంత ఆదాయం, దిగుబడి ఆయనకు రాలేదు. స్ట్రాబెర్రీ సాగుపై నమ్మకం పెట్టుకున్న ఆయన 2019లో రెండు ఎకరాల్లో స్ట్రాబెరీ సాగు చేపట్టి మంచి లాభాలను ఆర్జించారు. లంబసింగి ప్రాంతంలో ఈపంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. కొంతమంది మైదానా ప్రాంత రైతులు లంబసింగి పరిసర ప్రాంతంలో భూములను లీజుకు తీసుకొని స్థానిక గిరిజన రైతుల సహకారంతో ఈ స్టాబెర్రీ సాగును చేపట్టారు. లంబసింగి, రాజు పాకలు, లబ్బంగి చిట్రాలగొప్పు గ్రామాలలో ఈ స్టాబేర్రీ సాగు చేస్తున్నారు. రైతులు పండిస్తున్న స్ట్రాబెరీలను ఇక్కడకు వచ్చే పర్యాటకులే కొనుగోలు చేస్తున్నారు.



# సీఎం జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం టూర్ షెడ్యూల్ ఖరారు

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన ఖరారైంది. ఈనెల 28న సీఎం గన్నవరం నుంచి బయలుదేరి 10,20 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్లో 10.40 గంటలకు నర్సీపట్నం సమీపంలో బలిఘట్టం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 11.25 గంటలకు బహిరంగ సభ ప్రాంతమైన జోగునాథపాలెం గ్రామానికి రోడ్డు మార్గంలో చేరుకొని మెడికల్ కళాశాల, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.



# అధికారం కాదు... ఆత్మీయతే శాశ్వతం

### తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఫ్యామిలీ పిక్నిక్ : రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి

అనకాపల్లి, ప్రభాతవార్త

అధికారం శాశ్వతం కాదు.. ఆత్మీయతే శాశ్వతం అని రాష్ట్ర విద్యాద శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. కొత్తూరు సమీపంలోని శ్రీసత్యనారాయణ దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటుచేసిన అనకాపల్లి తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఫ్యామిలి పిక్నిక్‌లో పాల్గొన్న మంత్రి బొత్స మాట్లాడుతూ తమలో ఉన్నత స్థాయిలో ఉన్నవారు పక్కవారికి చేయూతని అందించాలని సూచించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ తనకు ఇంతటి హోదా లభించడానికి తాను ఈ కులంలో



పుట్టడమే కాకుండా, గురునాధరావు కడుపున జన్మించడమే కారణమని అన్నారు. ఐదు దశాబ్దాలుగా తన తండ్రి తాతను రాజకీయంగా మిగతా 11లో

## రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేక గాలులు వీచినప్పటికీ

# టీడీపీ పక్షాన నిలిచిన విశాఖ నగరం

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేక గాలులు వీచినప్పటికీ యావత్ విశాఖ నగరం టీడీపీ పక్షాన నిలిచి గెలిపించింది. విశాఖలో పాగా వేయడానికి ప్రయత్నించిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గత రెండు ఎన్నికల్లో చతికిలపడింది. 2014లోనే కాదు 2019 లో కూడా నగరంలోని నాలుగు స్థానాలలో ఒక్కటంటే ఒక్కటి కూడా దక్కించుకోలేకపోయింది. రాబేయే ఎన్నికల్లోనైనా వాటిని చేజిక్కించుకుని పరువు నిలుపుకోవాలని ఆరాటపడుతోంది. అధికార పార్టీ అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్న సామెత చందాన అనుకూలించే రాజకీయ పరిస్థితులను టీడీపీ చేజేతులా నాశనం చేసుకుంటోంది. ఉమ్మడి విశాఖ మిగతా 11లో

# ఆడారి తులసీరావును పరామర్శించిన వై.వి.సుబ్బారెడ్డి





వార్త 11 లో

# నిర్మాణ రంగానికి ప్రభుత్వం చేయూత

### - జాప్యం లేకుండా రెరా అనుమతులకు కృషి - బిల్డర్లు, కస్టమర్ల మధ్య నమ్మకం పెరగడానికి ప్రాపర్టీ ఎగ్జిబిషన్లు దోహదం

### క్రెడాయ్ ప్రాపర్టీ షోలో టిటిడి చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

నిర్మాణరంగ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని టీటీడీ చైర్మన్ వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఎంవీపీ కాలనీ బీచ్ రోడ్డులోని గాదిరాజు ప్యాలస్‌లో జరుగుతున్న క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్‌ను ఆదివారం సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాప్యం లేకుండా రెరా అనుమతులు ఇచ్చేలా సంబంధిత అధికారులతో చర్చిస్తానని చెప్పారు. తణుకు టీడీఆర్‌లపై జరుగుతున్న విచారణ త్వరగా పూర్తి చేసి నిర్ణయం





వెలువడేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వి ఎల్‌టికి 2019లో ఇచ్చిన జీవో90 అమలయ్యేలా చూస్తానని కొత్త మాస్టర్ ప్లాన్‌లో అభ్యంతరాలను పరిశీలించి మారు ్పలు చేస్తామన్నారు. కొనగోలుదారులలో నమ్మకం పెంచడానికి ప్రాపర్టీ ఎగ్జిబిసన్లు ఉపయోగపడతాయని చెప్పారు. ఒకేచోట ఎక్కువ ప్రాజెక్టుల సమాచారంతో పాటు బ్యాంకుల రుణాల వివరాలను కూడా అక్కడేమిగతా11లో

# వచ్చే ఏడాది రాజధాని విశాఖలో క్రెడాయ్ సభలు

### -విశాఖలో మరింత నాణ్యమైన భవనాలను నిర్మించాలి

### -క్రెడాయ్ ముగింపు సభలో మంత్రి అమర్నాథ్ వెల్లడి



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

నిర్మాణ రంగాన్ని ప్రజలకు మరింత చేరువులోకి తీసుకువెళ్లేందుకు క్రెడాయ్ ముఖ్య భూమికను పోషిస్తుందని ఇప్పటివరకు ఈ సంస్థ ఎనిమిది ఎక్స్పోలను విశాఖ నగరంలో నిర్వహించిందని వచ్చే ఏడాది తొమ్మిదవ ఎక్స్‌పోను రాజధాని విశాఖలో జరుపుకుంటుందని పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. గత మూడు రోజులుగా స్థానిక గాదిరాజుప్యాలెస్‌లో క్రెడాయ్ ఎక్స్‌పో నిర్వహిస్తోంది. ఆదివారం ఎక్స్పో ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమర్నాథ్ మాట్లాడుతూ దేశంలో సుందరమైన, సకల సదుపాయాలు కలిగిన నగరం విశాఖపట్నం అని అన్నారు. పారిశ్రామికంగా ఐటి పరంగా బాసిల్లుతున్న విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అమర్నాథ్ పేర్కొన్నారు. దేశంలోని పదవ మిగతా11లో

**వాడబలిజ (మత్స్యకారుల) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. వాడబలిజ సంక్షేమ సంఘానికి తనవంతు సహాకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి వాడబలిజ నాయకులు, సంఘం సభ్యులు, కార్యకర్తలు వాసుపల్లి అభిమానులు తదితరులు పాల్గొన్నారు. (విశాఖపట్నం ప్రభాతవార్త)**



# ట్రినిటీ లూథరన్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### ముఖ్యఅతిధిగా జాన్‌వెస్లీ






విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

జగదాంబ సెంటర్ ట్రినిటీ లూథరన్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో ముం దుగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు మిగతా11లో







# కోలగట్ల వీరభద్రస్వామికి ఘన సన్మానం

విశాఖపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

కోలగట్ల వీరభద్రస్వామికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమించబడిన సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం వుడా చిల్డ్రన్ ఏరినాలో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నిస్వార్థ రాజకీయ నాయకుడు కోలగట్ల వీరభద్రస్వామి అని స్వయంకృషితో రాజకీయాలలో తమదైన శైలితో ఉన్నత స్థానాలను చేరుకున్నారని అన్నారు. వైస్‌జెన్, వుయ్ వైశ్య, ఆర్య వైశ్య మహాసభ విశాఖ జిల్లా, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి201ఎ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ జెన్ సభ్యులు పైడా కృష్ణప్రసాద్, శోభన్ ప్రకాష్, కంకటాల మల్లిక్, గ్రంధి మల్లిక, ఆర్య వైశ్య మహాసభ విశాఖమిగతా11లో





**విజయనగరం, గిరిజన సహకార సంస్థ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి ఇద్దరి పిల్లలను క్రిస్మస్ తాత రూపంలో తయారు చేసి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. (విశాఖపట్నం ప్రభాతవార్త)**



**టీటీడీ వారి ఎస్వీబీసీ ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురు సన్నిధిలో ప్రోగ్రాంకు సంబంధించి ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్‌ని ఇంటర్వ్యూ చేసిన వై.స్వర్ణలతా రెడ్డి (విశాఖపట్నం ప్రభాతవార్త)**

## గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు ఉత్సవమూర్తులకు నూతన వస్త్ర అలంకరణలు



నక్కపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాచల పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కివేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారికి గోదాదేవి అమ్మవారి మూలవి రాట్ కఉత్సవమూర్తులకు నూతనవస్త్ర అలంకర ణలు అనంతరం గ్రామతిరువీదిసేవ ఆలయఅర్చకబృందం గొట్టుముక్కలవరప్రసాదాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, సంకర్సణపల్లి కృష్ణమాచార్యులు, ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా 10వరోజుఆదివారం ఉదయం గరుడాద్రి పర్వతంపై కొలువైఉన్న శ్రీకల్కివేంకటేశ్వరస్వామి వారి మూలవిరాట్‌కు ఆలయస్వామివారికి నిత్యకార్యక్రమాలు పూర్తిచేసి ఉత్సవమూర్తులకు నూతనవస్త్రఅలంకరణలు చేసారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ఇత్తడిసప్పరం వాహనంపైన గోదాదేవిఅమ్మవారిని పల్లకీలోనూ వేంచేపుచేసి గ్రామతిరువీదిసేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవిఅమ్మవారి సన్నిదిలో విశేషప్రసాదనివేదనలు పూర్తిచేసి నోత్తుచ్చువర్గంపుగిగ్గిన అమ్మనాయ్ పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పములు తీర్ధగోష్టి భక్తులు అందరికీ ప్రసాదవినియోగంనిర్వహించారు. ఈకార్యక్రమంలో పలుగ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు

## ఉపమాక వేంకటేశ్వరుని దర్శించిన కర్ణాటక రాష్ట్రహైకోర్టు

### ప్రధాన న్యాయమూర్తి వీరప్పన్ దంపతులు



నక్కపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఆదివారం మధ్యాహ్నం కర్ణాటక రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తివీరప్పన్ దంపతులు ఉపమాక వెంకటేశ్వ రస్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయఅర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, దేవ స్థానం సిబ్బంది స్వాగతం పలికి ప్రత్యేకపూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో వీరికి ఆశీర్వచనము స్వామివారిశేషవస్త్రము చిత్రపటం విశేషప్రసాదములు అర్చకులు సిబ్బంది అందచేసారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి కార్యక్రమం



నక్కపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

నక్కపల్లి బీజేపీ కార్యాలయం వద్ద ఆదివారం జిల్లాఉపాధ్యక్షులు పొల్నాటినానాజీ ఆధ్వర్యంలో భారతరత్న మాజీప్రధాని అటల్‌బిహారీవాజ్‌పేయి జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లానాయకులు సీనియర్ నాయకులు, మండలకార్యకర్తలు వాజ్‌పేయి అభిమానులు ఉత్సాహంగా పాల్గొని కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రయువమోర్చాకార్యవర్గసభ్యులు శ్రీరంగంరమేష్, కిసాన్‌మోర్చా జిల్లాఅధ్యక్షులు గింజాలఅప్పారావు, నున్ననూకేష్, నియోజకవర్గ సమన్వయకర్త ధూళి నూకరాజు, మండల ఉపాధ్యక్షులు దాడిశెట్టిఈశ్వరరావు, మండలకార్యకర్తలు నాయకులు గట్టెంనానాజీ, పిక్కికామేశ్వరరావు, రామకృష్ణయాదవ్, నున్న ఆంజనేయులు, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్‌ల సమస్యలపై ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు వినతి



నక్కపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

కాంట్రాక్టులెక్చరర్‌ల సమస్యలపై పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్లబాబూరావునుఅడ్డురోడ చర్చివద్ద కలసి వినతిపత్రం అందచేసారు. కాంట్రాక్టు లెక్చరర్‌లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేస్థామని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు బిఎస్ఆర్ శర్మ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులురాజేష్, నక్కపల్లి కళాశాల అధ్యాపకుడు విఅప్పారావు, అనకాపల్లి జిల్లా కాంట్రాక్టులు, అధ్యాపకులు, సెక్రటరీ అలాగే పాయకరావుపేట కళాశాల అధ్యాపకులు రమణ, కృష్ణ, రాజేష్, తదితర కాంట్రాక్టు అధ్యాపకులు వీరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహావతారంలో శ్రీపాండురంగడు



పాయకరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీరాధారుక్మిణీసమేత శ్రీపాండురంగస్వామివారి దేవస్థానంలో ధనుర్మాసవ్రతమహోత్సవాలనుపురస్కరించుకుని స్వామి దశావతారాలలో భాగంగా 10వరోజు ఆదివారం శ్రీలక్ష్మీనరసిం హావతారంలో స్వామి వారికి దేవస్థానం ఇవో నరిశేవెంకటాద్రి ఆధ్వ ర్యంలో ప్రధానఅర్చకులు యియ్యిణ్ణికృష్ణస్వామిప్రత్యేక అలంకరణలు గావించారు. సాయంత్రం కోలాటం నిర్వహించారు. 26 వతేదీ సోమవారఉదయం హరి దాసుచే నామస ంకీర్తన గావిం చడం జరగనుందన్నారు. భక్త్త లు గొబ్బెమ్మలతో బియ్యసమర్పణ కార్యక్రమం చేయనున్నట్లు చెప్పారు. ఇవో వెంకటాద్రి పర్యవేక్షణలో వైభ వోపేతంగా జరుగుతున్నకార్యక్రమాలలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని అర్చ కులు యియ్యిణ్ణికృష్ణస్వామి తెలియచేసారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బాత్రూంలకు వాటర్ సౌకర్యం

### నూతన సబ్‌మెర్సిబుల్ మోటారు ఏర్పాటు-స్పందించిన డిపో మేనేజర్




వార్త ప్రభావం

పాయకరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పాయకరావుపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బాత్రూంలకు నూతనంగా సబ్‌మెర్సిబుల్ మోటారు ఏర్పాటుచేసి వాటర్ సౌకర్యం కల్పించారు. దీంతో వాటర్‌లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు బాత్రూంలను వినియోగించడం ప్రారంభించారు. పేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బాత్రూంలు ఉన్నా సౌకర్యాలు సున్నా..వాటర్‌లేక ఇబ్బందిపడుతున్న ప్రయాణీకులు అనే శీర్షిక ఇటీవల ప్రభాతవార్తలో వార్తాకథనం ప్రచురితమైనది విషయం తెలిసిందే. దీంతో స్పందించిన డిపోమేనేజర్‌కిరణ్ బాత్రూం నిర్వాహకులను పిలిచి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులు వాటర్ పంపిణీచేసే మోటార్ పాడైపోయిందని మోటార్‌కు పెట్టుబడిపెట్టలేక నీటిసౌకర్యం కల్పించలేకపోతున్నామన్న విషయం డిపోమేనేజర్‌కు తెలిపారు. దీంతో ఆర్టీసీ డిపోమేనేజర్ కిరణ్ మోటారు రిపేరు చేయించుకోవాలని భాధ్యతవహించి ప్రయాణీకులకు బాత్రూం సౌకర్యం కల్పించకుండా ఇబ్బంది పెట్టడం పద్ధతికాదని తక్షణం మోటారు రిపేరు చేయించి ప్రయాణీకులకు బాత్రూం సౌకర్యం కల్పించాలనిఆదేశించారు. వెంటనే మోటారు రిపేరు చేయించి బాత్రూంలసౌకర్యం కల్పించకపోతే మీపై చర్యలు తీసుకుంటామని అంతేకాక వేరే వారికి బాత్రూంల నిర్వాహణ భాధ్యత అప్పగిస్తామనిహెచ్చరించారు. దీంతో నిర్వాహకులు దిగివచ్చి మోటారుకు మరమ్మత్తులు చేపట్టారు. అయితే పాతమోటారు పనిచేయిపోవడంతో దానిస్థానంలో నూతనంగా సబ్‌మెర్సిబుల్ మోటార్‌ను ఏర్పాటుచేసి నీటిసౌకర్యాన్ని మెరుగుపరిచారు. నెలరోజులకు పైగా బాత్రూంలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు మహిళా కండక్టర్‌లు బాత్రూంలు యధావిధిగా వినియోగించడంతో హర్షం వ్యక్తంచేస్తున్నారు. ప్రయాణీకులు మహిళాకండక్టర్‌లు పడుతున్నఇబ్బందులను వెలుగులోనికి తెచ్చి ఆర్టీసీ అధికారులను స్పందించే విధంగా వార్తాకథనాన్ని ప్రచురించిన ప్రభాతవార్తకు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. పేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లోప్రస్తుతం రెండు బాత్రూంలు మాత్రమే ఉన్నాయి. ఒకటి మహిళలు ఉపయోగిస్తుండగా మరొకటి పురుషులు వినియోగించుకుంటున్నారు. ఈ రెండు బాత్రూంలు ప్రయాణీకులకుసరిపోవడం లేదని మరో రెండు బాత్రూంలు నిర్మించడం వలన ప్రయాణీకుల సమస్యపరిష్కారం అవుతుందని ప్రయాణీకులు అంటున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి మరోరెండు బాత్రూంలు అదనంగా నిర్మించాలని ప్రయాణీకులు అభిప్రాయపడుతున్నారు.

## సిఐఎం చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### నిరుపేదలకు వస్త్రాల పంపిణీ



పాయకరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక ఆదర్శకాలనీ మార్కెట్లో గల సిఐఎం చర్చిలో చర్చిఫాస్టర్ బిషప్ డేనియల్ ఆధ్వర్యంలోఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ బిషప్ ఎం డేనియేలు చర్చికి వచ్చిన దైవజనులు అందరికీ ప్రత్యేక ప్రార్థనలు చేసారు. వారిచే క్రిస్మస్ కేక్‌లు కట్‌చేయించారు. దైవజనులను పేరుపేరునా పిలిచి ఏసుప్రభువు పేరుతో ఆశీర్వదించారు. అనంతరం నిరుపేదలైన మహిళలకు చీరలను పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో దళితసమైక్యసంఘం జేఏసీ కన్వీనర్ నెల వర్తిఅన్వేష్, జంజనపురుసింహామూర్తి, పాస్టర్లు ఎంజేమేకుమార్, జ్యోతిబాబు, సుదర్శన్, జాన్‌డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలి



పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్‌లను 30శాతానికి పెంచి దళితక్రిస్టియన్‌లను ఎస్సీజాబితాలోనికి చేర్చాలని అలాగే పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఆదివారం కృష్ణస్వరూప్ ఆధ్వర్యంలో పేట అంబేద్కర్‌నగర్ పరిసరాల్లో ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకుని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ కేక్‌ను వడ్లమూరి కట్‌చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణస్వరూప్ మాట్లాడుతూ నేటిసమాజానికి యేసుక్రీస్తు శాంతి సమాధానం, మానవతాభోదనలు ఎంతో అవసరంగా అన్నారు. క్రిస్టియన్ సమాజానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రక్షణ కల్పించలేకపోతున్నారు. రాజ్యాంగం ప్రకారం అందరిలాగే క్రిస్టియన్‌లకు సామాజిక న్యాయం జరగాలన్నారు. ప్రస్తుతం క్రిస్టియన్‌లలో మెజారిటీశాతమంది దళితులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీజిల్లాఅధ్యక్షుడు, పేటపట్టణ అధ్యక్షుడు జెట్లసూరిబాబు, మహిళా అధ్యక్షురాలుబోడపాటిలక్ష్మీ, మాలమహానాడు జిల్లాకోర్డినేటర్ చిట్టిమూరి గోవింద, మాలమహానాడుసెంట్రల్ కోఆర్డినేటర్ మూర్తినింహరావులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారాహి సహిత మధుకేశ్వరస్వామి ఆలయం వద్ద పూజలు



రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గొబ్బిలమడుగు గ్రామంలో కాలువ ఒడ్డున కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ వారాహి సహిత మధుకేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం పూజలను గిరిజన అర్చకులు, న్యాయవాది పరిశిక ప్రకాష్‌రావు నిర్వహించారు. కార్తీకమాస ప్రారంభం నుండి ఇప్పటి వరకూ అర్చకులుగా ప్రకాష్‌రావు పూజలను చేయడం జరిగిందన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ ఎత్తున భక్తులు పాల్గొని మధుకేశ్వరస్వామిని దర్శించుకుని అన్నదానంలో పాల్గొని తీర్ధప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన అర్చకులు ప్రకాష్‌రావు, కోసూరి సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు, చోడి శివకృష్ణ, చలుమర్తి వెంకటరమణ, కాకర చిన్నబ్బాయి, భారీఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## 95సం. చరిత్ర గల సెయింట్ ఫీటర్ లూథరన్ చర్చిలో క్రిస్మస్



రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో 95 సం. చరిత్రగల సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చిలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు పేరిస్ పాస్టర్ రెవ.కె.ఆర్.ఆనంద్ విక్టర్ అద్యక్షతన ఘనంగా జరిగాయి. పిసిసి మెంబరు దబ్బా దేవదాసు క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. క్రీస్తు సర్వ లోకరక్షకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దబ్బా దివాకర్, పులిమెట్ల శ్రవణ్‌కుమార్ (శేషు), కమలాబత్తుల రవి, పులిమెట్ల సూర్యం, ముంగారి అమ్మన్న, పులిమెట్ల రమణ, మహిళలు, సంఘస్థులు పాల్గొ న్నారు. రాజవొమ్మంగి, వట్టిగడ్డ, లబ్బర్తి, అనంతగిరి, బలిజిపాడు, కొండలింగంపర్తి, వాతంగి పలుగ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు జరిగాయి.

## మతమార్పిడులను అడ్డుకునేందుకే భగవద్గీతలు పంపిణీ

### విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూప నందేంద్ర సరస్వతి స్వామి

### గిరిపుత్రులకు భగవద్గీత, మందులు, దుప్పట్లు పంపిణీ చేసిన స్వామి





అరకులోయ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో మతమారి ్పడులను అడ్డుకునేందుకు గానే క్రిస్మస్ వేడుక రోజున ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో గిరిపుత్రులకు భగవద్గీతలు పంపిణీ చేశామని విశాఖ శ్రీ శారదా పీఠాదిపతి స్వరూప నందేంద్ర సరస్వతి స్వామి అన్నారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ గార్డెన్ వద్ద గిరి పుత్రులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వరూప నందేంద్ర సరస్వతి స్వామి పాల్గొని భగవద్గీతలను పంపిణీ చేశారు. దుప్పట్లు, మందులను కూడా పంపిణీ చేసి మాట్లాడారు. గిరిజన ప్రాంతంలే లక్ష్యంగా విదేశీ మతం మతమార్పిడులను ప్రోతహిసో ్తందని, వీటిని అడ్డుకోవడం లో బాగంగానే గిరిపుత్రులకు భగవద్గీత లను పంపిణీ చేసామని చెప్పారు. పాడేరు, అరకులోయ ప్రాంతాల్లో అనేక పర్యటనలు జరుపుతూ హైందవ ధర్మాన్ని పరిరక్షించడానికి కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్వామి తెలిపారు. ఈ ఏడాదిలో పాడేరు పరిదిలో 15 దేవాలయాలు నిర్మించి వాటిని గిరిజన జాతికి అంకితం చేసామన్నారు. గిరిజనులతో విశాఖ శ్రీ శారదా పీఠానికి ఎంతో అనుబంధం ఉందని, గిరిజనులంటే విశాఖ శారదా పీఠానికి ఎంతో అభిమానమని తెలియజేసారు. ఏపిలో గిరిజన ప్రాంతాలు ప్రత్యేక జిల్లాలుగా మారాయని, ఇది గిరిజనులకు అదృష్టమని పేర్కొన్నారు. గిరిజన జిల్లాల్లో తక్షణమే జిల్లా కోర్టులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. అటవీ సంపద దోపిడిని అడ్డుకున్న గిరిజనులపై అక్రమ కేసులు పెడుతున్నారని, జైలులో మగ్గిపోతున్న ఆదివాసీలకు విముక్తి కలిగించాలని చెప్పారు. గిరిజనులకు విశాఖ శారదా పీఠం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. గిరిజనులంతా ఆంజనేయుని వారసులేనని తెలిపారు. అన్యమతాలను ఆశ్రయించవద్దని పిలుపునిచ్చారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అరకులోయకు విచ్చేసిన విశాఖ శ్రీ శారదా పీఠాదిపతి స్వరూప నందేంద్ర సరస్వతి స్వామికి ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి స్వామి సభా ప్రాంగణం కు చేరుకుని కార్యక్రమంను ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను సందర్శించి రోగులతో కాసేపు మాట్లాడారు. ఇదిలా ఉండగా కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ విశాఖ శ్రీ శారదా పీఠాదిపతి స్వరూప నందేంద్ర సరస్వతి స్వామి అరకులోయకు విచ్చేయడం అదృష్టంగా బావిస్తున్నామన్నారు. కాగా స్వామి అరకులోయ పర్యటన సందర్భంగా స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి డి బాబు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో గురుదేవా చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు జగదీష్ బాబు, ప్రతినిదులు శేఖర్, దండేల శ్రీను, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాడేరులో ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

### సర్వోన్నతుడైన దేవుని మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




పాడేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లాలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ పండుగ పర్వదినం సందర్భంగా చర్చిల్లో సంబందిత పాస్టర్లు ప్రత్యేక పార్ధనలు నిర్వహించి క్రిస్మస్ కేకును కట్ చేసి మేరి క్రిస్మస్ అంటూ ఒకరి కొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిలన్నీ పండగ వాతావరణంతో సందడిగా మారాయి. అల్లూరి జిల్లా కేంద్రంలో పాడేరు పట్టణంలో ఉన్న చర్చిల్లో ప్రత్యేక పార్ధనలు జరిగాయి. క్రైస్తవ సోదర సోదరీమణులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అలాగే పాడేరు పట్టణం లోచలిపుట్టులో ఉన్న సర్వోన్నతుడైన దేవుని మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా చిర్చలో వాక్య సందేశం బి.ఎలిషారావు నిర్వహించి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తూ క్రీస్తు జన్మదినోత్సవం ప్రాధాన్యతను ఏలిషారావు వివరించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకుని మేరీక్రిస్మస్ అంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. క్రిస్మస్ పర్వదినం ఘనంగా నిర్వహించుకునేందుకు క్రైస్తవ సోదర, సోదరీ మణులు చర్చికి అధిక సంఖ్యలో రావడంతో సందడిగా మారింది. అలాగే కేకును చర్చికి వచ్చిన వారందరికీ పంచిపెట్టారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో రిటైర్ట్ హెచ్ఎం జి.శాంతో, సంఘ సభ్యులు కె.రాజశేఖర్, ఎం.స్టీఫెన్, శ్రీనివాస్, ఒ.దివాకర్, జె.మనోహర్, ఒ, నోబుల్, ఉద్యోగ సంఘ నాయకులు శెట్టి నాగరాజు, బుక్కాచిట్టిబాబు, జి.సింహద్రి, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.అప్పలనర్స తదితరులు హాజరుకాగా ప్రార్ధనలు అనంతరం కైస్తవులకు, అతిధులకు భోజన ఏర్పాట్లను చర్చి నిర్వాహకులు బి, ఎలీషారావు ఏర్పాటు చేసారు. . అలాగే పట్టణంలో ఉన్న కారుణ్య చర్చిలో పాస్టర్ చిక్కాల దైవకృప ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించా క్రిస్మస్ కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం చర్చి నిర్వాహకులు భోజన ఏర్పాట్లను చేసారు..

## విద్యుత్ శాఖ అధికారుల తప్పిదం

### జగన్ ప్రభుత్వంపై నిందలపర్వం -విద్యుత్ వినియోగదారుల సమస్యలపై

### ఎమ్మెల్యే గొల్ల బాబూరావు దృష్టి సారించాలంటున్న వైనం



పాయకరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త

విద్యుత్‌శాఖ అధికారుల తప్పిదాలు గృహవినియోగ దారులకు శాపంగా మారాయి. విద్యుత్‌శాఖతప్పులవల్ల లబ్ధిదారులు ప్రభుత్వపథకాలు పోగొట్టుకోవడమే కాకుండా అధికంగా బిల్లులుచెల్లించాల్సి వస్తుంది. విద్యుత్‌శాఖ అధికారుల తప్పిదాల ప్రభావం రాష్ట్రప్రభుత్వం పైపడు తుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇదంతా జరుగుతుందని రాష్ట్రప్రభుత్వంపై నిందలువేస్తున్నారు. తమసమస్య ఎన్నిసార్లు అధికారికి వివరించినా ఫలితం లేకుండాపోతుందని విద్యుత్‌వి నియోగదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వఅధికారులనిర్లక్ష్యంతో ప్రభుత్వపథకాలు కోల్పోతున్న లబ్ధిదారులపై వార్తాపత్రికల్లో పలుకథనాలువస్తున్నప్పటికీ ప్రతిపక్ష టిడిపి సమ స్యపై రచ్చ చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే గొల్లబాబూరావుఈవిద్యుత్‌ప్రజాసమస్యలు పరిష్కరించడంలో పట్టిం చుకోవడం లేదని పలు ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. ఇటీవల దళితులకు ప్రభుత్వం 200 యూనిట్లు సబ్సిడీ ఇచ్చినప్పటికీసుమారు 10వేల నుంచి 35వేల రూపాయలు వరకూ పెద్దఎత్తున బిల్లులు రావడంతో ప్రతిపక్షపార్టీలు దళితులతో కలసి ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. దళితులకు బిల్లులుఎక్కువగా రావడంతో ఒకేసారి మూడున్నర సంవత్సరాలు బిల్లు చెల్లించమని విద్యుత్‌శాఖనుండి బిల్లులు రావడం ఆ బిల్లులలో అనేక తప్పులు దొర్లడం విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా ఒక వ్యక్తితోసంభందంలేని విద్యుత్ సర్వీస్కు వేరే వ్యక్తి ఆర్‌కార్డు లింక్‌అప్‌చేసి విద్యుత్ బిల్లులు పంపిస్తున్నారు. ఈ విధంగా కూడా అనేకమంది అధిక విద్యుత్‌బిల్లుల వల్ల ప్రభుత్వపథ కాలుకోల్పోతున్నారు. ముఖ్యంగా ఫెన్సన్‌లు ఆగిపోయి వృద్దలబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ఈవిధంగా ప్రభుత్వపథకాలు ఆగిపోయిన వారు ప్రభుత్వమే కావాలని ఇదంతా చేస్తుందనిదుమ్మెత్తిపోస్తున్నారు. ప్రభుత్వనిభందనల ప్రకారం లబ్ధిదారులకు పథకాలు అందిస్తుంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులు ఫథకాలకు అనర్హులైపోతున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని ప్రతిపక్షాలు ప్రభుత్వకుట్రలో భాగంగానేకావాలనే ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యతగ్గించేందుకు ప్రభుత్వఅధికారులతో ఇలాంటి తప్పిదాలుచేయిస్తుందని ఆరోపణలు చేస్తున్నాయి. తక్షణం ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే గొల్లబాబూరావుస్పందించి విద్యుత్‌శాఖలో జరుగుతున్న తప్పిదాలు సరిదిద్ది అర్హులందరికీ పథకాలు వచ్చేవిధంగా చేయాలని పలువురు కోరుతున్నారు.

## పాడేరు మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ కొట్టగుల్లి చిట్టినాయుడుకు ఘన నివాళులు

### పేదలకు రగ్గులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పాడేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

పాడేరు మాజీఎమ్మెల్యే, మాజీ జిసిసి చైర్మన్ స్వర్గీయ కొట్టగుల్లి చిట్టినాయుడు 11వ వర్ధంతిని తన కుమార్తె, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆది వారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టినాయుడు వర్ధంతి పురస్కరించుకుని పాడేరు మణిక ంఠ కాంప్లెక్సు వద్ద ఉన్న కీ.శే.కొట్టగుల్లి చిట్టినాయుడు విగ్రహానికి పాడేరు ఎమ్మెల్యే, కుమార్తె కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, సిహెచ్ మాదేవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు కుటుంబసభ్యులతో కలిసి పూలదండలు వేసి స్వర్గయ మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి చిట్టినాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కీ.శే. చిట్టినాయుడు వర్ధంతి సందర్భంగా పేదలకు రగ్గులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, సింహచలం నాయుడు, సుబ్బారావు, కుటుంబసభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తన తండ్రి కొట్టగుల్లిచిట్టినాయుడు ఎమ్మెల్యే పదవిలో ఉన్నంత వరకూ పాడేరు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గుర్తు చేశారు. తర తండ్రి హాయాంలోనే గిరిజన ప్రాంతం ఎంతో అభివృద్ది చెందిందన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పాడేరు నియోజకరవ్గం అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సినిమాహాలు యజమాని సిహెచ్ కాశీవిశ్వనాధం, వైసిపి నాయకులు కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజీ, అల్లాడనాగేష్, ఉద్యోగులు కుర్తాడ రామారావు, మహదేవ్‌మజ్జి, బాలన్న, పాండు రంగారావు, వ్యాపారులు ఉప్పల వెంకట రత్నం, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకట రమణరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు రొబ్బిరాము, పిట్ట నవీన్, గోపాల్, స్వామినాయుడు, చిన్ని, కీ.శే.చిట్టినాయుడు కుటుంబసభ్యులు, అభిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## క్షతగాత్రులకు మాజీ ఎమ్మెల్యే సహాయం



చోడవరం, డిసెంబరు 25, ప్రభాతవార్త

ఆటో బోల్తా పడి క్షతగాత్రులు ఆర్తనాదాలు పెడుతున్న దృశ్యాన్ని చూసిన చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ ఎస్‌రాజు వారికి సహాయ సహకారాలు అందించారు. మాజీ ఎమ్మెల్యే రాజుతోపాటు టీడీపీ నాయకులు బత్తు ల తాతయ్యబాబు, మల్లు నాయుడు బుచ్చియ్యపేటలో ఒక ప్రైవేటు ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ఆటో బోల్తా పడిన సంఘటనను చూశారు. అక్కడ క్షతగాత్రుల ఆర్తనాదాలు చూసి మాజీఎమె మ్మెల్యే తన కారు ఆపి తన కారులో స్వయంగా బుచ ్చయ్యపేట జంక్షన్ వరకు తీసుకుని వచ్చి అంబులెన్స్ ఎక్కించి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి పంపించారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం మహోత్సవాలు



చోడవరం, డిసెంబరు 25, ప్రభాతవార్త

సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవాలు జెండాను బుచ్చియ్యపేట మండలం వడ్డాదిలో ఆ మండల సీపీఐ నాయకులు కశిరెడ్డి మంగనాయుడు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ 98వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అమరవీరుల ఆశయాలు నెరవేర్చాలని బడుగు బలహీన వర్గాలు మరియు కార్మికుల గురించి నిరంతరం పోరాడి పార్టీ ఏదైనా వుందంటే సీపీఐ పార్టీ తప్పించి కూడా పేద వాల్లు మరియు బడుగు బలహీన వర్గాల గురించి కార్మికుల గురించి నిరంతరం పోరాడుతూ వుంటుందన్నారు. కార్యక్రమంలో నాగూర్, వరహాలు, వి.వరహాలు, రాము, సూరిబాబు, కు.రాము, శ్రీరామ్మూర్తి, కొండబాబు, మహేష్, ఈశ్వరరావు, నాయుడు, శ్రీను, కే.నాయుడు, ఆర్ఎస్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యోగా పోటీలకు లక్ష్మీపురం విద్యార్థులు ఎంపిక



చోడవరం, డిసెంబరు 25, ప్రభాతవార్త

కోనసీమ జిల్లా రాయవరం హెచ్ఎస్‌లో డీసెంబరు 22, 23 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు యోగా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చోడవరం మండలం లక్ష్మీపురం హెచ్ఎస్ విద్యార్థులు పీ.పవన్‌ఖుమార్, పీ.ప్రశాంత్ పాల్గొని 1వ స్థానం, 5వ సా ్థనం అండర్-17 విభాగంలో సాధించారు. వీరిద్దరు త్వరలో జరగబోయే జాతీయ యోగా పోటీలలో పాల్గొంటారు. వీరిని పీడీ ముద్రు సూర్యనారాయణ, హెచ్ఎం వీవీశేషగిరిరావు, సర్పంచ్ ఎస్.భవాని, వైఎస్ సర్పంచ్ ఎస్.ఆదిగణపతినాయుడు, చైర్మన్ బీ.రామారావు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులు అభినందించారు.

## ఏసుప్రభు అందరికీ దేవుడు : మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిరసాని రామదాసు

### క్రైస్ట్ చర్చిలో కేక్ కట్ చేసి పేదలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేసిన శ్యాం సుందరం సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు రామదాసు



ముంచంగిపుట్టు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

లోక రక్షకుడు ఏసుప్రభు అందరికీ దేవుడని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిరసాని రామదాసు అన్నారు. ఆదివారం క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలో గల క్రైస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి చర్చికి వచ్చిన పేద గిరిజనులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు తన తండ్రిగారైన కిరసాని శ్యామ్ సుందర్ పేద గిరిజనులకు తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తపించే వారిని కిరసాని శ్యామ్ సుందర్ సేవా ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కిరసాని రామదాసు అన్నా రు. అయితే తన తండ్రి కోరిక నెరవేర్చేందుకు తాను ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తనకు ఉన్నంతలో పేద గిరిజనులకు సహాయ పడాలని దృక్పధంతో ఈ మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. లోకానికి శాంతి ప్రేమ దయ అందించిన దైవ స్వరూపుడు చరిత్రకారుడు శాంతిదూత అయిన ఏసుక్రీస్తు అని ఆయన అన్నారు. దైవం అందించిన శాంతి ప్రేమ దయ వంటి సన్మార్గంలోనే అందరూ నడ వాలని ఆయన సూచించారు. కరుణ ప్రేమ క్షమ సహనం దాతృత్వం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన అన్నారు. తద్వారా మానవాళిని సత్య పదంలో నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గం వైపు అమానుషత్వం నుంచి మానవత్వానికి చెడు నుంచి మంచి వైపు దురాశ నుంచి దాతృత్వం వైపు త్యాగాలకు ఏసుక్రీస్తు బాటలు వేశారన్నారు. ప్రజలకు మంచి జరిగేలా ఎల్లప్పుడూ ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరికీ ఉండాలని ఈ సం దర్భంగా ఆయన ప్రార్ధించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనలో ఆయన పాల్గొని ఏసుక్రీస్తు ప్రజ లకు అందించిన మంచి సూచనలను ప్రజలకు వివరించారు. తన సేవా కార్యక్రమాలు తన ఊపిరి ఉన్నంత వరకు కొనసాగిస్తానని తన తండ్రి శ్యాంసుందర్ ఆశయాలను నెరవేరుస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఐక్యమత్యంగా ఉంటేనే మన సామాజిక వర్గానికి ఉజ్వల భవిత : ఏకుల వెంకటేశ్ గౌడ్



గాజువాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఐక్యమత్యం మహాబలం అన్నటువంటి మన పెద్దల ఆరోక్తిని అనుసరించి మన సామాజిక వర్గ సభ్యులందరూ కలిసి మెలిసి ఉంటేనే ప్రగతి పథంలో పయనించడానికి వినూత్నమైన ఆస్కారం ఉంటుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువనేత, వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీత సహకులాల యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏకుల వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. యాత గౌడ, ఈడిగ, శ్రీశైన, శెటిట్బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2023వ సంవత్సరం నూతన క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గాజువాక నడిబొడ్డున ఉన్నటువంటి సామాజిక భవనంలోని విడుదల చేశారు. ముఖ్య అతిధిగా హాజరయిన వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన సామాజిక వర్గానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గుర్తించారని ఆయనకు జీవితాంతం మన సేవ చేసినా ఆయన రుణం తీర్చుకోలేమని రాష్ట్రమంత్రులుగా ఇద్దరికీ అవకాశం కల్పించారని అలాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పార్లమెంట్ సభ్యులు, 56 కార్పొరేషన్లలో మన బీసీలకు అధిక ప్రాధాన్యతను కల్పించారని అన్నారు. అనంతరం వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన సంఘ అధ్యక్షులు అండిబోయిన అప్పారావు, లక్ష్మీ దంపతులను దుశ్శాలువా, జ్ఞాపిక పూలబొకెలతో ఘనంగా సత్కరించారు.. కార్యక్రమంలో దుంగ దేవన్‌రాజు, బత్తిన పరదేశి, నెల్లి సాధూరావు, పాలిక సంజీవరావు, నెల్లి శ్రీనివాసరావు, నోట్ల వెంకటరమణ, పోలవరపు రమణబాబు, పిల్లి వీరబాబు, యలమంచలి మంగరాజు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కాపు జాతికి ద్రోహం చేయవద్దు

### - ఐక్యత లేక ఎదగలేకపోయాం
### - ఎక్కడ ఉన్నా అందరిని ఆదరించండి
### : మిరియాల జయంతి వేడుకల్లో కరణం ధర్మశ్రీ

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



కాపు జాతికి ఏ ఒక్కరు ద్రోహం చేయవద్దని, ఎవరు ఎక్కడ ఉన్నా అందరినీ సమానంగా ఆదరించాలన్నదే మిర్యాల వెంకటరావు సిద్ధాంతం అని దానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉందామని రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. ఆదివారం ఇక్కడ సుబ్బలక్ష్మీ, కళ్యాణమండపంలో రాయలసేన ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత నేత మిరియాల వెంకటరావు 83వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ధర్మశ్రీ మాట్లాడుతూ ఎన్నో సందర్భాల్లో ఐక్యతలేక పోవడం వల్లే పూర్తిగా ఎదగలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు హనుమంతరావు శివశంకర్, నుంచి నేటి బొత్స సత్యనారాయణ వరకు కూడా ఎంతోమంది ఉన్నత స్థాయికి వెళ్లినప్పటికి కూడా ఆశించిన స్థాయిలో ఎదరగలేకపోయామన్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కాపులతో పాటు ఎవరు ఎక్కడ ఉన్నా, ఏపార్టీలో ఉన్నావారిని తప్పకుండా ఆదరించాలని కోరారు. ఇతర సామాజిక వర్గాలను చూసి కాపులు కూడా ప్రణాళికలు మార్పు చేసుకోవాలి అన్నారు. అందుకు సుజన చౌదరి ఉదామరణగా చెప్పుకోవచ్చు అన్నారు పార్టీలో వున్న అందరికి న్యాయం జరిగే అవకాశం లేదన్నారు మిరియాల వెంకటరావు కాపు జాతి ఔన్నత్యానికి ఎంతగాను పాటుపడ్డారని, తనకు విద్యార్థి దశ నుంచి ఆయనే మార్గదర్శకులు అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు విశాఖ అంతర్జాతీ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తమ సామాజిక వర్గాల వారికి సంపూర్ణ సహకారం అందిస్తూనే ఇతర సామాజిక వర్గాలనీ కలుపుకుపోవాలన్నారు. అటువంటి అప్పుడేఎవరైనా వారు కోరుకునే లక్ష్యం నెరవేరుతుందన్నారు. రాయల సేన అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా మిరియాలు వెంకట్రావు జయంతి, వర్ధంతి, వేడుకలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా కాపు జాతి కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. తొలుత మిర్యాల వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సామాజిక నేతలు గాదె బాలాజీ, దొరబాబు కరణం కళావతి, శ్యామలతో పాటు పెద్దఎత్తున నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్‌బీహార్ వాజ్‌పాయి జయంతి వేడుకలు

గాజువాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం బీజెపి కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పాయి జయంతి కార్యక్రమం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బొండా యల్లాజీరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పాయి పేదబడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసి దేశ ప్రజలందరికీ సుపరిపాలన అందించారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి ప్రధాని మోదీ కూడా అన్ని వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారని అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు శశిధరన్‌పిళ్లై, శ్రీరామ్మూర్తి, అంగులూరి ఈశ్వరరావు, జీలకర్ర రమణ, రోహిణి, జీలకర్ర భువనేశ్వరి, శ్రీదేవి, కనకమహాలక్ష్మీ, నాగేశ్వరరావు, ఎస్ఎస్‌వీ ప్రసాద్‌శర్మ, కూనురు అప్పలరాజు, కిలాని మునలయ్య, కోసూరి తాతారావు, పేర్ల అప్పారావు, టండశ వెంకటరావు, తిరుమలరాజు కృష్ణంరాజు, గీతాసింగ్, రామస్వామి, రామునాయుడు, రాజశేఖర్, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## అండిబోయిన అప్పారావుకు సత్కారం

గాజువాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త



గాజువాక కమ్యూనిటీహాల్‌లో నేపాల్‌లో ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించిన యాత శెట్టిబలిజ గౌడ ఈడిగ శ్రీశైన సంక్షేమ సంఘం అధ్యక్షులు అండిబోయిన అప్పారావుకి సంఘం సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మీ న్యాయవాది విచ్చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన భారతదేశం నుండి పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించిన అండిబోయిన అప్పారావుకు అభినందనలు తెలియజేశారు. ఈతరం పిల్లలు విద్యనభ్యిసించడంలోనే నిమగ్నమైపోయి క్రీడల పై ఆశక్తి చూపడం లేదని అందువలనే ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తు తున్నాయని అన్నారు. చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అలాగే క్రీడల పైన కూడా అంతే ఆసక్తి చూపాలని కోరారు. కార్యక్రమంలో దుంగ దేవన్‌రాజు, నోట్ల వెంకటరమణ, పాలిక సంజీవరావు, నెల్లి సాధూరావు, పోలవరపు రమణబాబు, నడిగల్ల రాజేష్, యలమంచలి మంగరాజు, పిల్లి వీరబాబు, బత్తిన రాము, ఒడిబోయిన శ్రీను, శంకర్, చెల్లిబోయిన ఆదిలక్ష్మీ, పైడికొండ మల్లిక, సంధ్య, అలేఖ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ ప్రధాన వైద్య సంచాలకులుగా డా.పి అశోక్‌కుమార్‌ను నియమించాలి

విశాఖపట్నం డిసెంబర్ 25, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్‌కి తదుపరి ప్రధాన వైద్య సంచాలకులుగా ఎంతో అనుభవం, డిప్యూటీ సూపరిండెంట్‌గా ఆర్థో విభాగ అధిపతిగా సేవలందిచిన కార్యదీక్షపరుడు, నిగర్వి, వైద్య, వృత్తి పట్ల అంకితభావం కలిగి అందరి మన్ననలు పొందిన డాక్టర్ పి అశోక్‌కుమార్‌ను నియమించి కేజీహెచ్‌లో అస్తవ్యస్తమైన పరిపాలనను గాడిన పెట్టగల సమర్థుడు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విద్యాతో పాటు తన ప్రస్థానంలో గోల్డ్ మెడల్స్, 2019వ సంవత్సరంలో జాతీయ బంగారు పతకం సాధించారు. ఆర్థోవిభాగం గురించి రాష్ట్రస్థాయి సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థో విభాగాధిపతిగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. వీరి వైద్యసేవలను ఉత్తరాంధ్ర ఆరోగ్యప్రదాయని కేజీహెచ్‌కి అందించి రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి సూచన అని బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కంబాల కొండలో సందడిగా బ్రహ్మణ వనసమారాధన

ఆరిలోవ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



బ్రహ్మణుల సంక్షేమానికి భాలబాను అర్చక మరియు పురోహిత సంఘం కృషి చేస్తుందని సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోష్యుల కామేశ్వరశర్మ, మావుదూరు కిషోర్ కుమార్ శర్మ వెల్లడించారు. ఈమేరకు ఆదివారం కంబాల కొండలో బ్రహ్మణ సంఘం సభ్యులు కుటుంబసమేతంగా వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ముఖ్యులు మాట్లాడుతూ ఆలయాల్లో అర్చకులు మరియు పురహితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందన్నారు. కరోనా ప్రతికూల పరిస్థితుల్లో సభ్యులకు అండగా ఉన్నామని గుర్తుచేశారు. అనంతరం కోటబొమ్మాలికి చెందిన సుసరాపు చంద్రశేఖర్ శర్మను దర్మపురి గౌరీ శంకర శస్త్రీ, ఆరవెల్లి సత్యనారాయణ చార్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మానం గ్రహీతలు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తను వంతు సహాయ సహాకారాలు అందజేస్తామన్నారు.



సంఘం విస్తరణకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వనదేవతల సమక్షంలో మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ నేపధ్యంలో చిన్నారులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పంతులు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు ఆరవెల్లి ప్రకాష్ శర్మ, ఇతర కార్యవర్గ సభ్యులు, పీనపాటి వెంకటరాఘవన్, పులఖండం సుబ్రహ్మణ్యం, మురపాక కృష్ణమూర్తి, ఆరవెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## 97వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

### ఆరోగ్య కార్యక్రమం కింద 350 మందికి పైగా కంటి పరీక్షలు

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి 375 మంది హాజరు కాగా 354 మందికి కంటిచూపు పరీక్షించారు. ఇందులో 5 మంది చిన్నారులు కూడా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ చికిత్సలతో పాటుగా 266కి ఉచిత



అద్దాలను అందించి మిగతా 82మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 25మందికి కేటరాక్ట్ సర్జరీ, 6గురుకి ఇతర కంటి శాస్త్ర చికిత్సలు చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలినవారికి 98వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ, పలహారాలు, భోజనం సదుపాయాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్‌నర్ దొరైస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్యశిబిరాలు ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సిబ్బంది, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమం నిర్వహణ





విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరివెంకటకుమారి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ మేయర్ కార్యక్రమం టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా, 11 గంటల నుంచి 1.00 గంట వరకు స్పందన కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మేయర్, కమిషనర్ ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

## రజక సామాజిక భవనానికి శంకుస్థాపన

గాజువాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త.



విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో 58వ వార్డు కార్పొరేటర్ గులవిందల లావణ్య చేతుల మీదుగా రజక సామాజిక భవనానికి శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ వార్డులో ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అభివృద్ధికి అందరు సహకరించాలని, అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాబోయే రోజులలో ఆడారి ఆనంద్ సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులవిందల కృష్ణ, నాయకులు రామారవు, రాజు, గజ్జి లమ్మ, వేణుగోపాల్‌రెడ్డి, ఎదురురాజు, శ్రీరామ్మూర్తి, బాబీ, చంద్రరావు, సత్యవతి, సుబ్బలక్ష్మీ, కసి వెంకటరావు, కనకరాజు, శ్రీను, బుజ్జి, శంకర్, పెంటారావు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండకు పోటెత్తిన పర్యాటకులు

### వాహనాలతో నిండిన వంజంగి మేఘాల కొండ రహదారి



పాడేరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త

పాడేరు మండలం ప్రముఖ పర్యాటక కేంద్రమైన వంజంగి మేఘాల కొండ ప్రకృతి అందాలను తిలకించడానికి వచ్చిన వేలాది మంది పర్యాటకులతో మేఘాల కొండ పర్యాటకులతో పోటెత్తింది. శనివారం, ఆదివారం సెలవు దినాలు కావడంతో పాటు క్రిస్మస్ కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి పర్యాటకులు సెలవులను ఎంజాయ్ చేయడానికి మేఘాల కొండకు తరలిరాడవంతో కొండ అంతా పర్యాటకులతో నిండిపోయి కిటకిటలాడింది. వంజంగి మేఘాల కొండ ప్రదేశంలో ఏ మూల చూసినా పర్యటకులతో కలకళాడింది. ఆదివారం తెల్లవారుజామునే వంజంగి మేఘాల కొండలకు తరలివచ్చి మంచు మేఘాలు, అలాగే సూర్యుడి క్రాంతి వెలుగులను తికలించడానికి వచ్చి ఆ ప్రకృతి అందాలను తిలకిస్తూ పర్యాటకులు ఎంతో ఎంజాయ్ చేసారు. మేఘాల కొండల్లో సూర్యుడు ఉదయించే అందాలను తిలకిస్తూ పర్యాటకులు వింత అనుభూతి



పొందుతూ తన్మయం చెందుతున్నారు. ఆదివారం ఒక్క రోజే సుమారు ఐదు వేల మంది పర్యాటకులు వచ్చి వెళ్లినట్టు స్థానికులు పేర్కొన్నారు. వంజంగి మేఘాల కొండకు పర్యటకులు జాతర చూసేందుకు వచ్చినట్టు రావడంతో వంజంగి రహదారి దారిపొడవునా వాహనాలు రద్దీ నెలకొంది. ఏదిఏమైనా వంజంగి మేఘాల కొండ ప్రకృతి అందాలను తిలకించడానికి వచ్చే పర్యాటకులు వింత అనుభూతి పొందుతూ ఎంజాయ్ చేస్తూ వెళుతున్నారు.

## యోగ, ప్రకృతి చికిత్స, ఆయుర్వేదం పురాతన సహజ సంపదలు, వీటిని ప్రోత్సహించాలి

### మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ప్రధాని ప్రసంగిస్తూ యోగ ద్వారా అనేక రుగ్మతులను ముఖ్యముగా మెడ నొప్పులు, వెన్నునొప్పులు, గర్భిణీలకు ఉపశమనం పొందుతారని ముఖ్యంగా క్యాన్సర్ రక్త హీనతను అభివృద్ధి పరుచుట మొదలగు రోగ నివారణకు యోగ ఎంతో ఉపకరిస్తున్నదని ప్రధాని తెలియజేశారు. ఇటీవల గోవాలో జరిగిన ప్రపంచ ఆయుర్వేద సదస్సులో పాల్గొన్నానని నాలుగు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో 40 దేశాలకు పైగా 400 మంది ప్రతినిధులు పాల్గొని ఆయుర్వేదం విశిష్టతను తెలియజేశారని అన్నారు. మనదేశంలో ఇటీవల నాలుగు రాష్ట్రాలలో 50 జిల్లాలో కాలా అజార్ అనే వైరస్ వ్యాధి వ్యాప్తి చెందుతున్నది నెలలు తరబడి రక్తహీనత కలిగి ఉంటారని అన్నారు. దీన్ని నివారించుటకు చాలా సులభతరమని అన్నారు. నేడు మరలా విజృంభిస్తున్న కరోనా వేరియంట్‌ని ప్రజలందరూ ధైర్యంగా మాస్కులు ధరించాలని శుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ వైద్య విభాగ ఏపీ కన్వీనర్ రూపాకుల రవికుమార్, బిజెపీ నేతలు ఓఆల్బర్ట్ సిహెచ్ ప్రసాద్, గేదెల శ్రీహరి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యాలయానికి స్థలం విషయం చంద్రబాబుకు వివరించిన నాగజగదీష్

అనకాపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు శ్రీకాకుళం విజయనగరం పర్యటన ముగించుకొని తిరిగి ప్రయాణంలో విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత అనకాపల్లి జిల్లా తెలుగుదుశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌రరావు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ రెండు ఎకరాల స్థలం కేటాయించారని అదే మాదిరిగా తెలుగుదేశం పార్టీకి కూడా కేటాయించాలని మీరిచ్చిన ఆదేశాల ప్రకారం పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్‌ను కోరామని నాగజగదీష్ తెలిపారు.

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారికి అన్నదానానికి విరాళం



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం వాస్తవ్యులైన గవిరెడ్డి కస్తూరి, వేగేసన రామకృష్ణరాజులు శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారికి దేవస్థానం నందు నిత్య అన్నదానంనకు రూ. 1,00.116/- లు విరాళం, రూ. 1,00,016/-లు చెక్కుల రూపంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు, వారికి అందజేయడం జరిగింది. వీరికి శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఎస్ ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## భారతరత్న అటల్ జి 98వ జయంతి

### సుపరిపాలన దినోత్సవం

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



శ్రీగాయిత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమి రూపాకుల విశాలక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ప్రకృతి చికిత్సాలయం మహారాణీపేట ఆవరణలో అటల్ బిహారీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్ రాజీవ్‌గాంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత, డా.ఎస్ లక్ష్మీనారాయణ ముందుగా అటల్ జి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ స్వర్ణ చతుర్భుజి రూపకర్త నదుల అనుసంధానం చేసిన అపర భగీరధుడు, నిరాడంబరుడు రచియిత అటల్ బిహారీ అని అన్నారు. వీరి జయంతిని కేంద్ర ప్రభుత్వం సుపరిపాలనా దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. డా.లక్ష్మీరాయణ మాట్లాడుతూ అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదం ప్రజలల్లోకి తీసుకువెళ్ళి మురికివాడలలో నివసించు తల్లిదండ్రులకు విద్యార్థులకు విద్య విలువను అవగాహనపరిచి డ్రాప్ అవుట్స్ సంఖ్యను తగ్గించారు. వీరి అడుగుజాడలలో నేటి తరం వారు నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్ లక్ష్మీ, ఎస్ మహేష్, ఎస్ చాతుర్య క్షీరాబ్ధి దుతి, గేదెల శ్రీహరి, శ్రీనివాస్, బంగారమ్మ తదితరులు పాల్గొని అందరికీ పళ్ళు స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## ఎఫ్డీసీఐ మద్దతుతో సంబరం చేస్తున్న ఫ్రైడ్‌గ్లాస్ వేర్ ఫ్యాషన్ టూర్ 2022

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఎఫ్డీసీఐ ఇన్ సెలబ్రేటింగ్ డైవర్సిటీ బై డిఫైయింగ్ లేబుల్స్ ఆధునిక భారతదేశపు ఫ్యాషన్‌లో భిన్నత్వం సమీకృతల స్ఫూర్తిని విస్తృతంగా మద్దతు చేసే భావనను ప్రదర్శించిన కూనల్ రావల్ గొప్ప కళాకాలురుడు హార్డీ సంధు వీనుల విందైన సంగీతంతో కలిసిన ఈ కార్యక్రమానికి బాలీవుడ్ నటుడు వికీ కౌశల్ ఆనందకరంగా ముగింపు పలికారు. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండాయచే మద్దతు చేయబడుతున్న బ్లెండర్స్ ఫైడ్ గ్యాస్ వేర్ ఫాషన్ టూర్ 16న ఎడిషన్ గురుగ్రామ్‌లో లైబ్రరీ గ్రౌండ్, జింఖానా క్లబ్‌లో వినూత్నమైన గొప్ప అనుభవాన్ని తెచ్చింది. సలబ్రిటీ డిజైనర్ కూనల్ రావల్ ఫ్రైడ్ సెలబ్రేటింగ్ డైవర్సిటీ బై డిఫైయింగ్ లేబుల్స్‌ను సమర్పించారు. స్వతంత్ర వ్యక్తిగత శక్తి ద్వారా ప్రేరేపించబడిన కలక్షన్ ఇది భారతదేశంలో అత్యంత ట్రెడింగ్ బహుముఖ నైపుణ్యాలు కలిగిన సంగీత కళాకారులలో ఒకరైన హార్డీ సంధు ద్వారా ఉత్సాహవంతమైన కూర్పులో విలక్షణమైన సంగీతం తరహాలో కథలు చెప్పడం ద్వారా సమరించబడింది.

## మహనీయుడు వంగవీటి

### ప్రజా నాయకుడు వంగవీటి మోహన్‌రంగా మళ్లీ పుట్టేనా...

గాజువాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త





ఆయన జీవితంలో ప్రతీ రోజూ ఒక పోరాటమే అది తాను ఎదగడానికో లేక తన కుటుంభం అభివృద్ధి చెందడానికో కాదు ప్రజల కోసం అనునిత్యం పోరాడుతూ ఏ పదవి లేకపోయిన ప్రజల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి కాబట్టే ఆయన ప్రజా నాయకుడయ్యారు అది మరెవరో కాదు వంగవీటి మోహన్‌రంగ. ఆయన చేసే పోరాటానికి పిలుపునిస్తే వందలాది మంది విద్యార్థులు బైకు ర్యాలీలతో వచ్చేవారు. ఎమ్మెల్యే అయిన తరువాత ఆయనను కలవడానికి వచ్చే జనసందోహం చూసి ఆయన సహచరులు ఆయనకు భద్రత అవసరమని పలుమార్లు చెబుతుండేవారు. అయితే రంగా ఒకటే చెప్పేవారు ప్రజలే నారక్షణ కవచం వారే నన్ను కాపాడుకుంటారు అని. అయినా కాకిలా వందేళ్ళు బ్రతకడం కన్నా హంసలా సంవత్సరం బ్రతికినా చాలు అనే వారు. ఆయన బహిరంగ సభలకు తెలంగాణా రాష్ట్రం నుండి పోటెత్తేవారు. చావునే ఛాలెంజ్‌గా తీసుకొని అనునిత్యం ప్రజల మద్యనే ఉంటూ ప్రజా సమస్యల పైనే పోరాడేవారు రంగా. విజయవాడ కేంద్రంగా సర్వకుల సంక్షేమం కాపునాడు మీటింగు జరగడం కాపునాడు రాష్ట్ర చరిత్రలో జనప్రభంజనం చూసి ప్రత్యర్థులు సైతం దృష్టిపెట్టడం మొదలుపెట్టడం జరిగింది. ఆ సభకు అంతర్జాతీయ విలేకర్లు సైతం వచ్చి కవరు చేసారంటే ఆ సభ ఎంత ఘనవిజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. రంగా జైలులో ఉండి కాపునాడు సభకు పిలుపునిచ్చిన ఆ రోజుల్లో మొబైల్ ఫోన్లు లేకపోయిన 20లక్షల మందికి పైగా తరలివచ్చారు. రంగా రంగా బెబ్బులి రంగా టైగర్ రంగా అంటూ నినాదాలతో బెజవాడ మొత్తం మారుమోగిపోయింది. అప్పటి ఆంధ్రరాష్ట్ర చరిత్రలో అంతటి పెద్దసభ జరగడం అదే మొదటి సారి. అదే ఆఖరి సారి కూడా. ఆ సభ తరువాత ప్రభుత్వానికి రంగా సత్తా ఎంటో తెలిసి వచ్చింది. 1988లో తన కాలనీలో పేద ప్రజల ఇళ్ల పట్టాల కోసం రంగా తన అనుచరులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. నిరాహార దీక్ష శిబిరానికి పెద్దఎత్తున జనసంధోహంతో బెజవాడ మొత్తం నిండిపోయింది. ఆమరణ నిరాహార దీక్ష జరిగిన మూడు రోజుల తరువాత ఓ తెల్లవారు జామున వంద మంది స్వామి మాలలో వచ్చిన దుండగులు వేటకొడవళ్లు, నాటుబాంబులతో చంపేసారు. అప్పటి నుండి ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అమరవీరుడు రంగాకు ప్రతీ ఏటా ఆయన జయంతి, వర్తంది కార్యక్రమాలు వాడవాడలా ఘనంగా నిర్వహిస్తూనే ఉన్నారు. ఒక నాయకుడు చనిపోయి 30సంవత్సరాలు గడుస్తున్నా కూడా ప్రజలు ఇంకా నిస్వార్థంగా అభిమానిస్తున్నారు అంటే ఆయన ఎంతటి మహనీయుడో అర్థమవుతుంది.

### వంగవీటి రంగాతో ప్రయాణం చేసిన ఉమాః

వంగవీటి మోహన్‌రంగాతో ఉమా పార్లర్ యజమాని పోకిరి ఉమా 1985 నుండి ప్రయాణం చేశారు. రంగా బందర్‌రోడ్డులో అద్దె ఇంటిలో నివాసం ఉండేవారని తనకి అక్కడే ఓ చిన్న టిఫిన్ హోటల్ ఉండేదని ఆయన చెప్పుకొచ్చారు. రంగా ఆమరణ నిరాహార దీక్ష సమయంలో కూడా ఆయన వెంటే ఉన్నానని చెప్పారు. ఆయన చనిపోయిన తరువాత తాను గాజువాక ప్రాంతానికి వచ్చేసానని అప్పటి నుండి 13సంవత్సరాలు వరుసగా ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చేసేవాడినని అయితే పోలీసులు ఆ కార్యక్రమాలను అడ్డుకొని ఆయనను ఇబ్బందులకు గురి చేసేవారని చెప్పారు. సామాజిక వర్గం అభివృద్ధి, రాజకీయం పై ఆసక్తి ఉండడం వలనే రంగాతో ప్రయాణం చేసానని మళ్లీ అటువంటి నాయకుడు ప్రజల కష్టాలను తెలుసుకొని పరిష్కరించడానికి ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తున్నాని చెబుతున్నారు. స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్టే రంగా విగ్రహాలను కూడా వాడవాడలా ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

YELAMANCHILI MUNICIPALITY
TENDER NOTICE
Yelamanchili Municipality invited following tenders via 'e'-procurement Platform for taking up development works under 15th Finance Commission and MP LADS 2022 Grant.
❖Total No of Works : 19 Works (1st & 5th Call)
❖Total Estimates value : Rs. 181.86 Lakhs
❖Total ECV : Rs. 261.49 Lakhs
❖BID Starting Date & Time : 26-12-2022 by 10:30 AM
❖BID Ending Date & Time : 02-01-2023 by 03:00 PM (5 Works)
10-01-2023 by 03:00 PM (14 Works)
For details logon to www.apeprocurement.gov.in
Contact Ph. No. 7337224407, 7337224401
Sd/- TLPSS Krishnaveni
Commissioner, Yelamanchili Municipality

## మాజీ భారత ప్రధాని వాజపాయికి బిజెపి నాయకులు ఘన నివాళులు

**వాజ్ పాయి దేశానికి అనేక సేవలు: ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు**



**పాడేరు, డిసెంబర్25,ప్రభాతవార్త**

మాజీ భారత ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయి జయంతి సందర్భంగా ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. బిజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్‌పాయి దేశానికి అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. శత్రు దేశాలు ఐనా చైనా, పాకిస్తాన్‌లకు ధీటుగా భారత సైన్యాన్ని, ఆయుధ సంపత్తినీ మెరుగు పరచటంలో ఆయన కృషి ఎనలేనిది అన్నారు. శత్రు దేశాలకు భారత్ వైపు చూడాలంటే భయం పుట్టేలా ఆరోజుల్లో ఆయన పాలన ఉండేదని కురుసా ఉమా మహేశ్వరరావు అన్నారు. అటల్ జయంతి సందర్భంగా కొత్త పాడేరులో 20 మంది పేద ప్రజలకు దుప్పట్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. బిజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇన్‌ఛార్జ్ కురుసా రాజారావు, ఎస్టీ మోర్చా కోన సీమా జోనల్ ఇన్‌ఛార్జ్ పెనుమాక రవికుమార్, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్, మీనుముల గోపాల్ పాత్రుడు, ఏఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు కొండ కింంగరి ఆనంతయ్య, 280, 281 బూతు అధ్యక్షులు, కార్యదర్శి దురు గంగాధరం, కిల్లో రమేష్ నాయుడు, పాంగి ఈశ్వరరావు, జనసేన నాయకులు కొర్ర కమలహాసన్, మాజీ పాడేరు సర్పంచ్ కురుసా పెద్దమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

**పాడేరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం పాడేరు పాత బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ సభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 97సం.లు పూర్తి చేసుకుని 98వ సం.లోకి అడుగుపెడుతుందన్నారు. 1925 డిసెంబర్ 26 మన భారతదేశంలో ఇప్పటికే కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగిన వారు దేశ నలుమూలల నుంచి కాన్పూర్‌లో సమావేశమై భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని ప్రకటించారన్నారు. శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటుచేసి వారి హక్కులకోసం, ఎనిమిది గంటల పనిదినంకోసం, వేతనాలకోసం, న్యాయబద్ధమైన సామాజిక భద్రత కోసం పోరాడిందని ఉద్యోగ భద్రత, విద్యార్థి సంఘాలు ఏర్పాటుచేసి ఉద్యమాలు నిర్వహించిందని రైతుసంఘాల ద్వారా దున్నేవాడికే భూమి కోసం న్యాయమైన ధరల కొరకు పోరాటాలు చేపట్టిందని మహిళా సంఘాల ద్వారా వారిలో చైతన్యం పెంపొందించి వారికి హక్కులు, సమాన పనికి సమాన వేతనాలు, తదితర అనేక సమస్యలపై పోరాడిందని, స్వతంత్ర భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ ఒక ముఖ్యమైన రాజకీయ పార్టీగా గుర్తింపు పొందిందని 97వ వార్షికోత్సవం సందర్భంగా పార్టీని బలోపేతం చేసుకోవాలని, ఆదివాసి ప్రాంతంలో బాక్సైట్ మైనింగ్ వ్యతిరేకంగా, హైడ్రోపవర్ ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ, అనేక పోరాటాలు నిర్వహించామని భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని మాట్లాడారు. ఏఐటియూసి జిల్లా కన్వీనర్ ఎం., మచ్చుమ్మ, వసంత పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల నాయకులకు పండుగ లేదా?

**అధికార్లకు, ప్రజా ప్రతినిధులకు మాత్రమే పండుగ -గిరిజన ప్రతినిధి ఐ.టి.డి.ఏ పీఓగా సరెండర్ చేయండి -అధికార్లకు మంచి బుద్ధి ప్రసాదించాలని, దీక్ష శిబిరం విజయవంతంగా సాగుతున్న సందర్భంగా క్రిస్టమస్ కేకును కట్ చేసిన నాయకులు**

**పాడేరు,డిసెంబర్25,ప్రభాతవార్త**



గిరిజన ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తూ గిరిజన ప్రజా ప్రతినిధులను హేళన చేస్తున్న గిరిజన వ్యతిరేకైన పాడేరు ఐటిడిఏ పీవో రోణంకి గోపాలకృష్ణను ప్రభుత్వం సరెండర్ చేయాలని, డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా విజయ వంతంగా సాగుతున్న దీక్ష శిబిరాన్ని పురస్కరించుకొని క్రిస్టమస్ పర్వదినాన ఉద్యమ నాయకులు, దీక్ష శిబిర వద్ద క్రిస్టమస్ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గిరిజన వ్యతిరేకి పాడేరు ఐటిడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను ప్రభుత్వం వెంటనే సరెండర్ చేయాలని, గిరిజన విద్యార్థుల మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని, పాడేరు ఐటిడీఏ వద్ద శాంతియుతంగా గిరిజన విద్యార్థి ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష విజయవంతం అవుతున్న సందర్భంగా క్రిస్టమస్ పర్వదినాన క్రిస్టమస్ కేకును కట్ చేశారు. కన్వీనర్ కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ పాడేరు ఐటిడీఏ ఎదురుగా నిర్వహిస్తున్న నిరాహారదీక్షలపై ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు రోడ్డుపై తిరుగుతున్న గిరిజన సమస్యలపై నిర్వహిస్తున్న దీక్షశిబిరం చుట్టుపక్కల కూడా సందర్శించకపోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. అయినా ఎంతో పట్టుదలతో దీక్ష శిబిరాన్ని విజయవంతంగా ప్రజాసంఘాలు కొనసాగిస్తున్నాయని అన్నారు. గిరిజన ఉద్యోగులను వేధింపులకు పాల్పడుతూ గిరిజన ప్రాంత ప్రజా ప్రతినిధులను హేళన చేస్తూ గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటిడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణను తక్షణమే ప్రభుత్వం సరెండర్ చేసే వరకు ఉద్యమం ఆగదని, అవసరమైతే ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెదబయలు మండల తాళోర్ ఆత్మహత్య చేసుకోవడానికి, పాడేరు ఐటిడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ వేధింపులే కారణమని మృతి చెందక ముందు తన సిబ్బందితో చెప్పినట్లు వస్తున్న ఆరోపణలపై ఐటీడీఏ పీఓ నుండి నేటికి వివరణ కోరలేదని, పీఓ గోపాల కృష్ణను రక్షించడానికి, సామాన్య గిరిజన ఉద్యోగులను సస్పెండ్ చేయడం తగదని, వారి సస్పెండ్ తక్షణమే ఎత్తివేయాలని కోరారు. ఆదివాసీ గిరిజన ప్రాంతంలో విద్యార్థులు వరస మరణాలు జరుగుతుంటే పాడేరు ఐటిడీఏ పీఓకు మాత్రం కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని, గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఈ వేదికపై అన్ని ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు అందరూ కలిసి రావాలని, ప్రభుత్వ అధికారులకు జ్ఞానోదయం కలగాలని క్రిస్టమస్ కేకును కట్ చేసి ప్రార్థన చేయడం జరిగిందన్నారు. అధికారుల ప్రజాప్రతినిధులకు మాత్రమే పండగ చేసుకోవడం కాదని సామాన్యులు సంతోషంగా ఉంటేనే చేసుకుని పండుగకు అర్థం ఉంటుందని, అధికారులు నిర్లక్ష్యం కారణంగా టెంట్లో పండుగ దినముల నాడు కూడా నిరాహార దీక్షలు కొనసాగించాల్సిన దుస్థితి వచ్చిందని విమర్శించారు. 7వ రోజు దీక్ష కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో-కన్వీనర్ కిల్లో ప్రభుదాస్, చిన్నారావ్, మువ్వల లక్ష్మణరావు, కేదేటి చంటిబాబు, గిరిజన నిరుద్యోగుల సంఘం అధ్యక్షులు ఖల్లా కుమార్, కే లతకుమారి, జీవన్‌కృష్ణ, వరల్ బాబు, గిరిజన సంఘం నాయకులు రామారావు, ప్రసాద్ రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రజ్ఞాశాలి అటల్ బిహారి వాజ్‌పేయి

**జయంతి వేడుకల్లో ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు**

**భీమునిపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



బహుముఖ వ్యక్తిత్వం, గొప్ప రాజకీయ జిజ్ఞాస, నైపుణ్యం కలిగిన కవిత్వం కలిగిన వ్యక్తి భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు వ్యాఖ్యానించారు. అటల్ బిహారి వాజపేయి 98వ జయంతి వేడుకలు ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి భీమిలి శాఖ అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు మాస్టర్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ స్కూల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గంటా నూకరాజు వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మూడుసార్లు దేశ ప్రధానిగా నియమితులై విశిష్టమైన సేవలందించారని అన్నారు. నీతివంతమైన రాజకీయ జిజ్ఞాస ఈ దేశంలో పుట్టడం, దేశ ప్రధానిగా కావడం, ఆయన సేవలకు గుర్తించి భారతరత్న పురస్కారంతో గౌరవించడం గొప్ప విషయమని గంటా నూకరాజు అన్నారు. ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్ బిహారి వాజపేయి జీవిత చరిత్ర మీద వ్యాసరచన, వక్తృత్వ పోటీలు విశారదా, ప్రవీణ విద్యార్థులకు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**అంగన్వాడీ పిల్లలకు స్టీల్ బిందులు, గ్లాసులు పంపిణీ**



**ఆనందపురం డిసెంబర్ 24,ప్రభాతవార్త**

ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో మాజీ ప్రధాని దివంగిత అటల్ బీహార్ వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. అటల్ బీహార్ వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిజేపి కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్, పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం పిల్లలకు స్టీల్ బిందులు, స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యదర్శి, కె.శివ ప్రసాదరావు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి జయంతి సందర్భంగా ప్రసాదరావు పట్నాయక్ అంగన్వాడి కేంద్రం పిల్లలకు స్టీల్ బిందెలు గ్లాసులు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు, మీసాల రాము నాయుడు, బిజెపి కిసాన్ మోర్చా నాయకులు, బోర శ్రీను, పి.సాయి రమేష్, గండ్రెడ్డి వెంకట్రావు, మహిళ మోర్చ జిల్లా కార్యదర్శి మాద బత్తుల బుజ్జి, తగరపువలస బిజేపి మండల అధ్యక్షురాలు శ్రీరపు రామలక్ష్మి, ఆనందపురం మండల అధ్యక్షురాలు అలమండ లక్ష్మి, పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా

**సంక్షేమ పథకాలకు కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**



**పాడేరు, డిసెంబర్25,ప్రభాతవార్త**

ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పేద, బడుగు, బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం బాసటగా ఉంటోందని సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్‌గా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక రూపంలో అన్ని వర్గాలకు సాయం చేస్తూనే ఉందని ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలుస్తోందని నవరత్నాల పేరుతో ఎన్నో పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో కొత్త పథకం వైఎస్ఆ ర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫాకి శ్రీకారం చుట్టారని ఈ పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు, భవన కార్మికుల కుటుంబాలకు వర్తిస్తుందని పేద ఆడపిల్ల కుటుంబాలకు బాసటగా ఉండేందుకు, గౌరవప్రదంగా వివాహం జరిపించేందుకు తోడ్పాటుగా ఈ పథకం క్రింద నగదు ప్రోత్సాహం అందిస్తారని అల్లూరిశీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఎస్సి, ఎస్టి, బిసి, ముస్లిమేతర అల్ప సంఖ్యాకులు, దివ్యాంగులు, రిజిస్టర్ చేసుకున్న అసంఘిటత కార్మి కులు వివాహ ప్రోత్సాహకాన్ని పెంపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఈ మేర కు వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం 2022 అక్టోబర్ ఒకటవ తేదీ నుండి అమలు జరుగుతోందని ప్రజల సౌకర్యార్థం పూర్తి వివరాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.

**వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా కింద ఆర్థిక సహాయం**

ఎస్సీ, ఎస్టీల వివాహానికి లక్ష రూపాయలు, కులాంతర వివాహం చేసుకున్న ఎస్సీ, ఎస్టీలకు రూ.1.20లక్షలు, వెనుకబడిన తరగతులవారి వివాహానికి రూ.50వేలు, కులాంతర వివాహం చేసుకున్న బిసిలకు రూ.75వేలు, మైనారిటీలకు లక్ష రూపాయలు, విభిన్న ప్రతిభావంతులకు రూ.1.50 లక్షలు, రిజిస్టర్ చేసుకున్న అసంఘిటత కార్మికులు వివాహానికి రూ.40 వేలు ప్రోత్సాహకం అందిస్తారని ఆయన తెలిపారు.

**వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా ప్రోత్సాహకం పొందటానికి అర్హతలు**

ఈ పథకం 2022 అక్టోబర్ ఒకటి నుండి గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా అమలు జరుగుతుందని అమ్మాయి వయసు 18, అబ్బాయి వయసు 21 ఏళ్లు ఖచ్చితంగా నిండాలని గ్రామాల్లో ఆదాయం నెలకు రూ.10 వేలు, పట్టణాల్లో అయితే నెలకు రూ.12 వేలకు మించకూడదని వారి ఇళ్లలో నెలవారీ విద్యుత్ వాడకం సగటున 300 యూనిట్లు దాటకూడదని మూడు ఎకరాలు మించి మాగాణి, పది ఎకరాలు మించి మెట్ట భూమి, రెండు కలిపి పది ఎకరాలు మించి భూమి ఉండనివారు అర్హులని కుటుంబ సభ్యులు ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థలలో పని చేయనివారు అర్హులని, నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండనివారు అర్హులని ఆయన తెలిపారు.

**అవసరమైన డాక్యుమెంట్లు**

వివాహ ధృవపత్రం, వధూవరుల ఆధార్ కార్డులు, పెళ్లి ఫోటోలు, పెళ్లి కార్డు, విభిన్న ప్రతిభావంతులకు సదరం ధృవపత్రం, వితంతు వివాహాలకు మొదటి భర్త మరణించినట్లు ధృవపత్రం లేదా వితంతు పించన్ కార్డు లేదా అఫిడవిట్, పదవతరగతి ఉత్తీర్ణత ధృవపత్రం అని తెలిపారు.

**దరఖాస్తు చేయు విధానం**

వివాహం జరిగిన 60 రోజులలోగా గ్రామ, వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి లేదా నవశకం మేనేజ్మెంట్ పోర్టల్‌లో అభ్యర్థులు నేరుగా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**వైఎస్ఆర్ కళ్యాణమస్తు పేదలకు వరం**

వైఎస్ఆర్ కళ్యాణమస్తు పేదలకు వరంగా నిలుస్తుందని, పేద బడుగు, బలహీన వర్గాల వధూవరులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, విభిన్న ప్రతిభావంతులు, మైనారిటీలు వైఎస్ఆర్ కళ్యాణ మస్తు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు గ్రామ సచివాలయంలోగాని, డిఆర్డిఎ కార్యాలయంలో గాని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు.

## సియోను ప్రార్థన మందిరంలో ఘనంగా క్రీస్తు జన్మదిన వేడుకలు

**భీమునిపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



తగరపువలస భంగ్లామెట్టలో గల సియోను ప్రార్థన మందిరంలో మత బోధకుడు స్టెఫెన్ ఆధ్వర్యంలో క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ పెద్ద అయిన కాసు లమ్మ కేకు కటింగ్ చేసి అందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ రాజ్‌కుమార్ భక్తి శ్రద్ధలతో కీర్తనలు పాడి జీసస్‌ని మహిమ పరచగా అనంతరం మత బోధకుడు స్టీఫెన్ క్రీస్తు జననం విశిష్టతను అందరికి బోధించారు. పారిశ్రామికవేత్త మణికంఠ స్వీట్స్ బ్యాకరీ అధినేత ఆదిమూలపు నాగరాజు స్వంత నిధులతో దైవమందిరంలో ఉండే పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో గుజ్జు రమణ, భాగం మోషే, ప్రకాశ్, భాగం స్వాతి సుధాకర్, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ రాష్ట్ర కో-కన్వీనర్‌గా లొడగల అచ్చిబాబు ఎన్నిక



**ఆనందపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

23,24,25 తేదీలలో కర్నూల్‌లో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 41వ రాష్ట్ర మహాసభలలో లొడగల అచ్చిబాబుని స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ రాష్ట్ర కో-కన్వీనర్‌గా నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాలేజ్ సెక్రెటరీగా, ప్రెసిడెంట్‌గా, నియోజకవర్గ కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, విశాఖపట్టణం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్‌గా, విభాగ్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించానని, నాపై నమ్మకం ఉంచి ప్రస్తుతం నన్ను రాష్ట్ర ఎస్ఎఫ్‌డి కన్వీనర్‌గా నియమించారని దీనికి రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## అపురూపం వారి కలయిక

**చోడవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త**



ఆ పూర్వ విద్యార్థుల కలయిక అపురూపం నిన్న మొన్న కాదు ఏకంగా 34సం.ల తర్వాత వారందరూ చదువుకున్న కళాశాలనే వేదికగా చేసుకుని ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. 1988-91సం.ల మధ్య చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం చదువుకున్న విద్యార్థులు ఆదివారం అదే కళాశాలలో సమావేశమై నాటి స్నేహితులను గుర్తుకు తెచ్చుకుంటూ నేటి పరిస్థితులను అంచనా వేసుకుంటూ వారి స్థితిగతులను తెలియజేసుకున్నారు. వివిధ చోట్ల వృత్తి ఉద్యోగ వ్యాపారాలలో స్థిర పడ్డ మరింత ఒకరు పరిచయం చేసుకుంటూ ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. ఎప్పటికప్పుడు కలుసుకొని కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని కుటుంబాల మధ్య బాంధవ్యాలు పెంచుకోవాలని నిర్ణయించారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా పూర్వ విద్యార్థులు కలయిక



**మాడుగుల డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడి కాడ మండలం అప్పలరాజు పురం జిల్లా పరి షత్ పాఠశాలలో 1984సం.లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అనకాపల్లి బొజ్జన్న కొండ ప్రాంతంలో సమావేశం అయ్యారు. 38సం.ల తర్వాత వారంతా సమావేశమై గత స్మృతులను గుర్తించుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారితో చదువుకున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కూడా ఈ కార్యక్రమానికి హాజరడంతో పూర్వవిద్యార్థులు ఉత్సాహంతో ఆనందంగా గడిపారు. చిన్ననాటి స్మృతులను గుర్తు తెచ్చుకుంటూ ప్రస్తుతం ఎవరు ఎక్కడ ఏం చేస్తున్నారు వారి స్థితిగతులు ఏంటి వారి కుటుంబాలు పరిస్థితి ఏంటి అనే విషయాలపై చర్చించుకున్నారు. వివిధ ప్రాంతాల్లో వివిధ ఉద్యోగ వ్యాపార వృత్తులలో స్థిరపడ్డ వారంతా వారి వారి విషయాలను చర్చించుకున్నారు. అవసరమైన అన్నివేళలా కావలసిన సహకార అందిస్తానని మిత్ర బంధానికి మించిందేమీ లేదని ప్రభుత్వం విప్ ధర్మశ్రీ తోడు మిత్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా తన మిత్రులలో ఒక మిత్రుడు ఉన్నత స్థాయిలో ప్రభుత్వ హోదాలో ఉన్నందుకు గర్వపడుతూ సత్కరించారు.

## సుంకరమెట్ట సంతలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం

**సిఐ జిడి బాబు కృషికి అభినందనలు**

**అరకులోయ డిసెంబర్ 25 ప్రభాతవార్త**



అరకులోయ మండలంలో ఎన్నో ఏళ్లుగా స్థానికులకు పర్యాటకులకు ఇబ్బందులు కలగజేస్తున్న ట్రాఫిక్ సమస్య ఎట్టకేలకు పరిష్కారం అయ్యింది. కలగా మిగిలిన ట్రాఫిక్ సమస్యకు స్థానిక సిఐ జిడి బాబు పరిష్కారం చూపారు. సిఐ చొరవతో సుంకరమెట్టలో ట్రాఫిక్ పరిష్కారం కావడంతో స్థానికలతో పాటు ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు. సుంకరమెట్టలో ఆదివారం సంత రోజున విపరీతమైన ట్రాఫిక్ సమస్యను గుర్తించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి, పంచాయితీ సర్పంచ్ చిన్నబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రమేష్‌లతో చర్చించి వారి సహకారంతో రోడ్డు మీద ఉన్నటువంటి కూరగాయలు దుకాణాలను అక్కడి నుండి తొలగించి, వారికి పక్కనే స్థలాన్ని చూపించారు. అలాగే లాటరీ ద్వారా వారిని ఎంపిక చేసి వారికి దుకాణాలను కేటాయించారు. ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యను సిఐ జిడి బాబు పరిష్కరించడంతో సర్వత్ర ఆనందం వ్యక్తం అయింది. కాగా సుంకరమెట్టలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన సిఐ జిడి బాబును అలాగే అందుకు సహకరించిన పంచాయితీ సర్పంచ్, మార్కెట్ యార్డ్ చైర్మన్‌ను ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.డి బాబు మాట్లాడుతూ పోలీస్ శాఖ చేపట్టిన ఈ బృహత్కర కార్యక్రమానికి సహకరించినటువంటి వ్యాపారస్తులకు, ప్రజాప్రతినిధులకు సచివాల సిబ్బంది, అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**ఎస్.రాయవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు అడ్డురోడ్డు క్రీడాకారులు ఎంపికయినట్లు కోచ్ రాం చరణ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 23న శుక్రవారం మధురవాడ ద్రోణంరాజు కళ్యాణమండపంలో జరిగిన అండర్-14, అండర్-17 సెలక్షన్లలో తిమ్మాపురం పంచాయితీ అడ్డురోడ్డు తైక్వాండో క్లబ్‌కు చెందిన 16 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అందులో పాల్గొన్న క్రీడాకారులు ఆరు బంగారు పతకాలు, ఐదు రజిత పథకాలు, మూడు కాంస్య పథకాలు సాధించారని కోచ్ రాంచరణ్ తెలియజేశారు. వీరందరూ ఈ నెల 27 నుండి 29 వరకు నంద్యాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి కాంపిటీషన్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియచేస్తూ రాష్ట్ర స్థాయిలో కూడ విజయం సాధించే దిశగా ప్రయత్నించాలని క్రీడాకారులకు సూచించారు.

## కొరుప్రోలు నూకాలమ్మ ఆలయంలో చోరీ

**ఎస్.రాయవరం,డిసెంబర్ 25,ప్రభాతవార్త**



మండలంలోని కొరుప్రోలు నూకాంబికా అమ్మవారి ఆలయంలో చోరి జరిగినట్లు ఆలయ ట్రస్టీ కొంగర రాజు తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయం శుభ్రపరిచేందుకు వచ్చిన ఆషాది నూకరత్నం రాగా, ఉత్తరం వైపునున్న గేటు తాళాలు పగులకొట్టి ఉం డడం గమనించి తనకు తెలియపరచినట్లు తెలి పారు. దీంతో హుటాహుటిన ఆలయం వద్దకు చేరు కుని పరిశీలించగా, నూకాంబికా అమ్మవారి ఆవరణలో వున్న డిబ్బి వెనుక భాగం పగులకొట్టి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించామన్నారు. దొంగతనం విషయం గ్రామ పెద్దలు చేకూరి శ్రీరామచంద్రరాజు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు తెలియపరిచినట్లు ఆయన తెలిపారు.

## ఆయుష్మాన్ భవ ఆరోగ్యానికి యోగతో వ్యాధులు దూరం

**-186మంది యోగా టీచర్ల నియామకం -ఆయుష్ శాఖ పర్యవేక్షణ**



**నక్కపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

కరోనా అన్ని వర్గాల వారిని భయపెట్టింది. ఆస్తులు కంటే ఆరోగ్యం కాపాడుకోవడమే మంచిదని అందరూ భావించారు. ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేయడం కన్నా, జబ్బులు రాకుండా ఎలా జాగ్రత్త పడాలనే ఆలోచనలో పడ్డారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ ద్వారా సుమారు 8 నెలల నుంచి యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో యోగా శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సంగతి తెలిసిందే. యోగా, ధ్యానం, ప్రాణాయామంలో అభ్యాసన అవసరమని ప్రభుత్వం గుర్తించింది. కొన్ని వ్యాధులు దరి చేరకుండా కాపాడుకోవడమే గాకుండా, దీర్ఘకాలిక రోగాల నివారణకు యోగాసనాలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు.

**యోగా ఒక యోగం**

ఎంతో ప్రాచీనమైన యోగాకు పుట్టినిల్లు భరతగడ్డ. అందుకే రోగులు, రోగాలు, ఆస్పత్రులు పెరిగిపోతున్న నేటి కాలమాన పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమనే చెప్పాలి. పలు ప్రభుత్వ, ప్రైవేట్, సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేసే వారు ఎంతో మంది వత్తిడికి గురవుతుంటారు. కుటుంబం, వృత్తి, ఉద్యోగాల్లో ఒక్కోసారి వత్తిడి సర్వసాధారణమనే చెప్పాలి. అటువంటి వాటిని అధిగమించేందుకు ఒకే ఒక ప్రక్రియ యోగా, ధ్యానం.

**యోగా ఇనస్ట్రక్టర్ల నియామకం**

మన రాష్ట్రంలో ఆయుర్వేద ఆస్పత్రి పరిధిలో ఒక పురుష, మహిళా యోగా టీచర్లను ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్లో నియమించింది. ఈమేరకు ఆయుష్ కమిషనర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 186 మంది యోగా ఇన్స్ట్రక్టర్లు ప్రస్తుతం పిల్లలకు, పెద్దలకు యోగాలో విశేష శిక్షణ ఇస్తున్నారు. ప్రతీ నెలా మండల పరిధిలో పలు పాఠశాలల్లో చదువుకుంటున్న బాల, బాలికలకు దాదాపుగా 250 నుంచి 300 మందికి శిక్షణ ఇస్తున్నారు. యోగాసనాల్లో భాగంగా సూర్యనమస్కారాలు, శలభాసనం, వక్రాసనం, పవనముక్తాసనం, నౌకాసనం, జానుశీర్షాసనం, పశ్చిమోత్తానాసనం, పర్వతాసనం, మండూకాసనం, చక్రాసనం, హలాసనం, సర్వాంగాసనం వాటిలో వాటిలో నక్కపల్లి మండలంలోని ఇద్దరు యోగా టీచర్లు శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకూ గొడిచెర్ల, ఉద్దండపురం, నక్కపల్లి, వేంపాడు, డీఎల్ పురం, జానకయ్యపేట, సీహెచ్ ఎల్ పురం, చినతీనార్ల, పెదతీనార్ల, ఉపమాక, రాజయ్యపేట తదితర ప్రాంతాల్లోని పిల్లలకు శిక్షణ ఇచ్చారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రికి వచ్చే మహిళా రోగులకు, పెద్ద వయస్సున్నవారికి యోగా, ధ్యానంపై మహిళా యోగా ఇనస్ట్రక్టరు శిక్షణ ఇస్తున్నారు.

**ప్రాణాయామం, ధ్యానంతో ఎంతో మేలు**

డి.రాంబాబు, యోగా టీచర్ వేంపాడు కరోనా తరువాత చాలా కష్టకాలం ఏర్పడింది. ఇటువంటి సమయంలో యోగా ఇనస్ట్రక్టర్లుగా ప్రభుత్వం నియమించి జీవనోపాధి కల్పించింది. పిల్లలకు అనులోమ, విలోమ, కపాలభాతి, భస్త్రిక వంటి ప్రాణాయామంతో పాటు, ధ్యాన ప్రక్రియలో శిక్షణ ఇస్తున్నాం. వీటి వల్ల మన శరీరం లోపల వేడి పుట్టి, అనేక సూక్ష్మ క్రిములు బయటకు పోతాయి. తలనొప్పి, అజీర్తి సమస్య తగ్గడమే గాకుండా ప్రాణాయామం వల్ల చరుకుదనం, జ్ఞాపకశక్తి బాగా పెరుగుతుంది. ముఖ్యంగా వత్తిడిని జయించే సులువైన మార్గం ఇది. మైండ్ రిలాక్స్ వుంటుంది. అనేక దీర్ఘకాలిక రోగాలను కూడా తరిమేయవచ్చు. ఊబకాయం తగ్గడానికి యోగాసనాలు, ప్రాణాయామం ఉపకరిస్తాయి.

## పెనికేలపాడులో ఇదేం ఖర్మ కార్యక్రమం

**దేవీపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గం తేదేపా ఇన్‌చార్జ్ వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు 25న దేవీపట్నం మండలం మంటూరు పంచాయితీ పెనికేలపాడు (ఆర్ అండ్ ఆర్ కాలనీ) గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు (బుజ్జి) ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి కరపత్రం పంచుతూ, వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజలకు వివరిస్తూ అలాగే పునర్వాస నిర్వాశితులకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ, గత ప్రభుత్వంలో చంద్రబాబు పరిపాలన గురించి, ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన తేడాను తెలియజేస్తూ, గత ప్రభుత్వానికి ఇప్పుడున్న ప్రభుత్వానికి మధ్యనిత్యావసర వస్తువుల ధరలు తేడా గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ప్రజలను చైతన్యం చేస్తూ మాతో భాగస్వామ్యం మమేకం కండి అని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమలో మండల ప్రధాన కార్యదర్శి మట్టా మెహర్‌బాబా గౌడ్, రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి మగాపు బాబురావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామ కృష్ణ, అరకుపార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముచ్చు నాగేశ్వరరావు, నియోజకవర్గ రైతు అధికారిక ప్రతినిధి దాకారపు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు, గేదెల పెద్ద సుబ్బారావు, ట్రైలర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పుట్టపల్లి మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశ ఆదివాసులు ఏకమవుదాం.. రాజ్యాధికారం సాధిద్దాం

**డిఎల్ఓ 28వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేద్దాం**

**అరకులోయ డిసెంబర్ 25 ప్రభాతవార్త**

అరకులోయలో ఈనెల 27న జరగనున్న దండకారణ్య విమోచన సమితి 28వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమ్మిడి శ్రీనివాసు (అడ్వొకేట్), దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర ముఖ్యకార్యదర్శి ఎల్.బి. కామేశ్వరరావు, దండకారణ్య విమోచన సమితి అల్లూరి జిల్లా ఫైనాన్స్ ఛీఫ్ సెక్రటరీ మొర్దోన్ రమేష్ కుమార్, దండకారణ్య విమోచన సమితి అల్లూరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొర్ర ప్రసన్న, దండకారణ్య విద్యార్థి సమితి రాష్ట్ర అధ్యక్షులు నన్ని జాన్, దండకారణ్య ఉద్యోగ సమితి కార్యదర్శి సూర్య ప్రకాష్‌లు కోరారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ అరకులోయ మండలం పద్మాపురం రణజిల్లేడ సమీపంలో ఉన్న రిసార్ట్స్ వద్ద ఈ నెల 27న జరిగే డిఎల్ఓ 28వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసి ప్రత్యేక స్వయం పాలన కలిగిన దండకారణ్య రాష్ట్రాలను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. 1958లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిడిఏ పునరుద్ధరించి దండకారణ్య భూభాగాన్ని ఏకీకృతం చేయాలన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆదివాసీని నియమించాలని డిమాండ్ చేశారు. దండకారణ్య విమోచన సమితి అంతిమ లక్ష్యం స్వయం పాలన అధికారం గల ప్రత్యేక దండకారణ్య రాష్ట్రాల సాధనయే ప్రాముఖ్యమని ఆ దిశగానే ఉద్యమం సాగుతుందని తెలియజేశారు. ఆదివాసి స్వయంపాలన ఉద్యమాన్ని సమీక్షించుకొని ముందుకు పోవాలన్న ఆకాంక్షతో దండకారణ్య విమోచన సమితి 28వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 27న మంగళవారం అరకులోయ పద్మాపురం రణజిల్లెడ మార్గంలో వైష్ణవి రిసార్ట్స్ నందు సమయం ఉదయం 10గం.కు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కోలగట్ల వీరభద్రస్వామికి ఘన సన్మానం

7వపేజీ తరువాయి

అమర్‌నాథ్ తదితరులు మాట్లాడుతూ కోలగట్ల వీరభద్రస్వామి ఆర్య వైద్యుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని, మచ్చలేని నాయకుడని, నిజాయితీ గల వ్యాపార వేత్తగా గానే కాక, ప్రజా నాయకుడిగా 30 ఏళ్లుగా విజయనగర రాజకీయాలలో నిస్వార్ధ సేవలు అందించారు. ఆయనకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్‌గా నియమించడం వైద్యులందరికీ గర్వ కారణమని, స్వామిని సన్మానించడం అదృష్టమన్నారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తలపెట్టిన వైస్ జెన్, ఆర్య వైస్ మహాసభ తదితరులకు, తన సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన అశేష ఆర్య వైస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాలాక్షినగర్‌లో దొంగ హల్‌చల్

ఆరిలోవ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



విశాలాక్షినగర్‌లో వేకువజామున ఓ ఇంట్లో దొంగ ప్రవేశించి హల్‌చల్ చేశాడు. ద్వారకా జోన్ నేరవిభాగపు సీఐ రమణమూర్తి తెలిపిన వివరాలు మేరకు విశాలాక్షినగర్ బీవీకె కళాశాల దగ్గరలో నివాసముంటున్న చిన్న పిల్లల వైద్యులు యశ్వంత్, శ్రీలత ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తి తలుపులకు ఉన్న గెడ విరగొట్టి ఇంట్లోకి చోరబడ్డాడు. తెల్లవారు జామున విధులకు వెళ్ళాల్సిన డాక్టర్ యశ్వంత్ తలుపు తెరిచి ఉండడం గమనించి బయటకు రావడంతో వెనుక నుంచి వచ్చిన దొంగ తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తంగా ఉన్న యశ్వంత్ దొంగను పట్టుకున్నాడు. ఇంట్లో సభ్యులంతా కేకలు వేయటంతో పట్టుకున్న డాక్టర్ చేతిని దొంగ కొరికి పారిపోయాడు. కాగా దొంగ సెల్‌ఫోన్, టీషర్టు ఇంట్లో వదిలి పారిపోయాడు. దీంతో యశ్వంత్ పోలీసులకు పిర్యాధి చేయడంతో సమాచారం అందుకున్న ద్వారకా జోన్ క్రైం సీఐ రమణమూర్తి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భారం మోస్తున్న జనులారా నాయొద్దకు రండి

## క్రైస్తత్వంతోనే వ్యక్తిత్వం - ఘనంగా 'క్రిస్మస్' వేడుకలు



కొయ్యూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా.. నాయొద్దకు రండి, నేను మీకు విశ్రాంతిని కలుగజేతునని' ప్రభువైన యేసుక్రీస్తు సెలవిచ్చారని, లోకాన్ని రక్షించేందుకే యేసుప్రభువు భూలోకానికి దిగివచ్చారని ఎంపిపి బడుగురమేష్, జిసిసి మాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలంలోని పలుగ్రామాల్లోని చర్చిల్లోనూ, అలాగే మండలకేంద్రంలోని యునైటెడ్, ఫిలదెల్ఫియా, పెంతుకోస్తు, ఒలీవల, క్రైస్ట్ తదితర ప్రార్ధనామందిరాల్లో క్రిస్మస్‌వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులోభాగంగా రాజేంద్రపాలెంలో యునైటెడ్‌చర్చిలో జరిగిన క్రిస్మస్‌వేడుకల్లో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ– ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించినవారికి శాంతి,సమాధానం, ప్రశాంతత లభిస్తాయన్నారు. క్రైస్తత్వంతోనే మనిషికి వ్యక్తిత్వం వస్తుందన్నారు. అటుపై క్రిస్మస్‌కేక్‌ను కట్‌చేసి, పేదలకు చీరలు పంపిణీచేసారు. అంతకుముందు విశ్వాసులు చేసిన నృత్యాలు, నాటిక చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ పీటా సింహాచలం, టిడిపినేతలు అనిశెట్టి చిరంజీవి, వై.వరహాలబాబు అతిధులుగా పాల్గొనగా, పాస్టర్‌లు సీయోను కుమారి,జోషప్,విశ్వాసులు దొరబాబు, బల్లాప్రసాద్, పాల్‌కుమార్, గణేష్ పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని ప్రేమవిందును స్వీకరించారు. మండలంలోని నడింపాలెం తదితరగ్రామాల్లో జరిగిన క్రిస్మస్‌వేడుకలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# కొండగోకిరిలో వాజ్‌పేయి జయంతి వేడుకలు

కొయ్యూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త




ఆదివారం మండలంలోని కొండగోకిరిలో మాజీప్రధాని, భారతరత్న అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను మండల బిజెపినేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ ప్రధానిగా వాజ్‌పేయి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, వాటిల్లో దేశ ప్రజలకు ఎంతోమేలు జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు ముసిరుపల్లి అప్పలరాజు, బి తోట [illegible] ప్రధానకార్యదర్శి [illegible], గిరిజన మోర్చా జిల్లావైస్‌ప్రెసిడెంట్ రీమల చంద్రరావు, గిరిజన మోర్చా జిల్లాప్రధానకార్యదర్శి అమిలెరాజు, మండలమహిళా మోర్చా అధ్యక్షురాలు మజ్జిమంగలక్ష్మి, మండలకోశాధికారి సంపరి శివకుమార్, మండలనేతలు వబ్బలర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 110 ఏళ్ళు దాటినా..

## ఆగని మలేరియా మరణ మృదంగం.. దోమల పట్ల అప్రమత్తతే రక్ష

విశాఖపట్నం, ప్రభాతవార్త



ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ చక్రవర్తి చివరకు దోమకాటుకు గురై మరణించాడని చరిత్ర చెబుతున్నది. రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా దోమలద్వారా ప్రబలుతున్నట్లు తెలిపారని మన హైదరాబాద్‌లోనే గుర్తించి ప్రపంచానికి వెల్లడిచెప్పి దాదాపుగా 112ఏళ్ళు దాటినా నేటికీ మలేరియాను మాత్రం [illegible]. తరచూ మలేరియా జ్వరంతో ప్రాణాలు విడవడం చేశంతోపాటు చాలా జిల్లాల్లోను పెరుగుతున్న మలేరియా ఉధృతిని సూచిస్తోంది. ఒకవైపు [illegible] వాతావరణం, చీకటి పడుతున్న కొలది [illegible] చల్లదనం పెరుగుతూ, రాత్రి 10 గంటలయ్యేసరికి పూర్తి చలిపరిస్థితి కలగడంతో ఫ్యానులు లేకుండా నిద్రిస్తుండడం వలన దోమలు విజృంభించే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనివలన మలేరియా తదితర జ్వరగ్రస్తులు ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్న నేపధ్యంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసేందుకై ఈ ప్రత్యేక కధనాన్ని ప్రభాతవార్త మీముందుంచుతుంది.

**మలేరియా వ్యాప్తి :** మలేరియా దోమలద్వారా వ్యాపించే ఒక రోగం. మనిషి రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతుంది. పరాన్నజీవులు తమ అహారంకోసం తాము నిశిస్తున్న ఇళ్ళలోని మనుషులుపైనే అధారపడతాయి.ప్లాస్మోడియం అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోవాలు ఏకకణజీవులు. కాని వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేస్తున్నాయి.

**మలేరియాలలో ముఖ్యమైనవి:** మలేరియాలో ముఖ్యమైనవి అరు రకాలుగా చెప్పవచ్చు. అవి. 1. ప్లాస్మోడియం పాల్సిఫారం 2. ప్లాస్మోడియం వైవాక్స్ 3. ప్లాస్మోడియం మలేరియై 4. ప్లాస్మోడియం ఒవేల్ 5. ప్లాస్మోడియం సెమీఒవేల్ 6. ప్లాస్మోడియం నోవెస్లీ. వీటిలో ప్లాస్మోడియం వైవాక్స్ మరియు ప్లాస్మోడియం పాల్సిఫారం ఎక్కువమంది ప్రజలకు సోకుతాయి. వీటిలో ప్లాస్మోడియం పాల్సిఫారం అన్నిటికంటే ప్రాణాంతకమైనదిగా వైద్యనిపుణులు అనుమానిస్తున్నారు.

**మలేరియా చరిత్ర ఏమిటి :** 50వేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టిపీడిస్తోన్నట్లుగా చరిత్రలు చెబుతున్నాయి. క్రీ.పూ 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియాలింటి జ్వరాలు వచ్చినట్లుగా అధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు మల అరియ అనే ఇటాలియన్ పదాలనుండి పుట్టినట్లుగా తెలుస్తుంది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్ధం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండడంవల్ల ఈజ్వరాన్ని మార్స్‌ఫీవర్(చిత్తడి జ్వరం) అనికూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యలో వైద్యుడైన చార్లెస్ లూయీ అల్ఫోన్స్ లావెరెస్ అల్జీరియాలో పనిచేస్తున్నపుడు ఎర్రరక్త కణాలలో పరాన్నజీవులను కనుగొన్నాడు. ఈపరాన్నజీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. ఈపరాన్నజీవికి ప్లాస్మోడియం అనే పేరును ఎట్టోర్ మర్ఫేయఫవా మరియు ఎంజల్లో చెల్లి అనే ఇద్దరు ఇటలీ శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ఇది జరిగిన తర్వాత సంవత్సరానికి కార్లోసి ఫిన్లే అనే క్యూబా డాక్టరు ఈపరాన్నజీవులు వోమలద్వారా వ్యాపిస్తాయని ప్రతిపాదించాడు. 1898లో సర్‌రోనాల్డ్‌రోస్ భారతదేశంలో పరిశోధన చేస్తున్నపుడు దానిని నిరూపించాడు. అందుకుగాను అతనికి 1902లో నోబెల్‌బహుమతి లభించింది.

**మలేరియా ఎలాసోకుతుంది:** మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటువలన జరుగుతుంది. తన జీవిత చక్రాన్ని పూర్తిచేసుకోవడం కోసం మలేరియా పరాన్నజీవికి మనుషులు అవసరం మనిషికి కుట్టినపుడు లాలాజలాన్ని వదులుతుంది. అలాలాజలంలో స్పోరోజాయిట్స్ ఉంటాయి. అవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తాయి. అక్కడనుండి అవి మీరోజాయిట్స్‌గా కాలేయం, ఎర్రరక్త కణాలలో పరిణితి చెందుతాయి. ఇలా పరిణితి చెందిన మీరోజాయిట్స్ వల్ల వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అన్ని దోమలు మలేరియాను వ్యాప్తి చేయవు. కేవలం అనోఫిలస్ అనే జాతిలో అడదోమలువల్ల మాత్రమే మనుషులకు వ్యాధిసోకుతుంది. ఇతరమార్గాలవల్ల ద్వారాకూడా ఈ వ్యాధి సోకవచ్చు.

# ఆడారి తులసీరావును పరామర్శించిన వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఆడారి ఆనంద్‌కుమార్ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త విశాఖ డెయిరీ తండ్రి అయిన ఆడారి తులసిరావును హైదరాబాద్‌లో ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విశాఖ, విజయనగరం జిల్లా ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్, సోదరి పిళ్లా రమాకుమారితో మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాల వలన తులసిరావు త్వరగా కోలుకుంటారని మనోధైర్యం చెప్పారు. వై.వి.సుబ్బారెడ్డి వెంట విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్లు గేదెల సత్యనారాయణ, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య ఉన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేక గాలులు వీచినప్పటికీ టీడీపీ పక్షాన నిలిచిన విశాఖ నగరం

7వ పేజీ తరువాయి

జిల్లాలో నర్సీపట్నం నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విశాఖ దక్షిణం ఇంచార్జి గండి బాబ్జీ, తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పిజివిఆర్ నాయుడు (గణబాబు) తప్ప మిగిలిన నియోజకవర్గాలల్లో పార్టీ నిస్తేజంగా ఉంది. విశాఖపట్నం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మొక్కుబడిగా పార్టీని నడిపిస్తూ పార్టీ శ్రేణుల్లో నీరసం రప్పిస్తున్నారు. ప్రెస్ మీట్లు టివి డిబేట్లకే పరిమితమవుతున్నారు. గాజువాక టికెట్ తనకే ఇస్తారు కావున అక్కడ పనిచేసుకుంటే చాలానే విధంగా మిగిలిన నియోజకవర్గాలలను గాలికొదిలేశారు. ఉత్తర ఎమ్మెల్యేగా గెలిచిన గంటా శ్రీనివాసరావు గడిచిన మూడున్నరేళ్ళలో ఒక్కసారి కూడా నియోజకవర్గంలో తిరిగింది లేదు ఉత్తరంలో టీడీపీ అనాధగా మారిపోవడంతో ఆ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ దూకుడు ప్రదర్శిస్తూ దూసుకుపోతుంది. దక్షిణంలో గెలిచిన వాసుపల్లి గణేష్‌కుమార్ అధికార పార్టీ పంచన చేరడంతో ఆ స్థానాన్ని భర్తీ చేస్తూ గండి బాబ్జీని పార్టీ ఉత్సాహంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. మరోవైపు పెందుర్తిలో టీడీపీ పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. అధికార పార్టీలో రెండు వర్గాలు కత్తులు దూసుకుంటుంటే ఆ అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవాల్సిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కార్యక్షేత్రంలో స్తబ్దుగా ఉండిపోతూ ప్రెస్ మీట్లలో మాత్రం ధాంభికాలు పోతున్నారు. టిడిపి అధికారంలోకి ఉన్నప్పుడు తన కుమారుడు అప్పలనాయుడుతో కలిసి చేసి భూదందాల మరక ఇంకా బండారును వదల్లేదు. భీమిలిలో మండల స్థాయి నాయకులైన కోరాడ రాజబాబును ఏకంగా ఇన్‌చార్జిగా నియమించడాన్ని కేడర్ ఇప్పటికే జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలమంచిలి, చోడవరం, అనకాపల్లి నియోజకవర్గాల్లో కూడా పార్టీ నిస్తేజంగానే కనిపిస్తోంది. పాయరావుపేటలో పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత ఈసారి విజయం సాధించడానికి అనువైన వాతావరణం సృష్టించుకుంటున్నారు. ఏజెన్సీలోని అరుకు, పాడేరు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను అనుకూలతగా మార్చుకోవడంలో టిడిపి వైఫల్యం కొట్టచ్చినట్టు కనిపిస్తోంది. ఎన్నికల నాటికి పార్టీకి కలిసి వచ్చే అంశాలు సానుకూల ప్రభావం చూపించే పరిస్థితి ఉన్నా, ఉమ్మడి విశాఖ జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో పార్టీ ఇన్‌చార్జిల నిర్లక్ష్య దోరణి పట్ల అధిష్టానం తొందర్లో దృష్టి సారించే అవకాశముందని టిడిపి వర్గాలు చెబుతున్నాయి.

# నిర్మాణ రంగానికి ప్రభుత్వం చేయూత

7వ పేజీ తరువాయి

తెలుసుకోవడానికి వీలుంటుందన్నారు. ఎగువ తరగతి కోసం విలాసవంతమైన ప్రాజెక్టులే కాకుండా మధ్యతరగతి వర్గాలకూ అందుబాటులో ఉండేలా నిర్మాణాలు చేయాలనే ఈ బిల్డర్లకు సూచించారు. విశాఖపట్నంలో అభివృద్ధికి ఎంతో అవకాశముందని అందుకే ఈ ప్రాంతాన్ని పరిపాలనా రాజధానిగా చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ ఎంవివి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి వెంకటేశ్వరరావు క్రెడాయి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కాదు...ఆత్మీయతే శాశ్వతం



7వపేజీ తరువాయి

మీరంతా అక్కున చేర్చుకున్నారని అన్నారు. ఉన్నత హోదాల్లో ఉన్నవారం ఎవరికి ఏ సమస్య ఎదురైనా, దానికి పరిష్కార మార్గాన్ని చూపుతామని అమర్నాధ్ భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన తూర్పు కాపులకు బీసీ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని ఎవరికైనా బీసీ సర్టిఫికెట్ ఇవ్వడానికి అధికారులు అభ్యంతరం చెబితే, దృష్టికి తీసుకురావలని అమర్నాధ్ కోరారు. అలాగే తూర్పు కాపుల కోసం ప్రత్యేకించి ఒక కళ్యాణ మండపం నిర్మించడనాకి ఇప్పుటికే చర్యలు ప్రారంభించామని, ఇందుకోసం ప్రాంతాల్లో స్థలాలను కూడా ఎంపిక చేసామని అమర్నాధ్ తెలిపారు. మనలో మనం కుమ్ములాడుకోకుండా రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఎన్నికల్లోను ఇద్దరు కాపులు ఒకేచోట పోటీ పడవద్దు అని ఆయన సూచించారు. తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు ఉన్న కాపులంతా తూర్పు కాపులేనని బిసి సర్టిఫికేట్లు పొందేందుకు వీరంతా అర్హులేనని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ మనది మెజారిటీ కులమైనా ఆధారిటీకి దూరంగా ఉన్నామని అన్నారు. అమర్నాధ్ రాజకీయంగా ఎంతో పోరాటం చేసి ఇంతటి ఉన్నత స్థానాన్ని అధిరోహించారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రులు బొత్స సత్యనారాయణ, అమర్నాధ్‌ను కాపు నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రామనికి పలక రామ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ పప్పల చలపతిరావు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ, గున్నయ్యనాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ యశోద రవి, జూజులు ప్రసన్నలక్ష్మీ, జూజుల రమేష్, కొండా రాజీవ్, కార్పొరేటర్లు నీలబాబు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది రాజధాని విశాఖలో క్రెడాయ్ సభలు

7వపేజీ తరవాయి

స్థానంలో ఉన్న విశాఖ నగరాన్ని 5వ స్థానంలో నిలబెట్టేందుకు నిర్మాణ రంగంలోని పెద్దల కూడా సహకారించాలని ఆయన కోరారు. విశాఖ నగరాన్ని నమ్మకుని వచ్చిన వారు ఏవిధంగా మోసపోలేదని వారు స్థిరపడ్డారని, దేశంలోని అన్ని ప్రాంతాల వారిని విశాఖ నగరం అక్కున చేర్చుకుందని అమర్నాద్ వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం విశాఖ నగరంలో రోజు రోజుకు బలపడుతోందని ఈ రంగం నగర ఖ్యాతిని పెంచిందని ఆయన అన్నారు. విశాఖ నగరంలో సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరూ తాపత్రయపడతారని అందుకు అనుగుణంగా బిల్డర్లు అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా భవనాలు నిర్మించాలని మంత్రి అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు. రానున్న నాలుగు నెలల్లో విశాఖలో జాతీయ అంతర్జాతీయ సదస్సులు నిర్వహించనున్నామని చెబుతూ వచ్చే నెలలో భోగాపురం, ఎయిర్పోర్ట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని మంత్రి అమర్నాధ్ వెల్లడించారు. విశాఖ ఎంపీపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నగరం నలుమూలల ఉన్న కట్టడాలకు సంబందించి సమాచారాన్ని ఒకే చోటకు తీసుకువచ్చి వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న క్రెడాయ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

7వపేజీ తరువాయి

యువజన నృత్య ప్రదర్శన మహిళల గీతాలాపనలు చేశారు. అనంతరం జాన్‌వెస్లీని ఘనంగా సత్కరించారు. ఈ సభకు ఎస్టీఆర్ ఎం రాబర్ట్‌పాల్ స్మిత్ అధ్యక్షత వహిచండం జరిగింది. ఈ సందర్భంగా రాబర్ట్ పాల్ స్మిత్ మాట్లాడుతూ క్రైస్వతులందరూ నీతిగా నిజాయితీగా ధర్మబద్ధంగా జీవిస్తూ క్రిస్మస్ జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ ముందుగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మతం అనేది దేవుని పట్ల మనకున్న అభిప్రాయమని అదే మన అభిమతం అని చెప్పడం జరిగింది. పాపం వలన వచ్చు జీవితం మరణమని ఆ మరణం నుండి మనలను రక్షించడానికి ఏసు క్రీస్తు ఈ లోకంలోకి రావడం జరిగిందని దానినే మనం క్రిస్మస్‌గా ఆచరిస్తున్నామని చెప్పారు. ప్రపంచదేశాలలో అందరూ జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని చెప్పారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవలందరినీ నవరత్నాల రూపంలో ఇప్పటికే ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. మతాలకు కులాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా మన ముఖ్యమంత్రి చేస్తున్న సేవలను క్రైస్తవులందరూ గుర్తించాలని రేపు రాబోయే ఎలక్షన్స్‌లో ముఖ్యమంత్రిగా మరల జగన్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన వుందని తెలయజేశారు. అనంతరం క్రిస్మస్ కేకును చిన్నారుల మధ్య కట్ చేశారు. చివరిగా క్యాండిల్ సర్వీస్‌తో కార్యక్రమంలో సంఘ కాపరులు శ్రీకాంత్ యోహోషువ, సంఘ పెద్దలు క్రైస్తవ కుటుంబాలు ఇతరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు

## - చర్చ్‌ల్లో ప్రత్యేక ప్రార్ధనలు - పలు నాటికప్రదర్శనలు

## - ప్రేమను ప్రపంచానికి చాటిని దేవుడు జీసస్ : ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, డిసెంబర్25,ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి, ఎస్.రాయవరం, మండలాల్లోని వివిధ చర్చ్‌ల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందురోజు రాత్రి నుంచి ఆదివారం మద్యాహ్నం వరకు క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్ధనలు, చిన్నారుల ప్రదర్శనలతో సందడి వాతావరణం నెలకొంది. ప్రపంచానికి ప్రేమను పంచిన మహాదేవుడుగా కొలుస్తారని, అటువంటి దేవుని పుట్టిన రోజులో పాల్గొని దన్యత దక్కడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం చర్చ్‌లో జరిగిన పాల్గొని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాబూరావును ఘనంగా సత్కరించి, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.



నక్కపల్లి ఫాస్టర్ అబ్రహం చర్చ్‌లో పాల్గొన్న రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ, యేసయ్య మంచి మార్గంలో నడిపించే వ్యక్తని, అటువంటి యేసయ్య జన్మదినంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని నెల్లిపూడి, ఉపమాక, నక్కపల్లి, జగన్నాధపురం, గొడిచర్ల, దేవవరం, సారిపల్లివానిపాలెం, పెదతీనార్ల, వేంపాడు తదితర చర్చ్‌ల్లో పేదలకు వస్త్రాలు పంపిణీ, ప్రత్యేక క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు.



ఈ క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎంపిటిసి మేరుగ నాగేశ్వర్రావు, ఎంపిపి ఏనుగుపల్లి రత్నం తదితరులుతో పాటు పాస్టర్లు జాన్ డేవిడ్, వి.జయరాజు, స్టీవెన్‌పాల్, వినయ్‌కుమార్, యాకోబు, ప్రభాకర్, సుధాకర్‌లతో పాటు పలువురు సేవకులు అన్నారు.

# సర్వం కల్తీమయం.. రోగాల బారిన జనం

విశాఖపట్నం, ప్రభాతవార్త

తినడం నుంచి తాగడం వరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు అందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఅశతో ప్రజలు అరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు అరోపిస్తున్నారు. ఈరకమైన అక్రమార్కులు పట్ల, వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా అరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఏఏ అహారపదార్ధాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి,వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

### కల్తీవలన జరిగే నష్టం:

కల్తీ అహారపదార్ధాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. అధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, అర్ధికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం అందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం, పెద్దపేగు,గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే అందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్ధాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్ధాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

### కొంపముంచుతున్న కల్తీ అహారం:

నాన్‌విజ్ వంటకాలు అకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువగా వాడుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మృతిచెందిన జంతువుల కొవ్వులు నుంచి తయారుచేసిన కల్తీనూనెలను ఎక్కువగా వినియోగించి వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. గతంలో పలునగరాలలో అహారనియంత్రణశాఖ నిర్వహించిన అకస్మికదాడులలో ఇటువంటి అక్రమాలను గుర్తించిన విషయాన్ని వీరు గుర్తుచేస్తున్నారు. అయినా అక్రమకల్తీదారులపై తూతూమంత్రంగానే చర్యలు తీసుకున్నారని, ఫలితంగా ఇంకా చాలాచోట్ల ఇటువంటి అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈనేపధ్యంలో బయట రెస్టారెంట్లలోను, ఫాస్టుఫుడ్ సెంటర్లలోను అహారంతినడం తగ్గించడం ఎంతోఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఇటువంటి కల్తీ అహారపదార్ధాలు తినడంవల్ల క్యాన్సరు, ఉదరకోశ వ్యాధులు అధికంగా వచ్చే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లలో ఎదుగుదల లోపించడం, వృద్దులలో నిద్రలేమి, అలసటవంటి అనారోగ్యాలు వస్తాయని, జీవనప్రమాణాలుపైకూడా కల్తీ ప్రభావంపడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీవ్యాపారులు ఉగ్రవాదులుకన్నా ప్రమాదకరమని న్యాయస్థానాలు అగ్రహంవ్యక్తంచేసినా కల్తీనిరోధానికి ప్రభుత్వశాఖలు చిత్తశుద్దితో కృషిచేస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. కల్తీవ్యాపారుల ధనదాహానికి ప్రజలు బలవుతూ, అనారోగ్యాలను వంటపంటిచ్చుకంటున్నారని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి ప్రజలు కల్తీ అహారపదార్ధాలపట్ల అవగాహనతో, అప్రమత్తంగా వ్యవహరిస్తే రోగాలబారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని వినియోగదారుల హక్కుల పరిరక్షణసమితి హెచ్చరిస్తోంది.

### కల్తీ జరిగేది ఇలా:

సాధారణంగా అహారపదార్ధాలు కల్తీ ఇలా జరుగుతుందని పలువురు అంచనావేస్తున్నారు. ఈరకమైన కల్తీ అహారపదార్ధాలు నిత్యం అమ్మకాలు సాగించే దుఖానుదారులుకన్నా, సంతలలోను, గ్రామాలలో వాహనాలపై తిరుగాడే వ్యాపారులుఎక్కువగా సాగించే అవకాశముంటుందని వీరు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జనాలతో రద్దీగా ఉండే పండగ సమయాలలో ఎక్కువగా ఉంటుందని వీరు అంచనావేస్తున్నారు. ఒక్కొక్క అహారపదార్ధాన్ని పరిశీలిద్దాం.

కారంపొడి: సాధారణంగా మిరపపంట రైతుకు వ్యయప్రయాసలతోకూడిన పంట. గట్టిగా వర్షాలు పడినా, వర్షాలు పడకపోయినా పెట్టుబడి డబ్బులుకూడా రావు. దీనితో ఈపంటసాగు అంతమాత్రంగానే లాభసాటిగా ఉందని చాలమంది రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో కారంకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. దీంతో చాలామంది అక్రమదారులు కారంపొడిలో ఎక్కువగా రంపపుపొట్టు, రంగు వచ్చేలా కాంగోరెడ్ అనే కెమికల్‌ను కలుపుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈకెమికల్ పెట్రోలియం బైప్రొడక్టు. ఈ రకంగా కల్తీకి పాల్పడడంవలన వ్యాపారులకు డబ్బులు, కొనుగోలుదారులకు క్యాన్సరు వంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని కల్తీనిరోధకశాఖ, వైద్యశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

### దీనిని ఎలా గుర్తించాలి:

కారంపొడిని టీస్పూన్‌లో కొద్దిగా తీసుకుని, దానిలో బాత్‌రూం క్లీన్‌చేసే యాసిడ్(డైల్యూటెడ్ హెచ్‌సిఎల్) కొద్దిగా పోయాలి.దీనితో కారంపొడి మొత్తం గులాబీరంగులోకి మారిపోతోంది. కాసేపటి తర్వాత దానిలో కొన్ని నీళ్ళుపోస్తే మళ్ళీ ఎరుపురంగులోకి వస్తే అది నిజమైన కారంపొడి. ఒకవేళ రాకుండా రంగులుమారితే కల్తీచేసిన కారంగా అనుమానించవచ్చు.

పసుపు పొడి: పసుపు పంటకూడా అధికశ్రమ, ఖర్చుతో కూడిన వ్యవసాయసాగు. దీనితో దీనిని కూడా కల్తీ అక్రమార్కులు వారికి అనుకూలంగా మార్చుకుని, డబ్బులు సంపాదిస్తున్నారు. ఇతర పొడులకు మెటానిల్ ఎల్లో అనే రంగు కలిపి పసుపురంగులోకి మారుస్తున్నారు.దీన్ని ప్యాకెట్లలో పెట్టి పసుపుగా మార్కెట్లోకి విక్రయిస్తున్నారు.ఇదికూడా పెట్రోలియం బైప్రొడక్టే. ఈరకమైన కల్తీపసుపును వాడడంవలన పక్షవాతంవచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఎలాగుర్తించాలి: ఈరకమైన పసుపు ఎక్కువగా వాడితే సక్షవాతం రావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పసుపుపొడిని కొద్దిగా ఒక టీస్పూన్‌లోకి తీసుకుని, దానికి బాత్‌రూంలు కడిగే యాసిడ్‌ను కలిపితే అదిగులాబి రంగులోకి మారుతుంది. దీనిలో నీళ్ళు పోస్తే గులాబిరంగుపోయి తిరిగి పసుపురంగులోకి వస్తే అదినిజమైన పసుపుపొడి. కొబ్బరినూనె: కొబ్బరినూనెలో పెట్రోలియం క్రూడాయిల్ నుంచి వచ్చే మినరల్ అయిల్‌ను కలుపుతున్నారు. బేబీ ఆయిల్స్‌లోనూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈరకంగా కొబ్బరినూనెను కల్తీచేసిన అయిల్స్ వాడడంవల్ల చర్మరోగాలు, చిన్నపిల్లల్లో క్యానర్‌లు వస్తున్నాయనే వైద్యుల హెచ్చరికలు ఉన్నాయి. ఈనేపధ్యంలో సాధ్యమైనంతవరకు బేబీ అయిల్స్‌ను వాడకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. దీనిని ఎలాగుర్తించాలి: కొబ్బరినూనె 18డిగ్రీల ఉష్ణోగ్రత నుంచే గడ్డకట్టడం మొదలవుతుంది. కాసేపు ఫ్రిడ్జిలో పెట్టితీయాలి. కొబ్బరినూనె గడ్డకడితే అది నిజమైన కొబ్బరినూనెగా భావించవచ్చు. అయితే ఈపద్దతిలో మిగిలిన వంటనూనెలను గుర్తించడం కష్టం. వాటిని ల్యాబ్ పరీక్షలద్వారానే గుర్తించగలం. పాలు: పాలనైతే అనేకరకాలుగా కల్తీచేస్తున్నారు. కొందరు షాంపూను గిన్నెలోపోసి, దానిలో కొంతనూనె వేసి బాగా కలిపితే దానినుంచి తెల్లటి పాలవంటి నురగ వస్తుంది. దానికి పాలఫ్లేవర్లు కలిపి పాలను తయారుచేస్తున్నారనే విషయం కొన్ని పరిశీలనలలో తేలింది. ఇంకొందరు యూరియాను ఉపయోగించి పాలు తయారుచేస్తున్నారు.

# వైసిపి తత్తర 'పాటు'

## బాబు పర్యటన సక్సెస్ సూత్ర!



విజయనగరం (ప్రభాతవార్త) :
అడ్డంకులే కల్పించినా.. బెదరింపులకు తెగబడినా.. వీధివీధినా ఆంక్షల కంచెలే ఏర్పాటు చేసినా.. ఆగని జనప్రవాహం.. అడ్డుకట్టలేని ఆదరణ.. దేనికి సంకేతమో.. ఈ జనస్పందన ఏం చెబుతోందో..

విజయనగరం జిల్లా కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడికి జనం బ్రహ్మరథం పట్టారు. తెలుగుదేశం నాయకులు కొంతవరకు సమీకరణ జరిపిన మాట వాస్తవమే అయినా అంతకు మించి ప్రజలు చంద్రబాబు పర్యటనలో పాల్గొని ఆయనకు నీరాజనాలు పట్టారు. ఆయన ప్రసంగాలకు ఆద్యంతం విశేషంగా ప్రతిస్పందిస్తూ సభాస్థలిని హర్షద్వానాలతో హోరెత్తించారు. చంద్రబాబు సభకు జనం వెళ్లకుండా చేసేందుకు వైసీపీ విజయనగరం నాయకత్వం చేయాల్సిన అన్ని ప్రయత్నాలూ చేసింది. సభకు వెళ్తే బాగోదు.. అన్న సున్నితమైన పదజాలం నుంచి తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందనే స్థాయి వరకు బెదరింపులు సాగినట్టు సమాచారం. సభకు వెళ్తే పథకాలు ఆగిపోతాయి.. పెద్దాయనకు కోపం వస్తుంది.. ఆనక నానా బాధలు పడాల్సి వస్తుందని బెదరింపులు చాలా వీధుల్లో జనాలకు అందాయి. అయినా ప్రజలు లెక్క చెయ్యలేదు. సభకు అశేష సంఖ్యలో హాజరై జయప్రదం చేశారు. చంద్రబాబు ప్రత్యక్షంగా పేర్లు ప్రస్తావిస్తూ జిల్లాకు చెందిన ఆ ఇద్దరూ ఇక గెలిచేది కల్ల అన్నప్పుడు జనం నిజమే అన్నట్టు చప్పట్లు కొట్టారు.. ఈలలతో స్పందించారు. మొత్తానికి విజయనగరం పట్టణమనే కాదు జిల్లాలో తెలుగు దేశాధినేత చంద్రబాబు నాయుడు జరిపిన పర్యటన విజయవంతం కావడం ప్రజల నాడిని కొంతమేర పట్టి చూపినట్టే.. ఒకనాటి చేయెత్తి జైకొట్టు తెలుగోడా.. రోజులను గుర్తు చేస్తూ వీధుల్లో కనిపించిన సందడి వైసీపీ వర్గాల్లో గుబులు పుట్టించింది. చంద్రబాబు ఇంకా జిల్లాలో అడుగుపెట్టక ముందే అధికార పార్టీ నాయకులు ఒకరి తర్వాత ఒకరు విలేఖరుల సమావేశాలు ఏర్పాటు చేసి ఆయన చెప్పని అంశాలను సైతం ఖండించినంత పని చేశారు. జిల్లా పెద్ద.. మంత్రి సత్తిబాబు మొదలుకుని కింది స్థాయి వరకు నాయకులు ఈ హంగామాలో పాలు పంచుకున్నారు. ఒకరకంగా వారి హడావిడి చంద్రబాబు పర్యటన ప్రాధాన్యతను మరింతగా పెంచింది. నీడను చూసి భయపడి నిజాన్ని సృష్టించారు వైసీపీ నేతలు..!

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 26 డిసెంబర్ 2022

## ఈ రోడ్డు కూడా మూన్నాళ్ల ముచ్చటేనా?



సాలూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
ఎప్పుడు రోడ్డు పనులు చేసామన్నది కాదు కొత్త రోడ్డు వేసామా అన్నదే ముఖ్యం అన్నట్టుగా సాగుతున్నాయి సాలూరు పట్టణ జాతీయ రహదారిపై నూతనంగా వేస్తున్న రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే... గంగన్నదొరవలస జంక్షన్ నుండి పట్టణం మీదుగా దుగ్ధిసాగరం రోడ్డు వరకు 8 కిలోమీటర్ల నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులు యుద్ధ ప్రాతిపదికన అధికారులు చేపట్టారు. అంతవరకు బాగానే ఉంది కానీ ఆదివారం స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లో ఈ రోడ్డు పనుల వల్ల ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుని నానా ఇబ్బందులు పడ్డారు. పగలు 11 గంటల సమయంలో రోడ్డు పనులు ఒకపక్క జరుగుతుండటంతో పాదచారులు, వాహనాలతో ఆ రహదారి గుండా వెళ్లేవారు ట్రాఫిక్‌లో ఇబ్బందులు పడుతుండడం ట్రాఫిక్ కానిస్టేబుల్ నియంత్రణ చేయలేక చేతులు ఎత్తివేసే పరిస్థితి ఏర్పడింది. ఈ టైంలో రోడ్డు వేయడం ఎంతవరకు సమంజసమని ఇలా ఆఘ మేఘాల మీద వేసిన రహదారి పై రానుపోను వాహనాలు వెళ్లడంతో సరిగా పనులు జరగకపోవడంతో రోడ్డు వెంటనే దెబ్బతిని మూన్నాళ్ల ముచ్చటగానే ఈ రోడ్డు కూడా ఉంటుందని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా తారు, పిక్క మిక్సింగ్‌తో పాటు రోలింగ్ విధానంపై ప్రజలు పలురకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ట్రాఫిక్ పెద్దగా ఉండదు కాబట్టి ఆ టైంలో రహదారి పనులు చేయాల్సిందని, ఉన్నతాధికారులు పర్యవేక్షణలో జరిగితే ఇంకా బాగుండేదని పలువురు భావిస్తున్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా తోటపల్లి ప్రకృతి ఆతిథిదోవభవ ప్రాంగణంలో శుక్రవారం మా భూమి విత్తన ఉత్పత్తిదారుల కంపెనీ, అన్నపూర్ణేశ్వరి, గిరి శక్తి ఉత్పత్తి దారులు కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం నాబార్డు డి.డి.ఎం టి.నాగార్జున అధ్యక్షతన హాజరైన జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్ నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ మాభూమి విత్తన ఉత్పత్తి దారుల సంఘం ప్రగతి రైతుల కంపెనీ చైర్మన్ మర్రాపు త్రినాథం, డైరెక్టర్ తాడేల మన్మధనాయుడు వివరించారు. సేంద్రియ విధానంలో పండించిన వరి, కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనెగింజలను రైతుల ద్వారా ఉత్పత్తి చేయించి, కొనుగోళ్ళు చేసి వాటిని ప్రొసెసింగ్ చేసి విత్తనాల రూపంలోను, బియ్యం రూపంలోను అందిస్తున్నామని, నాబార్డుతో పాటు వ్యవసాయశాఖ, రైతు సాధికార సంస్థ, డిజిటల్ గ్రీన్ సంస్థ స్కంద అర్గానిక్ 42 కంపెనీల సహకారంతో జట్టు ట్రస్టు సూచనల మేరకు మార్కెటింగ్ చేస్తున్నామని, రైతులకు విత్తనాలను వారి ఇంటి వద్దకే చేర్చుతున్నామని మర్రాపు త్రినాథం తెలిపారు. అన్నపూర్ణేశ్వరి గిరిశక్తి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ చైర్మన్ దత్తి వెంకటనాయుడు ప్రగతిని వివరిస్తూ చెక్క గానుగ నూనె విక్రయం చేస్తున్నామని చిరుధాన్యాల ప్రొసెసింగ్ చేస్తున్నామని రైతులకు సాగులో శ్రమ తగ్గించేందుకు ఫీడర్లను తయారీ చేసి అందిస్తున్నారు. డిడిఎం నాగార్జున మాట్లాడుతూ నాబార్డు సంఘాలు, సంస్థలకు ఉపయోగపడే అనేక పథకాలు ఉన్నాయని, ఇతర డిపార్‌మెంట్ల ద్వారా అందించే పథకాలను ఎప్పటికప్పుడు రైతు సంఘాలకు తెలియపరుస్తూ వారి సమిష్టి అభివృద్ధికి కృషి చేస్తుందని అందరూ ఈ అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాల్గొన్నారు.

## క్రీస్తు జననం మానవాళికి పర్వదినం



శృంగవరపుకోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
క్రీస్తు జననం మానవాళికి పర్వదినం, సర్వం క్రైస్తవ మతస్థులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో పారవశ్యంతో జరుపుకునే పండగ క్రిస్మస్. క్రిస్మస్ అనేమాటకు క్రీస్తును ఆరాధించుట అని అర్థం. అదే విధంగా క్రిస్మస్ వేడుకలును ఆదివారం మండలంలో ఉన్న క్రైస్తవ మతస్తులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అయితే ముందు రోజు శనివారం అర్ధరాత్రి నుంచే క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. క్రైస్తవ మతస్తులు యేసును స్మృతిస్తూ భక్తి శ్రద్ధలతో అందరూ చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. ఈక్రిస్మస్ వేడుకలకు పలువురు హిందూ, ముస్లిం మతస్థులను కూడా అహ్వానించి కులమతలకతీతంగా అందరూ ఒకటే కుటుంబం అని క్రైస్తవ మతస్థులు తమ అభిమానాన్ని చాటుకోవడం విశేషం. మొత్తం మీద క్రిస్మస్ వేడుకలు మండలంలో ఉన్న అన్ని క్రైస్తవ చర్చిలలో అలాగే కోండ ప్రాంతంలో నున్న దారపర్తి,మూలబొడ్డవర గిరిజన ప్రాంతాల్లో కూడా ఘనంగా జరిగాయి.

## క్రైస్తవ సోదరులు సుఖ సంతోషాలతో ఉండాలి- ఎమ్మెల్యే



బొబ్బిలి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
క్రైస్తవ సోదరులు సుఖసంతాషాలతో ఉండాలని ఆ క్రీస్తును ప్రార్దించిన బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు .ఆదివారం క్రిస్మస్‌వేడుకులు సెంటనరీబాప్టిస్టు చర్చ్ కార్యదర్శి రేజేటి శిమాష్టర్ (ఆర్.ఎస్ చలం) అద్యక్షులు రేజేటి బాబురావు, సంఘ కాపరి ఆర్ ఆశోక్‌కుమార్, విజయకుమార్‌ల ఆధర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు చర్చ్‌లో ప్రార్థనలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు ఎళ్లవేలాల సుఖసంతోషాలతో పిల్లపాపలతో ఆనందంగా ఉండాలని నియోజకవర్గ ప్రజలు క్రీస్తు ఆశీస్సుల ఉండాలని, ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులుతోపాటు ప్రముఖ న్యాయవాది జగన్నాధరావులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రామభద్రపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
క్రిస్మస్ వేడుకలును ఆదివారం మండలంలో ఉన్న క్రైస్తవ మతస్తులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అయితే ముందు రోజు శనివారం అర్ధరాత్రి నుంచే క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. క్రైస్తవ మతస్తులు యేసును స్మృతిస్తూ భక్తి శ్రద్ధలతో అందరూ చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు పలువురు హిందూ, ముస్లిం మతస్థులను కూడా అహ్వానించి కులమతలకతీతంగా అందరూ ఒకటే కుటుంబం అని క్రైస్తవ మతస్థులు తమ అభిమానాన్ని చాటుకోవడం విశేషం. మొత్తం మీద క్రిస్మస్ వేడుకలు మండలంలో ఉన్న అన్ని క్రైస్తవ చర్చిలలో ఫాస్టర్ సురేష్ ఇమ్మానియల్ బోధించారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



విజయనగరం (ప్రభాత వార్త) :
యేసు క్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ చర్చ్‌ల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, క్రీస్తుని ఆరాధించారు. క్రీస్తు జననంలో గల శుభ వార్త సందేశాన్ని సంఘ కాపరులు భకులకు వినిపించారు. ఆయా చోట్ల పేద ప్రజలకు వస్త్రాలు పంపిణీ చేశారు. విజయనగరం పట్టణంలోని సిమ్స్ మెమోరియల్ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొని కేక్ కట్ చేసి, రాష్ట్రంలోని క్రైస్తవ సోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రింగ్ రోడ్డులో గల క్రైస్ట్ కవనెంట్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. దైవజనులు రెవరెండ్ డాక్టర్ ఎం.ఐజాక్, పాస్టర్ ఎం.ఎస్.సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో క్వయర్ వారు క్రీస్తు జన్మదిన సందేశం తెలిపేలా ఆరాధనా గీతాలను ఆలపించారు. స్థానిక కార్పొరేటర్ భర్త మహేష్ ఈ వేడుకలకు విచ్చేసి, క్రిస్మస్ కేకును కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డులో గల నిరుపేదలకు దైవజనులు ఐజాక్ సమకూర్చిన వస్త్రాలు, దుప్పట్లును వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ సందేశాన్ని దైవజనులు ఐజాక్ భక్తులకు భోదించారు. క్రీస్తు జననం లోకానికి మంచి శుభవార్త అని, ఆ సందేశాన్ని ప్రచారం చేయాలని, క్రీస్తుని పూజించాలి, ఆయనకు పవిత్రమైన హృదయంను అర్పించాలని, క్రీస్తును వెంబడించాలని బోధన చేశారు. అదేవిధంగా కాళీఘాట్ కాలనీలో క్రైస్ట్ కవనెంట్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ ఎం.సైమన్ సుధీర్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ భర్త పిన్నింటి సూర్యనారాయణ పాల్గొని క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సైమన్ సుధీర్ ఆయన చేతుల మీదుగా పేదలకు వస్త్రాలు వితరణగా అందచేశారు.

## చంద్రబాబు పెద్ద కబ్జాకోరు!

### - ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



గజపతినగరం, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అతిపెద్ద కబ్జాకోరు, దోపిడీ దారుడని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. ఆదివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి కబ్జా చేసిన చంద్రబాబు అతిపెద్ద కబ్జాదారుడని ఘాటుగా విమర్శించారు. పిల్లనిచ్చిన మామను ఎన్టీరామారావుకు వెన్నుపోటు పొడిచిన వెన్నుపోటుదారుడు చంద్రబాబు అన్నారు. రాజకీయాల్లోకి రాకముందు రెండు ఎకరాలు కలిగిన చంద్రబాబు, ఇప్పుడు రెండు లక్షల కోట్లకు సీఎం ఎదిగాడని ప్రశ్నించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని దోచుకున్నాడన్నారు. కుమారుడు నారా లోకేష్ తండ్రిబాటలో నడుస్తూ పంచాయతీరాజ్ మంత్రిగా పదిశాతం కమిషన్లు వసూలు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అన్ని రకాల అర్హతలు కలిగిన చంద్రబాబు మా కుటుంబంపై విమర్శలు చేయడం హాస్యాస్పందంగా ఉందన్నారు. చంబ్రాబు జిల్లా పర్యటనకు వచ్చి జిల్లాకు ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే అవాస్తవాలను మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. చంబ్రాబు పెద్ద సైకోగా అభివర్ణించారు. వయస్సు మీద పడి మతి భ్రమించి మాట్లాడుతున్నాడన్నారు. నియోజకవర్గ నాయకులు చీటీలపై రాసింది చదవడం మానుకుని వాస్తవాలు గ్రహించి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గారతవుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, సర్పంచ్ బెల్లాన త్రినాథరావు, మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీధర్, కంది తిరుపతినాయుడు, ఉప సర్పంచ్ మండల సురేష్ పాల్గొన్నారు.

## పరుపుల చోరికి పాల్పడిన దొంగ అరెస్ట్

### - విజయనగరం 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు



విజయనగరం క్రైం (ప్రభాత వార్త) :
పట్టణం భగవతి హోం నీడ్ ఫర్నీచర్ షాపు గోడౌన్‌లో పరుపులు చోరికి గురైనట్లుగా షాపు యజమాని బి.శ్రీను భగవత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 1వ పట్టణ పోలీసులు ఇటీ వల కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభిం చారు. విచారణలో గోడౌన్ నుండి పరుపులను చోరీ చేసి, ఇతరులకు అమ్మేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఇందుకు బాధ్యులు అయిన గాజుల రేగకు చెందిన విజయ్‌ను అరెస్టు చేసి, అతని వద్ద నుండి 24 పరుపులను తిరిగి రికవరీ చేసినట్లుగా సిఐ బి.వెంకటరావు తెలిపారు. కేసు దర్యాప్తులో క్రియాశీలకంగా పని చేసిన ఎస్ఐ భాస్కరరావు, సిబ్బందిని సిఐ వెంకటరావు అభినందించారు.

## తెలుగుదేశం పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలి



గుర్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
దేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా ఐటిడిపి కన్వీనర్ విమలా రాణి అన్నారు. ఆదివారం గుర్ల మండలం ఎస్.ఎస్.ఆర్.పేట దగ్గర దత్త ఎస్టేట్‌లో ఐటిడిపి ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరు జిల్లాల ఐటీడీపీ ప్రతినిధులు పల్నాడు, ప్రకాశంతో సహ పలు జిల్లాల ఐటిడిపి కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్ని, రాజేష్‌తో పాటు, పలువురు మాట్లడూతూ ఐటిడిపి కన్వీనర్లపై అధికారపార్టీ కక్షసాధింపులు కు గురయ్యామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వారు ఎన్నివేధింపులు చేసిన తెలుగుదేశం పార్టీని పటిష్టపరిచేందుకు తమ కృషి ఆగదన్నారు.తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పలు ఐటి డిపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. చీపురుపల్లి, నెల్లిమర్ల, విజయనగరం, భోగాపురం నియోజకవర్గం నాయకులు. మాజీ నియోజకవర్గ టిడిపి నాయకులు కె త్రిమూర్తులురాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు కర్రోతు బంగారు రాజు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ వెన్నెసన్యాసి నాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు జిల్లా తెలుగుదేశం పార్టీ యువజన నాయకుడు అట్టడ శ్రీధర్ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామానాయుడు చైతన్యబాబు, కె.సాంబశివ రాజు, ఆత్మ మాజీ చైర్మన్ కానీ మెరక కృష్ణ పి శ్రీనివాసరావు చీమల సంతోష్ కుమార్ ,చీపురుపల్లి నియోజకవర్గం ఐటిడిపి కన్వీనర్ నాగులపల్లి నారాయణరావు. కోరాడ రామకృష్ణ సతీష్ కెల్ల తెలుగుదేశం పార్టీ యువజన నాయకులు, మండల పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు పాల్గొన్నారు.

## కుప్పంలో గెలుస్తానని చంద్రబాబు ధైర్యంగా చెప్పగలరా?

### - శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం (ప్రభాత వార్త) :
మంత్రి బొత్స సత్యనారాయణ, తాను రానున్న ఎన్నికల్లో ఓటమి ఖాయమని ప్రకటనలు చేస్తున్న చంద్రబాబు నాయుడు, కుప్పంలో గెలుస్తానని చంద్రబాబు ధైర్యంగా చెప్పగలరా అని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రశ్నించారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజులుగా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించి ఏం సాధించారన్నారు. ఎన్నికలు వస్తే మేము గెలుస్తామో లేదో గాని కుప్పంలో నువ్వు గెలుస్తావో, లేదో చూసుకోవాన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలపై ఏనాడైనా ఇంటింటికి వెళ్లి పథకాలు అందుతున్నాయా అని అడిగారా అని ప్రశ్నించారు. మేము గడపగడపకు కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ ఉంటే ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులకు పథకాలు నేరుగా అందిస్తూ, అవినీతి లేని ప్రచారంజక పాలన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. ఎన్టీఆర్‌ను పదవిచ్చుతుని చేయడానికి, మరణానికి అశోక్ బంగ్లాలో స్కెచ్ వేసిన చంద్రబాబు నాయుడు, నేడు మళ్లీ ఎలాంటి అరాచకాలు, అకృత్యాలు చేయడానికి అశోక్ బంగ్లాలో మకాం వేశారా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. విజయనగరంలో జరిగిన పర్యటన విజయవంతమైందని గొప్పలు చెప్పుకుంటున్నారని, చంద్రబాబు విజయనగరం పర్యటనకు మహిళలు ఎక్కడ కాన రాలేదని, మూడు నాలుగు నియోజకవర్గాల నుంచి చంద్రబాబు సభకు ప్రజలను తరలించిన మాట వాస్తవం కాదా అని అన్నారు. ఇసుక దొరకడం లేదని చంద్రబాబు విమర్శిస్తున్నారని, బ్లాక్ మార్కెట్లో దొరకదు కానీ ప్రభుత్వమే నేరుగా ఆన్‌లైన్ విధానం ద్వారా ప్రజలకు ఇసుక అందిస్తోందన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా అవినీతికి పాల్పడబట్టే 2019 ఎన్నికలలో ప్రజలు చంద్రబాబుని ఇంటికి పంపారన్న వాస్తవాన్ని చంద్రబాబు గ్రహించాలన్నారు. చంద్రబాబు అవాస్తవ మాటలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. దిశా చట్టం ద్వారా మహిళలపై అఘాయిత్యాలు జరక్కుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిశా చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. విశాఖలో పరిపాలన రాజధాని వద్దని చెబుతున్న చంద్రబాబు, అదే జరిగితే రాష్ట్రం ఎక్కడ అభివృద్ధి చెందుతుందోనని, ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని అక్కస్సుతో వాస్తవాలను వక్రీకరించి చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారు. తాను భూ కబ్జాలకు పాల్పడుతున్నానని చంద్రబాబు ప్రకటనలు చేస్తున్నారని, ఆయనకు దమ్ముంటే నేను భూకబ్జాలకు పాల్పడిన స్థలాలకు అశోక్ గజపతిరాజును పంపించి వాస్తవాలు బయటకు తీసుకురావాలన్నారు. తన 38 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతికి పాటుపడలేదన్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. చంద్రబాబు తన ప్రభుత్వ హయాంలో విజయనగరానికి ఏం చేశారని ప్రశ్నించారు. హైదరాబాదు మకాంలో ఉన్న చంద్రబాబు ఆంధ్రాలో పరిస్థితి తెలిసి, తెలంగాణలోని తన ఉనికిని చెప్పుకోవడానికి ఖమ్మంలో సభను ఏర్పాటు చేయడం నిజం కాదా అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన నిరుపేదలకు 30 లక్షల పట్టాలు ఇచ్చి, ఇసుక సిమెంట్‌తో పాటు, 1,80,000 గృహ లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తూ ఉంటే చంద్రబాబు కంటికి కనబడదా అని అన్నారు. చంద్రబాబు నాయుడు మెదడుకు, నాలుకకు సంబంధం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరిగితే ప్రస్తుతం ఉన్న 23 సీట్లు కూడా రావని గ్రహించిన చంద్రబాబు ప్రజలకు లేనిపోని మాటలు చెప్పి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు నాయుడు హైదరాబాదులో ఉంటే, అశోక్ గజపతిరాజు తన బంగ్లాకు తాళాలు వేసుకుని, ఎవరు రావద్దని చెప్పడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వైద్య సేవలు అందిస్తూ భరోసా కల్పించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులే అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జోనల్ ఇన్‌ఛార్జులు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేసిన ఆరోపణలు నిరూపించాలి

### - వైకాపా జిల్లా అధ్యక్షులు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు




విజయనగరం (ప్రభాత వార్త) :
చంద్రబాబు చేసిన ఆరోపణలు నిరూపించాలని వైకాపా జిల్లా అధ్యక్షులు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతూ అవస్థలు పడుతున్నారన్నారు. ఓటమి పాలైన తరువాత అశోక్ గజపతి, సుజయ్‌లు ప్రజల్లో ఎప్పుడు కనిపించలేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఎన్‌టిఆర్ గుర్తుకువస్తారని విమర్శించారు. ఎన్‌టిఆర్ పేరు వాడకపోతే ఆదరణ దొరకదని భయంపట్టుకుందని ఎద్దేవా చేశారు. అశోక్ గజపతి రాజు నీతి, నిజాయితీ ఏంటో చెప్పాలన్నారు. చంద్రబాబు మాయమాటలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టుల్లో 150 కేసులు ఉంటే ఎయిర్ పోర్టుకు శంఖుస్థాపన ఎలా చేస్తారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయలేదని ఏ ఒక్క రైతు అయినా చెప్పారా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో రైతులు ఎక్కడైనా బాగు పడ్డారా అని నిలదీశారు. సైకిల్ పోవాలి అని చంద్రబాబు కోరుకున్న కోరిక ప్రజలు తప్పకుండా నెరవేరుస్తారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారమే ఏ పని అయినా జరుగుతుందన్నారు. లంచాలు, సిఫార్సులు వైకాపా ప్రభుత్వంలో లేవన్నారు. తనపైన చంద్రబాబు చేసిన ఆరోపణలు నిరూపించాలన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, జరగబోయే ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలేనని వ్యాఖ్యానించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కురుపాం, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
కురుపాం నియోజకవర్గలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అర్ధరాత్రి నుండి చర్చిలలో ప్రార్ధనలు నిర్వహించారు. కురుపాంలో గుడ్ సమరటంలూదారిన్ చర్చిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆదివారం క్రిస్మస్ వేడుకలు సందర్భంగా 130 సంవత్సరాలు చరిత్ర కలిగిన గుడ్ సమారిటన్ చర్చిని విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఫాస్టర్ రెవ.జీవన్ కుమార్, సంఘ పెద్దలు డి.జాన్,డి.రాజారత్నం, కె.సుందర సుదర్శన్, డి.ప్రదీప్, డి.జయకుమార్,డి.మజ్జిబాబు, యౌవనస్తులు అశోక్,సాగర్,మనిత్,చంద్,ఉదయ్, సెలబ్రేషన్స్ ప్రారంభమవడంతో ప్రత్యేక ప్రార్ధనలు చేసుకోవడానికి అధిక సంఖ్యలో వచ్చిన క్రైస్తవులు, వారి బంధువులు. రావాడ రోడ్డు కూడలిలో ఉన్న గుడ్ సమారిటన్ లూథరన్ చర్చిని విద్యుత్ కాంతులతో అందంగా ముస్తాబు చేయడంతో ఆకర్షితులవుతున్న ప్రజలు అంతే కాకుండా కురుపాం నియోజకవర్గంలోని అన్ని చర్చిలను అందంగా తీర్చిదిద్దిన క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు.

## శ్రీ వేద జూనియర్ కళాశాల విద్యార్థులకు బహుమతుల పంట




గరివిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
స్థానిక శ్రీవేద జూనియర్ కళాశాల విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాసం పోటీల్లో బహుమతులు కైవశం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన, ఉపన్యాసం పోటీల్లో కళాశాలకు చెందిన అమరా ప్రణీత, జె.జ్యోతిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ బహుమతులను కైవసం చేసుకున్నారు. ప్రణీత, జ్యోతిలకు జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్, జిల్లా వినియోగదారుల అధికారి ప్రశంసా పత్రాలు అలందజేశారు. కళాశాల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర చుక్క రమేష్‌నాయుడుకి జిల్లా అధికారులు అభినందించారు. గరివిడి విద్యార్థులు ప్రతిభను పలువురు కొనియాడారు.

## చింతలవలసలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ



డెంకాడ (ప్రభాత వార్త) :

మండలంలోని చింతలవలస గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆదివారం మాజీ కేంద్ర మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తొలుత అశోక్ గజపతిరాజుకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. చింతలవలస గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పిన్నింటి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, భోగాపురం మాజీ ఎంపిపి కర్రోతు బంగార్రాజు, నాయకులు పతివాడ అప్పలనారాయణ, పల్లె భాస్కరరావు, ఐవీపీ రాజు, పతివాడ తమ్మినాయుడు, కర్రోతు సత్యనారాయణ, పతివాడ తారక రామానాయుడు, పతివాడ శివరామ విద్య సాగర్ నాయుడు, పడాల చిన్నారావు, చిల్ల పద్మ, చీకటి సుహాసిని, పాలు శ్రీను, సవరవిల్లి సత్యవతి, సవరవిల్లి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు



గజపతినగరం, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

మాజీ ప్రదానమంత్రి, బిజెపి అగ్ర నాయకులు అటల్‌బిహారీ వాజ్‌పేయి జన్మదిన వేడుకలను నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి దేవర ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక పార్టీ కార్యాలయంలో తొలుత దేవర ఈశ్వరరావు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి హయాంలో దేశం ఎతో ప్రగతి సాదించిందన్నారు. దేశంలో జాతీయ రహదారులు అభివృద్ధికి ఆయనే కారణమన్నారు. పార్టీని ఉన్నత స్థానంలో నిలిపిన ఘనత వాజ్‌పేయికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏడుకొండలు కార్యదర్శి మండపాక భారతి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీరు కష్టపడుతున్నారు.. ఇంకా కష్టపడాలి



శృంగవరపుకోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

ఎస్‌కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ పూర్వ వైభవాన్ని తీసురకొచ్చేందుకు ఇంకా పూర్తి స్థాయిలో కష్టపడాలని పార్టీ అధినేత చంద్రబాబు సూచించారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు జిల్లా పర్యటన అనంతరం మాజీకేంద్ర మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సబ్యులు అశోక్ గజపతిరాజు ఆధ్వర్యంలో బంగ్లాలో జిల్లాలోని నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లతో సమావేశం నిర్వహించారని అమె తెలిపారు. 2024 ఎన్నికల్లో టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకోచ్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు పూర్తి స్థాయిలో కష్టపడి పనిచేయాలని చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.ఇదే సందర్భంలో ఎస్ కోట నియోజకవర్గంలో మీరు పార్టీకోసం బాగా కష్టపడి పనిచేస్తున్నారని అయితే మరెన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, అత్యదిక మెజార్టీతో గెలుపొందేందుకు ఇంకా కష్టపడి పనిచేయాలని తమతో అన్నారని కోళ్ల లలితకుమారి తెలిపారు.టీడీపీ పార్టీకి కంచుకోట అయిన ఎస్ కోట నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ భారీ విజయం సాధిస్తుందని,పార్టీ బలోపేతానికి, పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.

## ప్రజా సమస్యలపై టీడీపీ నేతలు ఎందుకు పోరాటాలు చెయ్యలేదు : లోక్‌సత్తా



విజయనగరం (ప్రభాత వార్త) :

జిల్లాలో అనేక కీలకమైన ప్రజా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జిల్లా తెలుగుదేశం నేతలు ఎందుకు ప్రజల తరపున పోరాటం చెయ్యలేదో జిల్లా ప్రజలకు చంద్రబాబు నాయుడు తన రోడ్ షోలో చెప్పి ఉంటే బాగుండేదని లోక్ సత్తాపార్టీ విజయనగరం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లంశెట్టి నాగభూషణం అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెరిపించాలని కోరుతూ లోక్ సత్తాపార్టీ రాష్ట అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అఖిలపక్షంతో ఉద్యమం ఉవ్వెత్తున నిర్వహిస్తే గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గ స్థాయి నేతలు, కార్యకర్తలు ఎందుకు పాల్గొనలేదని, జిందాల్ ఖర్మగారం కోసం భూములు ఇచ్చి నష్టపోయిన రైతుల కోసం తెలుగుదేశం పార్టీ నేతలు ఎందుకు పట్టించుకోకుండా ఉన్నారని, గత ఏడాది ప్రభుత్వానికి ధాన్యం ఇచ్చి నేటికీ డబ్బులు అందని రైతుల సమస్యలపై గాని, పంటలు నష్టపోయిన రైతుల కోసం గాని, వలసలు పోతున్న ప్రజలకోసం, మూత పడ్డ జ్యూట్ మిల్లులు కోసం, నిరుద్యోగ యువత కోసం కనీసం జిల్లా నేతలు స్పందించలేదన్నారు.

## పింఛన్లు తనిఖీ చేసిన ఎంపీడీఓ



సంతకవిటి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

మండలంలో ఆదివారం మండల ఎంపీడీవో రఘునాథ ఆచారి గ్రామంలో పెన్షన్లు వెరిఫికేషన్ చేయడం జరిగింది. మండల మొత్తము 150 పెన్షన్లకు నోటీసులు రావడం జరిగింది వాడు పెన్షన్లకు అర్హుల అనర్హుల అని నిర్ధారించడం జరుగుతుంది. వారి వయస్సు సరి పోయిందా లేదా అని ఎంపీడీవో పరిశీలించడం జరిగింది అలాగే ఎనర్జీసీ బిల్డింగులు ఎంతవరకు వర్క్ వచ్చిందో చూడడం జరిగింది.

## ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు



వంగర, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

రాజాం అసెంబ్లీ నియోజక వర్గం వంగర మండలం సివ్వాం గ్రామంలో ఆదివారం ఘనంగా అటల్ బీహారీ వాజపేయి జన్మ దిన వేడుకలను బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లీ. మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఉదయాన చిన్నం నాయుడు. మండల అధ్యక్షులు ఉదయాన తవిటి నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు. వాజ్‌పేయి జన్మదిన వేడుకలు సందర్భంగా పిల్లలకు స్వీట్స్ పంచిపెట్టారు.

## బాధిత రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి



రేగిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి ఆమదాలవలస మండలం పారంపేట పంచాయతీ కాయతాపల్లి గ్రామంలో సుమారు 20 ఎకరాలు వరికుప్పలు మరియు వరిచేలు, నూర్పుయంత్రం, ట్రాక్టర్ అగ్ని ప్రమాదంలో ఆహుతి అయ్యాయి. సుమారు 20లక్షల పైబడి రైతులకు నష్టం జరిగింది. ఈ మేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, నారు జనార్ధనరావు, కిమిడి రామ్మూర్తినాయుడు, రౌతు గణపతిరావు, పెంకి గౌరీశంకరరావు తదితరులుతో కూడిన రైతు సంఘం ప్రతినిధి బృందం ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఐదుగురు రైతులు దూబ దాలినాయుడు 11 ఎకరాలు, దూబ సంఘం నాయుడు 2.20 ఎకరాలు, గురవాన పకీర్‌నాయుడు 2.5 ఎకరాలు, గురవాన సంఘం నాయుడు 2.4 ఎకరాలు మరియు జి.ఆనందరావు దళిత పేద కౌలు రైతులు 2.6 ఎకరాలు వీరంతా పేద రైతులని జిల్లా కలెక్టర్ మానవతా దృక్పదంతో స్పందించి ప్రభుత్వం ద్వారా పరిహారం ఇచ్చి రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, రాజాం నియోజకవర్గం టిడిపి చెరుకు రైతు సంఘం అధ్యక్షులు నారు జనార్ధనరావు తదితర రైతు నాయకులు విజ్ఞప్తి చేశారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం



సాలూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

సాలూరు మండలం దిర్లతాడి వలస గ్రామంలో ఉన్న బేతేలు చర్చ్ ఫాదర్ ,మత పెద్దలు క్రిస్మస్ వేడుకలు ఎం తో వేడుకగా నిర్వహించగ ముఖ్యఅతిథిగా ఉపముఖ్య మంత్రి పీడిక. రాజన్నదిర పాల్గొన్నారు. ఆదివారం ఉదయం అక్కడ చేరుకున్న డిప్యూటీ సీఎంను మత పెద్దలు స్థానికులు ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతూ ముందుగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు అని, రాష్ట్రంలో ఉన్న ప్రజలు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోసం ప్రార్థనలు చేయాలని కోరారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని లేదంటే భవిష్యత్తు అంధకారంగా ఉంటుందన్నారు. మీరు చదువుకోవడం కోసం అమ్మఒడి, ఫీజురీయాంబర్స్, వసతి దీవెన, విద్యాకానుక వంటి పలు సంక్షేమ పథకాలు సీఎం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియ జేశారు. బేతేలు చర్చ్ ఫాదర్, క్రిస్టియన్ మత పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గరివిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

గరివిడిలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు యేసుక్రీస్తు ఆరాదించారు. ప్రత్యేక ఉపన్యాసాలు, కీర్తనలతో ఆయా ప్రాంగణాలు మార్మోగాయి. యేసుక్రీస్తు ప్రార్థ నలు, ఆరాధనలతో క్రైస్తువులు భక్తి ప్రపత్తు లను ప్రదర్శించుకున్నారు. కాగా స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో ఫాస్టర్ ఆర్.శ్యామ్యూల్ మోజెస్, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనాధికారి బి.అనిల్‌కుమార్, తదితరులు పాల్గొని క్రిస్మస్ ప్రాధాన్యతను, వివరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఆదిరాజుకు ఘన నివాళి



విజయనగరం (ప్రభాత వార్త) :

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యడ్ల ఆదిరాజు 54వ జయంతిని డిసిసి అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రమేష్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం యడ్ల ఆదిరాజు అహర్నిశములు శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకర్ సతీష్ కుమార్, రాష్ట్ర ట్రెనింగ్ సెల్ చైర్మన్ డి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, రెహమాన్, షరీఫ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పి.రాజు, చంద్రశేఖర్, సూర్యనారాయణ, తెలుగు సూరిబాబు, చిలక రాజు, గుజ్జ రాజు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి



మక్కువ (ప్రభాత వార్త) :

పామాయిల్ పంటను తూకం వేసినందుకు వెళ్తుండగా కాదంబరి గడ్డ కాజువే వద్ద ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. సాలూరు మండలం తుండ పంచాయితీ జోడుమామిడి వలసకు చెందిన ఓ రైతు పామాయిల్ తోట నుండి గెలలను మార్కొండపుట్టి కాటాకు తూకం వేయించేందుకు ట్రాక్టర్ లోడుతో వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ శ్రీధరపు నగేష్ (28) అక్కడకక్కడే మృతి చెందాడు. నగేష్ మృతితో కుటుంబంలో ఒడ్డువలస గిరిజన గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని సాలూరు పిహెచ్‌సీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## దేహ దారుఢ్యానికి క్రీడలు దోహదం



విజయనగరం (ప్రభాత వార్త) :

ఆత్మరక్షణ క్రీడలు దేహ దారుఢ్యానికి, సమయస్ఫూర్తికి ఎంతగానో ఉపయోగపడతాయని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. విన్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే కోచ్‌ల శిక్షణ వాల్ పోస్టర్లను ఆదివారం తన నివాసంలో కోలగట్ల విడుదల చేశారు. ఇలాంటి కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. నిర్వాహకులు రవి మండ, వి.ఆనంద చౌదరి, కోచ్ వినేష్ మాట్లాడుతూ జనవరి 6, 7, 8 తేదీల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని చెప్పారు.

## నేడు వైకాపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



గజపతినగరం (ప్రభాత వార్త) :

ఈనెల 26వ తేదీన బొండపల్లి మండలం గొట్లాం సత్య ఫంక్షన్ హాల్‌లో గజపతినగరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్, విజయనగరం జిల్లా కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురాజు, డా.సురేష్ బాబు, గజపతినగరం నియోజకవర్గం పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ హాజరు కానున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపిపిలు, జడ్పీటీసీలు, ఎఎంసి చైర్మన్, డైరెక్టర్‌లు, పిఎసిఎస్ అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నామినేటెడ్ డైరక్టర్‌లు, కొత్తగా నియామకం కాబడిన సచివాలయం కన్వీనర్‌లు, పార్టీ ముఖ్య నాయకులు హాజరు కావాలని కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పూసపాటిరేగ (ప్రభాత వార్త) :

మండలంలోని క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. క్రైస్తవులంతా ఉదయాన్నే చర్చికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రీస్తు జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి క్రీస్తు నేడు పుట్టెను హాలేలూయా అంటూ నినాదాలు చేసారు. గ్రామాల్లో క్రైస్తవులు ర్యాలీలు చేస్తూ క్రీస్తు భోదనలు వివరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని యుఆర్‌పిఇఎఫ్ చర్చిలో పాస్టర్ ఎం.జీవన్ కుమార్ క్రిస్మస్ ప్రసంగం చేసారు. ప్రేమ, దయ, కరుణ యేసు క్రీస్తు యొక్క లక్షణాలు అని వివరించారు. పలు చర్చిల్లో పేదలకు బట్టలు పంపిణీ చేసారు. పూసపాటిరేగ చర్చిలో సర్పంచ్ టొంపల సీతారాం, మాజీ సర్పంచ్ పిన్నింటి సన్యాసినాయుడు, పేరాపురం సర్పంచ్ రౌతు శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ గజపతిరాజుతో ముచ్చటించిన చంద్రబాబు



విజయనగరం (ప్రభాత వార్త) :

ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల విజయగరం పర్యటన పూర్తి చేసుకున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విశాఖ ఎయిర్ పోర్టుకు వెళ్లే ముందు కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారిరు వురు జిల్లాలోని పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. కాగా జిల్లాలో ప్రజల నుంచి వచ్చిన స్పందన పట్ల చంద్రబాబు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## క్రీస్తు మాట మానవాళికి బాట



విజయనగరం (ప్రభాత వార్త) :

విజయనగరంలో క్రిస్మస్ సందర్భంగా ప్రబోధసేవా సమితి, ఇందూజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భగవంతునిగా క్రీస్తు చెప్పిన బోధలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రబోధసేవా సమితి అధ్యక్షుడు వి.శంకర రావు మాట్లాడుతూ ప్రభువు చెప్పిన జ్ఞానం మతాలకు అతీతమైనదని, ఏసు ప్రభువు చెప్పిన పొరుగు వారిని ప్రేమించడం అనేది శరీరంలో గల ఆత్మను తెలుసుకోవడం అనే ముఖ్యమైన ఆధ్యాత్మిక సందేశమన్నారు. ఈ వేడుకల్లో విజయనగరం కమిటీ సభ్యులు ప్రసాద్, సి.వి.ఎస్.నాయుడు, కోటి, భానుమతి, ప్రమీన, ఝాన్సీ, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఎంవీజీఆర్ సిల్వర్ జూబ్లీ వేడుకలు



విజయనగరం (ప్రభాత వార్త) :

ఎంవీజీఆర్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థుల కేరింతుల నడుమ కల్చరల్ క్లబ్ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఎంవీజీఆర్ సిబ్బంది కుటుంబ సమ్మేళనం పి.సునీల గజపతి రాజు సమక్షంలో నిర్వహించారు. ఎంవీజీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.ఎల్.రాజు ప్రిన్సిపాల్‌గా తన 25 సంవత్సరాల ప్రయాణంలో కళాశాల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించి మూలస్తంభంగా నిలిచినందుకు సునీల గజపతి రాజు ఆయనని సత్కరించారు. అనంతరం ఎంవీజీఆర్‌లో వారి సేవా జీవితంలోని కాలక్రమానుసారం గ్రూప్ ఫోటో సెషన్ నిర్వహించారు. కళాశాలలో మెగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించబడింది. ఇక్కడ వివిధ బ్రాంచ్‌ల బ్యాచ్‌లందరూ కలిసి అడ్మిన్ సిబ్బంది, డీన్‌లు, డిపార్ట్‌మెంట్ హెచ్‌డిలు, సిబ్బందితో తమ అనుభవాలను పంచుకుంటూ, తమ కళాశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రజతోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి సునీల గజపతి రాజు, డాక్టర్ వై.వి.ఎన్.కృష్ణమూర్తి, సీనియర్ ప్రొఫెసర్, రిజిస్ట్రార్ (ఐఐఎస్‌టి తిరువనంతపురం) పి.వి.ఎన్.రాజు, కామ్‌టెక్ సొల్యూషన్స్ సిఇఓ పూర్వ విద్యార్థి సమక్షంలో జేఎన్‌టీయూ గురజాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాద రాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. 25 ఏళ్లుగా విజయవంతంగా సాగుతున్న కళాశాలకు ముఖ్యఅతిథి అభినందనలు తెలుపుతూ రాబోయే సంవత్సరాల్లో మరిన్ని విజయాలు సాధించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గత నాలుగు సంవత్సరాల బ్యాచ్ టాపర్లకు బంగారు పతకాలు, నగదు బహుమతులు అందించారు. ఎంవీజీఆర్ 25 సంవత్సరాల జర్నీ సావనీర్‌ను విడుదల చేసి, డయాస్‌లోని ఇతర వ్యక్తులకు అందజేశారు. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు ఉల్లాసమైన స్కిట్‌లు, అందమైన పాటలు, నృత్యాలతో కల్చరల్ నైట్ నిర్వహించి రజతోత్సవ వేడుకలను ఘనంగా ముగించారు. పూర్వ విద్యార్థులు, సిబ్బంది, ప్రస్తుత విద్యార్థులు తమ కుటుంబ సమేతంగా రజతోత్సవ వేడుకలను హృదయాల్లో నింపుకుని ఆనందించారు.

## ఏడు కోవెళ్లలో ఘనంగా తిరుప్పావడ సేవ



విజయనగరం (ప్రభాత వార్త) :

పట్టణంలోని స్థానిక బాబామెట్ట శివ పంచాయతన దేవాలయం (ఏడు కోవెళ్లు)లో వెంకటేశ్వరస్వామి వారికి ధనుర్మాసం సంద ర్భంగా 40 కేజీలు పులిహోర, ఇతర మధుర ఫలాలు, స్వీట్స్‌తో కలిపి ఆయన స్వరూపంలో తయారు చేసి తిరుప్పావడ సేవ నిర్వహిం చారు. ఆదివారం వేకువజామున గోదాదేవికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఈ తిరుప్పావడ సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ సేవాలో పాల్గొని స్వామివారి కీర్తనలు ఆలపించారు. ఈ ధనుర్మాసం నెల రోజులు ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమల్లో పాల్గొనలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల ఆచార్యలు, ఆలయ కమిటీ అధ్యక్షులు కె.ఏ.పి.రాజు(శివ), కార్యదర్శి శివ కుమార్, కోశాధికారి సాంబమూర్తి, నారాయణ రావు, తేజ శర్మ, సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## విలువలు గల నాయకుడు స్వర్గీయ బయిరెడ్డి



నెల్లిమర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త :

విలువలు గల రాజకీయ నాయకుడు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ బయిరెడ్డి సూర్యనారాయణ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు అన్నారు. స్వర్గీయ సూర్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి, నైతిక విలువలకు స్వర్గీయ సూర్యనారాయణ నిదర్శనంగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లెంక అప్పలనాయుడుతో పాటు మాజీ సర్పంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు, టిడిపి నగర పంచాయితీ కమిటీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, పార్టీ నాయకులు అట్టాడ శ్రీధర్, బయిరెడ్డి కళ్యాణ్,చందక శంకరరావు, గంటా పాపారావు, తివనాని అప్పారావు, బయిరెడ్డి రమణ, బొలే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నాయకులను అభినందించిన చంద్రబాబు



విజయనగరం (ప్రభాత వార్త) :

తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జిల్లాలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్ వెళ్తూ.. ఆదివారం విశాఖపట్నం ఎయిర్ పోర్ట్‌లో ఆయనతో వచ్చిన జిల్లా నాయకులతో ముచ్చటించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో రాజాం, బొబ్బిలి, విజయనగరం నియోజకవర్గాలలో జరిగిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసారని, ఇదే స్ఫూర్తితో స్థానిక సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకటరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, నియోజకవర్గం ఇన్‌ఛార్జిలు అదితి గజపతిరాజు, కోండ్రు మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



చీపురుపల్లి (ప్రభాత వార్త) :

మండలంలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అన్నపూర్ణ కాలనీలోని యేసు గెత్స్ ప్రార్థన మందిరంలో పాస్టర్ కందికొండ సునీల్ కుమార్, సంఘ పెద్దలు రౌతు కనకరాజు దన్నాన కన్నయ్య సాకేటి రవి, యందవ ఉదయ్ కుమార్ సురేష్ తదితరులు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కాలనీ, రామాంజనేయ కాలనీకి చెందిన పలువురు క్రిస్టియన్‌లు హాజరై క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




## మరికొన్ని గంటల్లో టైటిల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి , దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య. ఈచిత్రంలో మాస్ మహారాజా రవితేజ కూడ నటిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అనూహ్య స్పందన వచ్చింది.. ఇపుడు ఈనెల 26న ఈచిత్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. ఈమేరకు మేకర్స్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో మెగాస్టార్ సూపర్‌లుక్‌లో ఆకుట్టుకుంటున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వచ్చేఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తారు: అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ ప్రధానపాత్రలో నటించిన సినిమా బట్టర్‌ప్లై.. ఈసినిమాలో భూమికా చావ్లా, రావు రమేష్, నిహాల్ కోదాటి కీలకపాత్రలో నటిస్తున్నారు. జెన్‌నెక్ట్ మూవీస్ పతాకంపై రవిప్రకాష్ బోడపాటి , ప్రసాద్ తిరువల్లూరి, ప్రదీప్ నల్లిమిల్లి నిర్మించారు.. ఘంటా సతీష్‌బాబు దర్శకుడు.. తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈనెల 29న



డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదలకానుంది. ఈసందర్భంగా ఆదివారం యూనిట్ మీడియాతో మాట్లా డింది.. అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, గత ఏడాది డిసెంబర్‌లో సినిమా షూటింగ్ స్టార్ట్‌చేశామని సరిగ్గా నెలరోజుల్లో పూర్తిచేశామన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కోసం ఏడాది టైం తీసుకుని క్వాలిటీగా చేశారన్నారు. ఈచిత్రంలో గీత అనే పాత్రలో నటించానని అన్నారు. చాలా ఎమోషనల్‌గా ఉంటుందన్నారు. గీత క్యారెక్టర్‌లో నటించటం చాలెంజింగ్‌గా అన్పించిందన్నారు. ఈ ఏడాది సెకండాఫ్ తనకు చాలా బాగా కలిసి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అర్విజ్, నిర్మాత ప్రసాద్, దర్శకుడు ఘంటా సతీష్‌బాబు, హీరో నిహాల్ మాట్లాడారు.

## క్రైమ్ థ్రిల్లర్‌గా 'జాన్ సే'




క్రతి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా ఎస్.కిరణ్‌కుమార్ స్వీయ దర్శకత్వం లో జాన్‌సే చిత్రాన్ని రూపొంది స్తున్నారు. కథస్క్రీన్‌ప్లే కూడ కిరణ్ కుమార్ అందిస్తున్నారు.. ఈచిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. వైఎస్ వైష్ణవి సమర్పిస్తున్న ఈ చిత్రంలో థ్రిల్లింగ్ అంశాలతోపాటు లవ్‌స్టోరీకూడ కీరోల్ ప్లే చేస్తోంది.. యువ జంట అంకిత్, తన్వి జంటగా నటిస్తున్నారు.. ఉత్కంఠ రేపే థ్రిల్లింగ్ అంశాలతో జాన్‌సే రూపొందుతోంది.. ఆద్యంతం ప్రేక్షకులను అలరించేలా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుం టుందని దర్శకుడు కిరణ్‌కుమార్ నమ్మకంగా చెప్పారు. ఈచిత్రం చిత్రీకరణను పూర్తిచేసు కుంది.. సచిన్ కమల్ సంగీతం అందిస్తు న్నారు.. జనవరి మొదటి వారంలో ఫస్ట్‌సాంగ్ ను విడుదల చేయనున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం విడుదల కానుంది

## నైట్ పార్టీలో మెరుపు



ఇటీవల పలు ఈవెంట్లలో సెలబ్రిటీల సందడి తెలియంది కాదు.. ఎక్కడైనా ఈవెంట్ జరుగుతూ ఉందంటే చాలు రాంప్యు షోకి భామలు రెడీఅయి పోతున్నారు. తాజాగా అలాంటి ఘటన జరిగింది,. ఆమ ఎవరో కాదు ప్రముఖ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్..ఈ భామ ఆ వేడుకలో తళుకు బెళుకులు హాట్ టాపిక్ గా మారాయి.. మిరుమిట్లు గొలిపే మెరూన్ అందాలతో అందరి లోనూ గుబులు పుట్టించింది.. ప్రగ్య కొత్త లుక్‌లో ఎంతో బ్యూటిఫుల్ గా కన్పించింది.. ఈ కార్యక్రమానికి సంబం ధించిన వీడియో లో ఈ భామ నడుము అందాలను ఆవిష్కరించటం ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్‌గా నిలిచింది.. కాగా తన స్నేహి తురాలు, రకుల్ ప్రీత్‌సింగ్ ఫ్రెండ్ భగాన్నీ బర్త్‌డే వేడుకలో ప్రగ్యా ఈ సర్‌ప్రైజ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేను ఎపుడూ మంచి డ్రెస్సింగ్‌ను ఇష్టపడతాను.. నేను మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించాను.. ప్రిపేర్ అయ్యేప్రక్రియ మొత్తాన్ని ఆస్వాది స్తాను. అంటూ ఈ ఈవెంట్ షోస్టాపర్‌గా నిలిచిందీ భామ.

## సీనియర్ నటుడు చలపతిరావు కన్నుమూత



టాలీవుడ్‌లో వరుస విషాదాలు కలచివేస్తున్నాయి..తాజాగా చలనచిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటుడు చలపతిరావు (79) శనివారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు.. విలన్ పాత్రలతోపాటు అద్భుత హాస్యం పండించగల చతురుడు ఆయన దాదాపు 600 సినిమాల్లో నటించారు. విభిన్న పాత్రల్లో అలరించారు.. చలపతిరావు 1990నల్లో విలన్‌గా రాణించారు. ఇటీవల పలు బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో పలు సహాయక పాత్రల్లో మెప్పించారు.. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఆయన పరిశ్రమలో నటుడిగా ఎదిగారు. ఆయన స్వస్థలం కృష్ణాజిల్లాలోని బలిపర్రు.. కాగా చలపతిరావు కుమారుడు రవిబాబు టాలీవుడ్‌లో నటుడు, దర్శకుడు, నిర్మాతగా ఉన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని రవిబాబు నివాసంలో చలపతిరావుభౌతిక కాయ్యాన్ని పలువురుచిత్ర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. చలపతిరావు కుమార్తె అమెరికాలో ఉంటున్నారు .అమెకు ఇక్కడకు చేరుకోగానే చలపతిరావు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## చైతూ 'కస్టడీ' అప్‌డేట్స్



అక్కినేని హీరో నాగచైతన్య తదుపరి చిత్రం 'కస్టడీ' ద్విభాషా చిత్రంగా రూపొందు తోంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మానాడు ఫేం వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తు న్నారు. వచ్చే ఏడాది




జనవరి 1న సినిమా కు సంబంధించిన బ్లాస్టింగ్ అప్‌డేట్‌ను విడుదల చేయను న్నట్టు మేకర్స్ తెలిపారు. నెటిజన్లు అంతా టీజర్ గురించేనని భావిస్తు న్నారు. అదే నిజమా? కాదా? అనే తెలియాలంటే వేచిచూడాల్సిందే ఈ పోలీసు డ్రామాలోన చైతూ సరసన హీరోయిన్‌గా కృతిశెట్టి నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రానికి ఇళయరాజా యువన్ శంకర్ రాజా సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.



## అందాల సోయగం

అందాల భామ శ్రీలీల తన రెండోసినిమా మాస్‌మహారాజా రవితేజ 'ధమాకా'లో ఆఫర్ దక్కించు కుంది. తాజాగా విడుదలైన ఈచిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుది. అంతేకాదు శ్రీలీలకు మంచి పేరుతెచ్చిం ది.. ఈచిత్రం లో ఆమె మైండ్ బ్లోయింగ్ అం దాలు, చురుకుదనం, నటనా నైపణ్యం ఇలా విధాలు గా ప్రశంసలు దక్కించుకుంది.. ఆమె నటనకు థియేటర్లలో ప్రేక్షకులు మైమరచిపోతు న్నారని అంటున్నారు. దీంతో ఈనెలాఖరులోనే ఆమెకు దాదాపు నాలుగు ఆఫర్లు రాస్తున్నాయనే టాక్ విన్పి స్తోంది.. ప్రస్తుతం ఆమె అనగనగా ఒక రోజు, జూని యర్..వంటి రెండు తెలుగు చిత్రాల్లో నటిస్తోంది.

## మన మూలాలను మర్చిపోకూడదు: సరయు

యంగ్ హీరో నిఖిల్ నటించిన తాజా చిత్రం 18 పేజెస్.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది..సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహించారు. సుకుమార్ రైటింగ్స్ నుంచి ఈచిత్రం వచ్చింది. తాజాగా విడుదలైన ఈచిత్రం సూపర్‌హిట్ టాక్ అందుకుంది.



ఈసందర్భంగా ఈచిత్రంలో నటించిన సరయు మీడియాతోమాట్లాడింది. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం సక్సెస్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నాను.. బాగి క్యారెక్టర్‌కు మంచి పేరు వచ్చింది. . వరుసగా ఫోన్‌కాల్స్ వస్తూనే ఉన్నాయి..ఈసినిమా జరిగి రెండేళ్లు అయ్యిది. ఇపుడు సినిమా రిలీజ్ అయ్యాక మంచి అప్లాజ్ వస్తోంది.. నా యూట్యూబ్ వీడియోస్ వలనే ఈ సినిమాలో అవకాశం వచ్చింది.. గీతా ఆర్ట్స్ నుంచి కాల్ వచ్చింది.. మొదట్లో నమ్మబుద్ధి కాలేదు. వెళ్లి అటెండ్ అయి ఆడిషన్ ఇచ్చాను సెలక్ట్ అయ్యాను.నిఖిల్‌తో వర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. నిఖిల్‌తో వర్క్‌చేయ టం చాలా హ్యాపీ అన్పించింది.. ఈసినిమాలో బాగి రోల్‌చెప్పినపుడు ఐ వజ్ సో ఎక్స యిటెడ్.. ఇది నాకు చాలెంజింగ్‌గా అన్పిం చింది.. నా వీడియోస్ కూడ అలాగే డిఫరెంట్‌గా ఉంటాయి. సూర్యప్రతాప్‌గారు గ్రేట్ డైరెక్టర్ ఆయనతో వర్క్‌చేయటం పెద్ద డైరెక్టర్‌తో వర్క్‌చేస్తున్నాం అనే ఫీలింగ్ వచ్చేది కాదు. ఆయనెపుడు సెట్‌లో జోక్స్‌వేస్తూ ఉండేవారు. మంచి కాన్సెప్ట్ వస్తూ యూట్యూబ్ కంటిన్యూ చేస్తాను.. మన మూలాలను మనం మర్చిపోకూడదు.. కాబట్టి మంచి కాన్సెప్ట్ వస్తే యూట్యూబ్ వీడియోస్‌ను కచ్చితంగా చేస్తా.

## ఫ్యాన్స్‌కోసం వీడియో సెల్ఫీ

కోలీవుడ్ స్టార్‌హీరో ఇళయదళపతి విజయ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ వరిసుపై ఆయన ఫ్యాన్స్‌తో పాటు ఆడియెన్స్ అందరిలో భారీ అంచనాలు ఉన్నాయి.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. తమన్ సంగీతం అందిస్తున్నారు.. వరిసు మూవీ ఆడియో లాంచ్ చెన్నైలో అద్భుతంగా



నిర్వహించారు.. ఈ వేడుకకు సింపుల్ కాస్ట్యూమ్స్‌తో వచ్చిన హీరో విజయ్, తన అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. వారందరితో కలిసి ఒక సెల్ఫీ దిగారు. ఇక విజయన వీడియో తీస్తున్నంతసేపు అభిమానుల హర్షధ్వానాలు మార్మోగుతున్నాయి.. ఆ వీడియోలు తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. విజయన ప్రస్తుతం ఆ సెల్ఫీ వీడియో ట్విట్టర్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఏకంగా 125 కె కు పైగా లైక్స్ దక్కించుకుని దూసుకెళుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈచిత్రాన్ని తెలుగులో వారసుడు పేరుతో విడుదల కానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పఐ దిల్‌రాజు నిర్మిస్తుండగా, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, ప్రభు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ జీవితానికి నువ్వే నా కానుక..

టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్.. తాజాగా ఆమె స్నేహితుడు జాకీ భగాన్నీ పుట్టిన రోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు పార్టీకి హాజరయ్యారు. ఇదే పార్టీలో రకుల్ వైట్ అండ్ సిల్వర్ కలర్ షార్ట్ ఫ్రాక్‌లో మెరుపులు చిందించింది.. రాకు తాజా ఫొటోషూట్‌తోపాటు మరో అందమైన ఫోటోను సోషల్ మీడియాలో షేర్‌చేసింది.. ఈ ఫొటోలో రకుల్ ఫ్లోరల్ డిజైన్ ఫ్రాక్‌లో



కన్పించగా, వైట్ షర్ట్‌లో జాకీ లవర్‌బోయ్‌ని మరిపించాడు. శాంటా నాకు మంచి కానుక అందించింది. ఈ జీవితానికి నువ్వే నా కానుక.. హ్యాపీ బర్త్‌డేఉ మైడ లవ్..నా జీవితంలో ఆనం దం ప్రశాంతతను నింపిన నా చెలి కాడవు. నేను సైలెంట్ అవ్వటానికి కారకుడవు నువ్వు., ఎల్లప్పుడూ ఇలా చిరునవ్వుతో జీవన మాధుర్యాన్ని ఆస్వాదించేందుకు కారకుడవు.. అంటూ జాకీపై ప్రేమను కురిపిం చిందీ భామ..కాగా రకుల్ ప్రస్తుతం జాకీ భగ్నానీ నిర్మిస్తున్న వరుస చిత్రాల్లో హీరోయిన్‌గా నటించనుంది..

## 'రాజయోగం' నుంచి మరో సాంగ్

సాయి రోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజయోగం.. ఈచిత్రాన్నిశ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తు న్నారు.. ఈసినిమా ఈనెల 30న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈసినిమాలోని చూడు



చూడు పాటను శ్రీకాంత్ విడుదలచేశ్యారు.. ఈ పాటకు రెహమాన్ సాహిత్యం అందించారు. అరుణ్ మురళీధరన్ స్వరపరిచారు.. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుందన్నారు. గ్రాండ్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోందన్నారు. పాటను రిలీజ్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. అజయ్ ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్ తదితరులు నటిస్తున్నారు.

# శ్రీవైష్ణవ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



జిల్లాలోని చాత్తాద శ్రీవైష్ణవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. స్థానిక టూరిజం పార్కు ఆవరణలో ధనుర్మాస వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, ఎంపిపి బోర పుష్ప, రాష్ట్ర చాత్తాద శ్రీవైష్ణవ కార్పోరేషన్ మరియు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు మనోజ్‌కుమార్, సంఘ ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు, డైరెక్టర్లు ప్రమీల, గీతాంజలి, సూరి, నియోజకవర్గ అధ్యక్షులు బాలగోపాలరావు, ఉపాధ్యక్షులు పెదబాబు, డైరెక్టర్ శ్రీహరినారాయణ (రాంజీ), శ్యామ్‌సుందర్, సోమేశ్వరరావు, నారాయణస్వామి, శ్రీనివాసరావు, రామకృష్ణ, శివకృష్ణ, జిల్లా అధ్యక్షులు తిరుమలరావు, కన్వీనర్ వరప్రసాద్, రుషి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



దివంగత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుడ్డెపుపేటలో భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శి వల్లంపాటి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, సాలిన ఢిల్లీ, రాంప్రసాద్, సాయి, రవి, సాడి ధర్మ, హరికృష్ణ, చందు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీపరిధిలో హ్యాండ్‌వాష్ స్టేషన్ ప్రారంభం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



పట్టణ మెప్మా ఆధ్వర్యంలో యునిసెఫ్ సౌజన్యంతో హ్యాండ్‌వాష్ స్టేషన్‌ను ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి హ్యాండ్‌వాష్ ట్యాంకర్‌ను ప్రారంభించారు. చేతుల పరిశుభ్రత వల్ల ఆరోగ్యంగా ఉంటామని ప్రస్తుతం కోవిడ్ లాంటి వ్యాధులు, కరోనా వేరియంట్ వైరస్‌లు ప్రబలకుండా చేతుల పరిశుభ్రతే ముఖ్యమని ఉద్దేశ్యంతో యునిసెఫ్ మొదటి దశలో ఈ ట్యాంకర్‌ను ప్రారంభించామని, దశల వారీగా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, పి.తేజ, కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ, మిషన్ మేనేజర్ జానకిరామారావు, ప్రకాశరావు పట్నాయక్, సిఓలు బాలరాజు, సంతోష్, స్వేచ్ఛావతిదేవి పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని దైవత్వంతో చూడాలి

పలాస, డిసెంబర్ 25 ప్రభాతవార్త



ప్రతి మనిషిలో ఉన్న మానవత్వం అదే దైవం అని రాష్ట్ర పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. క్రిస్మస్ వేడుకలు సందర్భంగా ఆదివారం చినబడాం చర్చిలో జరిగిన యేసు జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సమాజంలో మతం అనే ఒక మాట చాలా ఎక్కువగా వినిపిస్తుందని అన్నారు. వాటిపై తన వ్యక్తిగత ఆలోచన అయితే మంతం అనేది ప్రతి మనిషి జీవన విధానం అని మనిషి జీవన విధానంపైనే మతం ఆధారపడి ఉంటుందని తెలిపారు. మనిషి ఒక్కడే కానీ దేవుడిని పూజించే విధానంలో రకరకాలుగా పూజించి దేవుడుని చేరుకుంటున్నాడని నా ఉద్దేశమని చెప్పారు. దేవుడిని చేరుకోవడానికి ఏవైతే బోధనలు ఉన్నాయో వాటిని బోధించిన ప్రభువు యేసు అని తెలిపారు. అందుకే యేసును దేవుని బిడ్డ అంటారని దసన్ ఆఫ్ గాడ్‌గా ఈ ప్రపంచంలో పిలవబడుతూ కొలవబడుతున్నాడని అన్నారు. అంతేకాకుండా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకి ఎప్పటి నుంచో ఒక సందేహం ఉందని ఆ సందేహాన్ని వేదికపై ఫాస్టర్ బిసప్‌ని అడిగారు. బీసప్‌ను క్రిస్ట్ అంటారని మరి హిందువులు పూజించే క్రిష్ణ పరమాత్మునికి దగ్గర సంబంధం ఏమైనా ఉందా అని అడిగారు. ఆ దిశగా రీసెర్చ్ చేసిన సర్వమానవాళికి దేవుడు ఒక్కడే అనే విషయాన్ని తెలియజేయాలని కోరారు. ఇదే సందేహాన్ని హిందూ దైవ గురువులను కూడా అడిగానని తెలిపారు. యేసు ప్రభుత్వ జీవన విధానం, శ్రీకృష్ణ భగవాన్ జీవన విధానం ఒకే పోలికలతో ఉంటాయని అందుకే తనకు ఈ సందేహం ఏర్పడిందని చెప్పారు. ప్రతి మనిషి మానవత్వంతో నడుచుకున్న నాడు ఈ మానవాళి ఎంతో సుఖంగా ఉంటుందని ఆ దిశగా మనిషి జీవన విధానం సాగించాలని కోరారు. క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుతూ క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్‌చైర్‌పర్సన్స్ మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, చినబడాం కౌన్సిలర్ దువ్వాడ సత్యవతి, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్‌కుమార్, కోఆప్షన్ ప్రతినిధి త్యాడితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల పోస్టులకు ధరఖాస్తులాహ్వానం

సోంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల బారువలో ఖాళీగా ఉన్న వ్యాయామ మరియు లైబ్రేరియన్ అధ్యాపక పోస్టులకు అర్హులైన వారి నుంచి అతిథి అధ్యాపక పోస్టుల కొరకు ధరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీంభాష ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాయామ విద్య అతిథి అధ్యాపకునికి ఖచ్చితంగా నెట్, సెట్, పిహెచ్‌డి, అలాగే జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని అదే విధంగా లైబ్రేరియన్ అధ్యాపకునికి కూడా నెట్, సెట్, పిహెచ్‌డి కలిగిన వారికి మరియు డిజిటలైజేషన్ విధ్యాన్ వంటి ఆధునిక యాప్‌లపై అవగాహన ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ లోపు తమ యొక్క బయోడేటాను కళాశాలకు అందించాలని ఈ నెల 29వ తేదీన ఆర్జేడి రాజమండ్రి వారు నియమించిన కమిటీ సభ్యుల సమక్షంలో డెమో క్లాసు మరియు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.

# బృందావనంలో ఇంటింటికి కుళాయి పనులు ప్రారంభం

సంతబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం కోటపాడు పంచాయతీ బృందావనం గ్రామంలో ఇంటింటి కొళాయి పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను జలజీవన్ మిషన్ ద్వారా 22 లక్షల రూపాయలు మంజూరు కాగా ఈ పనులను సర్పంచ్ ప్రతినిధి, వైసిపి పార్టీ కన్వీనర్ కోత సతీష్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కోత మధుసూదనరావు, అప్పిని సీతారాం, రవి, హేమ, వార్డు సభ్యులు, సెక్రెటరీ, వీఆర్వో, వాలంటీర్లు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంజిఆర్

పాతపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



క్రిస్మస్ పండుగ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గంలోని పలు చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు (ఎంజిఆర్) ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ మిత్రులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. లక్ష్మీనర్సుపేట మండలం తురకపేటలో చర్చ్ అభివృద్ధికి 10వేల రూపాయలు ఫాస్టర్ టి.వి.రమణకు అందజేశారు. హిరమండలం మండలం బ్యారేజ్ సెంటర్ చర్చ్ అభివృద్ధికి 10వేలు పి.దేనియల్ రాజుకు అందజేశారు. అలాగే సుభలయ చర్చ్ అభివృద్ధికి రూ.20వేలు ఫాస్టర్ జాన్సన్‌కి అందజేశారు. అలాగే పాతపట్నం మండలం తీమర చర్చ్ అభివృద్ధికి రూ.10వేలు పాతపట్నం పాస్టర్ రమేష్‌కు అందజేశారు. అలాగే మెళియాపుట్టి మండలం మర్రిపాడు, కె.మొకింటిభద్ర, గనేపేట, గంగువాడ, శేఖరాపురం, కోదు కరిగాం, గెడ్డలు, సంతోషపురం, భాగహాపురం కాలనీ, మాకనాపురం, భరణికోట, బాళెరు గ్రామాల్లో గల 19 చర్చిల అభివృద్ధికి ఎంజీఆర్ క్రైస్తులు కూడా లక్ష రూపాయలు పాస్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ జాన్సన్, డిలీప్, రమేష్ అలాగే కోయిలాపు కృష్ణమూర్తి, పడాల సిరి మాజీ సర్పంచ్ మిర్యాల ప్రసాదరావు, ప్రతినిధి నంబాల వెంకటరావు, ఆరుళ్ళు దశరథ, వాలిపల్లి వెంకటరమణ, సనపల తిరుపతిరావు, కలిశెట్టి వేణుగోపాలరావు, కుంచాల బాలకృష్ణ, యలకల వాసుదేవరావు, కొల్ల రామారావు, తమ్మినేని శ్రీనివాసరావు, బుడుమూరు వరప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే క్రీడల్లో రాణింపు

శ్రీకాకుళం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



క్రమశిక్షణతోనే క్రీడల్లో రాణింపు సాధ్యమవుతుందని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఎండీ సూర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్ మైదానంలో క్రిస్మస్ పురస్కరించుకొని నిర్వహించిన అండర్ 14 బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. గెలుపోటములను పక్కన బెట్టి క్రీడా స్ఫూర్తితో నిరంతర సాధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ఈ పోటీల్లో బాల బాలిక విభాగంలో ఉత్తమ క్రీడాకారులుగా బెందు జ్యోత్స్న (సావిత్రి), ఆర్.లిఖిత్ (నరసన్నపేట), అలెగ్జాండర్ (ఎచ్చెర్ల), కె.రామిరెడ్డి (ఎచ్చెర్ల) ఎంపికయ్యారు. విజేతలకు చంద్రమౌళి విజయ రత్నకుమార్ (జాన్), కృపావాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.మధుసూదనరావు, బి.ఓంప్రసాద్, కె.కృష్ణమోహన్, జి.మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి ఉద్యోగ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం

సంతబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్రతీరంలో ఆదివారం టెక్కలి నియోజకవర్గ రెడ్డి ఉద్యోగ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనం దల్లి వీరాస్వామిరెడ్డి ఆధ్వర్యంలో వన భోజనం జరిగింది. ఈ సందర్భంగా రచయిత జివిరెడ్డి మాస్టారు, రిటైర్డ్ ఎస్సై ధర్మారావులను ఘనంగా సన్మాని ంచారు. అనంతరం క్విజ్ పోటీలు, ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రెడ్డి ఉద్యోగ సంక్షేమ సంఘం 2023 నూతన కేలండర్‌ను ఆవిష్కరించారు. న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కమిటీకి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా దల్లి వీరాస్వామిరెడ్డి, సహధ్యక్షులుగా కోన బాలరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మక్క ధనుంజయరెడ్డి, ట్రెజరర్‌గా లోపింటి జయకృష్ణ, మహిళా విభాగం కన్వీనర్‌గా జీరు పార్వతి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా దల్లి తులసీరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బాపా తేజేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులుగా తిప్పన మధుబాబు, పరపటి రామకృష్ణ, బడే హేమలత, దూపాన తవిటిరెడ్డి, పరపటి కృష్ణంరాజు, జీరు విఘ్నేష్, కార్యదర్శులుగా కమ్మకట్ల తవిటిరెడ్డి, వాకాడ ఉమామహేశ్వరరెడ్డి, సీరపు నాగార్జునరెడ్డి, పరపటి వెంకటేష్, రాజేశ్వరరావు, సతీష్‌రెడ్డి, సారధిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారుగా గుజ్జు వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళిలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తీర్మానించారు.



# మా బాధలు గాధలు వినండి

బూర్జ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని పనుకుపర్తలో శుభకార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కూన రవికుమార్‌కు వివిధ గ్రామాల రైతులు కలిసి వారి సమస్యలను విన్నవించారు. ఓపెన్‌హెడ్ ఛానెల్‌లలో అభివృద్ధి కనుమరుగవుతుందని దీంతో సమయానికి పంట భూమికి సాగునీరు అందని దుస్థితి. నాగావళినది కరకట్ట పనులు నిలిచిపోవడంతో నదిలో అధిక నీటి ప్రవాహం ఉన్న సమయంలో పంటలు నీట మునిగే పరిస్థితి ఏటా ఎదురవుతుంది. రైతులు ఎదుర్కొంటున్న మరిన్ని సమస్యలు వివరించారు. దీనిలో మాజీ జెడ్పీటిసి సభ్యులు అన్నెపు రామకృష్ణనాయుడు, లక్కుపురం మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, కార్యకర్తలు ఎన్.రామకృష్ణ, పి.నరసింహమూర్తి, వై.అప్పలనాయుడు, టి.బెనర్జీ, రైతులు పాల్గొన్నారు.

# పాగోడులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు


జలుమూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని పాగోడు గ్రామంలోని క్రైస్తవ ప్రార్ధనా మందిరంలో ఫాస్టర్ రెవ.ఎల్.బినేసిము ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఆదివారం క్రిస్మస్ పండగ సందర్భంగా ఎంపిపి వాన గోపి వైసీపీ కన్వీనర్ ధర్మాన పద మ్మప్రియ కేక్‌ను కట్ చేయగా మందిరంలో ప్రార్ధనలు చేసి సమూహంగా పాల్గొన్నారు. ఎంపిపి వాన గోపి మాట్లాడుతూ కరుణామయుడు, లోకరక్షకుడు పుట్టినరోజు కాబట్టి ప్రపంచమంతటికి పండగ రోజు క్రిస్మస్ సందర్భంగా సంఘ కాపరులు క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఫాస్టర్ రెవ.యల్.ఒనేసిము సకల మానవాళికి యేసుక్రీస్తు ప్రవచించిన ప్రేమ, కరుణ ఇతరులపట్ల ఆచరిస్తే ప్రపంచంలో శాంతి నెలకొంటుందని అన్నారు. క్రీస్తు మార్గంలో అందరి జీవితాలు సుఖశాంతులతో వర్ధిల్లుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాగోడు, చెన్నాలువలస, జలుమూరు, తిమడాంకు సంబంధించిన చర్చిల కాపరులు పాల్గొన్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ క్రిస్మస్ జరుపుకున్నారు.

# పత్రాలు, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

కొత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త



పత్రాలు, హెల్మెట్ ధరించకుండా ప్రధాన రహదారి మార్గాల్లో వాహనాలు నడిపితే వాహన చోదకులుపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని స్థానిక ఎస్సై మురపాక గోవింద అన్నారు. గురువారం అలికాం-బత్తిలి ప్రధాన రహదారి మార్గంలోని పారాపురం గ్రామ శివారున కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధాన రహదారి మార్గాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాహన తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపరాదన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలతో రోడ్లపై కనిపిస్తే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. మహిళలు కూడా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమన్న సంగతి ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. హెల్మెట్ వాహన పత్రాలు లేకుండా ప్రయాణాలు చేయకూడదన్నారు. ప్రధానంగా నిషేదిత సరుకులు అక్రమ రవాణా చేసిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అలాగే వాహనాలపై పెనాల్టీ బకాయిలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే మహిళలకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

# కాపులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగాలి

కొత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త



కాపు సామాజికవర్గం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని పలువురు ఆకాంక్షించారు. ఆదివారం కాప్స్‌రాక్స్ ఆధ్వర్యంలో కొత్తూరు మండలం మహసింగి శివారులో గల మామిడితోటలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కార్తీకమాస వనభోజనాలు ఐక్యతకు ప్రతీకగా అభివర్ణించారు. వన భోజనాల్లో ముఖ్యఅతిథిగా హీరో పడ్డన విజయ్‌శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీకమాసంలో వన భోజనాలు నిర్వహించడం శుభసూచకమని అన్నారు. కాపులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. బోర లక్ష్మణ మాట్లాడుతూ కులం సంక్షేమానికి తన వంతు సహకారం అన్ని వేళలా ఉంటుందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో కాపు కులానికి బలమైన నాయకత్వం ఐక్యత అవసరమన్నారు. రాష్ట్రంలో సుమారు 30 శాతం జనాభా ఉన్నా నేటికీ అధికారానికి దూరంగా ఉండటానికి గల ప్రధాన కారణం ఐక్యతగా లేకపోవడమేనన్నారు. ఇప్పటికైనా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. జిల్లా తూర్పు కాపు సంఘం అధ్యక్షులు కొయిలాపు శ్రీనివాస్ మాట్లాడుతూ కుల సంఘాలకు భవనాలు ఏర్పాటుకు కృషి చేసుకోవాలన్నారు. కాపు భవనానికి తన వంతు ఆర్థిక సహకారం అందిస్తానని సామాజికవేత్త మామిడి గోవిందరావు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు హీరో పడ్డన విజయ్‌శంకర్, ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరావు, సామాజికవేత్త మామిడి గోవిందరావు, తూర్పు కాపు జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, సరస్వతి ఫౌండేషన్ చైర్మన్ పొట్నూరు మధుబాబు, మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతబాబు, కుంటిభద్ర సర్పంచ్ ప్రతినిధి రంజిత్‌కుమార్ గూనభద్ర ఆర అండ్‌ఆర్ అపోజిట్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్, పొన్నూటూరు సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి బైరాగి నాయుడు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పలు ప్రాంతాల్లో పర్యటన

కోటబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో హలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం సర్పంచ్ కాళ్ల సంజీవరావు, పంచాయతీ ఈఓ రఘుపాత్రుని యోగేశ్వరరావులు పర్యటించారు. ఈ మేరకు కరణాలవీధి, రెడ్డికవీధి, శివాలయం దగ్గర, ప్రకాష్‌నగర్ కాలనీల్లో పర్యటించి పారిశుధ్యం, తాగునీరు, తదితర విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, వైఎస్సార్ సీపీ కార్యకర్త పండిట్ గోవిందరావు, తదితరులు ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం

కోటబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలోని వైశ్యులవీధిలో నివాసం ఉంటున్న మరడ నాగమణి ఇంటి నిర్మాణం కొరకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి తాలాసు కృష్ణారావు ఆదివారం ఆమె ఇంటి వద్దకు వెళ్లి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అవకాశం ఉన్న దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు.

# షిరిడీసాయిబాబాని దర్శించిన జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్


పాతపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



పాతపట్నం షిరిడి గిరిపై వెలసిన శ్రీషిరిడీ సాయినాధున్ని శనివారం జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెట్ట మల్లేశ్వరరావు దర్శించుకున్నారు. ఆయనకు దేవాలయ యాజమాన్యం ప్రత్యేక పూజలు జరిపించి దంపతులకు సత్కరించారు. ఆయనతో పాటు పాతపట్నం ఎపిపి జి.ప్రియదర్శిని, పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

మందస, డిసెంబర్ 25 ప్రభాతవార్త



భారతరత్న మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి 98వ జయంతిని మందస బిజెపి కార్యాలయంలో కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయ్ సేవలు దేశానికి ఆదర్శనీయమని కన్నారావు అన్నారు. బిజెపికి ఎనలేని సేవలు చేశారని పలువురు వక్తలు వాజ్‌పేయిని కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణంలో పండ్లును, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యదర్శి కొంచాడ సురేష్‌కుమార్, లక్ష్మణరావు, మోహనరావు, ధర్మారావు, మధుబాబు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# విద్యార్థులకు అవగాహన సదస్సు



మందస, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.జానకిరామ్ అధ్యక్షతన 61వ నూతన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మీటింగ్‌లో ప్రోగ్రాసివ్ అగ్రికల్చర్ మెంబర్‌గా లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో జీవనాధారమైన కొబ్బరి, జీడి, మునగ, పనస, మామిడి తోటల రైతన్నలు పడుతున్న కష్టాలు కోసం వివరించారు. ముఖ్యంగా తిత్లీ తుపానుతో నష్టపోయిన కొబ్బరి, జీడి రైతులు కోసం ఉద్దానం ప్రాంతంలో సైంటిస్టులు ద్వారా పరిశోధన చేసి దిగుబడి ఎక్కువ వచ్చే విధంగా సూచన సలహాలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఉద్దానం ప్రాంతంలో హార్టికల్చర్ కాలేజీ ఏర్పాటు చేసి మన ప్రాంతం ఉద్దానం విద్యార్థులకి సరైన అవగాహన కల్పించాలని కోరడం జరిగింది. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతన్నల పక్షపాతిగా ఆర్‌బికె ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ దాన్ని మరింత అభివృద్ధి చేయాలని బోర్డ్ మేనేజ్‌మెంట్‌కి రిక్వెస్ట్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో అందరు సభ్యులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# గుర్తు తెలియని జంతువు దాడితో ఆవు మృతి

మందస, డిసెంబర్ 25 ప్రభాతవార్త



మందస మండలం లోహరిబంద పంచాయతీ గొల్లలపాలెం గ్రామంలో రాపాక కృష్ణారావు అనే రైతు యొక్క ఆవుని గుర్తు తెలియని జంతువు దాడి చేసి చంపేసింది. వరుస మూగజీవులపై దాడులతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రైతును పరామర్శించిన సెక్షన్ బీట్ అధికారులు సంతోష్‌కుమార్, విజయ్ సారధులు ప్రజల ఇబ్బందులు పడనవసరం లేదని ఫారెస్ట్ అధికారులు ఎల్లవేళలా మీకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అదే విధంగా రైతులెవరూ కూడా ఆవులను తోటల్లో ఉంచకుండా ఇంటి ఆవరణలో కట్టవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేషగిరితో పాటు గ్రామపెద్దలు రైతుకి ధైర్యాన్ని చెప్పారు.

# పేరెంట్స్ కమిటీ బాధ్యతతో నాడునేడు పనులు

## మండల విద్యా సంక్షేమాధికారి కూర్మారావు

ఆమదాలవలస, డిసెంబర్ 25 ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు బాధ్యత పడి మనబడి నాడునేడు కార్యక్రమాలు విజయవంతం అవుతున్నట్లు మండల విద్యా సంక్షేమాధికారి పైడి కూర్మారావు కొనియాడారు. ఆమదాలవలస మండల పరిధిలో గల తోటాడక్కివరం పంచాయతీ గోపినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మనబడి, నాడునేడు పనులు గ్రామస్తులు మరియు తల్లిదండ్రుల కమిటీ సహకారంతో వేగవంతంగా నాణ్యతతో జరుగుతున్నట్లు గుర్తించారు. ప్రభుత్వం పాఠశాలకు అందిస్తున్న రివాల్వింగ్ ఫండ్‌తో పాటు గ్రామస్తులలో కొంత మంది పెద్దలు విశ్రాంతి ఉద్యోగులు సమన్వయంతో చక్కగా నిర్మించుకుంటున్నట్లు తెలిపారు. మన పాఠశాల మన ఆస్తి, మన పిల్లలకే ఉపయోగం అన్న భావనతో పనులు జరిపించుకున్నట్లు వివరించారు. చక్కగా పనులు జరుగుతున్న ఈ పాఠశాల సందర్శనతో ఎంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, గ్రామసంఘం అధ్యక్షురాలు రేణుక, విశ్రాంత వ్యవసాయాధికారి పూజారి బాలకృష్ణ, గ్రామ సంఘం విఓఎ రాజేశ్వరి, స్థానిక అంగన్వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం వాస్తవాలు పుస్తకం ఆవిష్కరించిన స్పీకర్

ఆమదాలవలస, డిసెంబర్ 25 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం వాస్తవాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం వాస్తవాలు పేరిట నిర్వహించిన మేధావుల సదస్సు యొక్క సమగ్ర నివేదికను పుస్తక రూపంలో అచ్చు వేయించారు. ఆ పుస్తకాన్ని ఆమదాలవలస స్పీకర్ క్యాంపు కారా ్యలయం వద్ద ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం చేతుల మీదుగా ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పారద్రోలడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన సాగునీటి ప్రాజెక్టులు మరియు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులు అతి త్వరలో పూర్తికాబోతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాం తం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పరిపాలన వికేంద్రీకరణ అన్నారు. తద్వారా ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ పరిపాలన వికేం ద్రీకరణను మరింతగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిందిగా సంఘం సభ్యులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీబొడ్డేపల్లి దామోదరరావు, రాష్ట్ర కార్యదర్శి సనపల అన్నాజీరావు, జిల్లా అధ్యక్షులు కాపల వెంకటరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు తేజమో హనరావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి.మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డి.ఎన్.చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి

కంచిలి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్నికల్లో యాదవులకు ప్రాధాన్యత కల్పించకపోతే పోటీ చేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని యాదవ ఐక్యవేదిక ద్వారా గర్జించారు. ఆదివారం స్థానిక రాధాకృష్ణమందిరంనకు ఎదురుగా జిల్లాస్థాయి యాదవ ఐక్యవేదిక కార్యక్రమం భారీ స్థాయిలో చేశారు. ముందుగా జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు నర్తు రామారావు, యాదవ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నర్తు నరేంద్రల ఆధ్వర్యంలో వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ చేస్తూ సభస్థలి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్లు రాజ్యాధికారం పొందని జాతి క్రమంగా ఉనికిని కోల్పోయి నశించిపోతుందని చెప్పారు. ఎన్నికల్లో యాదవులకు ఆంధ్రరాష్ట్రంలో గల పార్టీలు సరిగా గుర్తించడం లేదని తక్కువ ఓటర్లు ఉన్న కులాలకు మాత్రం ప్రాధాన్యత కల్పిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలు యాదవులకు రెండు శాసనసభ స్థానాలు టిక్కెట్లు ఇవ్వాలని, యాదవుల ఆత్మ గౌరవం కాపాడాలని, టిక్కెట్లు ఇవ్వని రాజకీయపార్టీకి యాదవుల ఓట్లు వేయలేమని ఐక్యవేదిక ద్వారా తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు ఎంపిపి, ఐదు జెడ్పీటిసి, ఒక మున్సిపల్ చైర్మన్, ఒక జిల్లా పరిషత్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ లేదా డిసిఎంఎస్ పదవులను యాదవులకు రాజకీయపార్టీలు కేటాయించాలని చెప్పారు. అలాగే రాష్ట్రంలో అధికారం పొందిన పార్టీ జిల్లాలో తమ పార్టీలోని యాదవులకు రెండు మార్కెట్ కమిటీ చైర్మన్, రెండు కార్పోరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వాలని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 3 లక్షల మంది యాదవులు ఉన్నారని ఈ యాదవులను ఓట్లు కోసం ఉపయోగించుకుంటున్నారు తప్పా సముచిత స్థానం కల్పించడం లేదని అన్నారు. యాదవులు నమ్మకస్తులని, నమ్మిన వారికి ప్రాణాలు ఇస్తారని అందుకే పార్టీల నేతలు ఓట్లు కోసం యాదవులను ఉపమోగించుకుంటున్నారని, రాజ్యాధికారం కల్పించడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి సుమారు 6వేల మంది జనాభా రావడంతో యాదవులంతా ఐక్యంగా పోరాడుతామనిఈ సభ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సాలిన ఢిల్లీరావు, ఉలాల బాలయ్య, నర్తు శేషగిరి, దాసరి రాజు, సాలిన శ్రీనివాస్‌యాదవ్, నర్తు శేషగిరి, దివ్యభారతి, ఉలాల కోదండరాం, బద్రి సుజాతమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, నర్తు చామంతి, సాలిన లక్ష్మణమూర్తి, కొర్రాయి వాసుదేవు, అజయ్‌కుమార్, కడియాల ప్రకాష్, కొల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాతో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్

## రెండోటెస్ట్‌ను కైవసం చేసుకున్న భారత్




**మీర్పూర్(బంగ్లాదేశ్):** భారత్ బంగ్లాదేశ్‌మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్‌మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. శ్రేయస్ అయ్యర్; రవిచంద్రన్ అశ్విన్‌లు చివరివరకూ క్రీజులో నిలిచి భారత్‌ను గెలుపుతీరాలకు చేర్చారు. దీనితో రెండు మ్యాచ్ల టెస్ట్‌సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 145పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్ ఆపసోపాలు పడింది.స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై పరుగులు కూడగట్టడం సవాల్‌గా మారింది. మూడోరోజు చివరిసెషన్‌లో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్23 ఓవర్లు బ్యాటింగ్‌చేసి ఆటముగిసేసరికి 45/4తో నిలిచింది. నాలుగోరోజు ఆదిలోనే మూడు వికెట్లుకోల్పోయిభారత్ కష్టాల్లోపడింది. అదేసమయంలో బ్యాటర్లు శ్రేయస్ అయ్యర్29, అశ్విన్ 42 పరుగులతో నిలకడగా ఆడుతూ కీలకభాగస్వామ్యం తెచ్చారు. అయ్యర్ దూకుడుపెంచి షకీబ్‌వేసిన 41వ ఓవర్‌లో వరుసగా రెండుఫోర్లు బాదాడు. ప్రస్తుతం 42 ఓవర్లు ముగిసేసరికి భారత్ ఏడు వికెట్లనష్టానికి 111 పరుగులతో ఆడుతోంది.

విజయానికి ఇంకా 34 పరుగులు కావాల్సి ఉంది. మెహిదీవేసిన 47 ఓవర్లలో అద్భుతమైన సిక్స్‌కొట్టిన అశ్విన్ అదే ఊపుతో మరో రెండుఫోర్లు కొట్టిభారత్ లక్ష్యాన్ని పూర్తిచేసాడు. ఒకదశలో బంగ్లా బౌలర్ల ధాటికి బ్యాటర్లు చేతులెత్తేశారు. నాలుగోరోజు తొలిసెషన్‌లోనే స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు నష్టపోయింది. మెహిదీవేసిన 30వ ఓవర్‌మూడో బంతికి నిలకడగా ఆడుతున్న అక్షర్‌పటేల్ 34వద్ద ఔట్ అయ్యాడు. బంగ్లా బౌలర్లలో మెహిదీ ఐదు వికెట్లుతీస్తే షకీబ్ రెండు వికెట్లుతీసాడు. బంతి గింగిరాలు తిరుగుతున్న పిచ్‌పై పరుగులు తీయడం సవాలుగా మారి డిఫెన్స్ ఆడటంలో నిపుణులైన పుజారా శుభమన్ గిల్ స్టంపౌట్ అయిపోయారు. కోహ్లీ 22 బంతులాడి ఒక్కపరుగేచేసి వెనుదిరిగాడు. బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగులుచేయగా భారత్ తొలి ఇన్నంగ్స్‌లో 314 పరుగులుచేసి 87 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం బంగ్లా రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌట్‌కావడంతో భారత్‌కు 145పరుగుల లక్ష్యంనిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో అటుబౌలింగ్ ఇటు బ్యాటింగ్‌తోరాణించిన స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆల్‌రౌండర్‌ప్రదర్శనచేసారు. దీనితోఏ అశ్విన్‌కు మాన్‌ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది. అత్యధికపరుగులుచేసిన మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా ఛతేశ్వర్‌పుజారా ఎంపికయ్యారు. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి భారత్ మరింతచేరువ అయింది.





## బిష్త్ తిరిగి ఇచ్చేస్తే మెస్సీకి

# మిలియన్ డాలర్లు!

**బ్యూనస్ ఏరీస్:** ఖతార్‌వేదికగా ముగిసిన ఫిఫా వరల్డ్‌కప్‌ను అర్జంటీనా కైవసంచేసుకున్న సంగతి తెలిసిందే. జట్టులో అన్నీ తనై నడిపించిన మెస్సీ‌ట్రోఫీ గెలడంతోపాటు 17 ఏళ్లకలను సాకారంచేసుకున్నాడు. ఫిఫా వరల్డ్‌కప్‌లో మెస్సీ ఏడుగోల్స్‌చేసి బెస్ట్ ఫుట్‌బాలర్‌గా గోల్డెన్‌బాల్ అవార్డు అందుకున్నాడు. ఇక అవార్డు అందుకునే క్రమంలో అరబ్‌దేశాల్లో ధరించే బిష్త్ నల్లకోటును ధరించాడు. మెస్సీ ధరించిన బిష్త్‌ను ఖతార్‌రాజు షేక్‌తమిమ్ బిన్ హామద్ ఆల్‌థానీ స్వయంగా ధరింపచేసారు. ఆ నల్లకోటుధర పదిలక్షల డాల్లు.

అంత విలువైన కోటును మెస్సీకి ఒమన్‌కు చెందిన అహ్మద్ అల్‌బర్వాని అనే ఎంపి బహూకరించాడు. మెస్సీ‌ధరించిన బిష్త్ వెనక్కి ఇవ్వాలంటూ అహ్మద్ అల్‌బర్వానీ ట్వీట్‌చేసాడు. బిష్త్ ధరిస్తే శౌర్యానికి తెలివితేటలకు ప్రతీక. అయితే మెస్సీ దానిని తిరిగి స్తే ఆతడికి మిలియన్ డాలర్లు అంటే 8.2 కోట్లు ఆఫర్‌గా ఇస్తానని ట్వీట్‌చేసాడు. బిష్త్ మా అరబిక్‌సాంప్రదాయానికి ప్రతీక అని మెస్సీ సాధించిన గొప్పతనానికి గుర్తుగా బిష్త్‌ను తొడిగామని, మాదేశంలో ఉంటేనే బిష్త్‌కు గౌరవం అని అందుకే మెస్సీ బిష్త్ తిరిగి ఇస్తే పదిలక్షల డాలర్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చాడు.

## శ్రీలంకటూర్‌లో పాండ్యాకే కెప్టెన్సీ!

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌చేజార్చుకున్న భారత్ టెస్ట్‌సిరీస్‌ను మాత్రం క్లీన్‌స్వీప్‌చేసింది.వన్డేలో టీమిండియా సారథి రోహిత్‌శర్మకు గాయం అయి తప్పుకున్న సంగతి తెలిసిందే. టెస్ట్‌సిరీస్‌లోకూడా ఆడలేదు. వచ్చే శ్రీలంక సిరీస్‌కు ఆతడు అనుమానమేనని తెలుస్తోంది.

అలాగే కొత్త సెలక్షన్ కమిటీ వచ్చేవరకూ శ్రీలంకతో తలపడే జట్టును కూడా చేతన్‌శర్మ నేతృత్వంలోని పాత సెలక్షన్‌కమిటీయే ఎంపిక చేస్తుంది. వచ్చే జనవరి మూడునుంచి శ్రీలంకతో సిరీస్‌ప్రారంభం అవుతుంది. స్వదేశంలోజరిగే ఈ సిరీస్‌లో భారత్‌కోసం రెండు బృందాలను చేతన్‌శర్మ టీఎం ఎంపికచేస్తుందని సమాచారం. పరిమిత ఓవర్ల సిరీస్‌లో ముఖ్యంగా టి20 సిరీస్‌లో టీమిండియా పగ్గాలను హార్థిక్‌పాండ్యాకు అప్పగించాలని బిసిసిఐ డిసైడ్ అయిందని అంచనా.

రోహిత్‌శర్మ గాయంనుంచి కోలుకునే పరిస్థితి లేకపోవడం, నెమ్మదైన ఆటతీరుతో ఓపెనర్ కెఎల్‌రాహుల్ పట్ల అంత ఆసక్తి కనిపించకపోవడంతో పొట్టిఫార్మాట్‌కు కూడా రాహుల్ పనికిరాడని బిసిసిఐ భావిస్తోంది. టి20 ప్రపంచకప్ సెమిఫైనల్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో రాహుల్, రోహిత్ ఇద్దరూ నిదానంగా ఆడటం వల్లనే భారత్ భారీ స్కోరుచేయలేకపోయింది. ఈక్రమంలోనే ఈఫార్మాట్‌లో రాహుల్‌కెరీర్ దాదాపు ముగిసినట్లేనని బిసిసిఐ భావించింది.

## దోపింగ్‌టెస్టులో దీపా ఫెయిల్

### రెండేళ్లపాటు తప్పని నిషేధం

**న్యూఢిల్లీ:** భారత జిమ్నాస్టిక్స్ అథ్లెట్ దీపాకర్మాకర్ డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయింది. యాంటి డోపింగ్‌టెస్టులో ఫెయిల్‌కావడంతో రెండేళ్ల నిషేధాన్ని ఎదుర్కొంటున్నది. ఇంటర్నేషనల్ జిమ్నాస్టిక్స్ సమాఖ్య జిమ్నాస్టిక్స్ భారత ఫెడరేషన్, నేషనల్ యాంటిడోపింగ్ ఏజెన్సీ నిర్దేశించిన మార్గదర్శకాలు దీపా కర్మాకర్ అనుసరించడంలో విఫలం అయిందని తేలింది. అయితే శాయ్‌కానీ భారత ఫెడరేషన్‌కాని దీపా నిషేధంపై అధికారిక ప్రకటన రాలేదు. జాతీయ అంతర్జాతీయ క్రీడాపోటీల్లో పాల్గొనే అథ్లెట్లు రిజిస్టర్డ్ టెస్టింగ్‌పూల్ కింద రిజిష్టరుచేసుకోవాలి. ఇలా రిజిస్టరు అయిన ప్రతి అథ్లెట్‌ప్రతి ఏడాది యాంటిడోపింగ్ టెస్టుకోసం నమూనాలు సమర్పించాల్సి ఉంటుంది.

శాంపిల్స్ మర్పించకపోతే వారిపై ఏడాదినుంచి రెండేళ్లవరకూ నిషేధం విధిస్తారు. 2016 రియో ఒలింపిక్స్‌లో నాలుగోస్థానంలో నిలిచిన దీపా కర్మాకర్ తృటిలోపతకం మిస్‌చేసుకుంది. 2014 కామన్‌వెల్త్‌గేమ్స్‌లో రజతం, 2015 ఏసియన్ ఛాంపియన్‌షిప్స్‌లో దీపా కర్మాకర్ రజతం సాధించింది.

2018 ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ వరల్డ్‌కప్‌లో మెర్సిన్‌లో స్వర్ణం గెలిచిన ఆమె కొట్‌బస్‌లో రజం సాధించింది. 2015లతో అర్జున అవార్డుపొందిన దీపా 2016లో ప్రతిష్టాత్మక మేజర్‌ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డుసాధించింది.




### ప్రపంచటెస్ట్ ఛాంపియన్‌షిప్

## పాయింట్లపట్టికలో నంబర్ 2 భారత్

**ఢాకా:** బంగ్లాదేశ్‌తోజరిగిన రెండు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా క్లీన్‌స్వీప్‌చేయడంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో రెండో స్థానానికి దూసుకువచ్చింది. వచ్చే ఏడాదిజూన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌ను వరుసగా రెండోసారి ఆడేందుకు టీమిండియాకు మరోఛాన్స్ వచ్చింది. బంగ్లాతో టెస్ట్‌సిరీస్‌ద్వారా ఎనిమిది విజయాలు సాధించినభారత్ 58.93 పర్సంటేజి పాయింట్లతోరెండోస్థానంలో ఉంది. 13 విక్టరీలతో ఉన్న ఆస్ట్రేలియా 76.92 పాయింట్లతో తొలిస్థానంలో ఉంది. ఇకమూడోస్థానంలో 54.55 పర్సంటేజి పాయింట్లతో దక్షిణాఫ్రికా ఉంది. డిసెంబరు 26నుంచి ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికామధ్య మొదలవుతున్న బాక్సింగ్‌డే టెస్టులో వచ్చే ఫలితంతో ఇపుడున్న స్థానాలుకూడా మారే అవకాశం ఉంది. తర్వాత శ్రీలంక 53.33, ఇంగ్లండ్ 46.97 పర్సంటేజి పాయింట్లతో ఐదారుస్థానాల్లోనిలిచాయి. న్యూజిలాండ్ 25.93 పర్సంటేజి పాయింట్లతోఎనిమిదోస్థానంలో ఉంది. టీమిండియాతో క్లీన్‌స్వీప్ అయిన బంగ్లాదేశ్ 11.11 పర్సంటేజిపాయింట్లతో చివరిస్థానంలోనిలిచింది.

# ఈక్విటీ బుల్లిష్, బేరిష్‌లపై అవగాహన ముఖ్యం

**ముంబై, డిసెంబరు 25:** చాలా మంది మార్కెట్లు పడిపోతున్న సమయంలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మంచి లాభాలను సంపాదించవచ్చని ప్లాన్ చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో ఫిజికల్ షేర్లను కొనడంతో పాటు స్టాక్ ఆప్షన్ స్ట్రాటజీలను కూడా ఫాలో అవుతుంటారు. వీటిలో పెట్టుబడి తక్కువ అవసరం ఉండడంతో చాలా మంది ప్రస్తుతం వీటిపై ఎక్కువగా మక్కువ చూపుతుంటారు. ఈ రోజుల్లో చాలా మంది స్టాక్ మార్కెట్లలోకి అనుభవం లేని ఇన్వెస్టర్లు తెలుసుకోవాల్సిన విషయం స్టాక్ ధరలు- బుల్లిష్, బేరిష్, న్యూట్రల్‌అనే మూడు మూమెంట్ కలిగి ఉంటాయి. వార్తలతో సంబంధం లేకుండా ఫండమెంటల్స్ లేదా టెక్నికల్ మార్పుల కారణంగా స్టాక్స్ ధరలు బుల్లిష్, బేరిష్ లేదా న్యూట్రల్ ట్రెండ్‌ను అనుకరిస్తాయని తెలుసుకోవాలి. బుల్లిషన్ ట్రెండ్ అంటే మీరు ఒక స్టాక్ లేదా స్టాక్‌ల సెట్ ధరల్లో కదలికలు భారీగా పాజిటివ్‌గా ఉండాలని ఇన్వెస్టర్ ఆశించడం, ఇలాంటి సందర్భంలో ఇన్వెస్టర్లు షేర్లను ఎక్కువగా కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతున్నారని అర్థం. అంటే వారు లాంగ్ పొజిషన్‌లను కలిగి ఉన్నారని అర్థం చేసుకోవాలి. బేరిష్ ట్రెండ్ అనేది మనం పైన మాట్లాడుకున్న దానికి పూర్తిగా వ్యతిరేకంగా పని చేస్తుంది. ఇన్వెస్టర్ బేరిష్ మైండ్ సెట్‌తో ఉన్నట్లయితే, అతను సెల్లర్‌గా ఉన్నట్లు అర్థం. అలాంటి వారు షార్ట్ పొజిషన్‌తో షేర్లను విక్రయించడానికి సిద్ధంగా ఉంటారు. మీరు స్టాక్‌పై బుల్లిష్‌గా ఉన్నట్లయితే కాల్ ఆప్షన్లను కొనుగోలు చేస్తారు. మీరు కాల్‌ని కొనుగోలు చేసినప్పుడు భవిష్యత్తులో నిర్దిష్ట స్ట్రైక్ ధరకు స్టాక్‌ను కొనుగోలు చేసే హక్కు ఉంటుంది. కాంట్రాక్ట్ గడువు ముగిసే సమయానికి మీరు అంగీకరించిన స్ట్రైక్ ధర కంటే రేటు పెరిగితే, అది మరు చెల్లించిన ప్రీమియంను కూడా కవర్ చేస్తే మీరు లాభం పొందుతారు. మీరు పుట్ ఆప్షన్‌ను స్టాక్ స్ట్రైక్ ధర కంటే తక్కువగా ఉండదని మీరు ఊహిస్తూ పనిచేస్తారు. ఇది ప్రీమియానికి బదులుగా చేయబడుతుంది. స్టాక్ ధర స్ట్రైక్ కంటే ఎక్కువగా ఉంటే పుల్ వ్రాసే వ్యక్తి లాభం పొందుతాడు. వీరికి ప్రీమియం లభిస్తుంది.




# రెండు బ్యాంకులు వడ్డీరేట్లు పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి 2022 సంవత్సరంలో మే నుంచి రిజర్వ్ బ్యాంకు రెపో రేటును పెంచుతూ వస్తుంది. ఆర్‌బిఐ ఈ సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 5 సార్లు రెపోరేటు పెంచింది. ఈ యేడాది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటు దాదాపు 2.25 శాతం పెరిగింది. చివరిసారిగా డిసెంబరు 7, 2022న రిజర్వ్ బ్యాంకు రెపోరేటును 0.35శాతం పెంచిన విషయం విదితమే. ఆర్‌బిఐ రెపో రేటు పెంచడంతో చాలా బ్యాంకులు రుణాలపై వడ్డీరేట్లు పెంచాయి. ఇప్పటికే ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులు వడ్డీరేట్లు పెంచాయి. తాజాగా ఇండస్ ఇండ్ బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకులు కూడా వడ్డీరేట్లను పెంచాయి. ఈ రెండు బ్యాంకులు తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్ ఆధారిత రుణ రేటును పెంచాయి. రెండు బ్యాంకుల కొత్త ఎంసిఎల్‌ఆర్ ఎంత పెరిగిందంటే, ఇండస్ ఇండ్ ఎంసిఎల్‌ఆర్‌ని 5 నుంచి 15 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రుణాలు తీసుకున్న వారిపై భారం పడే అవకాశం ఉంది. వడ్డీరేటు పెంపుతో ఇఎంఐ భారం పెరుగుతుంది. బ్యాంకు కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ బ్యాంకు రుణాలపై 8.80 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ బ్యాంకు 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల ఎంసిఎల్‌ఆర్ 10.15శాతానికి పెంచింది. ఆర్‌బిఎల్ బ్యాంకు కూడా వడ్డీ రేట్లు పెంచింది. ఎంసిఎల్‌ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం ఆర్‌బిఎల్ బ్యాంకు ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 8.70 శాతానికి చేరుకుంది. కాగా ఒక నెల ఎంసిఎల్‌ఆర్ 8.80 శాతానికి, 3 నెలల ఎంసిఎల్‌ఆర్ 9.10శాతానికి, 6 నెలల ఎంసిఎల్‌ఆర్ 9.50శాతానికి ఒక సంవత్సరం ఎంసిఎల్‌ఆర్ 9.90 శాతానికి తగ్గించింది.




## వాణిజ్యం

**ముంబై, డిసెంబరు 25:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకు సెలవు దినాల జాబితాను విడుదల చేస్తుంది. ఈ క్రమంలో జనవరి నెలలో బ్యాంకులకు ఎన్ని రోజులు సెలవులో తెలుసుకుందా. జనవరి 1 న్యూ ఇయర్, ఆదివారం కనుక అన్ని చోట్ల సెలవే. జనవరి 2, మిజోరామ్‌లో బ్యాంకులకు సెలవు. జనవరి 3 ఇంఫాల్‌లో బ్యాంకులు క్లోజ్. జనవరి 5 గురు గోబింద్ సింగ్ జయంతి కారణంగా హర్యానా,




## జనవరిలో బ్యాంకు హాలీడేస్..

రాజస్థాన్‌లో సెలవులు. జనవరి 8 ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 14, మకర సంక్రాంతి, రెండవ శనివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 15 కనుమ, ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 22 ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కారణంగా త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లో బ్యాంకులు పనిచేయవు. జనవరి 25 రాష్ట్ర దినోత్సవం కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు క్లోజ్, జనవరి 26 గణతంత్ర దినోత్సవం కారణంగా అన్ని రాష్ట్రాలకు సెలవు. జనవరి 28 నాల్గొవ శనివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 29 ఆదివారం అన్ని చోట్ల సెలవే.

## బైజూస్ సేవలు నిలిపివేత !

**ముంబై, డిసెంబరు 25:** తక్కువ-ఆదాయ కుటుంబాలకు చెల్లించడం కష్టంగా భావించేవారికి ట్యూషన్‌లను విక్రయించడాన్ని నిలిపివేస్తామని బైజూస్ తెలిపింది. నెలవారీ ఆదాయం రూ.25వేల కంటే తక్కువ ఉన్న కుటుంబాలకు దాని కోర్సులను విక్రయించడాన్ని లేదా రుణాలను అందించడాన్ని నిరోధించడానికి, వ్యవస్థాపక భాగస్వామి ప్రవీణ్ ప్రకాష్ కంపెనీ స్థోమత తనిఖీలు చేయడం ప్రారంభిస్తుందని ప్రకటించారు. తల్లిదండ్రులను ప్రలోభపెట్టడానికి కంపెనీ అనైతిక వ్యాపార కార్యకలాపాలకు పాల్పడిందని బైజు కార్యాలయం, కస్టమర్ సేవా విధానాలపై పలు ఆరోపణలు రావడంతో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) సమన్లు జారీచేసింది. వినియోగదారులుకోర్సులను కొనుగోలుచేయడంలో మోసపోయామనిఆరోపించారు. విక్రయ పద్ధతుల కోసం భారతీయ ఎడ్‌టెక్ కంపెనీకి ఈ రకమైన నోటీసు పంపడం ఇదే మొదటిగా భావిస్తున్నారు. కంపెనీ దూకుడు విధానాల వల్ల పిల్లలు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి కొంత ఉపశమనం పొందారని ఎన్‌సిపిసిఆర్ చైర్‌పర్సన్ తెలిపారు.


## మిడ్ క్యాప్ స్టాక్స్‌ల్లో రిటర్నులు ఎక్కువే!

**ముంబై, డిసెంబరు 25:** 2022 సంవత్సరంలో స్టాక్ మార్కెట్ చాలా ఒడుదుడుకులు ఎదుర్కొంది. 2021లో 24 శాతం ర్యాలీ చేసిన తర్వాత, నిఫ్టీ 50 ఈ సంవత్సరం ఫ్లాట్‌గా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈ సంవత్సరం నష్టాల్లో ఉంది. అధిక ద్రవ్యోల్బణం, కఠినతరమైన ద్రవ్య పరిస్థితులు, యుఎస్, ఐరోపాలో మాంద్యం భయం ఈక్విటీలను కుంగదీశాయి. అయినప్పటికీ, నిఫ్టీ దాని మునుపటి ఆల్-టైమ్ గరిష్ట స్థాయిని అధిగమించింది. మరోవైపు నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2021లో 33,243 గరిష్టస్థాయికి చేరి ఇంకా ఎనిమిది శాతానికి పైగా దూరంలో ఉంది. 2022 చాలా స్టాక్‌లు పడిపోయినప్పటికీ, మిడ్‌క్యాప్‌లు ఇప్పటికీ ఖరీదైనవిగా ఉన్నాయి. నిఫ్టీ 50, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100వాటి 10 సంవత్సరాల సగటు కంటే కొంచెం ఎక్కువగా వాల్యుయేషన్స్‌తో ట్రేడవుతుండగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 దాని దీర్ఘకాలిక సగటు కంటే 30శాతం ప్రీమియంతో ఉంది. 2023 ద్వితీయార్థంలో నిజమైన మిడ్ క్యాప్ మ్యాజిక్ ప్రారంభమవుతుందని షా అభిప్రాయపడ్డారు. అప్పటికీ అన్ని అధిక ధర జాబితా లిక్విడేట్ చేయబడి ఉంటుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది, కేంద్ర బ్యాంకులు వృద్ధిని ప్రోత్సహించడానికి వడ్డీరేట్లను తగ్గించడం ప్రారంభిస్తాయి అని ఆయన చెప్పారు. గత 20 సంవత్సరాల డేటా ప్రకారం నిఫ్టీ మిడ్‌క్యాప్ నిఫ్టీ 50 కంటే మూడింట రెండు వంతుల సగటు అవుట్ పెర్ఫార్మెన్స్ 8శాతంగా ఉంది. గత 10 యేళ్లలో చూస్తే మిడ్‌క్యాప్ ఇండెక్స్ నిఫ్టీ 50 కంటే 25-30శాతం కంటే ఎక్కువగా ఉంది. మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఆదాయ వృద్ధి, 15శాతం వద్ద, ఈ సంవత్సరం నిఫ్టీ కంటే 7శాతానికి మించిపోయిందని గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ తెలిపింది. లార్జ్‌క్యాప్‌ల మాదిరిగానే, మిడ్‌క్యాప్‌లలో కూడా బ్యాంకులు హాట్ ఫేవరెట్‌గా ఉన్నాయి.




## ముడి చమురు ధరలు పైపైకి

**ముంబై, డిసెంబరు 25:** భారతదేశంలో ద్రవ్యోల్బణం ఇప్పటికే అధిక స్థాయిలో కొనసాగుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కొత్త ఆందోళన తెరపైకి వస్తోంది. క్రూడాయిల్ ధరలు పెరిగిపోతున్నాయి. గత వారం రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధరలో 5డాలర్ల వరకు వ్యత్యాసం ఉంది. అంతర్జాతీయ ముడి చమురు ధరలో 2 శాతం పెరుగుదల కనిపించింది. రష్యా నుంచి ఎగుమతి అవుతున్న ముడి చమురు తగ్గడం వల్ల ఈ బూమ్ కనిపించింది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.4డాలర్లు పెరిగి 82.38 డాలర్లకు చేరుకుంది. నవంబరుతో పోలిస్తే డిసెంబర్‌లో రష్యా బాల్టిక్ చమురు ఎగుమతులు 20శాతం పడిపోయాయి. యూరోపియన్ యూనియన్, జి7 దేశాల తాజా ఆంక్షల తర్వాత రష్యా నుంచి వస్తున్న ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. మరోవైపు డిసెంబరు 5న రష్యా ముడిచమురు ధరలపై ధర పరిమితి విధించడం జరిగింది. ఇది దాని ఎగుమతులను కూడా ప్రభావితం చేసింది. ధర పరిమితికి ప్రతి స్పందనగా, రష్యా 2023 ప్రారంభంలో ముడి చమురు ఉత్పత్తిని 5 నుంచి 7శాతం తగ్గించవచ్చు. అదే సమయంలో చైనాలో పెరుగుతున్న కరోనా వ్యాప్తి దాని డిమాండ్‌ను తగ్గిస్తుంది. దీంతో గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధర మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే మాంద్యం వచ్చే అవకాశం ఉన్నందున పెట్రోల్, డీజిల్ వాడకంలో తగ్గుదల ఉండవచ్చు. గత వారం రోజులుగా పెరుగుతున్న క్రూడాయిల్ ధరల ట్రెండ్‌ను పరిశీలిస్తే, అందులో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. డిసెంబరు 19 వారంలో మొదటి రోజు, డబ్ల్యూటిఐ ముడి చమురు ధర బ్యారెల్‌కు 75.89 డాలర్లుగా ఉంది. డిసెంబరు 23న బ్యారెల్‌కు 80 డాలర్ల స్థాయిని దాటింది. అంటే దాని ధరలో 7.23శాతం మార్పు వచ్చింది. అదే సమయంలో దాని ధరలో దాదాపు 5 డాలర్ల వ్యత్యాసం కనిపించింది. మే 21 నుంచి భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.